# శ్రీ గురుస్తుతి

## 1

శ్లో॥ శ్రీ గురు గణపతి వాణీ హయకంధర దత్త దక్షిణాస్యానాం
చరణస్మరణ మవిద్యాహరణే కరణం మమాస్తు సచ్ఛరణమ్
గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః
ఆనందైక రస ప్రసార విలసన్మందస్మితాస్యం కృపా
పారీణం నిజ భక్త మానస నవాంభోజాత భానూదయం
కాలజ్ఞాన విదగ్రణిం శివకరం కాళీ సమం సద్గురుం
బ్రహ్మ జ్ఞానమయం నమామి హనుమత్కాళీ ప్రసాదాహ్వయమ్
అనంత శక్తి సంపన్నమమలం కాలవేదినం
వందే కాళీ ప్రసాదం మత్కామితార్థప్రదం గురుమ్
కాళీ కటాక్ష పరిలబ్ధ సుఖానుభోగ
కేళీ విలాస విభవోదయ హేతుభూతం
కాలజ్ఞతాది మహితోజ్వల శక్తిమంతం
కాళీప్రసాద గురుపాదయుగం నమామి

## 2

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
పసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే॥
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేక దం తం భక్తానాం ఏక దంత ముపాస్మహే॥
ఏకదంతం మహాకాయం తప్త కాంచన సన్నిభం
లంబోదరం విశాలాక్షం వందేహం గణనాయకమ్॥

## 3

సీ. గురుపదాంభోజముల్ గొలువక కల్గునే
ప్రవిమల వైరాగ్యభాగ్యమహిమ
గురుపాద తీర్థంబు గ్రోలక కల్గునే
జ్ఞాన విజ్ఞాన యోగాను భవము
గురుసుప్రసాదంబు గొనకున్న కల్గునే
ప్రతిలేని చిత్తోపరతి సుఖమ్ము

గురుతత్త్వమాత్మ గనుగొనకున్న కల్గునే
నిరతిశయంబైన పరమపదము
అట్లుగావున విద్యార్థియైన యోగి
వినయ భయ భక్తులెదలోన బెన్గొనంగ
న(అ)ల చతరర్విధ శుశ్రూషలాచరించు
కొనుచు ననిశంబు గురువుల గొలుచు ననఘ !

**4**

క. గురు డజుడు గురుడు విష్ణుడు
గురుడు మహాదేవు ఢఖిల గురుడు గురుడు స
ద్గురుడె పరబ్రహ్మం బని
గురుని నుపాసించు నతడు గురుతరభక్తిన్
జై సద్గురు మహరాజ్‌కీ జై

**5**

శ్లో॥ నారాయణ సమారంభాం శంకరాదాచార్య మధ్యమాం ।
అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ॥

శ్లో॥ నామ సంకీర్తనం యస్య - సర్వపాప ప్రాణాశనమ్ ।
ప్రణామో దుఃఖ శమనః - తంనమామి హరిం పరమ్ ॥

శ్లో॥ యత్ఫలం నాస్తి తపసా- న యోగేన సమాధినా ।
తత్ఫలం లభతే సమ్యక్ - కలౌ కేశవ కీర్తనాత్ ॥

శ్లో॥ హరేర్నామ హరేర్నామ - హరేర్నామైవ కేవలమ్ ।
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ -నాస్త్యేవ గతిరన్యథా ॥

శ్లో॥ నాస్తి నాస్తి కలౌ నా1స్తి - హరినామ వినాగతిః ।
తస్మాద్యత్నేన జప్తవ్యం - హరేర్నామైవ కేవలమ్ ॥

శ్లో॥ ఆపదామప హర్తారం - దాతారం సర్వ సంపదామ్
లోకాభిరామం శ్రీరామం - భూయో భూయో నమామ్యహమ్ ॥

## 6

శ్లో॥ ఈశ్వరో గురురాత్మేతి మూర్తి భేద విభాగినే
వ్యోమవద్వ్యాప్త దేహాయ దక్షిణామూర్తయే నమః

శ్లో॥ ఓం నమః ప్రణవార్థాయ శుద్ధ జ్ఞానైకమూర్తయే
నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయేనమః

## 7

శ్లో॥ ఓం నమో బ్రహ్మాదిభ్యో సంప్రదాయ కర్తృభ్యో వంశ ఋషిభ్యో
మహద్భ్యో నమో గురుభ్యః
సర్వోపప్లవ రహితః ప్రజ్ఞాన ఘనః
ప్రత్యగర్భ్యో బ్రహ్మైవాహమస్మి

## 8

శ్లో॥ మాణిక్యవీణాముపలాలయంతీం మదాలసాం మంజుల వాగ్విలాసాం
మహేంద్రనీలద్యుతికోమలాంగీం మాతంగకన్యాం మనసా స్మరామి
చతుర్భుజే చంద్రకళావతంసే! కుచోన్నతే! కుంకుమరాగశోణే!
పుండ్రేక్షు పుష్పబాణహస్తే! నమస్తే జగదేకమాతః
మాతా మరకత శ్యామా మాతంగీ మధుశాలినీ
కుర్యాత్కటాక్షం కళ్యాణీ కదంబవనవాసినీ
జయమాతంగ తనయే! జయనీలోత్పలద్యుతే!
జయ సంగీత రసికే జయ లీలా శుకప్రియే!

# శ్రీ గురుదేవుల ముఖస్తుగా జాలువారిన ఆణిముత్యాలు

## 1

బిరబిర రాగదోయీ మురళీధరా రావోయి ఒక్కసారి
ఇటు రావోయి ఒక్కసారి ॥

1. ముంగురులతో ముద్దులొలికే ముఖబింబమే వేయి వెన్నెలల పంట
ముల్లోకముల కది వెలుగుబాట ॥

2. నిరతము నీకై పరితపించే హృదయవేదన కనలేవా
బిగువేల చేసెదవోయి యింత బిగువేల చేసెదవోయి
నీ నగుమోము చూపగదోయి ॥

3. పావనములౌ  నీ చరణాలు
భవబంధములను హరియింపజాలు
చరణ సన్నిధిని నిరతము నిలుపుము
వరమదియె చాలు కరుణానిధి ....... అవ్యాజ కరుణానిధి

## 2

జయ జయ గోవిందం - జయ జయ గోవిదం ॥

1. యమునా ఆనంద గోవిందం గోపీమానస చోరం ।
బృందావన సంచారం రాధా హృదయ విహారం ॥

2. భీష్మ ఆనంద సంధాయకం
పాండవ ఆనంద గోవిందం
అర్జున సారథి గోవిందం
గీతా ఆనంద మకరందం ॥

3. కంసమర్దన గోవిందం
కాళియదమనం గోవిందం
కలిమలహరణం గోవిందం
కాళీప్రసాద ఆనందం ॥

## 3

వెంకటాచలపతి వేవేగ ఇటురారా
ఏడుకొండల మీద ఏల కులికేవురా ?

1. ఆప్త బాంధవుడవని - ఆదుకోగలవని
నిన్ను నే మదియందు నమ్మి - నిలుపుకొన్నానురా
నన్నేల కరుణ - జూడవురా ॥వెం॥
2. ఫణిరాజు పాన్పుగా - పవ్వళించే దొరా
మణిమందిరా - సకల గుణరహిత ఇటురారా
కనరాని వారల - కనులేలరా ప్రభూ
కమనీయ నామ - శ్రీ రామణా ఇటు రారా ॥వెం॥
3. ఈషణత్రయములను - ఈశ హరియింపరా
ఆశలన్నియు రోశి - అంత్యకాలమునందు
నీ స్మరణ నిలుప - యమ బాధలును తొలగురా
ఆనందరూప - పరమానందరూపా
సచ్చిదానంద రూప - ఈ జగమె నీ రూపమురా
కనులార కందురా - వినర దరిజేర్చరా ॥వెం॥
నీవె నేనై నేనె నీవై జగమ్మెల్ల
ఏక స్వరూపమై - నేనుగా భాసిల్ల
అతులు బ్రహ్మానంద - అనుభవము నిలుపరా॥వెం॥

## 4

మాయా లోకమురా జీవా మాయా లోకమురా
మమతలలో పడెద వేలరా ? ॥మాయా॥
1. మరువకురా హరినామ స్మరణము(ను)
హరియించునురా భవబంధములు ॥మాయా॥
2. కానివి పోనివి కర్మముల్ చేసి
కాలుని బారిని పడెదవేలరా
కాళీ ప్రసాదుని హృదయ నివాసి
శ్రీమన్నారాయణ పాద ధ్యానము గురుపాద ధ్యానము
మరువకుమురా - మరువకుమురా
పాపహరణమురా - ఇది నిక్కమురా
గురుడే హరిరా - హరియే గురుడురా
హరి పద స్మరణమె - పరమార్ధమురా
సద్గురు పద స్మరణమె - చరితార్థమురా ॥మాయా॥

## 5

**(15-6-1980 - మూడవ అంతస్తులో ఉదయం వాకింగ్ చేసేటప్పుడు శ్రీ స్వామివారు ప్రసాదించిన బోధ)**

బ్రహ్మజ్ఞానికి ఒక దానిపైనే ఆశ
బ్రహ్మజ్ఞానికి లేదు వినాశము

1. బ్రహ్మజ్ఞాని వినయపూర్ణుడు
బ్రహ్మజ్ఞాని పరోపకారి సంతోషి ॥ ॥బ్ర॥

2. బ్రహ్మజ్ఞాని చేయున దంతయు మంచియే
బ్రహ్మజ్ఞానిది సుఫల ఫలము
బ్రహ్మజ్ఞాని సదా సదా జాగరుకుడు
బ్రహ్మజ్ఞాని అహంకారత్యాగి

## 6

**హరనామము**

**(16-6-1980 శ్రీ స్వామివారి దివ్య ప్రసాదం)**

ఆ మార్గమును గుణించలేము క్రోసులలో
హరనామము ఆ దారిలో బత్తెము ॥

1. ఎక్కడ ప్రయాణము మహాంధకారమగ్నము
(అక్కడ) హర నామము తోడు వచ్చు దీపిక ॥

2. ఏ పథమున నీకు ఉండదు జోడు
హర నామమే అక్కడ నీకు తెలిసిన తోడు ॥

3. ఎక్కడ మహా భయంకర గ్రీష్మ (భీష్మ) తాపము
అక్కడ హర నామము నీపై ఛత్రము ॥

4. హర నామము దాసులకు ఆసరా
హర నామము ఉద్ధరించు జన కోటిని

5. హర యశస్సు కీర్తించును సాధువు దివారాత్రములు
హరహర ఔషధమును సాధువు సంగ్రహించును

6. హర భక్తులకు హరనామమే నిదానము
పరబ్రహ్మము జనుల కిచ్చిన దానము

## 7

**(20-6-1980 శుక్రవారము ఉదయం వాకింగ్ సమయంలో శ్రీ స్వామి వారు ప్రసాదించిన బోధ)**

ఏ ధనమునకై నాలుగు చెఱుగులు గ్రుమ్మరెదవు ?
ఆ ధనము హర సేవచే లభించును ॥
1. ఏ సుఖమునకై నిత్యము వాఛించెదవో మిత్రమా !
ఆ సుఖము సాధు సంగ ప్రీతి ॥
2. ఏ శోభకై చేయుదువో మంచి కార్యములు
ఆ శోభ హరుని శరణమున కలుగును ॥
3. అనేక ఉపాయముల రోగము తొలగదు
రోగము అణగును హర ఔషధ సేవనమున ॥
4. మనసును ప్రబోధించుము హరనామముకై
దశదిశల పోదానికి కలుగును విశ్రాంతి ॥
5. దానికి విఘ్నములుండవు ఏమీ
ఎవరి హృదిలో వసించును హరుడు వాడు
కలితాపము చల్లార్చును హర నామము
6. స్మరించుము, స్మరించుము సదా సుఖము కలుగును
భయము నశించు(ను) పూర్ణమగు ఆశ
భక్తి ప్రేమల ఆత్మకు ప్రకాశము ॥

## 8

**(21-6-1980 శనివారం ఉదయం వాకింగ్ సమయంలో శ్రీ సద్గురు దేవుల ముఖస్తుగా జాలువారిన దివ్యబోధ)**

సద్గురువు శిష్యునికి కలిగించును ప్రతిపాలన
సేవకుని యందు గురువు సదా దయాళువు
1. శిష్యుని దుర్మత మలినము హరించు గురువు
గురు వచనమున హర నామమును ఉచ్చరించు ॥
2. సద్గురువు శిష్యుని బంధనములు త్రెంచును
గురు శిష్యుని వికారము నుండి మరల్చు ॥
3. సద్గురు శిష్యునికి నామ ధనమిచ్చు
గురుశిష్యుడు మహా భాగ్యశాలి ॥

4. సద్గురు శిష్యుని ఇహ పరములు కాపాడును
జ్ఞాని సద్గురువు శిష్యుని హృదయనాళ మందుంచుకొనును
5. తనకు తాను ఏమి చేసియు తెలియజాలడు
హరహర నామము హృదిలో సదా ధ్యానించవలెను
6. మనసును సద్గురుని కర్పించవలెను
అట్టి సేవకుని కార్యములు ఫలించును ॥
7. సేవ చేయవలెను నిష్కాముడై
వానికి కలుగును స్వామి ప్రాప్తి ॥

## 9

**(22-6-1980 ఆదివారం ఉదయం శ్రీ స్వామి ప్రసాదించిన బోధ)**

ఏ జనుడు సేవించును ఒకే హరనామము
వాని ఆశ వృధా పోదు ॥
1. సేవకునికి సేవయే కర్తవ్యము
ఆదేశమర్ధమయిన, పరమ పదము లభించును
దీనికి పైన లేదు విచారము ॥
2. ఎవని మనమున వసించును నిరాకారుడు
బంధనములు త్రెంచుకొని కాగలడు నిర్వైరి ॥
3. అనుదినము పూజించును (ము) గురు చరణములు
ఇహ పరలోకముల సుఖించును ॥
4. జ్ఞాని హరుడు పప్రభువు తానే లీన మొనర్చుకొనును
సాధు సంగము పొందుము ఆనందము ॥
5. గుణము కీర్తించుము ప్రభువు పరమానందుడు
రామనామ తత్త్వమును విచారింపుము ॥
6. అమృత వచనముల హర గుణములు కీర్తింపుము
ప్రాణ తరణమునకు ఇదే సాధనము ॥
7. అహర్నిశలు ప్రభుని దర్శింపుము సమీపమున
తొలగును అజ్ఞానము నశించును అంధకారము ॥
8. వినుము ఉపదేశము హృదయమును నిలుపుకొనుము
జ్ఞాని మనోవాంఛా ఫలము పొందుము ॥

## 10

**(23-6-1980 సోమవారం ఉదయం భోజన సమయంలో సద్గురు దేవులు ప్రసాదించిన దివ్యబోధ)**

సాధు దూషకుడు సదా అపవిత్రుడు
సాధు దూషకుడు ఎవరికీ కాడు మిత్రుడు ॥

1. సాధు దూషకునకు దండన లభించును
సాధు దూషకుని అందరు త్యజింతురు ॥

2. సాధు దూషకుడు మహా అహంకారి
సాధు దూషకుడు సదా బికారి ॥

3. సాధు దూషకుడు జన్మించి మరణించు
సాధు దూషణచే సుఖము తొలగును ॥

4. సాధు దూషకునకు లేదు తావు
జ్ఞాని సాధువు భావించిన వానిని మేళవించు ॥

5. సాధు దూషకుడు మధ్య మార్గమున ముక్కలగును
సాధు దూషకుని కార్యము కడతేరదు ॥

6. సాధు దూషకుడు అడవిని పరిభ్రమించును
సాధు దూషకుడు కుమార్గమున పోవును ॥

7. సాధు దూషకుడు అంతరమున డొల్ల
వాడు శ్వాసలేని మృత శవము ॥

8. సాధు దూషకునికి మూలము కొంచెమైన లేదు
తాను చల్లిన బీజముల తానే అనుభవించును ॥

9. సాధు దూషకునికి వేరెవ్వరూ కారు రక్షకులు
జ్ఞాని సాధువు భావించిన వానికి కలుగును రక్ష ॥

## 11

**ప్రజ్ఞానం బ్రహ్మ**

**(28-6-1980 శ్రీ స్వామివారి ప్రసాదం)**

ఎవని కృపచే ఆభరణములు ధరించెదరు
మనసా! వానిని స్మరించుటకు అలస (ఆలస్య) మేల ?

1. ఎవని కృపచే కలుగును అశ్వము హస్తి సవారి
మనసా! ఆ ప్రభుని ఎప్పుడు విస్మరించకు ॥

2. ఎవని కృపచే తోటలు, భూములు, ధనము
ధరించుము మాలగా ప్రభుని నీ మనమందు
3. ఎవడు నిన్ను ఓ మనసా ! సృజించేను
నిలుచుండిన, కూర్చుండిన సదా వానిని ధ్యానించుము ॥
4. వానినే ధ్యానించుము ఒక్కడు అదృశ్యుడు
ఇక్కడ అక్కడ ఓ గురుడు నిన్ను రక్షించువాడు ॥
5. ఎవని కృపచే చేయుదువు పుణ్యము బహు దానములు
మనసా! ఎనిమిది జాములు చేయుము వాని ధ్యానము ॥
6. ఎవని ప్రసాదముచే నీ ఆచార వ్యవహారములు
ఆ ప్రభునే శ్వాస శ్వాసలో స్మరించుము ॥
7. ఎవని కృపచే నీ సుందర రూపము
ఆ ప్రభుని స్మరించుము సదా అనుపమానుని ॥
8. ఎవని కృపచే నీ ఉత్తమజాతి
ఆ ప్రభుని స్మరించుము దివారాత్రములు ॥
9. ఎవని కృపచే నీ ప్రతిష్ట నిలిచెను
గురుని కృపచే జ్ఞాని వాని యశస్సు కీర్తించుము ॥
10. ఎవని కృపచే వినును కర్ణములు నాదమును
ఎవని కృపచే చూచును విస్మయమును ॥
11. ఎవని కృపచే పలుకును అమృతరసన
ఎవని కృపచే సుఖ సమేతముగ వసింతువు ॥
12. ఎవని కృపచే కరచరణములు కదలును
ఎవని కృపచే సంపూర్ణ ఫలము ॥
13. ఎవని కృపచే పరమగతి లభించును
ఎవని కృపచే సుఖము సంభవము ॥
14. అట్టి ప్రభుని త్యజించి వేరొకరియందు లగ మగుటేల
గురుని కృపచే జ్ఞాని మనసా మేలుకొనుము
ఎవని కృపచే నీకు ప్రఖ్యాతి ప్రపంచమందు
ఆ ప్రభుని ఎప్పుడూ మనసు నందు మరువకు ॥

# 12

## ప్రజ్ఞానం బ్రహ్మ

**(21-4-1981 మంగళవారం రాత్రి 1గ॥ టైములో డాబాపైన, మాలిష్ సమయంలో శ్రీ స్వామివారు ప్రసాదించిన బోధ)**

1. ఎవని కృపచే వినును కర్ణములు నాదమును
ఎవని కృపచే చూచును విస్మయమును
2. ఎవని కృపచే పలుకును అమృత రసన
ఎవని కృపచే సుఖసమేతముగ వసింతువు
3. ఎవని కృపచే కరచరణములు కదలును
ఎవని కృపచే సంపూర్ణ ఫలము
4. ఎవని కృపచే పరమగతి లభించును
ఎవని కృపచే సుఖము సంభవము
5. అట్టి ప్రభుని త్యజించి వేరొకని యందు లగ్నమగుటేల
గురుని కృపచే భక్త మనసా మేలుకొనుము
6. ఎవని కృపచే నీకు ప్రఖ్యాతి ప్రపంచమందు
ఆ ప్రభుని ఎప్పుడూ మనసునందు మరువకు ॥
7. ఎవని కృపచే నీ ప్రతాపము
ఓ మూఢ మనసా వానిని ధ్యానించుము
8. ఎవని కృపచే నీ కార్యములు పూర్తియగు
మనసా వానిని తెలుసుకొనుము ప్రత్యక్షమున
9. ఎవని కృపచే నీకు ప్రాప్తించును సత్యము ఓ మనసా
నీవు వానిలో సంలీనమగుము ॥
10. ఎవని కృపచే అందరికి గతి గలుగును
గురుని జపమును జపించుము జపయోగ్యుని ॥
11. పారిజాతము హరనామము
కామధేనువు హరిహరుని గుణగానము
12. సర్వోత్తమము హరుని కథ
నామ శ్రవణమున బాధ దుఃఖము తొలగును
13. నామ మహిమ సాధుల హృదిలో వసించును
సాధు ప్రతాపమున సర్వ దురితములు నశించును

14. ఎవని కృపచే కరచరణములు కదలును
ఎవవని కృపచే సంపూర్ణ ఫలము
15. ఎవని కృపచే పరమగతి లభించును
ఎవని కృపచే సుఖము సంభవము
16. అట్టి ప్రభుని త్యజించి వేరొకరి యందు లగ్నమగుటేల
గురుని కృపచే జ్ఞాని మనసా మేలుకొనుము
17. ఎవని కృపచే నీకు ప్రఖ్యాతి ప్రపంచమందు
ఆ ప్రభుని ఎప్పుడూ మనసునందు మరువకు
18. సాధు సంగమున మహాభాగ్యము కలుగును
సాధు సేవనమున నామధ్యానము
నామమునకు తుల్యమైనది వేరేది లేదు
సత్యగురు ముఖమున నామము లభించును జనులకు ॥

## 13

హరే శ్రీకృష్ణ హరి ధరణీధరా
హరి దివ్యదేహా ! భక్తనిధానా ॥హరే॥
1. బృందావిహారా ! కాళీయుని భాగ్యమా
హరే శ్రీ కృష్ణ ! కరుణాకరా !
దుఃఖ వారణా ! భవ్య చరిత్రా !
పరమ పవిత్రా ! పంకజ నేత్రా ॥ ॥హరే॥
2. స్థిర శుభాకార ! నిత్యలక్ష్మీ విహారా !
అవ్యయానందా ! హరే ముకుందా !
మునిపావనా ! పాపహరణా !
అరవింద నయనా ! అచ్యుత శ్రీ కృష్ణా ॥హరే॥
3. ఈశ మాధవా ! హరిగోవిందా !
హరి మధుసూదన ! హరి నరహరి !
రామగోవింద ! వామన నరసింహా !
హరి నారాయణ ! హరివాసుదేవ !

## 14

హే దయామయ్ ఆప్ హీ
సంసార్ కే ఆధార్ హో
ఆప్ హి కర్‌తార్ హో
హమ్ సబ్‌కే పాలన్ హార్ హో ॥

1. జనమ్ దాతా ఆప్ హీ
మాతా పితా భగవాన్ హో
సర్వ సుఖ్‌దాతా సఖా
భ్రాతా హో తన్ ధన్ ప్రాణ్ హో ॥

2. ఆప్ కే ఉపకార్ కా
హమ్ ఋణ్ చుకా సకతే నహీ
బిన్ కృపాకే శాంతి సుఖ్ కా
(గురు కృపాబిన్ శాంతి సుఖ్ కా)
సార్ పాసకతే నహీ ॥

3. దీజియే వహ్ మతి బనే
హమ్ సద్ గుణీ సంసార్ మే
మన్ హో మంజుల్ ధర్మమయ్
జౌర్ తన్ లగే ఉపకార్ మే ॥

## 15

### శ్రీ యజుర్వేదీయ తేజో బిందూపనిషత్

**శ్రీ తురీయ నామం** **రాగం: అభేరి**

ఓం రామ ఓం రామ రామాయనమః

| | | |
|---|---|---|
| 1. | పరబ్రహ్మ స్వరూపోzహం | జయ జయ జయ రామా |
| 2. | పరమానందమస్మ్యహం | ,, |
| 3. | కేవలం జ్ఞాన రూపోzహం | ,, |
| 4. | కేవలం పరమోzస్మ్యహం | ,, |
| 5. | కేవలం శాంతరూపోzహం | ,, |
| 6. | కేవలం చిన్మయోzస్మ్యహం | ,, |
| 7. | కేవలం నిత్యరూపోzహం | ,, |
| 8. | కేవలం శాశ్వతోzస్మ్యహం | ,, |

9. కేవలం సత్వరూపోZహం ’’
10. అహం త్యక్త్వాZహమస్మ్యహం ’’
11. సర్వ హీన స్వరూపోZహం ’’
12. చిదాకాశమయోZస్మ్యహం ’’
13. కేవలం తుర్య రూపోZస్మ్యహం ’’
14. తుర్యాతీతోZస్మి కేవలోZహం ’’
15. సదా చైతన్యరూపోZస్మి ’’
16. చిదానంద మయో Zస్మ్యహం ’’
17. కేవలాకార రూపోZస్మ్యహం ’’
18. సదా శుద్ధ రూపోZస్మ్యహం ’’
19. కేవలం జ్ఞాన రూపోZస్మ్యహం ’’
20. కేవలం ప్రియమస్మ్యహం ’’
21. నిర్వికల్ప స్వరూపోZస్మ్యహం ’’
22. నిరీహోZస్మి నిరామయోZహం ’’
23. సదానంద రూపోZస్మ్యహం ’’
24. నిర్వికారో Zహమవ్యయం ’’
25. సదైక రస రూపో Zస్మ్యహం ’’
26. సదా చిన్మాత్ర స్వరూపో Zహం ’’
27. అపరిచ్ఛిన్న రూపోZస్మ్యహం ’’
28. అనంతానంద రూపో Zహం ’’
29. సత్పరానంద రూపో Zస్మ్యహం ’’
30. చిత్పరానంద మస్మ్యహం ’’
31. అంతరాంతర రూపోZహం ’’
32. అవాఙ్మానస గోచరోZహం ’’
33. ఆత్మానంద స్వరూపోZహం ’’
34. సదా సత్యానందోZస్మ్యహం ’’
35. ఆత్మారామ స్వరూపోZస్మ్యహం ’’
36. అహమాత్మా సదాశివోZహం ’’
37. ఆత్మ ప్రకాశ స్వరూపోZస్మ్యహం ’’
38. ఆత్మజ్యోతి రసోZస్మ్యహం ’’

39. ఆది మధ్యాంత హీనోఽస్మ్యహం ”
40. ఆకాశ సదృశోఽస్మ్యహం ”
41. నిత్యశుద్ధ చిదానందోఽహం ”
42. సత్తామాత్రోఽ హమవ్యయం ”
43. నిత్యబుద్ధ విశుద్ధైక రూపోఽహం ”
44. సచ్చిదానందమస్మ్యహం ”
45. నిత్యశేషస్వరూపోఽహం ”
46. సర్వాతీతోఽస్మ్యహం ”
47. రూపాతీత స్వరూపోఽస్మ్యహం ”
48. సదా పరమాకాశ విగ్రహోఽహం ”
49. భూమానంద స్వరూపోఽహం ”
50. సదా భాషాహీనోఽస్మ్యహం ”
51. సర్వాధిష్ఠాన రూపోఽస్మ్యహం ”
52. సర్వదా చిద్ఘనోఽస్మ్యహం ”
53. చింతాహీనోఽ స్మ్యహం ”
54. దేహభావ విహీనోఽస్మ్యహం ”
55. చిత్తవృత్తి విహీనోఽహం ”
56. చిదాత్మైక రసోఽస్మ్యహం ”
57. సర్వ దృశ్య విహీనోఽహం ”
58. సర్వదా దృగ్రూపోఽస్మ్యహం ”
59. సదాపూర్ణ రూపోఽస్మ్యహం ”
60. నిత్య తృప్తోఽస్మ్యహం ”
61. అహం బ్రహ్మైవ సర్వం ”
62. అహమేవ చైతన్యం ”
63. అహమేవాఽహమేవాస్మి ”
64. భూమాకాశ స్వరూపోఽహం ”
65. అహమేవ మహానాత్మోఽహం ”
66. అహమేవ పరాత్పరః ”
67. అహమన్య వదాభామి ”
68. అహమేవ శరీరవత్ ”

69. అహం శిష్య సదాభామి ”
70. లోకత్రయాశ్రయోzహం ”
71. కాలత్రయాతీతోzహం ”
72. వేదైరుపాసితోzహం ”
73. శాస్త్రేణ నిర్ణీతోzహం ”
74. చిత్తే వ్యవస్థితోzహం ”
75. మత్త్యక్తం నాస్తి కించిత్ ”
76. మత్త్యక్తం పృథివీచవా ”
77. మయాzతిరిక్తం యద్యద్వా ”
78. తత్తన్నాస్తేతి నిశ్చినం ”
79. అహం బ్రహ్మzస్మి సిద్ధోzస్మి ”
80. సదా నిత్య శుద్ధోzస్మ్యహం ”
81. నిర్గుణో కేవలాz త్మోహం ”
82. సదా నిరాకారోzస్మ్యహం ”
83. కేవలం బ్రహ్మమాత్రోzస్మి ”
84. అజరోzస్మి అమరోzస్మ్యహం ”
85. స్వయమేవ స్వయంభామి ”
86. స్వయమేవ సదాత్మకః ”
87. స్వయమేవాత్మనిస్వస్థం ”
88. స్వయమేవ పరాగతిః ”
89. స్వయమేవ స్వయం భుంజ్జే ”
90. స్వయమేవ స్వయం రమే ”
91. స్వయమేవ స్వయం జ్యోతి ”
92. స్వయమేవ స్వయమ్మహః ”
93. స్వస్యాత్మని స్వయం రంస్యే ”
94. స్వాత్మన్యేవ విలోకయే ”
95. స్వాత్మన్యేవ సుఖాసేనః ”
96. స్వాత్మమాత్రాzవశేషకః ”
97. అహం బ్రహ్మ న సందేహః ”
98. అహం బ్రహ్మ చిదాత్మకం ”

99. సచ్చిదానంద మాత్రోZహం ,,
100. సర్వం బ్రహ్మైవ కేవలం ,,
101. చిదాకారం చిదాకాశం ,,
102. చిదేవ పరమం సుఖం ,,
103. ఆత్మేవాZహం అసన్నాZహం ,,
104. కూటస్థోZహం గురుః పరః ,,
105. అద్వయానంద మాత్రోZహం ,,
106. చిద్ఘనైక రసోZస్మ్యహం ,,
107. సర్వం బ్రహ్మైవ సతతం ,,
108. సర్వం బ్రహ్మైవ కేవలం ,,

జయ జయ రామా - జయ గురు రామా
సద్గురు రామా - జగద్గురు రామా
పరాత్పర రామా - అస్మద్గురు రామా
శ్రీ రామ జయ రామ జయ జయ రామా
జై సద్గురు మహరాజ్‌కీ జై
తేజో బిందూర్నామ సమాప్తాః

# 16
# అథర్వణీయ - గోపాలతాపన్యుపనిషత్

1. ఓం సచ్చిదానంద రూపాయా జయ జయ రాధా శ్యామా
2. కృష్ణాయాZ క్లిష్టకారిణే ,,
3. నమో వేదాంత వేద్యాయ ,,
4. గురవే బుద్ధి సాక్షిణే ,,
5. కృష్ణో వై పరమం దైవతం ,,
6. గోవిందా స్మృత్యుర్బిభేతి ,,
7. గోపీజన వల్లభ ,,
8. గోపీజన విద్యా కలాపీ ప్రేరకః ,,
9. తన్మయా ఇతి ,,
10. సకలం పరబ్రహ్మైవ ,,
11. తత్‌యో ధ్యాయతి ,,

| | | |
|---|---|---|
| 12. | రసతి భజతి సోz మృతోభవతి | ,, |
| 13. | తద్రూపం కిం రసనం | ,, |
| 14. | కిమహో తద్భజనమ్ | ,, |
| 15. | సత్పుండరీక నయనమ్ | ,, |
| 16. | మేఘాభం వైద్యుతాంబరం | ,, |
| 17. | ద్విభుజం జ్ఞాన ముద్రాఢ్యం | ,, |
| 18. | వనమాలినమీశ్వరం | ,, |
| 19. | గోపగోపీ గవాలీతగ్ం | ,, |
| 20. | సురద్రుమాశ్రయమ్ | ,, |
| 21. | దివ్యాలంకరణోపేతమ్ | జయ జయ రాధా శ్యామా |
| 22. | రత్నపంకజ మధ్యగమ్ | ,, |
| 23. | కాళిందీజల కల్లోలమ్ | ,, |
| 24. | సంగీమారుత సేవితమ్ | ,, |
| 25. | చేతసా చింతయన్ కృష్ణం | ,, |
| 26. | సంస్కృతే ముక్తోభవతి | ,, |
| 27. | తస్య పునారసనమితి | ,, |
| 28. | కృష్ణాయేతి ఏకపదం | ,, |
| 29. | గోవిందాయేతి ద్వితీయం | ,, |
| 30. | గోపీజనేతి తృతీయం | ,, |
| 31. | వల్లభాయేతి తురీయం | ,, |
| 32. | స్వాహేతి పంచమం | ,, |
| 33. | పంచపదం జపం పంచాంగం | ,, |
| 34. | ద్యావా భూమి సూర్యా చంద్రమసౌ | ,, |
| 35. | తద్రూపతయా బ్రహ్మ సంపద్యతే | ,, |
| 36. | బ్రహ్మ సంపద్యతే | జయ జయ రాధా కృష్ణా |
| 37. | క్లీమిత్యేతత్ ఆదౌ ఆదాయ | ,, |
| 38. | కృష్ణాయ గోవిందాయ | ,, |
| 39. | గోపీజన వల్లభాయేతి | ,, |
| 40. | బృహన్భాన వ్యాసకృత్ | జయ జయ రాధా శ్యామా |
| 41. | భక్తిరస్య భజనం | ,, |

| | | |
|---|---|---|
| 42. | కృష్ణం తం బహుధాయజంతి | ,, |
| 43. | గోవిందం సతతం ఆరాధయంతి | ,, |
| 44. | గోపీజన వల్లభో | ,, |
| 45. | భువనాని దధ్రే | ,, |
| 46. | వాయుర్యదైకః భువనం ప్రవిష్టః | ,, |
| 47. | కృష్ణెస్తథైzకోపి జగద్ధితార్థం | ,, |
| 48. | గోవిందస్యాz ఖిలాధారః | ,, |
| 49. | కృష్ణాయ నమ ఇతి బీజాం | ,, |
| 50. | సబ్రహ్మణ మాదాయ | ,, |
| 51. | వాసుదేవా స్వశక్తీ రుక్మిణీ | జయ జయ రాధా శ్యామా |
| 52. | నందాది వసుదేవాది సేవితమ్ | ,, |
| 53. | పార్థాది పరిపాలితమ్ | ,, |
| 54. | ఏకోవశీ సర్వగః కృష్ణః | ,, |
| 55. | తం యేన భజంతి ధీరాః | ,, |
| 56. | తేషాం సిద్ధిః శాశ్వతీ నేతరేషాం | ,, |
| 57. | నిత్యో నిత్యానాం | ,, |
| 58. | చేతనా చేతనానాం | ,, |
| 59. | ఏకోబహూనాం విధధాతి కామాన్ | ,, |
| 60. | యః తమ్ పీఠం భజంతి ధీరాః | ,, |
| 61. | సుఖం శాశ్వతం నేతరేషాం | ,, |
| 62. | ఏతద్విష్ణోః పరమం పదం | ,, |
| 63. | తమ్ గోప రూపమ్ యజన్తే | ,, |
| 64. | ఆత్మ పదం తదేవ | ,, |
| 65. | యః బ్రహ్మణం పదధాతి పూర్వం | ,, |
| 66. | యః త్మై గోపయతి స్మ కృష్ణః | ,, |
| 67. | తదేవ ఆత్మ బుద్ధి ప్రకాశం | ,, |
| 68. | ముముక్షుః శరణం వ్రజేత్ | ,, |
| 69. | ఓం కారేణాన్తరితం యః | ,, |
| 70. | గోవిందస్య పంచపదం జపంతి | ,, |
| 71. | తేషాం దర్శయే దాత్మరూపం | ,, |

72. తస్మాన్ముముక్షుః ,,
73. అభ్యాసే నిత్య శాంత్యై ,,
74. గోవిందస్య మనవో మానవానాం రక్షతి ,,
75. బ్రహ్మ సదనం చరతోమే ధ్యాతః ,,

# 17

ది. 18-6-1980 బుధవారం సాయంత్రం 4 గం॥ మరియు 27-8-1980 నాడు శ్రీ స్వామివారు ప్రసాదించిన శ్రీ గురు అష్టోత్తర శతనామమాల)

1. ఓం శ్రీనాధా గురు మహరాజా
2. చక్రపాణీ ,,
3. ఆత్మానందా ,,
4. పరమానందా ,,
5. పరబ్రహ్మరూపా ,,
6. కృష్ణాయేతీ ,,
7. శ్రీ కృష్ణో బ్రహ్మచారీ ,,
8. శ్రీ కృష్ణాయ నమో ,,
9. తేజోరూపా ,,
10. త్రిజగన్మోహనా ,,
11. త్రిగుణాతీతా ,,
12. త్రిగుణ హరణా ,,
13. త్రినేత్రధారీ ,,
14. త్రయంబకేశ్వరా ,,
15. లోకేశ్వరా ,,
16. శ్యామసుందరా ,,
17. అరవిందాక్షా ,,
18. అజ్ఞానహరణా ,,
19. జ్ఞానమూర్తీ ,,
20. చైతన్యరూపా ,,
21. సచ్చిదానందరూపా ,,
22. సదానందరూపా ,,
23. సాక్షిస్వరూపా ,,

| | | |
|---|---|---|
| 24. | కమలనయనా | ,, |
| 25. | కామహరణా | ,, |
| 26. | షడ్గుణ హరణా | గురుమహరాజా |
| 27. | షడధ్వాతీతా | ,, |
| 28. | షడాధారా | ,, |
| 29. | నిర్వికల్పా | ,, |
| 30. | నిస్సంగరూపా | ,, |
| 31. | నిష్కళంకా | ,, |
| 32. | నిరాధారా | ,, |
| 33. | నిర్విశేషా | ,, |
| 34. | నిర్మలాత్మా | ,, |
| 35. | నిర్వాసనా | ,, |
| 36. | నిత్యస్వరూపా | ,, |
| 37. | నిరంజనా | ,, |
| 38. | నిర్వికారా | ,, |
| 39. | నిర్విషయా | ,, |
| 40. | అచ్యుతానందా | ,, |
| 41. | అద్భుతరూపా | ,, |
| 42. | అహంకారహరణా | ,, |
| 43. | మనోజ్ఞ రూపా | ,, |
| 44. | మమకారహరణా | ,, |
| 45. | నవనీత చోరా | ,, |
| 46. | నానాత్వ హరణా | ,, |
| 47. | కమల నాభా | ,, |
| 48. | కలుష హరణా | ,, |
| 49. | ఓం కేశవా | ,, |
| 50. | ఓం నారాయణా | ,, |
| 51. | ఓం మాధవా | ,, |
| 52. | ఓం గోవిందా | ,, |
| 53. | ఓం విష్ణవే | ,, |

| | | |
|---|---|---|
| 54. | ఓం మధుసూదనా | ,, |
| 55. | ఓం త్రివిక్రమా | ,, |
| 56. | ఓం వామనాయ | గురుమహరాజా |
| 57. | ఓం శ్రీధరా | ,, |
| 58. | ఓం హృషీకేశా | ,, |
| 59. | ఓం పద్మనాభా | ,, |
| 60. | ఓం దామోదరా | ,, |
| 61. | ఓం సంకర్షణా | ,, |
| 62. | ఓం వాసుదేవా | ,, |
| 63. | ఓం ప్రద్యుమ్నా | ,, |
| 64. | ఓం అనిరుద్ధా | ,, |
| 65. | ఓం పురుషోత్తమా | ,, |
| 66. | ఓం అధోక్షజా | ,, |
| 67. | ఓం నారసింహా | ,, |
| 68. | ఓం అచ్యుతా | ,, |
| 69. | ఓం జనార్దనా | ,, |
| 70. | ఓం ఉపేంద్రా | ,, |
| 71. | ఓం హరా | ,, |
| 72. | ఓం శ్రీకృష్ణా | ,, |
| 73. | ఓం హరి హర రూపా | ,, |
| 74. | ఓం కాలస్వరూపా | ,, |
| 75. | ఓం కాలాతీతా | ,, |
| 76. | ఓం వేదాతీతా | ,, |
| 77. | ఓం వేదోద్ధారా | ,, |
| 78. | ఓం వేద స్వరూపా | ,, |
| 79. | ఓం కాళీ స్వరూపా | ,, |
| 80. | ఓం కలి కలుష హరణా | ,, |
| 81. | ఓం కమనీయ రూపా | ,, |
| 82. | ఓం కాంతా కనకవర్జిత | ,, |
| 83. | ఓం ఆనంద నిలయా | ,, |

| | | |
|---|---|---|
| 84. | ఓం అద్వైత బోధా | ,, |
| 85. | ఓం ఆత్మ స్వరూపా | ,, |
| 86. | ఓం అవిద్యాహరణా | గురుమహారాజా |
| 87. | ఓం భక్త చందనా | ,, |
| 88. | ఓం భావనాతీతా | ,, |
| 89. | ఓం మితభాషిణే | ,, |
| 90. | ఓం విశ్వాదర్శక పూరుషా | ,, |
| 91. | ఓం విశ్వనాథా | ,, |
| 92. | ఓం మోక్ష ప్రదాతా | ,, |
| 93. | ఓం స్వప్రకాశా | ,, |
| 94. | ఓం నాదాతీతా | ,, |
| 95. | ఓం త్రికాలజ్ఞా | ,, |
| 96. | ఓం త్రిమూర్తి రూపా | ,, |
| 97. | ఓం త్రిమూర్త్యాతీతా | ,, |
| 98. | ఓం మంత్రమూర్తయే | ,, |
| 99. | ఓం దయాసింధూ | ,, |
| 100. | ఓం దీనోద్ధారా | ,, |
| 101. | ఓం లక్ష్యార్థ రూపా | ,, |
| 102. | ఓం లీలా మానుష రూపా | ,, |
| 103. | ఓం సర్వదేవస్వరూపా | ,, |
| 104. | ఓం సకల తత్త్వాత్మ రూపా | ,, |
| 105. | ఓం విశ్వాంతర్యామీ | ,, |
| 106. | ఓం విశ్వరూపా | ,, |
| 107. | ఓం హృదయాంతర్యామీ | ,, |
| 108. | ఓం జగద్గురు స్వామీ | ,, |

గురు మహారాజా - గురు జైజై
గురు మహారాజా - గురు జైజై
గురు మహారాజ్ - గురు మహారాజ్
గురు దేవో - సద్గురు మహారాజ్

# 18

**(ది. 3-10-80 ఉదయం శ్రీ స్వామి ప్రసాదము. దానికి ది. 12-10-80 రాత్రి 11గం॥ 15ని॥ల సమయంలో శ్రీ స్వామి హైదరాబాదులో, శ్రీ లలితా త్రిశతిలోని పై నామావళికి రాగాన్ని కూర్చి, ప్రసాదించారు)**

| | | |
|---|---|---|
| 1. | కకార రూప కళ్యాణీ | జయ జయ కాళీమాయీ |
| 2. | కళ్యాణ గుణ శాలినీ | జయ జయ కాళీమాయీ |
| 3. | కళ్యాణ శైల నిలయా | ,, |
| 4. | కమనీయా కళావతీ | ,, |
| 5. | కమలాక్షీ కల్మషఘ్ని | ,, |
| 6. | కరుణామృత సాగరా | ,, |
| 7. | కదంబ కాననావాసా | ,, |
| 8. | కదంబ కుసుమ ప్రియా | ,, |
| 9. | కలిదోషహరా | ,, |
| 10. | కంజ లోచనా | ,, |
| 11. | కగ్ర విగ్రహా | ,, |
| 12. | కర్మాది సాక్షిణీ | ,, |
| 13. | కారయిత్రీ | ,, |
| 14. | కర్మఫల ప్రదా | ,, |
| 15. | హ్రీంకార రూపా | ,, |
| 16. | హ్రీంకార నిలయా | ,, |
| 17. | హ్రీం పద ప్రియా | ,, |
| 18. | హ్రీం కార బీజా | ,, |
| 19. | హ్రీంకార మంత్రా | ,, |
| 20. | హ్రీంకార లక్షణా | ,, |
| 21. | హ్రీం విభూషణా | ,, |
| 22. | హ్రీంకార వాచ్యా | ,, |
| 23. | హ్రీంకార పూజ్యా | ,, |
| 24. | హ్రీంకార పీఠికా | ,, |
| 25. | హ్రీంకార వేద్యా | ,, |
| 26. | హ్రీంకార చింత్యా | ,, |

| | | |
|---|---|---|
| 27. | హ్రీం హ్రీం శరీరిణీ | ,, |
| 28. | హ్రీం పదారాధ్యా | ,, |
| 29. | హ్రీం పదాభిదా | ,, |
| 30. | హరప్రియా హరారాధ్యా | ,, |
| 31. | హరబ్రహ్మేంద్ర సేవితా | ,, |
| 32. | హత్యాది పాప శమనీ | జయ జయ కాళీమాయీ |
| 33. | హరి దశ్వాది సేవితా | ,, |
| 34. | సాకార రూపా సర్వజ్ఞా | ,, |
| 35. | సర్వేశీ సర్వమంగళా | ,, |
| 36. | సర్వానవద్యా | ,, |
| 37. | సర్వాంగ సుందరీ | ,, |
| 38. | సర్వసాక్షిణీ | ,, |
| 39. | సర్వత్మికా | ,, |
| 40. | సర్వ సౌఖ్యదాత్రీ | ,, |
| 41. | సర్వాధారా సర్వగతా | ,, |
| 42. | సర్వావగుణ వర్జితా | ,, |
| 43. | సర్వాభరణ భూషితా | ,, |
| 44. | కస్తూరీ తిలకోజ్జ్వలా | ,, |
| 45. | హంసమంత్రార్థ రూపిణీ | ,, |
| 46. | లావణ్యా శాలినీ | ,, |
| 47. | కామేశ్వర మనః ప్రియా | ,, |
| 48. | కామేశ్వర విలాసినీ | ,, |
| 49. | కామేశ్వర ప్రణయినీ | ,, |
| 50. | కామేశ్వర విమోహనీ | ,, |

## 19

| | | | |
|---|---|---|---|
| ఆనందరామ | జై జై | - | గురు మహరాజ జై జై |
| హరి నారాయణ | ,, | - | గురు మహరాజ జై జై |
| హరి గోవింద | ,, | - | గురు మహరాజ జై జై |
| శ్రీ కృష్ణ | ,, | - | గురు మహరాజ జై జై |
| చైతన్య రూప | ,, | - | గురు మహరాజ జై జై |

| | | | |
|---|---|---|---|
| నిరాకారా | ,, | - | గురు మహరాజ జై జై |
| నిర్వికల్ప | ,, | - | గురు మహరాజ జై జై |
| జ్ఞానదేవ | ,, | - | గురు మహరాజ జై జై |
| తుకారామ | ,, | - | గురు మహరాజ జై జై |
| మీరాబాయి | ,, | - | గురు మహరాజ జై జై |
| కబీర్ దాస | జై జై | - | గురు మహరాజ జై జై |
| కమాల్ దాస | ,, | - | గురు మహరాజ జై జై |
| నానాత్వ హరణ | ,, | - | గురు మహరాజ జై జై |
| నవనీత చోర | ,, | - | గురు మహరాజ జై జై |
| కమల నాభ | ,, | - | గురు మహరాజ జై జై |
| గీతాచార్య | ,, | - | గురు మహరాజ జై జై |
| జగద్గురుస్వామి | ,, | - | గురు మహరాజ జై జై |

## 20

ఓం శ్రీ రామ జయరామ జయ జయ రామా
శ్రీ రామ జయరామ జయ జయ రామా
శ్రీరామ జయరామ జయ జయ రామా

1. జయజయ రామా - జానకి రామా
2. జానకి రామా - సీతా రామా
3. సీతా రామా - పట్టాభి రామా
4. పట్టాభి రామా - కల్యాణ రామా
5. కల్యాణ రామా - కోదండ రామా
6. కోదండ రామా - అయోధ్య రామా
7. అయోధ్య రామా - కౌసల్య రామా
8. కౌసల్య రామా - దశరథ రామా
9. దశరథ రామా - శ్రీరామ జయరామ జయజయ రామా

## 21

ఓం కృష్ణ ఓం కృష్ణ కృష్ణాయ నమః
శ్యామ సుందర మదన మోహన కృష్ణాయ నమః

## 22

**(1985 తిరుపతిలో శ్రీస్వామివారు ప్రసాదించిన నామం)**

**రాగం: సారంగ మరియు యమునా కల్యాణి**

హరే రామ హరే రామ రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
రాధే శ్యామ రాధే శ్యామ
శ్యామ్ శ్యామ్ రాధే రాధే
రాధే కృష్ణ రాధే కృష్ణ
కృష్ణ కృష్ణ రాధే రాధే

## 23

**(15-6-83 వైజాగ్‌లో ఉ॥ షేవ్ చేసుకుంటున్న సమయంలో ఉ॥ 9.15కు శ్రీ స్వామివారు ప్రసాదించిన బోధ)**

మమకారములో పడకుమురా మాధవుని తలపరా జీవా ॥

1. భార్యాపుత్రుల బంధుమిత్రుల
మమకారములూ మాయలేరా
మరువకురా మాధవుని పదములు (చరణము)
మదిలో సదా నిలుపరా ॥మమ॥

2. ఇది నాది అది నాదని
విర్రవీగెదవు ఏదీ నీదికాదురా
నేను నాది దూరమైనపుడు
నీవు నీవుగా నిలిచెదవురా
ఇది నిజమురా ఇదే సత్యమురా ॥మమ॥

3. కామక్రోధ మద లోభ మోహములు
కానరాక నిను కబళించునురా
కానలేవురా సత్య మార్గమును
గురుచరణములే నిను రక్షించును ॥మమ॥

# 24

## (22-4-1985 రాత్రి వాకింగ్‌లో శ్రీ స్వామి ప్రసాదించిన పాట)

ఎవరికి తెలియగ తరమౌను బాబును
ఏ దేశమందుము ? ఏ కాలమందుము ?
ఆకాశమున కేది దేశము కాలము ?

1. ప్వ్రళించెను ప్రళయాంతమందు
ప్రభువు ఆనంద సాగరమందు
సాగరమా ? అది భక్త హృదయమా ?
తరమౌనె కనుగొన హరిహరాదులకైన ॥ఎ॥

2. వటపత్రశాయియై పసిబాలునటు తోచు
భుజగశయనుడై పురుషోత్తముడె యౌను
పత్రమా ? అది భుజంగమా ?
బాలుడందుమా ? పరమాత్ముడందుమా ? ॥ఎ॥

3. త్రికాలముల యందు ప్రకాశించును
హరియించు అజ్ఞాన అంధకారమును
ఆనంద వారిధి నతడోలలాడును
అందరిని ఆనందము ముంచి తేల్చును ॥ఎ॥

# 25

నిత్య నివేదన గొను స్వామీ
నీ భృత్యుని వేదన వినవేమీ ॥

1. ఓం శ్రీ శ్రీనివాసాయ నమః చిత్రాన్నం నివేదయామి
చిత్ర చిత్రముల చిత్రాన్నమును
చిత్తుజెసెదవు చిద్విలాసా
సత్తుచిత్తుల సందున నలిగే
చిత్తములను మరమ్మత్తు చేయరా ॥

2. ఓం శ్రీ చక్రధరాయనమః
చక్రపొంగలి నివేదయామి
చక్కచక్కగా చక్కెరపొంగలి మెక్కుచు సొక్కేమేటి దేవరా
మ్రొక్కెదరా ఈ జనన మరణముల
చిక్కుదీర్చి నీ అక్కున జేర్చర ॥

3. ఓం శ్రీవరదరాజాయనమః - వడలు నివేదయామి
సడి లేకుండా వడివడిగా
వడలు భుజించే వరదరాజా
ఒడలెరుగని మా అజ్ఞానమును
వెడల నడుపరా వెంకటరమణ

4. ఓం శ్రీ తిరుమలవాసాయనమః
తెనెతొడలు నివేదయామి
వయ్యారముగా తేనెతొడలను
చయ్యన మెక్కే వరదరాజా
సయ్యంటూ తొడగొట్టి షడ్రిపుల
సవాలు చేసి సంహరింపరా ॥

5. ఓం శ్రీ పద్మనాభాయనమః - పాయసం నివేదయామి
నేతి ఘుమఘుమల పాయసాన్నముల
ప్రీతిగ విందులు గుడిచే స్వామీ
నీతి తప్పక నిను గొల్చెడి నా
పాతకముల హరియింపవదేమి ॥

6. ఓం శ్రీ గరుడవాహనాయనమః
గారెలు నివేదయామి
గారెలు బూరెలు ఘనముగ లడ్లు
ఆరగించు ఓ అమృత స్వరూపా
గారడి సభలో చేయగ లేదా
గారవించి నను బ్రోవగరాదా ॥

## 26

జో జో గోపీలోల - జోజో నందలాలా
సుకుమార సుందరాకార - నా చిన్నారి తండ్రీ ఆ నవ్వులేమిరా
నను కన్న తండ్రీ నీవేరా
నా పుణ్యరాశి నిదురించరా ॥జో॥
బూచివాడు అందే పొంచి నాడులే
చూచి చూచి జోలెన్ వైచుకొనులే ॥జో॥
పూతనన్ సంహరించిన ముద్దులయ్యా

ప్రొద్దు పోయె నింకన్ పవ్వళించరా
నిద్ర లేచి ప్రేతల నేలుకొనగ ॥జో॥

## 27

లాలీ తనయా లాలీ

సుందర నందకుమారా - ఓ సుందర నందకుమారా
గోవర్ధన గిరిధర ఘనలీలా - గోకుల బాలా
గోపకిశోరా నిదురపో - సుకుమారా ................ అ ..................
నిర్మల భావ విచార ॥లాలీ॥
కృపాకరా పాపహరా ప్రముదిత గోపా
యాదవకుల మణి దీపా ॥జో॥

# శ్రీ గురుదేవులు మెచ్చిన పద్యరత్నములు
# “గురుపాదములాశ్రయింపుమా” పద్యములు

**1**

చం॥ శరణు పరాత్పరా! శరణు సర్వ చరాచర విశ్వరూపుడా!
శరణు గురూత్తమా! శరణు శౌరి, విరించి, శివస్వరూపుడా!
శరణు త్రిమూర్త్యతీత! భవసాగర తారక! దేవదేవ! నీ
చరణమె దిక్క“టంచు, మనసా! గురుపాదము లాశ్రయింపుమా!

**2**

చం॥ నరుడని చూచినావొ గురునాథు కృతార్థత నొందజాల వీ
శ్వరుడని నమ్మినావొ అల బ్రహ్మపదార్థ మెరుంగవచ్చు నీ
సరియగు లక్ష్యమొక్కటియె చాలును సాధన లెల్ల గూర్చు ఈ
శ్వరుడని నమ్మి, భక్తిమనసా! గురుపాదము లాశ్రయింపుమా!

**3**

ఉ॥ కంటను చూడవచ్చు పదకంజములంటి భజింపవచ్చు దా
వెంటను నడ్చివచ్చు నహో! ప్రేమగ పెట్టిన దారగించు నీ
యింటికి వచ్చి పూజ గొను నేర్పడు శంకల నూడ్చివైచు ము
క్కంటిగ తన్నెరుంగ కడగంటను బ్రోచును శ్రీగురుండు ని
న్నంటియె యున్నవాడు మనసా! గురుపాదము లాశ్రయింపుమా!

**4**

ఉ॥ ఫాలము నేల మోపి పదపద్మములే శరణన్న పాప ని
ర్మూలము సేయు నమ్ముము త్రిమూర్తుల శాపమునైన త్రిప్పగా
జాలును సద్గురుండు గురు శాపము నెవ్వడు త్రిప్పలేడు దో
సాల తలంపబోకు మనసా! గురుపాదము లాశ్రయింపుమా!

**5**

ఉ॥ దానము లేని సంపద - నిదానము లేని తపమ్ము సద్గురు
ధ్యానము లేని మంత్రము స్వతంత్రము బాసిన జాతిశక్తి వి
జ్ఞానము లేని జీవితము సార విహీనము లండ్రుగాన వి
జ్ఞాన పథమ్మెరుంగ మనసా! గురుపాదము లాశ్రయింపుమా

**6**

చం॥ గురువుల సేవ జేసినసె గోరిన విద్యల నేర్వవచ్చు స
ద్గురువుల మోసగించినను ఘోర విపత్తుల నొందకుందురే?
గురువును మోసగించి మును కృంగడె కర్ణుడు దీనినెప్పుడున్
మరువకు మంచు భక్తి మనసా! గురుపాదములాశ్రయింపుమా!

**7**

ఉ॥ "రామ! గుణాభిరామ! రణరంగ పరాక్రమభీమ! జానకీ
రామ! ప్రసన్ననామ! బుధరంజితనామ! సుధామరామ! శ్రీ
రామ దురంత దుర్భవవిరామ! సుకామ! ప్రపన్నకామ! ని
ష్కామ" యటంచు, భక్తి మనసా! గురుపాదములాశ్రయింపుమా!

**8**

ఉ॥ "అంబ మదంబ దుర్గ జగదంబ పరాంబ ఉమా త్రిశక్తి మూ
లంబ భవాని శంకర కళా భ్రమరాంబ! చిదంబ రార్ధ దే
హంబ జటాజటంబ లలితా త్రిపురాంబ! శివాని అంబ దు
ర్గాంబ" యటంచు భక్తి మనసా! గురుపాదము లాశ్రయింపుమా!

**9**

ఉ॥ "శంకర! పార్వతీ హృదయ! శంకర! శంకర! భక్తపావనా
శంకర! ఘోర దుఃఖ భవసాగర తారక! చంద్రశేఖరా!
శంకర! లోకభీకర! నిశాచర సంహర! దేవదేవ! ఓ!
సంకటనాశ"యంచు, మనసా! గురుపాదములాశ్రయింపుమా!

**అంజలి - కరుణశ్రీ**

**10**

సీ॥ పుట్టబోయెడి బుల్లి బుజ్జాయి కోసమై
పొదుగు గిన్నెకు పాలు పోసి పోసి
కలికి వెన్నెలలూరు చలువ దోసిళ్ళతో
లతలకు మారాకు లతికి యతికి
తెలవారకుండ మొగ్గల లోన జొరబడి
వింతవింతల రంగు వేసి వేసి
పూల కంచాలలో రోలంబములకు రే
పటి భోజనము సిద్ధ పరచి పరచి

తే.గీ. తీరికే లేని విశ్వ సంసార మందు
అలసి పోయితి వేమొ దేవాదిదేవ
ఒక నిమేషమ్ము కన్ను మూయుదువు గాని
రమ్ము! తెరచితి నా కుటీరమ్ము తలుపు!

## 11

సీ॥ కూర్చుండ మా యింట కురిచీలు లేవు నా
ప్రణయాంకమే సిద్ధపరప నుంటి
పాద్యమ్ము నిడ మాకు పన్నీరు లేదు నా
కన్నీళ్ళతో కాళ్ళు కడుగనుంటి
పూజింప మా వీట పుష్పాలు లేవు నా
ప్రేమాంజలులె సమర్పింపనుంటి
నైవేద్యమిడ మాకు నారికేళములేదు
హృదయమే చేతి కందీయ నుంటి
తే.గీ. లోటు రానీయనున్నంతలోన నీకు
రమ్ము దయచేయు మాత్మ పీఠమ్ము పైకి
అమృత ఝరి చిందు నీ పదాబ్జముల యందు
కోటి స్వర్గాలు మొలిపించు కొనుచు తండ్రి!

## 12

సీ॥ లోకాల చీకట్లు పోకార్ప రవిచంద్ర
దీపాల గగనాన త్రిప్పలేక
జగతిపై బడవచ్చు జలరాశి కెరటాలు
మామూలు మేరకు మడవలేక
పనిమాలి ప్రతిరోజు ప్రాణికోటుల
గుండె గడియారముల కీలు కదపలేక
అందాలు చిందు నీలాకాశ వేదిపై
చుక్కల ముగ్గులు చెక్కలేక
తే.గీ. ఎంత శ్రమ నొందు చుంటివో యేమొ స్వామి
అడుగిడితి వెట్లొ నేడు మా గడపలోన
గుండె కుదియించి నీ ముందు కుప్పవోతు
అందుకోవయ్య హృదయ పుష్పాంజలులను

## 13

సీ॥ ఆకు కోసిన వృక్ష మాకుల పడునేమొ!
ఇదె తనుపత్ర మర్పింతు స్వామి
పూలను ద్రుంచిన పూలలేమలుగునొ
ఇదె మనః పుష్ప మర్పింతు స్వామి
ఫలము ద్రుంచిన రామ చిలుకయేమలుగునో
ఇదె కర్మఫల మునర్పింతు స్వామి!
తోయంబు గొన నదీ కాయంబు లలుగునొ!
ఇదె బాష్పతోయ మర్పింతు స్వామి
తే॥ పత్రమో పుష్పమో మరి ఫలమొ జలమొ
లోటు రానీయనున్నంతలోన స్వామి
ఒకరి వస్తువులడిగి తేబోను గాని
నాది యన్నది సర్వము నీదె స్వామి!

## శ్రీసద్గురు ప్రసాదము

**(ముంజవరపు కొట్టు గ్రామములో ఉన్నపుడు శ్రీస్వామివారు మెచ్చి ప్రసాదించిన, ప్రతినిత్యము పాఠము చేయించిన పద్యరత్నములను "శ్రీ సద్గురు ప్రసాదము"గా యిచట పొందుపరచడమైనది)**

## 14

సీ॥ ఎవ్వని గుణజాల మెన్న జిహ్వలు లేక
నళిన గర్భాదులనంతుడంద్రుఁ
గోరెడు విబుధేంద్ర కోటి నొల్లక లక్ష్మి
ప్రార్థించెనెవ్వని పాదరజము
బ్రహ్మయెవ్వని పాదపద్మంబు గడిగిన
జలము ధన్యత జేసె జగమునెల్ల
భగవంతుడనియెడి భద్ర శబ్దమునకు
నెవ్వడర్థాకృతి నేపు మిగిలె
ఆ.వె. నేమహాత్ము నాశ్రయించి శరీరాది
సంగకోటి నెల్ల సంహరించి
ప్రాభవమున మునుల పారమహత్వంబు
నొంది తిరిగి రాక యుందు రెలమి

## 15

సీ. నారాయణుని దివ్య నామాక్షరములపై కరుగని మనములు కఠిన శిలలు
మురవైరి కథలకు ముదితాశ్రు రోమాంచ మిళితమై యుండని మేను మొద్దు
చక్రికి మ్రొక్కని జడుని యౌదలనున్న కనక కిరీటంబు కట్టెమోపు
మాధవార్పితముగా మనని మానవు సిరి వనదుర్గ చంద్రికా వైభవంబు
ఆ.వె. కైట భారి భజన కలిగి యుండని వాడు గాలిలోన నుండి కదలు శవము
కమల నాభుపదము కననివాని బ్రతుకు పసిడి కాయలోని ప్రాణిబతుకు

## 16

సీ॥ మందార మకరంద మాధుర్యమునఁదేలు మధుపంబువోవునే మదనములకు
నిర్మల మందాకినీ వీచికలఁదూఁగు రాయంచ సనునె తరంగిణులకు
లలిత రసాలపల్లవ ఖాది యై చొక్కు కోయిల సేరునే కుటజములకుఁ
బూర్ణేందు చంద్రికా స్ఫురిత చకోరక మరుగునే సాంద్ర నీహారములకు
తే. అంబుజోదర దివ్యపాదారవింద
చింత నా మృత పానవిశేష మత్త
చిత్త మేరీతి నితరంబుఁ జేరనేర్చు
వినుతగుణశీల । మాటలు వేయునేల ?

## 17

శా॥ పానీయంబులు ద్రావుచున్ గుడుచుచున్ భాషింపుచున్ హాసలీ
లా నిద్రాదులు సేయుచున్ దిరుగుచున్ లక్షింపుచున్ సంతత
శ్రీ నారాయణ పాదపద్మయుగళీ చింతామృతాస్వాద సం
ధానుండై మఱచెన్ సురారిసుతుఁ డేత ద్విశ్వమున్ భూవరా !

## 18

సీ॥ శ్రీవల్లభుఁడుదన్నుఁ జేరిన యట్లైన చెలికాంఁడ్ర నెవ్వరిఁ జేరమఱచు
నసురారి దనమ్రోల నాడిన యట్లైన నసురబాలుర తోడ నాడమఱచు
భక్తవత్సలుఁడు సంభాషించి నట్లైన పరభాషలకు మాఱుపలుక మఱచు
సురవంద్యుఁ దనలోనఁ జూచిన యట్లైనఁ జొక్కి సమస్తంబు జూడమఱచు
తే.గి. హరిపదాంభోజయుగ చింతనామృతమున
నంతరంగంబు నిండినట్లైన నతఁడు
నిత్య పరిపూర్ణుఁడగుచు నన్నియును మఱచి
జడత లేకయు నుండును జడుని భంగి

## 19

సీ. నీ నామమంత్రంబు నిత్యంబు జపియింప
కష్టనష్టంబులు కలుగ బోవు
నీ దివ్యపాదంబులే దిక్కనుచునమ్మ
తాపంబు లిక తల చూపలేవు
నీ మూర్తి మదిలోన నిల్పి ధ్యానించిన
జన్మ కర్మాదులు సమసి పోవు
నిఖిలంబు నీవని నిజభక్తి సేవింప
నరకాది బాధలెన్నటికిరావు
తే.గి. ఎరిగి సేవింపవలెగాని ఈశ నిన్ను
కామధేనువు కల్ప వృక్షంబె గాక
మేటి చింతామణియు నీకు సాటియగునె
తండ్రి నిన్ను వర్ణింపగ తరమె నాకు ॥

## 20

సీ. దేహమే నిజమైన దేవాలయం బని
పరమభక్తుడెపుడు అరయుచుండు
దేవుని ధ్యానమే పావనంబని యెంచి
భక్తుడు ధ్యానియై బరగుచుండు
ఆత్మ స్వరూపమే అఖిలభూతములంచు
భక్తుడన్నిట సమభావముంచి
తన రూపమే సత్య దైవతంబని యెంచి
పాపంబుచేయడు భక్తుడెపుడు
తే.గి. భుక్తి కొరకిల నెందరో భక్తి జూపె
దరు కపటభక్తి నెందరో అభినయింత్రు
అకట నిజమైన భక్తుని అరసి జూడ
దివ్యకాంతులు మోమున తేజరిల్లు ॥

## 21

సీ॥ ఆత్మ వెళ్ళిన దేహ మగ్రిహోత్రుని పాలు
కఠిన శల్యము లెల్ల గంగపాలు
మీద కప్పిన బట్ట మేటి చాకలి పాలు

ఇల్లు సొమ్ము మంచములెల్ల ఇతరుల పాలు
కొడుకులు వండిన కూడు కాకుల పాలు
భ్రష్ట పెండ్లామున్న పరుల పాలు
పాపము లొనరించు జీవుడు యముని పాలు
ఏది తన వెంట రాదురా ఎరుగు మూఢ ॥

## 22

చం॥ ప్రబలి కఫంబు కంఠమున బాధలు పెట్టెడివేళ జూపరుల్
గబగబ బైట పెట్టుడిక కార్యము లేదను వేళ కింకరుల్
దబదబ ప్రాణవాయువులు లాగెడు వేళను నాలుచుట్టముల్
లబలబలాడు వేళల తలంపగవచ్చునె రామనామమున్ ॥

## 23

సీ. విష్ణు కీర్తనములు వినని కర్ణంబులు కొండల బిలములు కువలయేశ
చక్రి పద్యంబులు చదువని జిహ్వలు కప్పల జిహ్వలు కౌరవేంద్ర
శ్రీ మనోనాథు వీక్షింపని కన్నులు కేకి పించాక్షులు కీర్తిదయిత
కమలాక్షు పూజకుఁ గాని హస్తంబులు శవము హస్తంబులు సత్యవచన
ఆ. హరి పద తులసీద ళామోదరతి లేని, ముక్కు పందిముక్కు ముని చరిత్ర
గరుడగమను భజనగతి లేని పదములు, పాదపముల పాదపటల మనఘ

## 24

సీ. దంతంబు లూడునన్ చింతపుట్టకమున్న
కనుదోయి మసకలు గనకమున్న
ముడుతలచే మేను ముడతలాడక మున్న
వడకునకాల్ తడబడకమున్న
పెండ్లాము తా కడగండ్లు పెట్టకమున్న
నందనుల్ తను జూచి నగకమున్న
గద్దించు బుడుతలు బుద్ధి చెప్పకమున్న
చెడు రోగమున తెల్వి చెడకమున్న
తే.గి. పూని వైద్యుండు తా జెప్పి పోకమున్న
కాలభట దర్శనమ్మది గాకమున్న
రామ శ్రీరామ శ్రీరామ రామయనుచు
ధ్యానమొనరించు వాడె పో ధన్యతముడు ॥

## 25

సీ. పడుచుదనంబెల్ల భగ్నమై దేహంబు
ముడుతలు ముడుతలై మొనయు వేళ
కఫవాత పిత్తాదికములధికమ్ములై
యెంతయుతను నలయించు వేళ
అమృతోపమానమంచనుకొన్న తన భార్య
తను జేర శంకించి చనెడు వేళ
బంధు జనము నాల్గు ప్రక్కల నుండి స్వ
లాభంబు లెల్ల తలంచు వేళ
తే.గీ. క్షణములో ప్రాణమిక దిగజారు వేళ
రాముడే రఘురాముడే రక్షకుండు
చూడగా నాస్తినంత పంచుకొనువారు
రక్షకులుగారు రాముడే రక్షకుండు ॥

## 26

సీ. నీనామ భజనంబునే తలంపగ మనం
బుయ్యాల జంపాల లూగుచుండు
తావక చరితంబు తలచెడిచో చిత్త
ముయ్యాల జంపాల లూగుచుండు
నీ గుణకీర్తనంబే గణింపగనెద
యుయ్యాల జంపాల లూగుచుండు
త్వత్సుంద రాకృతిం దలచెడిచో డెంద
ముయ్యాల జంపాల లూగుచుండు
తే.గీ. యేమి నా పాపమో గాని రామచంద్ర
ఎవ్వరో లోననొకరుండి యిట్లు నన్ను
చెరచుచున్నట్లు దోచె రక్షింపరాదె
రామ శ్రీరామ కోదండరామ చంద్ర ॥

## 27

సీ॥ కల్పింతు వొక వేళ కమలాసనుండవై
సర్వచరాచర జాలములను

పోషింతు వొకవేళ పురుషోత్తముండవై
ప్రాణికోటులనెల్ల పరమ కృపను
హరియింతు వొకవేళ గరళకంఠుండవై
సకల ప్రపంచంబు క్షణములోన
నెట్టి వారలకైన నెరుగని విధమున
నుందువొక్కండవై ఒక్కవేళ
తే.గీ. భళిర? ఏమందు నీ ప్రజ్ఞ పరమ పురుష
వర్ణనము సేయ నేనెంత వాడనయ్య
నన్ను కాపాడుమయ్య అనాథ నాథ
రామభద్రాద్రి రామ శ్రీరామరామ

## 28

సీ. శ్రీ మనోహర సురార్చిత సింధు గంభీర
భక్త వత్సల కోటి భాను తేజ
కంజనేత్ర హిరణ్యాకశ్యపాంతక శూర
సాధు రక్షణ శంఖు చక్ర హస్త
ప్రహ్లాదవరద పాప ధ్వంస సర్వేశ
క్షీరసాగర శాయి కృష్ణవర్ణ
పక్షివాహన నీలభ్రమర కుంతలజాల
పల్లవారుణ పాదపద్మయుగళ
తే.గీ. చారు శ్రీ చందనాగరు చర్చితాంగ
కుంద కుట్మల దంత వైకుంఠధామ !
భూషణ వికాస శ్రీధర్మపురి నివాస
దుష్ట సంహార నరసింహ! దురితదూర!

# శ్రీ గురు కీర్తనలు

## 1

॥శ్లో॥ ధ్యానమూలం గురోర్మూర్తిః
పూజామూలం గురోః పదం
మంత్ర మూలం గురోర్వాక్యం
ముక్తి మూలం గురోః కృపా
నారాయణ సమారంభాం
శంకరాచార్య మధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం
వందే గురు పరం పరాం ॥

## 2

**(పూజ్య శ్రీ మాతాజీ విరచితం)**

1. సద్గురు ప్రభో -సద్గురు ప్రభో -అస్మదాచార్య గురు సద్గురు ప్రభో
భవతారణ గురు - సద్గురు ప్రభో
అనంత వైభవ - సద్గురు ప్రభో
ఆచార్యేంద్ర - సద్గురు ప్రభో ॥స॥

2. అఖండ తేజా - సద్గురు ప్రభో
అనంత రూపా - సద్గురు ప్రభో
అద్వైత బోధా - సద్గురు ప్రభో
అనంత నామా - సద్గురు ప్రభో ॥స॥

3. కలికలుష హరణ - సద్గురు ప్రభో
కాళీప్రసాదా - సద్గురు ప్రభో
కరుణాసాగర - సద్గురు ప్రభో
అజ్ఞాన హరణా - సద్గురు ప్రభో ॥స॥

4. ఆత్మ స్వరూపా - సద్గురు ప్రభో
చైతన్య రూపా - సద్గురు ప్రభో
సకల జీవనాధారా - సద్గురు ప్రభో
ప్రేమ స్వరూపా - సద్గురు ప్రభో ॥స॥

5. ఆది శంకరగురు - సద్గురు ప్రభో

దక్షిణామూర్తి - సద్గురు ప్రభో
దత్తాత్రేయగురు - సద్గురు ప్రభో
కాళీ ప్రసాదా - సద్గురు ప్రభో ॥స॥

## 3

హంసశివస్సోహం - పరమహంస శివస్సోహం
పరమహంస సుకుమార భావ సమూహం
1. సంశయ రహిత అద్వైత తత్వ భాసమాన
సూచన మంత్ర వ్యూహం ॥హం॥
2. నాద బ్రహ్మాసక్త వినోదం
వేదాంత రహస్యార్థ ప్రబోధం
ఆది శంకరాచార్యా z మోదం
హనుమత్కాళీ వరప్రసాదం ॥హం॥

## 4

జయ జయ బాబు శ్రీ బాబు
కాళికా తనయ జై జయహో
1. సుందరనామా సూనృతకామా
సుగుణధామ సూర్యాన్వయ సోమా
జ్ఞానప్రదాయక కరుణాధామా
కరుణాసాగర సాధుపావన
2. సరసిజ నయన సుందర వదన
నిరుపమాన దరహాస విలాసా
మహావిక్రమా ఆశ్రిత చరణా
కరుణాసాగర కాళీప్రసాదా

## 5

రావా గురుదేవా మాధవా
రావా గురుదేవా
1. (సర్వ) సకలసృష్టి స్థితి లయ కారణ
సర్వ జగదోద్ధారణ రమణా
సర్వ సగుణ నిర్గుణ భూషణ సర్వ కారణా
రాజా మహారాజా రాజా రాజిత వైరాగ్య తేజ

సచ్చిదానంద విలోల
హే ప్రభో కాళీ ప్రసాద
2. శ్రీ కాళీ ప్రియపుత్ర
సర్వాధ్యాత్మిక దివ్య చరిత్ర
సర్వమానవలోక పవిత్ర
సర్వనుతి పాత్ర
నిరుపమ గుణగణ దివ్య వికాస
భారత జననీ భాగ్య విశేష
పరమపురుష అవతార వరిష్ట
ఈశ్వరా కాళీప్రసాదా, ఈశ్వరా శ్రీ గురుదేవ
3. అనుపమానంద స్వరూపా
అనయము మది నిన్నేవేడెద
తనయును నను చేరగ దీసి కనికరింపవే
నీవే గురువు నీవే దైవము
నీవే సర్వమటంచు నమ్మితి
అనుభవానందము నిమ్మా
హరిహరా కాళీప్రసాదా
హరిహరా శ్రీ గురుదేవా

## 6

కాళీ ప్రసాద రార - మము కన్న తండ్రీ రారా
కామితములీడేర్చ - మా కల్ప తరువైరారా
1. సామగానలోల - సరసీరుహాక్షరారా
తామరస నయన - తత్వస్వరూప రారా
2. కాళీ వన విహార - బృందావనధామ రారా
కాలి అందెలు ఘల్లుమన - మెల్లమెల్లగ రారా
3. ఆది మూల బ్రహ్మ - అఖండ తేజ రారా
బోధ చేయ సమయము - భువనైక మోహన రారా
4. ముద్దు గారె మోముతో - నీ సొంపు చూతురారా
పంచదార చిలుక - నాతో పలుకుదువు రారా
5. నీటైన బొట్టుతోను - నిగనిగ లాడే కురులతో

ధగధగమను హారాలతో - కిలకిలలాడుతు రారా - కళకళలాడుతు రారా

6. శివుడు మాధవుడు రాముడు కృష్ణుడు వెంకటేశ్వరుడు
పాండురంగడు హనుమ బుద్ధ గురునానక్ ఏసు అల్లా సాయి
తానని తెల్పగ ॥కాళీ॥

7. వేదార్థమ్ములసారమంతను - సర్వమతమ్ముల సమానత్వమును
సర్వజీవ సౌభాతృత్వమును సత్యశాంతి దయ ప్రేమను చాటగ తెలుపగ

## 7

శ్రీ కాళీతనయా కాళీప్రసాదా
బాబూ రావా సద్గురుదేవా........

1. మూర్తిత్రయ స్వరూపా మూలకారణా
హే ఆదికారణా జగత్కారణా
సచ్చిదానందా చిన్మయ రూపా.......... ॥శ్రీ॥

2. అద్వైత స్థాపన అనంతరూపా
అఖండరూపా అమృతరూపా
భక్తోద్ధరణా భవభయహరణా ॥శ్రీ॥

3. లీలావతారా మానుషవేషా
మాయా మానుషవేషా
ప్రేమావతార హృదయనివాస ॥శ్రీ॥

## 8

ఓం గురుబాబు శ్రీ గురు బాబు మా హృదయబాబు జోహార్
మా హృదయ బాబు జోహార్। మా హృదయ బాబు జైజై

1. గురుబ్రహ్మ నీవె గురు విష్ణు నీవె గురు శివుడ నీవె బాబు
మా సృష్టి నీదె మా స్థితియు నీవె మా లయము నీలో బాబు

2. మా తల్లి నీవె మా తండ్రి నీవె గురుదైవమీవె బాబు
మా శక్తి నీదె మా యుక్తి నీదె మా భుక్తి నీదె బాబు

3. మా భక్తి నీవె మా ముక్తి నీవె అనురక్తి నీవె బాబు
మా రామ నీవె మా శ్యామ నీవె మా ప్రేమ నీవె బాబు

4. మా యోగం నీవె మా భోగం నీవె అనురాగం నీవె బాబు
నా పాట నీది నా మాట నీది నా బాట నీది బాబు

5. మా ప్రాణం నీవె మా ధ్యానం నీవె మా జ్ఞానం నీవె బాబు

మా పతియు నీవె మా గతియు నీవె ఓ యతివరేణ్య బాబు
6. మా విద్య నీవె మా బుద్ధి నీవె మా సిద్ధి నీవె బాబు
మా కలిమి నీవె మా బలిమి నీవె మా చెలిమి నీవె బాబు
7. నా తనువు నీదె నా మనసు నీదె నా ధనము నీదె బాబు
ఓం గురు బాబు, శ్రీగురు బాబు, సమర్థ సద్గురు కాళీబాబు
ఓం గురు, శ్రీగురు, జయ గురు బాబు, సచ్చిదానంద గురు
సద్గురు బాబు

## 9

జయహో బాబు బృందావన
జై కాళీ ప్రసాదా బృందావన
శ్రీ గురుదేవ జగద్గురు దేవ
1. అనంతరూపా అనంతనామా
అంతర్యామీ ఆప్త బంధో
అనంత వైభవ ఆత్మ రూపా ॥జయ॥
2. భక్తవత్సలా భవభయ హరణా
దీనజనావన ధర్మ పరాయణ
ఆర్తి నివారణ ఆశ్రిత పోషణ ॥జయ॥
3. లీలా సృష్టి స్థితి లయ కారణ
కారణ కారణ తారణ తారణ
అనుక్షణ శిక్షణ పరీక్షణ రక్షణ
జయహో బాబు బృందావనా

## 10

జయతిహే గుణశీల
సద్గురునాథ పరమ దయానిధే ॥
(మమ) కలుష భంజన చిత్తరంజన
కరుణహాస విలాస హే ॥
1. కమలముఖ కర - కమలలోచన
కమల ప్రాణ - సుచరణ హే
వనమాలి భృగుపద శ్రీనివాస
విశాల శుభగ సువక్ష హే ॥

2. నవనీతప్రియ నానాత్వహర
నవ గోపికా నవమార హే
నవ బృంద నవనవ రాధికా నవ
భావ భంగిమ నటన హే ॥

3. జయతి హృదిరస రసికజన
సంభావితద్భుత గీత హే
జయ జయతి జయ హరిదాస శ్యామ
మనోహరాకృతి మధుర హే ॥
రాధే కృష్ణ జై - కృష్ణ మురారి జై
రాధే గోవింద - జయ రాధే రాధే

# 11

ఓ జగదాధారా నీ దర్శనముచే
పావనమాయెను మా హృదయం
ఓ దీనబాంధవ ఓ ఆపద్బాంధవా
మా పూజలు గొని దీవింపుమయా ఓ దీనబాంధవా ఓ ఆపద్బాంధవ ॥దీ॥

1. తలచిన వెంటనే దర్శనమిచ్చే
పరమాత్మ స్వరూపుడవు
నీ పాదంబులె గతియని నమ్మిన
దీనుల బ్రోచుట భారమా

2. తల్లి తండ్రి గురు దైవమ్మని నిన్నే నమ్మియుంటిని
నీ పాదంబులె గతియని నమ్మిన దీనుల బ్రోచుట భారమా
కరుణాయె యుండిన చాలు దయతో నేలుము పరమాత్మా॥ఓ దీన॥

# 12

కొలువై వున్నాడు నేడే సద్గురు దేవుడు
సద్గురు దేవుడు - జగద్గురు దేవుడు
సాధకులతో తత్త్వవేత్తలతో
కళకళకళలాడు సభలో
వేదవిదులు సాధు సంతులతో
ధీటుగ నిండైన సభలో

1. ప్రళయాంతమున స్వామి వటపత్రశాయియై

సకలము సృజియించె బ్రహ్మగ తానై
ఆ సృష్టిని పోషించె నారాయణుడై
లయకారకుడౌ శివుడే గురుడై ................. ॥కొలు॥

2. దశవిధ రూపులతో శ్రీరామకృష్ణులై
కృతయుగమున స్వామి దక్షిణామూర్తియై
త్రేతాయుగమున దత్తాత్రేయుడై
ద్వాపరమందున వేదవ్యాసుడై
కలియుగమున ఆది శంకరుడే కాళీ ప్రసాదుడై ॥కొలు॥

3. అన్ని రూపాల వాడే అనంత నామములతో
ఆది మధ్యాంత రహితుడై అందరి మనసు తెలిసి
అవ్యాజ ప్రేమతో ఆదరించి అక్కున జేర్చి
అమ్మగతానై అమృత వాక్కులతో
అద్వైత బోధ చేసే ఆత్మ స్వరూపుడు

## 13

కీర్తించెద దేవా !
కాళికా తనయ నిను కీర్తించెద ॥

1. సాష్టాంగ మొసగి జయనా జైధ్వానములతో
జయ జయ జయ జయ జయ మహాత్మయని ॥

2. నీ మహిమ జూచి నతితో నీ వెలుగు గాంచి
శుభము శుభము సదా శుభము దేవ యని ॥

3. పాదాకొరగి అనుభవ వాక్యాల నడచి
మంగళమగు జయ మంగళాధిపతి ॥

## 14

యమునాతీర విహారి - బృందావన సంచారీ
గోపీ కృష్ణ మురారి - రాధా హృదయ విహారీ

1. కాళీ ప్రియ మానసపుత్రా - కామాది షడ్గుణ హరణా
కాళీవన విహారా - బృంద స్థిత ప్రకాశా ॥య॥

2. కాళీ ప్రియ మానసపుత్రా - కామాది షడ్గుణ హరణా
ఆర్తత్రాణ పరాయణా - ఆగమాది సన్నుత చరణా
అగణిత గుణ గణ వైభవా - ఆది మధ్యాంత ప్రకాశా ॥య॥

## (పూజ్య శ్రీ మాతాజీ విరచితం)

## 15

రాగదే చిత్తమా శ్రీ ప్రసాదుని గొలువ
లోకాలు వెదకినా సోకునే పోలగా ॥
లోక కళ్యాణమై - లీల దేహము దాల్చి
సాకార బ్రహ్మంబు సాక్షియును నీతడే ॥

1. వేదంతములలోన - వేదితవ్యంబైన
శాస్త్రాలచో బహుళ - సంకీర్త్యమైయున్న
మౌనీంద్రకోటిచే - ధ్యానింపబడుచున్న
బ్రహ్మమే ఈతండు - భ్రమయేల వేవేగ ॥

2. ప్రేమవాహిని యితడు - కామధేనువె యితడు
కామదూరుని చేసి - కడుతేర్చు తెలియవె
మోహశృంఖల జిక్కి ॥మొరలేపెట్టనింకేల
పట్టవే బంగారు - పాదపద్మములనూ ॥

3. గణియింపగారాని కళ్యాణ గుణములను
ఎనలేని సుజ్ఞాన దినమణి ప్రభలతో
అనుభవానంద మధురామృతో దధిలోన
మునుగగా కరుగగా తనుమరచి పోవగ ॥

## 16

ఆనందమయ జీవనా - పరమానందమయ జీవనా
పరమానందకర భక్త లోక పావన సంతతానందమయ జీవనా

1. గానవిలోల విజ్ఞాన బంధుర శీల
కామిత మందార కనకాద్రి సమధీర ॥ఆ॥

2. మూర్తిత్రయ స్వరూపా ........ (సద్గురు) మూర్తిత్రయ స్వరూపా
దుర్భర పాప తాప నిర్జిత పంచరోప సుగుణ కలాప
ఆర్తజనానీక బంధు దయాసింధు
అద్వైత మార్గానుగామి సద్గురు స్వామి ॥ఆ॥

3. కాళీ ప్రసాదాహ్వాయా - చిదానంద కేళీ విలాసైక ధౌరేయ మహనీయ
కాళీ పదాంభోజ సేవాసమాసక్త

కమనీయ హృదయారవిందా నమస్తే ॥ఆ॥

## 17

గురువెంతో మంచివారు గురుతులెన్నో తెలిపినారు
అరమరయు లేక నన్ను హరిచెంతకు చేర్చినారు
1. మూడూ గుణంబులను మొదలంటా నరికినారు
మూటికినీ సాక్షియైన ముక్తిని చూపించినారు ॥గురు॥
2. షట్చ్రక్రముల మధ్య సందులను తెలిపినారు
సందూ గొందూలు నిండి సాక్షాత్కరించినారు ॥గురు॥
3. ఎన్నెన్నో తెలిపినారు ఎవ్వరికీ సాటిరారు
మరచిననూ మరపురారు మహానుభావులేను ॥గురు॥

## 18

కాళీవనాధీశ గురు శ్రీప్రసాదా
బృందావనా పూర్ణచంద్రా సుధీంద్రా
1. నీ చరణ పంకజము నీ నామ రూపమ్ము
నీ ధ్యానమే సలిపి మది నిలిపి నామయ్యా
దీనావనాదేవ జ్ఞానేశరావయ్యా
నీసాటి గురుదేవుడీ జగతి లేడయ్యా !
2. నీ దాసదాసులము నిను చేర నిలిచేము
మా హృదయ వీణలను పలికింప రావయ్యా
జన్మ తరియించుటకు ఆధారమీవయ్యా
ఇహ పరములొసగి మము దరిజేర్చుకోవయ్యా ॥కాళీ॥

## 19

గురువును మించిన దైవము లేదు వినరా మానవుడా
గురుపాదమ్ములు నమ్మిన వారికి సద్గతి దొరకునురా
1. గురువే బ్రహ్మ గురువే విష్ణువు గురువే యీశుడని
గురువే ఆ పరబ్రహ్మమని తెలిసినవాడు
చదువులలోని సారమంతా హృద్గతమయ్యేను
వేదములలోని జ్ఞానమంతా విదితంబయ్యేను
2. సర్వలోకములు గురుడే భవరోగ వైద్యుడు గురుడే
విద్యల పెన్నిధి గురుడే జగద్వంద్యుడు గురుడే

గురువాక్కులే వేద మంత్రములు
గురు కృపయే మోక్ష సాధనము
మంగళకరుడు మహనీయాత్ముడు
జ్ఞానసాగరుడు భక్తవత్సలుడు ॥గురువు॥

## 20

గురుపాద స్మరణే సుఖం
సద్గురుపాద స్మరణే సుఖం ॥
భవసాగరమున నావయైన ॥సద్గురు పాద॥

1. జగతికి తానే జ్యోతి యటంచును
జ్ఞాతయై తెలిపిన ఘనుడౌ ॥స॥

2. నిరవధి సుఖదం నిర్మల రూపం
వేద విహితమైన బ్రహ్మానందం ॥స॥

3. అనవరతము నీ చరణ కమలములే
స్థిరమని నమ్మిన దాసులమగు మాకు ॥స॥

## 21

నిర్మల హృదయ విరాజిత చరణం
సకల చరాచర వ్యాపక చరణం
భవసాగర ఉద్ధారణ చరణం
శ్రీగురు చరణం ప్రణమామ్యహం
మమ మానస భజరే గురు చరణం
శ్రీ గురు చరణం ప్రణమామ్యహం
శ్రీ కాళీమాత చరణం ప్రణమామ్యహం
శ్రీ శివగురు చరణం ప్రణమామ్యహం
శ్రీ రామగురు చరణం ప్రణమామ్యహం
శ్రీ సీతారామ చరణం ప్రణమామ్యహం
శ్రీ రాధాకృష్ణ చరణం ప్రణమామ్యహం
శ్రీ కృష్ణ గురు చరణం ప్రణమామ్యహం

## 22

పాడనా ప్రభూ పాడనా
పాడ నీ మనసు కరుగునా

1. కన్ను నీరు నిండెనోయి కాంచలేను నీ రూపము
కనుల కొక్కసారి నీవు కనిపించుము దేవదేవ ॥
2. గానములో నీదు మనసుకానందము నీయగలనా
నా గానములో నీవే రాగమైపోతివోయి దేవదేవ॥
3. పాట భావ రాగ తాళ పరమయోగ సమాధిలో
నీ పదముల వ్రాలినాను నీవే నేనై దేవదేవ ॥

## 23

ప్రభూ నీదు మహిమా తెలియగ వశమా
అభవా బహు నటనా విభవా ॥
1. ప్రకృతి నీవే - పురుషుడ నీవే
ఏకో నారాయణుడవు నీవే ॥
2. పరమాత్మ నీవే - జీవాత్మ నీవే
అద్వైత బోధా - అమృతాత్మ నీవే ॥

## 24

భజగురు చరణం భజగురు చరణం భజగురు చరణం జ్ఞానమతే
1. అజరామరణం అనుపమ తేజం
అవ్యయరూపం అఖండితమచలం ॥
2. నిత్యం శుద్ధం బుద్ధ మనంతం
సత్య జ్ఞానానంద స్వరూపం ॥
3. అత్యంతామృత అకళాదిత్యం
చిత్తాహ్లాదం పరమ పవిత్రం ॥
4. తేజోరూపం గురుపద తత్వం
సదసద్రూపం సర్వాధారం ॥
5. లక్షణ శుభకర నిర్మల సౌఖ్యం
సాక్షీ నిత్యం నిజగురు తత్వం ॥
6. హేయం హేయం మరణం జననం
ధ్యేయం ధ్యేయం నిర్గుణతత్వం ॥

## 25

నా హృదయమే నీ మందిరము
నీ సన్నిధి అతి సుందరము

నా భావము నీ శ్చందనము
నీకిదె దాసుని వందనము ॥

1. అగాధమౌ భవసాగరము
కాదు యీదగ నా తరము
నా బుద్ధి సదా చంచలము
నడిపించుట నీకే తరమూ ॥

2. నీ సంకేతము నాదు మార్గము
నీరీ సంగీతమే నాదు స్వర్గము
నా సంతోషము నీ వరదానము
నాకానందము నీ దర్శనము ॥

3. నీకె అంకితము నా జీవనము
నిన్నెంచుటయే పావనము
నీ ఆరాధన నా ధనము
లక్ష్యసిద్ధి కదె సాధనము ॥

## 26

సద్గురు బ్రహ్మ సనాతన హే
పరమ దయానిధి పావన హే
జన్మజ దుఃఖ వినాశన హే
జగదోద్ధారణ కారణ హే
జగద్గురు కృష్ణ సనాతన హే
భవభయ హరణ తారణ హే

## 27

ఏనాడు నా పాట వినిపించునో ఏనాడు
నా స్వామి పిలిపించునో, నన్ను కరుణించునో ॥

1. తన పాద కమలాలు నా చేతి కందాలి
తన పాట నా నోట అమృతమ్ము కావాలి
యిల నుండి నా పాట వినిపించునో
అల వైకుంఠపురవాసి దిగివచ్చునో

2. పచ్చపచ్చని నిత్య తోరణాలు కట్టి
రంగురంగుల ముగ్గు రంగవల్లులు దిద్ది

మందిరమ్మున జ్యోతి వెలిగించుకున్నాను ॥ ॥ఇల॥
3. తీయతీయని పండ్లు తేనె మామిడిపండ్లు
తెల్లతెల్లని చెండ్లు మల్లె మాలతి చెండ్లు
సమకూర్చుకున్నాను స్వామి సేవకు(పూజకు) నేను ॥ఇల॥

## 28

ఓం గురునాధా జయ గురునాధా
1. పరమపురుష పరంజ్యోతి స్వరూపా
పాపహరణ పరమేశ్వర రూపా
2. అనాధనాధా దీనబంధూ
ఆర్తత్రాణ పరాయణా హరే ॥
3. ప్రకృతి పురుష పరమాత్మ పురాతన
పద్మనాభ పరమేశ సనాతన ॥
4. దేవ దేవ జగదీశ కృపాళో
దేవకీ తనయ దీనదయాళో ॥

## 29

చరణాలు చరణాలు ముక్తి సోపానాలు
శరణన్న వారికవి మోక్ష భవనాలు
1. ధరణి సిరి హృదయాల తనరారు చరణాలు
గిరిజేశ వాక్పుతులు - నుతియించు చరణాలు
విరితూపు గలవాని - నిరసించు చరణాలు
సరయూనదీ తటిని - చరియించు చరణాలు ॥చ॥
అజ్ఞాన తిమిరమున - సుజ్ఞాన కిరణాలు
విజ్ఞానులకు సకల - సౌవర్ణాభరణాలు
శాంతికవి నిలయాలు - సౌందర్య వలయాలు
సంతోష ద్వారాలు - సకల శృతి తీరాలు ॥చ॥

## 30

నా స్వామి నర్చించు - క్షణమైన సేవించు
కర్పూర కణమైన - కానైతిని - నా తండ్రి యెదపైన
ఘడియైన పారాడు - వాడేటి పూవైన కాను
స్వామి దయగని పాలింప రావా

1. ఏ పూలతో నిన్ను పూజింగలను - పూలన్ని నీ నవ్వులైతే
అండము - పిండము - బ్రహ్మాండము నందు
కైమోడ్చి నిలిచేను - కావరారా - స్వామీ ................ దయగని
2. ఇలలోన ఏ సిరి సంపద కోరను
నీ పాద సన్నిధి చాలునురా
కరువు తీరంగ - నీ దర్శన భాగ్యంబు
కల్పించి - కరుణించి - కావరావా స్వామీ ............. దయగని

# 31

పద్యం॥
సీ. శిరము పాదములతో చేరిపోయినదాక
మోదమ్ముతో నిన్ను మ్రొక్కనిమ్ము
ఎలుగు గద్గదికతో నింకిపోయిన దాక
చెలిమితో నిన్ను కీర్తింపనిమ్ము
కన్నులశ్రువులతో కరిగిపోయిన దాక
కోర్కెతో నిన్ను కన్గొనగనిమ్ము
ఒడలు గగ్గురులతో ఒల్లబోయిన దాక
దీక్షతో నిన్ను ధ్యానింపనిమ్ము
తే.గీ. ఆయువెన్నాళ్ళుండునో అంతదాక
మరల జన్మంబు కలుగుచో మడియుదాక
చిత్తమలరంగ నీ సేవ చేయనిమ్ము
సత్కృపాధామ ! సద్గురు సార్వభౌమ !

# 32

విశ్వమందిర విధాతా నీకు వినతులొనరగ చేతుము
శాశ్వతానంద మొసగుచు
సకల దుఃఖములు బాపుదువనుచు ॥
1. నీదు సొంపగు మధురమూర్తిని
నీదు విమలానంద భాషిణి
నీదు తేజఃకిరణరాశిని
నిలుపుదుము మది ఎంతో సుఖముగ ॥
2. నీద వారిట ప్రేమ ఝరమును

నీదు మంగళ ఘటన కమమును
నీదు శాంతి విధాన నియమము
నిత్యమును మది అనుభవింతము ॥

3. నీదు చల్లని హస్త స్పర్శను
నీదు చక్కని మోము చందము
నీదు అమృతవాక్య సరళిని
నిరతమును స్మరియించుకొందుము ॥

## 33

శ్రీ గురురాం జై గురురాం శ్రీ గురురాం
జై జై రాం ఓం సియరాం జైజై రాం
ప్రేమ స్వరూపా రాధానాథ్
ప్రేమావతారా - కాళీనాథ్
అనాధనాథా - కాళీనాథ్
ఆపద్బాంధవ - లక్ష్మీనాథ్
విజ్ఞాన చంద్ర - కాళీనాథ్
శాంతి స్వరూపా - సద్గురునాథ్

## 34

ఆశీర్వదించు - నన్ను ఆశీర్వదించు.........

1. నీ మాటలే నేను చెప్పాలని - నీ పాటలే నేను పాడాలని
నీ సేవలో ఓలలాడాలని - నీ పాదముల చెంత ఒరగాలని ॥ఆ॥

2. నీ రూపమే ఎపుడు తలచాలని - నీ నామమే ఎపుడు పలకాలని
నీ సేవలోనే తరించాలని - నీ కోసమే ఎపుడు బ్రతకాలని ॥ఆ॥

3. నాలోని అహమంతా అణగాలని - నీ ప్రేమయే నాలో పెరగాలని
పదిమందికీ పంచి పెట్టాలనీ - ఆనందమే నేను పొందాలనీ ॥ఆ॥

## 35

గురుచరణం సద్గురు శుభచరణం
అఖిలజగతికి ఏకైక శరణం

1. త్రిభువన క్షాళిత వామనచరణం
గౌతమి శాపవిమోచన చరణం
ఫణి ఫణి దర్ప భంజన చరణం

విద్యాధరుని బ్రోచిన చరణం ॥

2. తాపసగణ నుత శ్యామల చరణం
భవహర శుభకర పావన చరణం
లోకాలోక విలోకన చరణం
కైవల్యామృత మంగళ చరణం ॥

## 36

గురువరా నీ చరణము వీడక
భవహరా నీ స్మరణము మానక
నిరంతరం నిలవాలి నా హృదంతరం
అలయాలి గురుదేవా సదాశివా

1. కనులున్నదాక నినుగాంచి
పలుకున్నవరకు ప్రణుతించే
అపూర్వ భాగ్యము అందీయుము స్వామి
ఇంతకు మించి ఏమీ అడుగను ॥

2. ప్రాయములోన భక్తి ఏలని
ముదుసలితనమున ముక్తి చాలని
అనుకొనుటెంతటి అవివేకము స్వామి
నిను ఆరాధింతును అనుక్షణము

3. నీటిబుడగ ఈ యవ్వనము
ఓటిపడవ ఈ జీవనము
ఎప్పుడు ముగియునో ఎరుగను స్వామి
ఎపుడూ నిన్ను స్మరింయించు వరము వేడెదను ॥

## 37

శరణంటిని కరుణింపుము గురుదేవ మహాత్మా
పురుషోత్తమ పరమేశ్వర కరుణారస జలధే ॥
పరదిక్కుల బరగాంచను పరమేశ్వర వినరా
నిర్హేతుక కరుణామయ నిరవధిక ప్రేమమయా

1. నిను గొల్చుచు మౌనీంద్రులు నిను పొందిరి గాదే
నను పాలన సేయంగదే ఇనవంశజ చంద్ర
నిను గాంచెడు ఘనభాగ్యము కనజేయవే దేవా ॥

2. భరింయింపగ తరమే సంసారంబును తండ్రీ
హరియింపుము రక్షించుము కరుణింపుము దేవా
హరి యంటిని హర యంటిని చరణంబుల యాన
నిర్హేతుక కరుణామయ నిరవధిక ప్రేమమయా ॥శ॥

## 38

గురుదేవా జయదేవా కృష్ణా
శరణు శరణు సద్గురుదేవా

1. ప్రణవ స్వరూపా దేవాధిదేవా
జ్ఞానప్రదాయక జగద్గురు దేవా కృష్ణా ..........

2. ఆపద్బాంధవ అనాధనాధా
ఆర్తత్రాణ పరాయణా హరే
శరణు శరణు సద్గురు దేవా కృష్ణా...........

3. నిరాకారా హే నిరంజనా
జీవాధారా జీవేశ్వరా కృష్ణా.............
శరణు శరణు సద్గురు దేవా

## 39

జయ జయ గురుదేవా ! పతిత పావన కరుణానిలయ
పరశివ సమ సుమనోజ్ఞమూర్తీ ॥జయ॥

1. భక్తమనోంబుజ - బాలదినేశా
భవనాశక - సుజ్ఞానోపదేశా ॥జయ॥

2. కాళికా చరణ జలరుహసేవా - కారణమహనీయా
మానిత గుణ - పరమాద్భుత చరిత
మాముద్ధర - కాళీప్రసాదా
జగదోద్ధర - కాళీప్రసాదా ॥జయ॥

## 40

నమో ! గురుదేవా ! అవతార్ ! నమో దేవదేవా ॥దేవా॥

1. అపార దివ్య కృపాసాగర - సకల చరాచర జగదోద్ధార ॥నమో॥
2. జోహారులివిగో శ్రీకాళిపుత్రా - మహిని జనించిన మానవరూపా
ఇహపరానంద జీవన మీవా - భవభయ భంజన పరమపావన ॥నమో॥
3. అజ్ఞానాంధత - నంతముసేయగ

దివ్యవిజ్ఞాన - దృష్టినొసంగి
అరిషడ్వర్గము లంతరింపగా
అవ్యయ మోక్షం బనుగ్రహింపుము ॥నమో॥

## 41

కాళీప్రసాదుడే శ్రీ బాబు కాళీప్రసాదుడే
కాళీప్రసాదుని పాదంబులకు నేడు
ప్రణతులు జేసెద ప్రేమమీరగ నేడు ॥

1. నందకుమారుడు నవనీత చోరుడు (2)
ఎందున దాగాడో ఇందువదనుడె వీడు ॥

2. ఆనాడు ద్రౌపది హా కృష్ణా యని వేడ
వలువలొసంగిన వాడే వీడందురు

3. మా హృదయనివాస శ్రీగురుమహాత్మా
శ్రీకాళీపుత్ర నీకు వందనమయ్యా ॥

## 42

అంతా నీ దయరా కాళీప్రసాదా అఖిలలోకోద్ధార ॥

1. చింతలు నీ దయ చిత్తము నీ దయ
వింతలు నీ దయ విత్తము నీ దయ ॥

2. జననియు నీ దయ జనకుడు నీ దయ
జనన మరణ సంసారము నీ దయ ॥

3. శత్రువు నీ దయ మిత్రుడు నీ దయ
పుత్రుడు నీ దయ పుత్రిక నీ దయ ॥

## 43

గృహమే కదా స్వర్గ సీమ

1. భక్తులందరు గూడి సామరస్యము తోడ
ఐక్యచిత్తము తోడ ఆరాధనలు చేయు ॥గృ॥

2. అరిషడ్క్రములు గెల్చి ఐహికములు రోసి
శాశ్వతమగు మోక్ష సామ్రాజ్యమును గోరు ॥గృ॥

3. మత భేదములు వీడి మమతలు విడనాడి
పతిత పావను కాళి ప్రసాదు కీర్తించు ॥గృ॥

# 44

విన్నారా కరుణామృతమైన
కాళీప్రసాదుని దివ్య కథా
శ్రీ గురుదేవుల జ్ఞానకథ

1. భక్తుల పాలిటి కల్పవృక్షము
ముక్తికినైన కామధేనువు
పశ్చాత్తాపము నొందియున్న
పాపులకైనను అతి సులభుండు ॥

2. ఏమియు ఎరుగని మానవకోటిని
ఉద్ధరించుటకై అవతరించిన
జ్ఞానదేవుడు కాళిప్రసాదుడు
జ్ఞాన భిక్షను పెట్టి బ్రోచిన ॥

3. శిష్టరక్షణకై దుష్టశిక్షణకై
అవతరించిన కరుణాసింధు
కాళిప్రసాదను పంచాక్షరిని
ధ్యానించిననే ముక్తియే కలుగును ॥

4. ఎచ్చటెచ్చటికో పరుగులెత్తగ
బలము ధనము చాలకపోతే
ఎదుట నిలిచిన శ్రీ ప్రసాదుని
కరుణామూర్తిని చూడండి ॥

5. వేణునాదముతో విశ్వంబంతను
మైమరపించిన ఆనందమూర్తి
వెన్నలు తిన్న చిన్ని కృష్ణుడు
కాళిప్రసాదుడై వెలసెనుగా ॥

6. అవని భారము అమితము కాగా
అవతరించిన జ్ఞానదేవుడు
జ్ఞానబోధలతో మైమరపించుచు
కాళీబాబై వెలసెనుగా

7. కలనైనను గని తలుపగలేని
ఆశయాలనే నెరవేర్చితివా

నీ లీలలుగని నిన్నే నమ్మిన
దీనులబ్రోవగ భారము నీదే ॥
8. భక్తకోటి నిను కొలుచుచు నుండగ
అభయ మొసంగుట ధర్మము కాదా
తప్పదయా యిక యీ పన్నాగము
విడువము నీ పద సరసిజములనే ॥

## 45

రానీ రానీ మమ్ముౘరానీ బంధించ బోకయ్యా నీ ప్రేమద్వారం
1. ప్రేమావతారా శ్రీకాళిపుత్రా నీదు బిడ్డల మమ్ము నీ దరికి రానీ॥రా॥
2. ధనధాన్యముల నొసగి కండ్లు మూయకుమీ
నీ ప్రేమవదనమ్మె కానరాకుండా ॥రానీ॥
3. ఎన్నెన్ని జన్మలు వృధా గడచిపోయినవో
యీ జన్మలో నైన నీ దరికి రానీ
శ్యామసుందర నీదు మోము గానక మేము
పరితపించెడి వేళ కానరావయ్యా ॥
4. రాధికా రమణా నిను మరువనయ్యా
నీ పాదములె తప్ప వలదు మాకేమి ॥రా॥

## 46

కరుణతో నేలుమా శ్రీబాబు
నిగమాకారా నిర్మల తేజా ॥
1. దీనోద్ధరణా జ్ఞానప్రదాయక
పరమపురుష శ్రీ పతితపావన
కరుణయె రాదా మోహనరూపా
పాలయమాం కాళీప్రసాదా ॥
2. సారహీన సంసారము లోబడి
భక్తిజ్ఞానముల్ తెలియగ లేక
మోహములోబడి యుంటిమి తండ్రీ
నీ దరిజేర్పవ కాళీప్రసాద
3. జ్ఞానమార్గమును చూపుటకై
విశ్వంబులో శ్రీ కాళీప్రసాదుడవై

వెలసిన తండ్రీ కరుణాసింధు
జగదోద్ధరా పాలయమాం ॥

4. సర్వమతములను ఒకటిగ చేసి
సర్వజీవులను సమముగ బ్రోచుచు
ఆర్తజనావన భవభయభంజన
పాలయమాం కాళీప్రసాదా ॥

## 47

గురుదేవా నీకిదే వందనం
మా బ్రతుకంత నీ కర్పితం
నీ రూపంబులో మరి ఏమున్నదో
నిను మరువా లేకున్నామయా ॥

1. కలిభార మెడబాపగా, శ్రీ కాళీప్రసాదుండవై
భువి నీ వెలసిన పరమాత్ముండవు
జ్ఞాన రూపా నీకిదే వందనం ॥

2. మము మేల్కొల్ప దయచేసిన
అవతారుండవీవేకదా
బాబు దయ జూపవా ముదరి చేర్చవా
మోహనరూపా నీకిదె వందనం ॥

3. ప్రతి రోజంత నీ స్మరణతో
కాచియున్నాము నీ కోసమె
తెలిసీ తెలియక చేయు కర్మాలను
మము క్షమియించి దరి చేర్చవా ॥

4. నీ ప్రేమ సందేశము, పూజగావించు కాలంబులో
బాబు నిను చేరనా నీలో నిదురించనా
జ్ఞానరూపా నీకిదె వందనం ॥

## 48

ఆలించవా ! మొరాలించవా ! లాలించి మమ్ము పాలించ రావా ! ॥ఆ॥

1. దైవంబుగా నిను నెరనమ్మితి - దయ జూపవేల దీనబాంధవా
మమ్మేలు భారము నీదేనురా - కాపాడ రావా కాళీప్రసాదా ॥ఆ॥
2. సంసార జలధిలో మునిగితిమే - చేయూత నిచ్చి కాపాడరా

మమ్మేలు భారము నీదేనురా - కాపాడ రారా కాళీప్రసాదా ॥ఆ॥
3. నీ నామంబే నే జేసెద - నీ ధ్యానంబే మాకు ధ్యేయము తండ్రీ
మమ్మేలు భారము నీదేనురా - కాపాడ రారా కాళీ ప్రసాదా ॥ఆ॥

## 49

కలగంటినమ్మా కలగంటి బాబు
దీనబంధువు పావన చరితుడు
బ్రహ్మ, విష్ణు, శివరూపముల జ్యోతి ॥
1. మిసమిసలాడే దేహంబుతో
ధగధగ మెరిసే హారంబులతో
ముసి ముసి నవ్వుల ఆ మోముతో
నుదుటను తిలకము పీతాంబరము
ఎవరో కాదు నా గురుడే శ్రీ బాబు ॥
2. పసిడి రంగులు గల వృక్షము
వృక్షపు నీడలో సింహాసనము
ఆసనమందున పులిచర్మము
కష్టములాలించే కరుణామయి బోలు
అందున కూర్చుని నీకేల భయమనెను ॥
3. ధర్మము చేయమని నుడివెను
కర్మను వీడమని అడలెను
సత్యము పలుకమని తెలిపెను
నీమముతోడ నామము చేసినా
వున్నది సుఖము లేకుంటె ఖర్మనేనూ ॥
4. ఉత్తమమైనది నరజన్మనెనూ
ద్వేషము వీడమనీ తెలిపెనూ
భ్రాంతులలో మునుగ వద్దనెనూ
నమ్మి భజించిన వున్నది సుఖమనెనూ
నమ్మక చెడితే నీదే ఖర్మంబునెనూ ॥

## 50

విడువనయ్య మరువనయ్య నీదునామము
మరుతునన్న మరపురాని మధురనామము

1. నరక బాధ లొందుచుంటి నన్ను మరువకు
మాయలోనె మునిగితిని దారి చూపవా
స్వామి నిన్నె శరణంటిని కరుణ చూపవా ॥
2. మందుడైతి హీనుడైతి బంధనములచే
శాంతి లేదు సుఖము లేదు లేశమైననూ
వందనంబు చేయుచుంటి కరుణ చూపుమా ॥
3. తల్లి తండ్రి దాత భ్రాత బంధువీవని
ఉల్లమందు నమ్మియుంటి నన్ను బ్రోవవా
చల్లని కృప చూపుమయ్య కాళప్రసాదా ॥
శ్రీగురుదేవుని చిరుతర భక్తిని సేవలు చేసేదెపుడో
భగవద్భక్తుల పాదధూళి నా శిరమున దాల్చేదెపుడో
పాదాలు పట్టితి పావననామా
పట్టింక విడువను స్వామీ చిక్కులు పెట్టకు శ్రీ కాళిపుత్రా
నీ దాసాన దాసులము స్వామీ ఓ ॥నరక॥

## 51

ఏ రీతి నను బ్రోతువో నే తెలియ
గురుసుప్రాద - సద్గురు సార్వభౌమ
1. ఈ రీతి మౌనము ధరియింప నేలయ్య
కరుగదో మదినీదు నవనీతహృదయా
2. బహు దూరమునుండి నే వచ్చితినయ్య
మహనీయ నీ దర్శన భాగ్యము కొరకై
బహు దుస్తరమౌ భవబంధములను తొలగించి
శ్రీహరి పదసేవ భాగ్యము నా కొసగవయ్య

## 52

దయగల బాబును మించిన దైవము లేనేలేదురా
ఎన్ని లోకములు వెదకి చూచినా
బాబే దైవమురా మన బాబే దైవమురా
1. తూర్పున సూర్యుడు పడమర జారెను నీవూ అంతేరా
సృష్టిలోన ప్రతి జీవుడు పోవుట ఖాయమురా
వెళ్ళిపోవుట ఖాయమురా

2. రాముడు కృష్ణుడు అల్లా ఏసు అంతా ఒకటేరా
నామములు వేరైనా గానీ బాబే దైవమురా ॥మ॥

## 53

1. బాబు శ్రీ గురు బాబు - బాబు సద్గురు బాబు
బాబు హృదయబాబు - కాశీప్రసాద బాబు
2. బాబు నీవె మా తల్లి - బాబు నీవె మా తండ్రి
బాబె గురుదైవము - బాబె మా సర్వస్వము
3. బాబు నీ మాటే మాట - బాబు నీ పాటే పాట
బాబు నీ బాటె బాట - బాబు మాకొక్క మూట
4. బాబు నీవు మమ్మేలు - బాబు చింతనే చాలు
బాబు నీవు మమ్మేలు - అదియే మాకు పదివేలు
5. బాబు సదాశివ - బాబు శ్రీ కేశవ
బాబు శ్రీ మాధవ - బాబు శ్రీ రాఘవ
6. బాబు సరసిజ నయన - బాబు దరహాసవదన
బాబు అన్నులమిన్న - బాబు బంగారు కన్న
7. బాబు సీతారామ - బాబు రాధేశ్యామ
బాబు కారుణ్యధామ - బాబు కమనీయనామ
8. బాబు నేను నీ సొంతం - బాబు అందరి సొంతం
బాబంటే ఎంతో ఆనందం - అదియే మాకెంతో స్వాంతం
9. బాబు రఘుపతిరాయ - బాబు మారుతిరాయ
బాబు ఓ దైవరాయ - బాబు సద్గురురాయ
10. బాబు గురుర్బ్రహ్మ - బాబు పరబ్రహ్మ
బాబు అమ్మలగన్నమ్మ - బాబు మా చంద్రమ్మ

## 54

బాబూ నీ మధుర నామం పరమానందం
బాబు విగ్రహమె నేత్రానందం
బాబు సత్కథలే శ్రవణానందం ॥బా॥
భక్తజనులు తరియించెడి నామం
లక్ష్యసిద్ధికి అదె ఆధారం ॥బా॥

శివుడే గురువై వెలసిన నామం
శివసతి తల్లిగ ఇచ్చిన నామం ॥బా॥
గురుపరంపరా దక్షిణామూర్తిం
అద్వైత స్థాపక ఆచార్యదేవం ॥బా॥
దత్త వ్యాసగురు శంకరదేవం
కాళీప్రసాద జగద్గురు దేవం ॥బా॥

## 55

ఎంత చల్లని కన్నులు । కాళీ ప్రసాదుని కనులు
జ్ఞాన సుధాంబుధి గ్రోలిన కనులు
ప్రశాంత భావము నిండిన కనులు

1. నామ మధురిమల సోలిన కనులు
వేణులోలుడే తానను కనులు
ధ్యానమందు అరమోడ్చిన కనులు
భక్తులు కావగ విరసిన కనులు

2.(సాకీ) అజ్ఞానమనే అంధకారము బాప
సుజ్ఞానమనే రక్షా దీక్ష నొసగె కనులు
అకాల మరణము బాపిన కనులు
త్రికాల జ్ఞానము నిండిన కనులు

3. దీనులకోర్కెలు తెలిసిన కనులు
జ్ఞానుల భావము నెరిగిన కనులు
అందరి మనసుల వెలిగెడి కనులు
చూపులతో వరమొసగెడి కనులు

## 56

గురుదశమి వచ్చెనండి । కాళీ ప్రసాదు గురుపూజకు తరలిరండి
ఆరాధన లొచ్చెనండి బాబూజీని ఆరాధించగ రండి
గురురూపము తిలకించి, గురుపూజల పులకించి ధన్యులమౌదాము రండి

1. భవరోగము బాపునంట, జీవితాలు శుభమార్గము చూపునంట
అతుకుగతుకు బ్రతుకులకు చితికినట్టి మనసులకు
వెతలు తీర్చి కాచునంట, తానాదరించి, సేద తీర్చి బ్రోచునంట

2. మనసే మందిరము చేసి కాళీ ప్రసాదు మంత్రాక్షరి జపము చేసి

శరణన్న చాలునంట కరుణ మీర చూచునంట
మన ఎదుట తోటునంట కోరినట్టి వరములు కురిపించునంట
3. అనుకున్నది జరిగి తీరు, ఈ గురువు కన్న మనకిలలో
దిక్కెవరు లేనే లేరు గురుదేవుని మనసే వెన్న
ఈ జగాన బాబుకన్న లేరు మిన్న

## 57

1. ఆనందమే శ్రీ బాబు నామమే
ఆనందమే శ్రీ బాబు భజనమే
ఆనందమే శ్రీ బాబు స్మరణమే
ఆనందమే శ్రీ బాబు రూపమే

2. భవహరమే శ్రీ బాబు నామమే
భవ హరమే గురుస్మరణే
భయ హరమే శ్రీ బాబు నామమే
భవ భయ హరమే శ్రీ గురుస్మరణమే ॥

3. ధ్యాన మూలమే శ్రీ బాబు రూపమే
పూజా మూలమే శ్రీ బాబు పాదమే
మంత్ర మూలమే శ్రీ బాబు వాక్యమే
ముక్తి మూలమే శ్రీ బాబు కృపయే ॥

4. బోధ రూపమే శ్రీ బాబు వాక్యమే
అజ్ఞాన హరణమే శ్రీ బాబు బోధయే
జ్ఞానప్రదమే శ్రీ బాబు బోధయే
బోధాచరణే ఆనంద దాయకం ॥

5. మృత్యుంజయమే శ్రీ బాబు పాదమే
జన్మరహితమే శ్రీ గురు చరణమే
ఆత్మానందమే శ్రీ బాబు స్మరణమే
బ్రహ్మానందమే శ్రీ బాబు నామమే

6. అనంతమే శ్రీ బాబు తత్త్వమే
శ్రీ బాబు తత్వమే భగవత్తత్వము
భగవత్తత్వమే శ్రీ బాబు తత్వము
శ్రీ బాబు తత్వమే ఆత్మతత్వము ॥

7. అనంతమే శ్రీ బాబు రూపమే
అద్భుతమే సద్గురు చరితమే
అనంతమే మన బాబు తత్వమే
అత్యద్భుతమే శ్రీ బాబు లీలలే ॥

8. మహా మధురమే శ్రీ బాబు నామమే
అత్యంత మధురమే శ్రీ బాబు తత్వమే
అతి సుందరమే శ్రీబాబు రూపమే
ఆత్మానందమే శ్రీ బాబు సేవనం ॥

9. శివకరమే శ్రీ బాబు చింతనే
శుభకరమే శ్రీ బాబు నామమే
భవహరమే శ్రీబాబు భావమే
భయహరమే శ్రీ బాబు పాదమే ॥

10. శ్రీ బాబు పాదమే మనభాగ్యమే
మహాభాగ్యమే - మహాభాగ్యమే
అమృతమే శ్రీబాబు స్మరణమే
శ్రీ బాబు సన్నిధే - మన నిజ పెన్నిధి

11. ఆనందమే బాబు నామమే
బ్రహ్మానందమే శ్రీ బాబు తత్వమే
పరమానందమే శ్రీ బాబు చరితము
హృదయానందమే శ్రీ బాబు స్మరణము

12. ఆనందమే బాబు నామమే
అద్భుతమే బాబు చరితమే
అఖండమే బాబు రూపమే
అత్యద్భుతమే బాబు నటనమే

13. వైభవమే - శోభనమే
పావనమే - బాబు తీర్థమే
సుందరమే - బాబు రూపమే
ప్రేమ మయమే - బాబు నయనమే

14. మృదు మధురమే - బాబు వాక్కులే
శాంతిమయమే - బాబు వదనమే

అనుసరణీయమే - బాబు మార్గమే
ఆచరణీయమే - బాబు బోధయే
15. అచంచలమే - బాబు దీక్షయే
భవభయహరణమె - బాబు రక్షయే
కైవల్యమే - బాబు పాదమే
ముక్తి ధామమే - బృందావనమే

## 58

నీ సేవ దయసేయుమా స్వామీ
ప్రభు నీ పాదకమలము మా పాలి సకలము
ఈరేడు జగములకు నీవే శరణము ॥నీ సేవ॥

1. నిరతము మాపై నీ దయపోదు
పేదల ధనికుల భేదము లేదు
లోపలనున్న లోపము బాపి
జ్యోతిని నిలుపుటలో నీదే భారము ॥నీ సేవ॥

2. ఇహమున పొందే ఏ సుఖమైనా
సంఘపు సేవల సాటికి రాదే
మానవ సేవే మాధవ సేవ
మాకది ఒసగినచో అదియే చాలును ॥నీ సేవ॥

## 59

జై గురురాం,జై గురురాం,జై గురురాం - బోలో జై గురురాం
జై గురుదేవ్,జై గురుదేవ్,జై గురుదేవ్ - బోలో జై గురుదేవ్
జై కాళీమా,జై కాళీమా,జై కాళీమా - బోలో జై కాళీమా
శంకర శివా,శంకర శివా,శంకర శివా - బోలో శంకర శివా
జై సీతారాం,జై సీతారాం,జై సీతారాం -బోలో జై సీతారాం
జై హనుమాన్,జై హనుమాన్,జై హనుమాన్ - బోలో జై హనుమాన్
జై రాధేశ్యాం,జై రాధేశ్యాం,జై రాధేశ్యాం - బోలో జై రాధేశ్యాం

## 60

గురు మహరాజ గురు జై జై - పరబ్రహ్మ సద్గురు జై జై
గురు మహరాజ గురు జై జై - పరమహంస సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - కాళిబాబు సద్గురు జై జై

గురుమహరాజ్ గురు జై జై - రామకృష్ణ సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - వివేకానంద సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - రామతీర్థ సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - రమణదేవ సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - జ్ఞానదేవ సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - తుకారాం సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - నామదేవ సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - మీరాబాయి సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - సక్కుబాయి సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - జానాబాయి సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - కబీర్‌దాస్ సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - కమాల్‌దాస్ సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - త్యాగరాజ సద్గురు జై జై
గురుమహరాజ్ గురు జై జై - అన్నమయ్య సద్గురు జై జై

## 61

1. దయాకరో భగవాన్
సద్గురు కృపాకరో భగవాన్
ప్రణవ స్వరూపా గురు మహరాజా
అజ్ఞానహరణా గురు మహరాజా
అహంకారహరణా గురు మహరాజా
వేదాతీతా గురుమహరాజా
జ్యోతిస్వరూపా గురు మహరాజా
ప్రేమ స్వరూపా గురు మహరాజా
ప్రేమావతారా గురు మహరాజా

## 62

గురు భగవాన్ శ్రీ భగవాన్
గురు భగవాన్ సద్గురు భగవాన్
బాబు భగవాన్ శ్రీ బాబు భగవాన్
బాబు భగవాన్ కాళిబాబు భగవాన్
మాతా భగవాన్ శ్రీ మాతా భగవాన్

మాతా భగవాన్ జగన్మాతా భగవాన్
మాతా భగవాన్ శ్రీ మాతా భగవాన్
మాతా భగవాన్ కాళీమాతా భగవాన్
శివ భగవాన్ శ్రీ శివ భగవాన్
శివ భగవాన్ సదాశివ భగవాన్
రామ భగవాన్ శ్రీ రామ భగవాన్
రామ భగవాన్ సీతారామ భగవాన్
కృష్ణ భగవాన్ శ్రీ కృష్ణ భగవాన్
కృష్ణ భగవాన్ రాధాకృష్ణ భగవాన్

## 63

శ్రీ కాళీమాత జై - శ్రీ కాళీ బాబు జై
శ్రీ కాళీమాత జై - శ్రీ కాళీ బాబు జై

## 64

బంగారు బాబు రావే
బ్రహ్మాది రాజు నీవే
శాంతా దయాది సత్యంబు తోడ
వెలుగొందు భక్తపాల ॥బంగారు॥

1. నీ పేరు వినుట తోనే
నిను చేర మనసు కోరే
బంధించ బోకు బంగారు త్రోవ
నీదరికి మమ్ము రానీ ॥బంగారు॥

2. గుణశోభ చూడగానే
గురుదేవులయ్యె మాకు
గురుభక్తి కన్న ఇలలేదుమిన్న
నీదరికి మమ్మురాని ॥బంగారు॥

3. తులసీ దళమును వేయగా
తులయును సమానమయ్యెగా
నీసాటి గురువు ఇలలోన లేరు
నీ దరికి మమ్ము రానీ ॥బంగారు॥

దొరకునా ఇటువంటి సేవా
నీ పద రాజీవముల చేరు నిర్వాణ
సోపాన - మధిరోహణము సేయు త్రోవ ॥

1. రాగాలనంతాలు నీవేయి రూపాలు
భవరోగ తిమిరాలు పోకార్చు దీపాలు
నాదాత్మకుడవై నాలోన చెలగి
నా ప్రాణ దీపమై నాలోన వెలిగే ఆ..........
నిను కొల్చువేళా దేవాధిదేవా ॥

2. ఉచ్ఛ్వాస నిశ్వాసములు వాయులీనాలు
స్పందించు నవనాడులే వీణాగాలాలు
నడలూ ఎదలోని సుడులే మృదంగాలు
నాలోని జీవమై నాకున్న దైవమై
వెలుగొందువేళ మహానుభావా ॥

# 65

## స్వాగత గీతం

జయ జయ జయహే సద్గురు స్వామి
జయ జయ జయ సర్వాంతర్యామి
జయ జయ జయ మూర్తిత్రయ రూపా
జయ జయ జయ శమితాఖిల తాపా ॥జయ॥

1. సద్గురు శేఖర నమో నమో
నిరవధి కరుణాకర నమో నమో
శ్రీమత్‌శంకర నమో నమో
కుమతాంధ దివాకర నమో నమో ॥ ॥జయ॥

2. దుర్వార ప్రతిపక్ష భీమా । జోహార్
సర్వోపనిషదబ్ధి సోమా । జోహార్
విద్వన్ మహాలోక విఖ్యాత నామా । జోహార్
అద్వైత సామ్రాజ్య సార్వభౌమ ॥జయ॥

3. జయ జయ దత్తాత్రేయ । జయ జయ జయ జయ ।
జయము దక్షిణామూర్తీ । జయ జయా జయ జయా ।
జయహో వేదవ్యాసా । జయహో జయహో

జయ జయ కాళీప్రసాద విజయీభవ విజయీభవ ॥జయ॥

4. స్వాగతము సద్గుణోపేత। స్వాగతం సుస్వాగతం।
స్వాగతము త్రిగుణాతీతా। స్వాగతం సుస్వాగతం।
స్వాగతము అభయప్రదాతా। స్వాగతం సుస్వాగతం।
స్వాగతము భవజలధి పోత। స్వాగతం సుస్వాగతం ॥జయ॥

## 66

ఆలకింపవా ప్రభూ మొరాలకింపవా।
బేలనైతి నికనైన జాలి గొనుము నాపైన।
ఏలుకొనుము నీ దాన ॥ఆల॥

1 నిలువనీదు నా మనసు
నీ పదముల క్షణమైన
తలచేనా నీ నామము।
తండ్రీ తుది ఘడియైనా।
నీపై మది నిలిచేనా। ॥ఆల॥

2. ధరణి రుచులలోనే బడి
మరలదాయె నా మనసు
మరలించే ఆ మార్గము
కరుణామయ నీకే తెలుసు।
కరుగదేల నీ మనసు ॥ ॥ఆల॥

## 67

### రాగం : భీమ్ పలాస్

గురు పాద సన్నిధి, స్థిరమైన పెన్నిధి ॥
సుస్థిరమైన పెన్నిధి
అది వెలలేని పెన్నిధి
గురి తప్పని నిజదృష్టికి గురుతే తానన్నది
ఇది మరచిపోకు మన్నది ॥గురు॥

1. జపము లేల, తపము లేల, సాధన సంపదలేల ?
సతతము నను మది నిలిపిన చాలును పొమ్మన్నది
చెప్పుడు మాటలను విని చెడిపోకు మన్నది
ఎప్పటికీ నేనే నీ ఏడు గడనటన్నది

తప్పదు నిజమన్నది
ఇది తప్పదు నిజమన్నది ॥గురు॥

2. కుల శైలములు పెల్లగిలి వచ్చి పైబడినా
జల రాసులే పొంగి ప్రళయమే కలిగినా
చలియించని భక్తునికే కలదు స్థానమన్నది
కలయైన ఇలను గూర్చి కలవర పడకన్నది
నను విడువకుమన్నది ॥గురు॥

## 68

జగమేనీదయ । సర్వము నీదయ ।
నీదయ లేనిదే ఏదీ లేదయా ॥జగమే॥

1. కలిమి నీదయ । లేమియు నీదయ
సుఖము నీదయ । దుఃఖము నీదయ ॥జగమే॥

2. నిగ్రహము నీదయ । అనుగ్రహము నీదయ
మానము నీదయ । అవమానము నీదయ ॥జగమే॥

3. జయము నీదయ । అపజయము నీదయ
విరాగము నీదయ । అనురాగము నీదయ ॥జగమే॥

4. ధర్మము నీదయ । అర్థము నీదయ
కామము నీదయ । మోక్షము నీదయ ॥జగమే॥

5. తనువు నీదయ । మనసే నీదయ
ధనము నీదయ । సర్వస్వము నీదయ ॥జగమే॥

## 69

### కళ్యాణి - ఆది

పాప పుణ్యముల రెండిటి ఫలమును
పద సన్నిధిలో వదలుమురా
గురు పద సన్నిధి వదలకురా
ఆ పదయుగళము మది కుదురుగా నిలుపరా
పదమే సుగతికి పథమురా
గురు పదమె తరించే విధమురా ॥పాప॥
హరి హరి యన అఘ హరణమగునురా
హరియే గురుడురా గురుడే హరిరా ।

హరి పద స్మరణమె పరమార్థమురా ।
సద్గురు పద స్మరణమె చరితార్థమురా ॥పాప॥

# 70

## మానస పూజ

హృదయమె శివ మందిరమని మొదలు తెలియవే మనసా ।
మాయయను కవాటము ఆ మందిరమును మూసినదే
శివుడే సద్గురు రూపము స్వీకరించి వచ్చెనే
తన కృపా ప్రసారమ్మున ద్వారమ్మును తెరచునే ।
తన బోధల వెలుగున శివ దర్శనమ్ము చేయించునే ॥హృద॥

1. ఆర్తి తోడ పిలిచి స్వామి కావాహన సేయవే ।
సహస్రార కమలము ఆసనముగ అర్పించవే
కన్నీరే పన్నీరుగ కాళ్ళు కడుగవే ।
ఆనందాశ్రుజలమ్ముల అర్ఘ్యమీయవే మనసా ॥ ॥హృద॥

2. అనురాగమె అమృతముగ అభిషేకము సేయవే ।
సదమల భక్తియె గంగా జలముగ స్నాన మ్మిడవే ।
ఆలింగనమను వస్త్రము ఆత్మవిభున కీయవే ।
శమదమాది భూషణముల సఖు నలంకరింపవే ॥ ॥హృద॥

3. స్వామి దివ్య నామమంత్ర సహస్రార్చన సేయవే ।
వాసనలను కాల్చి అగరువత్తులు వెలిగింపవే ।
జ్ఞానము దీపముగ చేసి స్వామిని దర్శింపవే ।
అహంకార మమకారము లవసర నైవేద్యమిడవే ॥హృద॥

4. కామ ప్రముఖ షడ్రస సంకలిత మృష్ట భోజనముగ
నిను నీవే స్వామి కాత్మ నివేదనము చేసికొనవె ।
తమకము విడెముగ నొనర్చి తాంబూలము నీయవే
ఆశయె కర్పూరముగా హారితి వెలిగింపవే ॥హృద॥

5. గురుడె విరాట్పూరుషుడని మంత్ర పుష్పమీయవే
సకలేంద్రియ సమర్పణగ సాష్టాంగము సేయవే
చూపులోన చూపు నిలిపి స్వామి రక్ష యొసగునే ।
స్వామియు నీవును జగమును సర్వము శివమయ మగునే ॥ ॥హృద॥

## 71

సాకీ ॥ మనసు మాయ మరలించగా - తనువు తీపి తొలగించగా
మార్గమొక్కటే యోగ సాధనం - అందుకోండి ఈ సందేశం

1. యోగమిది అమోఘమిది - జీవన సౌఖ్యపు రాగమిది ॥
మనసు నిశ్చలం - మాట నిర్మలం
బాబూజీ చరితం పరమపావనం
జగతి కల్మషం క్షాళన చేయగ
గంగాఝరి యౌ జ్ఞానప్రవాహం ॥

2. దివ్య పరిమళం పంచు కాళీవనం
బాబూజీ హృదయపు సీమ ప్రాంగణం
యోగదీప్తితో తేజరిల్లు - పావనమైన శాంతికేతనం
మన జీవనమైన శాంతి కేతనం ॥

## 72

నా మది బృందావనం - అది నీకు ఆరామం
నా రసనపై నీ గాన రమ్య మాధుర్యం........

1. కలలోనా ఈ ఇలలోనా ఈ కాలచక్రములో
నయన కాంతుల వెలుగులోన దారి చూపవయా
నీవె నా ఇలవేల్పు స్వామీ నీవే నా ప్రాణం
జగధోద్ధారకా ఆత్మరూపా దీనజనపాలా ॥

2. తెరచినా కనుమూసినా నీ రూపమే నిలచే
యుగయుగాల గతులలో నీ నామమే పిలచే
జన్మ జన్మలకైన నిన్నే మరువ నా తరమా
కామితఫలదా కాళీప్రసాదా శరణు గురుదేవా

## 73

### ఎందుకు భయం ? ఇచ్చాను అభయం

ఎందు భయం ? ఇచ్చాను అభయం!
అన్నారు బాబు మన కాళీ బాబు!
(మన హృదయ బాబు)
తల్లి, తండ్రి గురువు ,దైవం

సర్వం బాబు మన కాళీ బాబు!
(మన హృదయ బాబు)

## 74

# WHY FEAR ? I AM HERE!

**Why fear ?**
**I am here !**
**Said this Babu**
**Sri Kali Babu**

**Father and Mother**
**Teacher and God**
**Everything Babu**
**Sri Kali Babu**

## 75

## HAPPY NEW YEAR

(ది. 1.1.2003 ఆంగ్ల ఉగాది సందర్భమున శ్రీ కాళీ గార్డెన్స్ ఆశ్రమములో జరిగిన సత్సంగ సమావేశములో ఆశ్రమవాసులు శ్రీ స్వామి విజయేశ్వరానంద గానము చేసిన గీతం)

1. **O' Two Thousand and Two |**
**Bye | Bye | Farewell | Adieu | to you**
**O' Two Thousand and Three**
**Hearty welcome to Three** || **Happy** ||

2. **Have A Happy New Year |**
**Happy Happy New Year |**
**Why Fear When I am Here ?**
**Said this Sadguru Babu Dear** || **Happy** ||

3. **Happy Happy New Year |**
**Said this Sadguru Babu Dear |**
**Why Fear When I am Here ?**

Have a Happy New Year! || Happy ||

4. Healthy, Healthy, New Year |
Wealthy, Wealthy New Year |
Worthy Worthy New Year
Worry -free New Year || Happy ||

5. Hunger- free New year
Anger - free New Year
Tension - free New Year
Attentionful New year || Happy ||

6 Teacher and God, Father and Mother
All of those that are dear
And all of those that are near
Every one Sadguru Babu Dear || Happy ||

7. గురుచరణం । గురు చరణం
గురు చరణం । సద్గురు చరణం
సద్గురు చరణం । భవహరణం
అస్మద్గురు చరణం । భవ హరణం || Happy ||

8. నిర్విషయం । నిరావరణం
సద్గురు చరణం। మమ శరణం
దుర్విషయాది । నిరాకరణం
దుస్తర భవ సాగర తరణం || Happy ||

9. మరువకు మరువకు గురు స్మరణం
విడువకు విడువకు గురు చరణం
వదలకు వదలకు సత్సంగం
అదే మనందరి సౌభాగ్యం || Happy ||

10. Have a happy New Year
Happy Healthy New Year
Worthy, Wealthy New Year
Worthy Free New Year || Happy ||

11. Why Fear When Iam Here

Said this Sadguru Babu Dear
Samardha Sadguru Dear
Salutations Babu Dear || Happy ||

12. O' My Sadguru Babu Dear
O' My Sadguru Babu Dear
Salutations Babu Dear
Babu Dear
O' Babu Dear
My Babu Dear

## 76

1. వినరా జీవా సద్గురుబోధ కనరా జీవా శ్రీగురుదేవుని
ఓ దారి కానని సంసారి దరి జేరేటి దారిని కానరా
2, కామమేరా శత్రువు నీకు - కాంతలేరా బంధాలు నీకు
కాంత దాసుడు కాబోకు నరుడా - ఏకాంతవాసుని కానరా
3. ఉన్ననాడు తోడు జోడూ - పోయేనాడు ఒక్కడు రాడు
నదు సత్యమె నీకిక శరణం చైతన్యరూపుని కానరా ॥

# శ్రీ గణేష కీర్తనలు



## 1

జయ గణనాయక విఘ్నవినాయక
భయహర శుభకర గజముఖ గణపతి
గణపతి వినుతి చేసెద వినుమా
సానిపామగమగా । సగమపని
ససని పామ గమగా । సగమపని
సాసస । పాపప । నీనిని । సాసస
సగరి । మగరి । సని । ససరిసాని
పపని । పామ । గమపని
అ॥ప॥ ఆడినదీ గిరిరాజ సుతా నటరాజు మది రంజిలగా ॥
స్వరగతుల జతుల సరిజోడుగ
చరణకింకిణలు ఘల్లనగ ॥ఆ॥
॥చ॥ నారదుడు కలగానము సేయ
శారద యామిని వీణనుమీట,
భృంగీశుడు లయరీతులు గొలుప
భరతుడు తథైయని కొనగోలు పలుక ॥ఆ॥

## 2

గౌరీనందన గజాననా
గిరిజానందన నిరంజనా
పార్వతినందన కృపాననా
పాహి ప్రభో మాంపాహి ప్రసన్నా ॥గౌ॥

1. ప్రథమ పూజితా గజాననా - సద్గురురూపా గజాననా
సిద్ధి వినాయక గజాననా - బుద్ధి వినాయక గజాననా॥గౌ॥
2. ఆది వినాయక గజాననా - బోధ వినాయక గజాననా ॥గౌ॥
3. నాద వినాయక గజాననా - వేద వినాయక గజాననా ॥గౌ॥
4. మూషికవాహన గజాననా - మునిజనహృదయా గజాననా ॥గౌ॥
5. హే లమ్బోదర గజాననా - ఓ హేరంబా గజాననా ॥గౌ॥

## 3

గాయియే గణపతి జగవందన
శంకర సువన భవానీనందన
1. సిద్ధిసదన గజవదన వినాయక
కృపాసింధు సుందర సబలాయక ॥గా॥
2. మోదక ప్రియముద మంగళదాతా
విద్యావారిధి బుద్ధివిధాతా
మాంగత తులసీదాస కర జోరే
బసహి రామసియ మానస మోరే ॥గా॥
గణపతి జగవందన శంకర సువన భవానికే నందన గాయియే
గాయియే

## 4

గజాననా గజాననా - విఘ్నవినాశక గజాననా॥
1. హే శివనందన హే శివనందన - హే శివనందన పాలయమాం
హే గిరిజాసుత హే గిరిజాసుత - విఘ్నవినాశక పాలయమాం ॥గ॥
2. మూషికవాహన నమో నమో - మునిజనవందిత నమో నమో
పార్వతితనయా నమో నమో - పాపవినాశక నమో నమో ॥గ॥

## 5

*ఉ. అంకము జేరి శైలతన - యాస్తనదుగ్ధములానువేళ,బా*
*ల్యాంకవిచేష్టఁదొండమున - నవ్వలిచన్ గబళింపబోయి. యా*
*వంకఁ గుచంబు గానకహి- వల్లభహారముఁగాంచి,నేమృణా*
*ళాంకుర శంకనంటెడు, గజాస్యుని గొల్తు నభీష్టసిద్ధికిన్ ॥*
శ్రీగణేశ శ్రీగణేశ శ్రీ గణేశ పాహిమాం ।
జై గణేశ జై గణేశ జై గణేశ రక్షమాం ।
1. ఏకదంత మహాకాయ శ్రీ గణేశ పాహిమాం
లంబోదర విశాలాక్ష శ్రీ గణేశ పాహిమాం
మౌంజీ కృష్ణాజిన ధరం శ్రీ గణేశ పాహిమాం
బాలేందు శశాంకమౌళీ శ్రీ గణేశ రక్షమాం॥ ॥జైగణేశ॥
2. చిత్రరత్న విచిత్రాంగ శ్రీ గణేశ పాహిమాం
నాగ యజ్ఞోపవీత శ్రీ గణేశ పాహిమాం

దివ్యకామ రూపధరం శ్రీ గణేశ పాహిమాం
వందేహం గణనాయక శ్రీ గణేశ పాహిమాం ॥ ॥జైగణేశ॥

3. గజవక్త్రం సుర శ్రేష్టం శ్రీ గణేశ పాహిమాం
చామరకర్ణ జ్ఞానతేజ శ్రీ గణేశ పాహిమాం
పాశాంకుశ ధరం దేవ శ్రీ గణేశ పాహిమాం
వందే శ్రీ గణనాయక శ్రీ గణేశ పాహిమాం ॥జైగణేశ॥

4. మూషికోత్తమారూహ్యం శ్రీ గణేశ పాహిమాం
మహాబాహో జ్ఞానతేజ శ్రీ గణేశ పాహిమాం
పాశాంకుశధరం దేవ శ్రీ గణేశ పాహిమాం
వందే శ్రీ గణనాయక శ్రీ గణేశ పాహిమాం ॥జైగణేశ॥

5. పార్వతీ ప్రియ నందన శ్రీ గణేశ పాహిమాం
పరమభక్త పరిపాలక శ్రీ గణేశ పాహిమాం
వరదాభయదివ్యహస్త శ్రీ గణేశ పాహిమాం
సుర సేవిత దివ్యపాద శ్రీ గణేశ పాహిమాం ॥జైగణేశ॥

6 ఆదిదేవ ప్రధమవంద్య శ్రీ గణేశ పాహిమాం
వేదరూప వినాయకా శ్రీ గణేశ పాహిమాం
నాదబిందు కళాతీత శ్రీ గణేశ పాహిమాం
శుక్లాంబర దరం దేవ శ్రీ గణేశ పాహిమాం

7. అంబిక హృదయానందం శ్రీ గణేశ పాహిమాం ॥జైగణేశ॥
సర్వసిద్ధి ప్రదాయకం శ్రీ గణేశ పాహిమాం
సర్వ విఘ్నహరం దేవ శ్రీ గణేశ పాహిమాం
సర్వకార్య విజయంకర శ్రీ గణేశ పాహిమాం ॥జైగణేశ॥

## 6

మాతంగ వదనా ఆనంద సదనా
మహాదేవ శివ శంకర నందన
మాయవినాశక మూషికవాహన
మాత మహేశ్వరి, భవాని నందన
భవాని నందన, శివాని నందన
మహాగణపతే మంగళ చరణా ॥మాతంగ॥

## 7

శివ శివ మూర్తివి గణనాధా
నీవు శివుని కుమారుడవు గణనాధా ॥

1. బ్రాహ్మణులు నిను గొల్వ గణనాధా
నిన్ను బ్రహ్మదేవుడందురయ్య గణనాధా ॥

2. క్షత్రియులు నిను గొల్వ గణనాధా
నిన్ను క్షాత్ర దేవుడందురయ్య గణనాధా ॥

3. కోమట్లు నిను గొల్వ గణనాధా
నిన్ను కోటిదేవుడందురయ్యా గణనాధా ॥

4. శూద్రులు నిను గొల్వ గణనాధా
నిన్ను శుద్ధ దేవుడందురయ్య గణనాధా ॥

5. ఎవరెటుల గొలిచిన గణనాధా నీవు
అందరిని బ్రోతువయ్య గణనాధా ॥

## 8

శివ శివ మూర్తివి గణనాధా
నీవు శివుని కుమారుడవు గణనాధా ॥

1. పార్వతినందన గణనాధా - హే పాప వినాశక గణనాధా
2. సిద్ధి వినాయక గణనాధా - హే బుద్ధి ప్రదాతాగణనాధా
3. బుద్ధి వినాయక గణనాధా - సుబుద్ధి ప్రదాయక గణనాధా
4. మూషిక వాహన గణనాధా - హే ముక్తి ప్రదాయక గణనాధా
5. మునిజన హృదయా గణనాధా - ముదము నీవయ్య గణనాధా
6. మోదక హస్తా గణనాధా - హే మోక్ష ప్రదాయక గణనాధా
7. ప్రథమపూజితా గణనాధా - హే ప్రసన్న వదనా గణనాధా
8. హే ప్రణవ స్వరూపా గణనాధా - హే ప్రణవాతీతా గణనాధా
9. పతితపావనా గణనాధా - పవిత్ర చరితా గణనాధా
10. హే ఏకదంతా గణనాధా - అనేకదంతా గణనాధా
11. శ్రీగురు ప్రియాయ గణనాధా - గుణాతీతాయ (త్రిగుణా) గణనాధా
12. గురు మంత్రాయ గణనాధా - గురు శ్రేష్టాయ గణనాధా

13. పూర్ణ స్వరూపా గణనాధా - పూర్ణ చంద్రాయ గణనాధా
జగదానందా - గణనాధా - జగత్ప్రియాయ - గణనాధా
విఘ్నేశ్వరాయ - గణనాధా - విఘ్నరాజాయ - గణనాధా
వక్రతుండాయ - గణనాధా - శూర్ప కర్ణాయ - గణనాధా

## 9

శ్లో॥ వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమ ప్రభా
నిర్విఘ్నం కురుమే దేవ సర్వ కార్యేషు సర్వదా ॥

పాహి పాహి గజాననా - పార్వతినందా గజాననా
ఏకదంతా గజాననా - అనేకదంతా విజ్ఞాననా
లంబోదరహే గజాననా - లంబ ఉరగధర గజాననా
గజాననా గజాననా - గజాననా గజాననా
సూక్ష్మనేత్రా గజాననా - అనంతకరణా విచారణా
చిన్మయ ముద్రా గజాననా - బోధన చతురా గజాననా
యోగ ముద్రా గజాననా - సమాధి పాలా గజాననా
సచ్చిదానందా గజాననా - నిత్యానందా నిరంజనా

## 10

**రాగం: హంసధ్వని** **తాళం: ఆది**

వాతాపి గణపతిం భజేహం
వారణాస్యం వరప్రదం శ్రీ ॥వా॥

అ॥ప॥ భూతాది సంసేవిత చరణం - భూత భౌతిక ప్రపంచ భరణం
వీతరాగిణం వినుత యోగినం - విశ్వకారణం విఘ్నవారణం ॥వా॥

చ॥ పూరా కుంభసంభవ మునివర - ప్రపూజితం త్రిభువన మధ్యగతం
మురారి ప్రముఖాది సేవితం - మూలాధార క్షేత్ర స్థితం
పరాది చత్వారి వాగాత్మకం - ప్రణవస్వరూప వక్రతుండం
నిరంతరం నిటల చంద్రఖండం - నిజ వామకర విధృతేక్షుదండం
కరాంబుజ పాశ బీజాపూరం - కలుష విదూరం భూతాకారం
అనాది గురుగుహ తోషిత బింబం - హంసధ్వని భూషిత హేరంబం ॥వా॥

## 11

శ్రీగణేశా శివునికుమారా శ్రితజన వినుత ప్రభో ॥

1. శ్రీగణనాథ సేవితపాద - నాగతి నీవని నమ్మితి చాలా
నాగాభరణా నను దయగనవా ॥శ్రీ॥

2. ఇద్దరి తల్లుల ముద్దుకుమారా - బద్ధుడనైతిని నీవద్ద చేర్చరా
కొద్ది కృపను మా కొసగి బ్రోవరా ॥శ్రీ॥

3. సజ్జన సాధుల సన్నుచరణ - గుజ్జురూప గజాసుర హరణా
బొజ్జ విశాలా విజయగజానన ॥శ్రీ॥

4. కొక్కుగమన, నా దిక్కు నీవెరా - మక్కువతో నా మది నిల్పితిరా
అక్కర శాయక ఆదరించరా ॥శ్రీ॥

## 12

శ్లో ॥ ప్రణమ్య శిరసా దేవం । గౌరీ పుత్రం వినాయకం
భక్తావాసం స్మరేన్నిత్యమ్ । ఆయుః కామార్థ సిద్ధయే ॥

వినాయకా ! వినాయకా ! విశ్వాధారా వినాయకా ॥

1. అనాథ రక్షక ఆనందదాయక - ఉమామహేశ్వర హే ప్రియనందన ॥వి॥
2. సిద్ధి వినాయక భవభయహరణ - సురమునివందిత శ్రీ గణేశ ॥వి॥
3. మూషికవాహన మోదకహస్తా - మునిజన సేవిత హే గణానన ॥వి॥

## 13

ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య
ఉండ్రాళ్ళమీదకి దండు పంపో గణపయ్య
కమ్మని నేయికడుముద్ద పప్పో గణపయ్య ॥

1. వెండి పళ్ళెములో వేల వేల ముత్యాలు
కొండలుగ నీలాలు కలియబోసి పెట్టాము
మెండుగ హారాలు మెడలోన వేసుకొని
దండిగ నీకిస్తాం ధవళ హారతులు

2. నేరేడు మారేడు నెలవంత మామిడి
దుర్వార చెంగల్వ ఉత్తరేణులు తెచ్చాము
పానకం వడపప్పు పనస మామిడి పండ్లు
దానిమ్మ ఖర్జూర ద్రాక్ష పండ్లు తెచ్చాము

3. శ్రీ శంభు తనయునకు సిద్ధి గణనాధునకు
వాసిగల దేవతా వంద్యునకును
ఆ సరస విద్యలకు, ఆది గురువైనట్టి
భూసురోత్తమ లోక పూజ్యునకును
జయ మంగళం నిత్య శుభ మంగళం
మంగళం మంగళం మార్తాండ తేజునకు
మంగళం మంగళం మహిత సంచారునకు

# శ్రీ జగన్మాత కీర్తనలు

## 1

1. అమృత భాషిణిమా - ఆది పరాశక్తిమా
అన్నపూర్ణదేవి - ఆది మహాలక్ష్మి
కాళీభవానీమా............
కాళీమా... కాళీమా... కాళీమాతా భవానీమా ॥అమృత భాషిణిమా॥

2. భగవతి భారతి మా, శారద శాంకరిమా
కాశివిశాలాక్ష్మి కంచికామాక్షి
మధుర మీనాక్షి మా
హేమా - హేమా - కాళీ భవానీ మా ॥

3. సీతారాధా రుక్మిణి మా, భార్గవి భ్రమరా మా
హే నారాయణి, హే కాత్యాయని
హే దాక్షాయనీ మా....
హేమా ..... హేమా.... కాళీభవానీ మా
కాళీ మాతాభవానీ మా.... ॥

## 2

పదవే పదవే పదపోదాం - అదిగో కనవే తల్లి పదం

1. ఆకసమందున తారల తలపై - వేకువనంటుచు ఆలయమదిగో
ఆలయమ్ములో అమ్మవారట - అమ్మ అడుగులే మావి చిగుళ్ళట ॥

2. కరుణారసమే తేనెసోనలై - కురిసే చల్లని చూపుల తల్లివి
జీవితములు ఆ మాతృపూజలో - పావనములు కాగలవట ॥

## 3

రావమ్మా ఇకరావమ్మా - దరి చేర్చే భారము నీదమ్మా
దిక్కు తెలియని దీనులమమ్మా ॥

1. చక్కని బాట చూపగదమ్మా - ఎన్నో మారులు వేడితి నమ్మా
ఓ మాతాయని పిలచితి నమ్మా - జాలితలచి కాపాడగదమ్మా ॥

2. కన్నులు కాంతులు కదలక మునుపే
మనసున గల బిగి సడలక మునుపే

ముదిమిచే దేహము వడలక మునుపే
కుదిరిన నామది చెదరక మునుపే
జాలితలచి కాపాడగదమ్మా ॥

3. నిలకడలేని మనసే కోతట
కోతిని నిలుపుట జ్యోతికి వెలుగట
వెలుగును కనుటే యోగుల మతమట
మతముల సారమే మాతృసేవయట ॥

4. కోరికలాగుట కడ మజలీయట - కడ మజిలీయే కైవల్యంబట
కైవల్యంబే మాత నిలయమట - మాత నిలయమే మా హృదయంబట ॥

## 4

హేమా హేమా కాళీమాతా జగజ్జనని - వీణాపాణి సరస్వతి మాతా।
జగతపాలినీ లక్ష్మీమాతా। అంబా భవానీ దుర్గేమాతా - కాళీమాతా జగజ్జననీ॥

## 5

ఆనందరస సుందరీ - బ్రహ్మానందరస సుందరీ

1. కన్నతల్లివి నీవు - కాళిమాతవు నీవు
అన్నపూర్ణవు నీవు - ఆదిశక్తివి నీవు
సృష్టి, స్థితి, లయకారిణీ - జనని శర్వాణీ, త్రిభువన పాలినీ
రాగ, తాళ, నృత్య, గాన రూపిణి
రాజేశ్వరి, విజయేశ్వరి - భువనేశ్వరి ॥

2. పూలగిన్నెలలోన - పాలుపోసగినదాన
ఎన్ని జన్మలకైనా - నిన్ను మరువనమ్మా - అమ్మా- నన్ను విడువకమ్మా
భక్తి, ముక్తి, శక్తి ప్రదాయని - భుజంగ పాలిని - బుద్బుదపాణి
కామ, క్రోధ, లోభ, మోహ నాశిని
దాక్షాయణి - కాత్యాయని - రక్షామణి ॥

## 6

జగదీశ్వరీ జయ మాతా భవాని
కారుణ్య లావణ్య అఖిలాండేశ్వరి ॥

1. శ్రీ శివశంకరి - త్రిలోకపాలిని
శరణాగతా - పరిపాలిని మాతా ॥

2. చంద్ర కళాధరి - తేజో రూపిణి
దాక్షాయణీ - దయజూపుము తల్లీ ॥

## 7

ఎందుకే నరజన్మ విజయకాళీ నీవింత కరుణమాలీ తడవేలా జేసెదవు ॥
1. ఘోర సంసార జలధి దాటింపగ - దురిత జాలమ్ముల్లెడపి పాలింపగా
దర్శనంబిచ్చి నను దరిచేర్పగా - దిక్కునాకెవ్వరే లోక పావనీ ॥ఎందుకే॥
2. వేద శాస్త్రాది విద్యలు నేర్చినా - పెద్దపేరంది వేషము మార్చినా
మెప్పువడి వేలు లక్షలు కూర్చినా - లాభమేమున్నదే నీ దయ లేనెడ ॥
3. కలయ మేనెల్ల భూతి పూసినా - కన్నుమూసి జపంబులు చేసినా
పెక్కు గ్రంధాలు తానై వ్రాసినా - నిన్ను సేవింపకే లేదు మోక్షము ॥
4. మనసు నీ మూర్తిపై నిలువకున్నది - విషయభోగంబులే కోరుచున్నది
మాయ కనుగప్పి వేధించుచున్నది - ముందుగతియేమియో తోచకున్నది।

## 8

పూతానుకంపా సమేతా........ మాతా ॥
అప్రమేయా స్వప్రకాశా - అయోనిర్యోని నిలయా ॥
1. అగ్రగణ్యా అచింత్యరూపా - బ్రహ్మాత్మైక స్వరూపిణీ
గౌరీ గంధర్వ సేవితా - ఉమాశైలేంద్ర తనయా ॥
2. ఆబ్రహ్మకీట జననీ - ప్రేమరూపా ప్రియంకరీ
బిందుమండలవాసినీ - ఓఢ్యాణపీఠ నిలయా ॥
3. శాంభవీ శంకరీ - శ్రీమత్సింహాసనేశ్వరీ
త్రిపురసుందరీ శివంకరీ - శ్రీచక్రరాజ నిలయా ॥

## 9

నీ పూజ చేసేము తల్లీ కాపాడు శుభకల్పవల్లీ
మొరలిడిన పాలించు కరుణామయి
నీ చరణాల సేవే శాంతి కదా ॥
1. ఎవరెవరి నోముల కెంతెంత ఫలమో
ఇలలోనె తులతూచి ఇచ్చేటి తల్లీ
నిను కొలచి నా కొరకు నే కోరలేదే
నెలకొని మా ఇంట నీవున్న చాలు ॥

2. ఓ దీనరక్షకి నా కన్నతల్లి - ఏ కాలమందు కాపాడు తల్లీ
చిననాటినుండియు పెంచిన తల్లివి
దినదినము మనసార దీవించు తల్లీ ॥

## 10

బ్రోవ భారమటే జననీ - భువనావని కళ్యాణి శ్రీకాళి ।
1. నీ కడగంటి చూపులు నాపై - నిలిపిన చాలు అదె పదివేలు
నీ సరివారలు వెదకినలేరు - నిఖిల జగమ్ముల నాతల్లీ ॥
2. నీ మృదుపాద నీరజ సేవా నిరతియె మోక్షమీదగు బ్రోవ
పామరులము భవసాగర మీదగ వశమా నీదయ రాదేలా ॥

## 11

ఉపకారగుణాలయవై ఉన్నావు కదే మాతా
అపరాధములన్ని మరచి ఆదరింపవే మాతా ॥
1. తెలివిలేని అహములతో - తెలియరాని బాధలతో
కలత చెందు జీవుల మము - మేలుకొలిపి ఏలుకొనగ ॥
2. ఏనాడో ఎచ్చటనో ఈ నాటక పరిసమాప్తి
జ్ఞానమొసగి దారిచూపి - దీనుల మము దీవింపగ ॥

## 12

కాళీ పరాకిదేలనే - కాలహరణ మేలనే - కావవే జాగేలనే ॥
1. భాగ్యమిమ్మంటినా - వరములీయమంటినా
భవాబ్ధిదాటి నిన్ను తరియ - కరుణ చూపుమంటినే
జనని లోకపావనీ - సకల మునిజనావని ॥
2. తలచి ఎంత వేడినా - దాసజనుల నేలవు
ఖ్యాతిగన్న మాతవు - ప్రీతి చూపవే మది
జాలిగుండెదానవే - భీతభక్త పాలినీ ॥

## 13

నీ అనురాగమే దేవీ - నిఖిలావని నిండెనులే దేవీ ॥
1. నీ అనురాగపు నిర్మల ధారలు - చిగురించెను మా జీవితమంతా
నీ అనురాగపు చలువపందిరిలో - శాంతి సుఖాలే విరిసెను మాలో ॥
2. నీ అనురాగపు విమలకాంతులే - ఈ అసహాయుల ఆశాజ్యోతి
నీ అనురాగము నిండిన ఇల్లే - భోగభాగ్యముల నిలయము తల్లీ ॥

## 14

నీ పదదాసుల - కాపాడు భారము
నీదేనే తల్లీ - ఆశ్రిత కల్పవల్లీ ॥

1. ఆపదలను ఎడబాపు వేల్పువని - నీ పదములనే - నమ్మితినే తల్లి
పాప కూప సంసారములోపడి - నాది నీది యను అహంకారముతో
రేబవళ్లు ఇటు లలమటించ - నన్నెటుల బ్రోవ నిశ్చయించినావో ॥

2. చింతలతో నా జీవితమంతా - అంతరించి వ్యర్థమాయిపోయెను
ఎంత కాలమని వేచియుందునే - అమ్మా.......
అంతులేని ఆవేదనలతో - కృశియించి నిన్ను తలపకలేకపోతిని
ఇంత పాపినని నిరసన చేయకు - శాంభవీ - రాజ రాజేశ్వరీ ॥నీ॥

3. ఎన్ని జన్మములు ఎత్తితినో తల్లీ
ఇంకెన్ని జన్మములు - ఎత్తెదనో మళ్లీ
కన్నతల్లి ! మరి జన్మల నీయకు
కాత్యాయని నీ ఒడిలో నను జేర్చు
విన్నవించితిని నాదుకోర్కెలను - నీదు చిత్తమెటుల దలచినావో
ఎన్న తరమె, సర్వ సృష్టికుక్షిలో - నిలుపుకున్న మహిషాసురమర్దిని ॥నీ॥

**నామం**

జగదోద్ధారిణి కాళీమాతా - జగదోద్ధారిణి మా
జయ జయమా జయ జయమా జయ జయమా జననీ అమ్మా........
రాజరాజేశ్వరీ జయమా రాజీవలోచని జయ జయమా
జయ అన్నపూర్ణా జయ జయమా, జయ శారదాంబా జయ జయమా॥

## 15

దేవీ భువన మన మోహిని - నిర్మల సూర్య కరోజ్వలధారిణి
జనని జనని జననీ ॥దేవి॥

1. నీలసింధుజల ధౌతచరణతల - అనిలవికంపిత శ్యామలాంచలా
అంబరచుంబిత ఫాలహిమాచల
శుభ్రతుషార కిరీటిని......... అమ్మ ॥దేవి॥

2. నిర్మల గంగా యమునా వాహిని - పావన వింధ్య హిమాచల వాశిని
లోకపావనీ త్రైలోక్య మోహిని - పుణ్య పీయూషస్తన్య వాహినీ ॥దేవి॥

## 16

అమ్మా జనని శంకరీ మము దయగనవే మహేశ్వరి

1. చల్లని తల్లివి నీవే కావా - పిల్లలమగు మము
దయతో బ్రోవ - ఎల్ల సుఖమ్ముల నిచ్చే తల్లీ ॥

2. ఇల స్త్రీ జాతికి పెద్దవు నీవె - ముల్లోకములకు తల్లివి నీవే
ఎంత దయావతివమ్మా దేవి ॥

3. ఆదిశక్తి ఓంకార స్వరూపిణి అమ్మా.......
శారదా అమ్మవు నీవె - మముదరి చేర్చగదమ్మా దేవి ॥

## 17

ఓంకార రూపిణి భవానీ

హ్రీంకారేశ్వరీ శివానీ ॥

1. ఏకామ్రేశ్వర హృదయేశ్వరీ

శ్రీకర శుభకరి శ్రితజన శంకరి

2. క్లీంకారి శివమనోల్లాసిని

పంకేరుహదళ నయనీ జననీ

సంకటమోచని శ్రీహరి భగనీ

భక్తవత్సలే భవభయ హారిణీ ॥

## 18

ప్రణమామి శ్రీదుర్గే మాతా నారాయణీ
మాతా నారాయణీ ॥

1. మహిషాసురసంహారిణీ - మహామాయా దుఃఖహారిణి
2. త్రిలోక పూజిత శ్రీలలితే - త్రిపురసుందరి శ్రీదుర్గే
3. అరుణే సింహాసనేశ్వరి - చతుర్బాహు సమన్వితా
4. కాళీ కమలదళాయత నయనే - కల్పవల్లీ కాదంబరీ ॥

## 19

కాత్యాయనీ కన్నతల్లీ - మమ్మేలు భక్తావనీ కల్పవల్లీ
నీ సేవయే నిత్య సంకీర్తనమ్మేలే
మా జీవితాల భాగ్యాలు సౌభాగ్యాలు ॥

1. శివదేవ శ్రీమంతినీ జేజేలు - భువనైక సామంతిని
నీ చూపు వెలుగులో నీనవ్వు వెన్నెలలో
ఏకాలమూ మూడు లోకాల పైనాడు ॥
2. ఇంద్రకీలా వాసినీ దుర్గమ్మ - సాంద్ర తేజోద్భాసినీ
నిన్ను పూజింతుమా హృదయాల కుసుమాల
మన్నింపు మమ్మ నీ చరణాలె శరణాలు ॥

## 20

వాణీ శర్వాణీ - వీణాపాణి - పుస్తకధారిణి
అక్షదామ శుక - వారిజపాణి - వరదాయని - సురలోకగాయని ॥వా॥
1. శిలలు ద్రవింపగ - రసపూరితముగ
నీ నిర్వాణపు - షడ్జమ నాదము
నాదము లోగల - బ్రహ్మనాదమును
వినగల పుణ్యులె - ధన్యజీవులు ॥వా॥
2. భావము పూజ్యము - భంగిమ లెరుగను
భావలయాన్విత - రాగంబెరుగను
భావరాగ లయ - భంగిమలిమ్మా
భామిని భారతి - వందనమమ్మా ॥వా॥

## 21

భగవతి భారతి భాగ్య విధాయిని జననీ
జయ జనపాలిని జననీ ॥భగ॥
1. కల్పకవాణీ కారుణ్యదాయిని - వీణాపాణి వేణువినోదిని
హృదయాంతరంగిణి పరమపావని - ఆశ్రిత జననీ అలినీలవేణి ॥భగ॥

## 22

రాగదే మా జనని శారదా
నీ కొరకు కేల్మోడ్చి - నిలచియుంటిమి తల్లి ॥
1. సురలోక సంసేవ - పరతి నను మరచితే
కరుణ దయ సేయవే - కనికరము చూపవే ॥

2. నీవు లేని జగతి - నిర్వీర్యరూపమే
నీ వెలుగులో విశ్వమే ప్రకాశించునే
సర్వమ్ము నీలోనె - సర్వదా గ్రాలునే
సంతసము బొందునే - సకల సౌభాగ్యనిధాన - శ్రీ శారదామాయి

3. నీదివ్య దర్శనము - నీ మధుర ప్రేమమ్ము
నీ తేనె పలుకులను - నిత్యమాసింతుమే
అనుభవానందముల నర్థించుచుంటిమే
సకల శక్తి నిధాన - శ్రీ శారదామాయి ॥

## 23

లలితకళా శ్రీమతీ సరస్వతి
లావణ్యవతి కరుణామతి నవభారతి
నీవేగతి జలజాసను సతి జననీ
భగవతి సౌందర్య జితరతి ఆశ్రిత(జన) కల్పవతి
కవిత దివ్య మాలా విభూషిణి - కామిత దాయిని జగదోద్ధారిణి
పలుకుల రాణి వీణాపాణి - భక్త పోషిణీ భవవిమోచనీ
విలసితానంద నిత్య కళ్యాణీ - విమల సుధామయ మంజులవాణీ
సలలిత పున్నయ్యశాస్త్రిపోషిణీ
లలిక కళా శ్రీమతీ శుకవాణి గీర్వాణి పరాణి పురాణి ॥

## 24

ఎవరమ్మా నీ వెవరమ్మా

1. మాటలమూటవు - సాగరిస । మగరిస
పాటలపేటివి - పాదనిరిస ।నిదపమగరి

2. ఆదిఋషులు వాల్మీకి వ్యాసులు
కాళిదాసు నన్నయ్యతిక్కన్న
నీ చరణమ్ముల ప్రాంగణ సీమల

పదసరిగారిగా సరీ నిపాద నాదనీ

దపమపదసా॥ కావ్యసరతుల హారతి పట్టిరి ॥

3. త్యాగరాజు మీరాసతి కబీరు - తులసిదాసు పురందరదాసులు

నీ పదవర సంకీర్తనమ్ముతో

పాటల పూవుల పూజలు సలిపిరి ॥

4. నీ చిరునవ్వే వెన్నల మడుగై - నీ యలుకే ఒక చిచ్చురపిడుగై

నాల్గుదిశలా నేలుగదమ్మా - పరువమ్ములతో గరువమ్ముతో ॥

సా రిగపమగరిసా నిరిసనిదని సారిగపమ

గరిసా సరిగమపద, పాపద పాపద, పాదనిదప

మగ మామపమా మాపమా మదపపగరిగా

గామగాగమా సరిగమపద పామగారి సానిదనిపదప ॥

## 25

జయ జయ జయ గీర్వాణ సరస్వతి

ప్రణవగాన విశారదే శారదే ॥

1. బ్రహ్మముఖోద్గత వేద శరీరే - బ్రహ్మర్షీధృత వేదాధారే

కరధృత పావన వేద ప్రకరే - కంకణ ఠంకృత మహదోంకారే

జయ వేద సరస్వతి - ప్రణవగాన విశారదే శారదే ॥

2. సామగాన మంగళమృదు నినదే - శంకర తుంబురు నారద వరదే

త్యాగరాజ గళ విన్యస్తపదే ఆ....... తరళిత వీణావాదిని శుభదే

జయగానసరస్వతి - ప్రణవగాన విశారదే శారదే ॥

3. భావరాగ తాళాంగ సమ్యుతే - భరతేన పురాకీర్తి తనూతే

సిద్ధేంద్ర మహాయోగి నిగదితే - శివగౌరీ తాండవ లాస్యరతే

జయనాట్యసరస్వతి - ప్రణవగాన విశారదే శారదే ॥

## 26

వీణావాదిని వరదే - ప్రియ స్వతంత్రరవ
అమృతమంత్ర నవ భారతమే భరదే ॥

1. కాట అంధపుర కే బంధన స్థర
జహాజనని జ్యోతిర్మయి నిర్ఝర
కలుషమోహ తమ హర ప్రకాశ ధర
జగమగ జగ కర్‌దే ॥

2. నవగతి నవలయ తాళ ఛంద నవ
నవలకంఠ నవజలదమంద్రనవ
నమగతికే నవ విహగ వృందకో నవపర నవ స్వర దే ॥

## 27

సేవింతుమీవేళ కన్యాకుమారీ - నీవే మా తల్లీ చూపించు దారి

1. కాశి విశాలాక్షి కంచిలో కామాక్షి - మధురలో మీనాక్షి మాతా నమస్తే॥
2. శాంభవి శంకరి కాత్యాయనీ అంబ - ఉజ్జయినిలో మహాకాళీనమస్తే॥
3. పీఠికా పురములో పురుహూతికా శక్తి
విజయవాటిక కనకదుర్గా నమస్తే

## 28

సాసాసా సగరి సనిదప సానిని సరిస
సనిదప సగరి సరిస నిసని దనిద
పదనిస గరిసనిద రిసనిదప మపదనిసా
కళలరాణి కళ్యాణి వాణీ సరళ సుభాషిణి వీణాపాణీ ॥
రీ నిసగరిసని దపదినిగా రిగసరి సమగరిసా సగరి
సరిస నిసని దనిద పదనిస గరిసా రిసనీ సనదా నిదపా
రిసనిదపా సనిదపమా మపదనిస
ధితాళాంగు ధికతకితరికిట కిటతకతరికిటతోం

1. నిరతము నిను మది తలతుము మేమిల
దయగొని కనుగొని కనులజూడగదే

2. వివిధ శాస్త్ర విజ్ఞానప్రదాయిని
సకల కళా సమ్మోహన దాయిని
సదమల హృదయమ్మున గొలిచెదమె
సరగున కనుగొని పాలింపగదే ॥

## 29

ధర్మ సంవర్ధనీ మాయమ్మా నమ్మతిమే నీ
దాసులను మము బ్రోవవలెనమ్మా ॥

1. చర్మవసనుని రాణియౌ కొమ్మా ఓ జగజ్జనని
ముఖ్యముగా నీ చరణమే గతి వేరు లేదమ్మా బంగారుబొమ్మా ॥

2. తప్పులెన్నుటకేమె ఇటు కలదా
నా వెతలెల్లా తలచి చూచితె నీకు దయరాదా
ఎప్పుడును నా మొరలు వినలేదా ఓ జగజ్జనని
ఊరకవుంటే గొప్ప తనమున కేమి మర్యాదా - పావనివి కావా ॥

3. తల్లి గర్భమునందు బడి పొరలి తల్లాడిల్లి
ఎన్ని జన్మము లెత్తితినో తల్లీ। ఎన్ని జన్మములున్నవో మళ్ళీ ఓ జగజ్జనని।
ఏ వెతలైనా అన్ని భయములు తీర్చవే తల్లీ కల్పకవల్లీ ॥

4. శ్రీ నటేశునితో నటియించీ - అందు భ్రమయుంచీ
శ్రీఘ్రముగ మహిషాసురుని ద్రుంచి
దీనరక్షక బిరుదు వహియించి నా మొరాలించి
దీనునిపై నీదు కృపయుంచి నన్ను రక్షించి ॥

## 30

అంబ పరమేశ్వరి అఖిలాండేశ్వరి
ఆదిపరాశక్తి పాలయమాం
శ్రీ భువనేశ్వరి రాజరాజేశ్వరి ఆనందరూపిణి పాలయమాం ॥

## 31

కావవే జగదంబరో మము కనకదుర్గా కరుణతో
నీవు లేని లోకమే మరి అంధకార బంధురం ॥

1. హృదయ కుసుమమునందు నీవు నిలచి మమ్ముల కావరావు
కాళరాత్రిలో మునిగియున్న మమ్ములను దరిచేర్చవా ॥
2. మాయజాలములోన మేము మునిగి నలిగిపోతిమమ్మ
మర్మ మెరిగిన తల్లివని నే మనసు నీపై నుంచితి ॥
3. పాపములను చేసినామని కోపమేలను తల్లిరో
భారమంతయూ నీదెయని మా బాధలే మరి బాపవా ॥

## 32

జయ జయ జయ జగవందిని మా
జయ పరమేశ హృద్వాసిని మా ॥
1. ఆదిశక్తి పరబ్రహ్మ స్వరూపిణి
జగజ్జననీ చతుర్వేద విలాసిని
శాంభవి మోహిని మాతా భవాని
శ్రీకరి శాంకరి మోక్షప్రదాయిని ॥జయ జయ జయ॥
2. శాంతస్వరూపిణి జగదోద్ధారిణి
జగజ్జనని దీవింపవె మమ్మ
అమ్మవు నీవె మాతా భవాని
శ్రీ పరమేశ్వరి జ్ఞాన ప్రదాయిని ॥జయ జయ జయ॥

## 33

అమ్మరో వేడితి ఆలింపవే
నిను నమ్మిన హృదయాలు తిలకింపవే
హాయిగ ధ్యానము నే సేతునే
ఇల మాయని పదవులు మా కొసగవే
1. ఆదిశక్తి నీ స్మరణె అనందం
అమ్మ నీ దయ నాయందు చూపు
అంతులేని జ్ఞానాగ్ని కణము
హరించివేయును జీవభావమును ॥
2. నీవె కావా - నిఖిలాధారం
ముమ్మూర్తులకే - మూలాధారం
మాపై బరుపకు - మాయాజాలం
లోకాలకు - నీ చరణమె శరణం ॥

## 34

ఈశ్వరీ జగధీశ్వరీ
పాహిమాం పరమేశ్వరి శ్రీరాజ రాజేశ్వరీ ॥
1. సకల దురిత తాప హారిణి - సర్వ మంగళ కారిణీ
షణ్ముఖ వినాయక జననీ సాంబ సదాశివుని రాణీ
2. చండీ భగళా గిరిసుతా - వాణీ రమా సేవితా
శాంభవీ జయ మంగళగౌరీ - బాలా అంబా త్రిపుర సుందరి ॥

## 35

శ్రీరాజరాజేశ్వరీ అంబ పాలింపుమా ఈశ్వరీ ॥శ్రీ రాజరాజేశ్వరీ॥
1. శాంభవి శంకరి శశి చరణే అంబ
నీ దయరాదేల వినవేల ॥
2. అమ్మరో మా మొర ఆలకింపవ
నిన్న నమ్మిన మము మరువకు మమ్మా - భారము నీదేనే శ్రీమాతా॥
3. సుజనులు తరింపగా నీవె - కుజనులు హరింపగ నీవె
ఆదియు నీవె అంతము నీవె -అంతులేని ఆనందము నీవె ॥
4. నాల్గు వేదములు నయము గడించిన - సత్య సంధాయని నీవె
జ్యోతివి నీవె పరంజ్యోతివి నీవె - జై జనని జై జై సంవర్ధని ॥

## 36

జననీ పిలువగా కరుణే కలుగదా - ఎదలో బాధలకు నిన్నుతలచితీ॥
1. చిన్ననాటినుండి మాకు నీదు పూజయే
ఇన్ని నాళ్ళనుండి మాకు నీదు భక్తియే
నీపై భక్తిని మరువక ఎన్నడూస్థిరముగ నిలుపరాదా ॥
2. కన్నులుండి చూడలేము నీదు రూపము
భూమిమీద ఉన్న మాకు జన్మ వ్యర్థము
జగములనేలేటి జగదీశ్వరి తల్లీ
జయ జయ ధ్వనులతో రావదేలా ॥
3. అంధకారమంత బాపి జనని దుర్గా
వెలుగుదారి చూపవమ్మ కనకదుర్గా
జయదుర్గా మమ్ము బ్రోవగ రావమ్మా
నిన్నే నమ్మితిని భ్రమరాంబా ॥

## 37

మాతా! ఓమాతా! కృపాకరీ ఓ మాతా
మము దయ గనుమా మాతా

1. అఖిలాండేశ్వరి కాళికాంబ తల్లి - అభయమొసంగవె జగదాంబ
జై జై జగదాంబ జై కాళికాంబ - జై జై ధ్వనులతో రావమ్మా ॥

2. అమ్మా అమ్మా కాళికాంబ తల్లి - దయతో బ్రోవవె జగదాంబ
నీదు బిడ్డలమమ్మా కాళికాంబ తల్లి - మమ్మేల రావమ్మ జగదాంబ॥

3. రాజరాజేశ్వరి కాళికాంబ తల్లి - రాజీవలోచని జగదాంబ
మా జనకునితో మోదంబలరగ - మా గృహమునకు రావమ్మ ॥

## 38

సుందర వదనీ సుగుణ మనోహరి
మందహాసముఖ శశివదనీ అంబ

1. చందన కుంకుమ - అలంకృత వదనీ
కాళిమహేశ్వరీ - రాజ రాజేశ్వరీ
ఓం శక్తి ఓం-ఓం శక్తి ఓం-ఓం శక్తి ఓం - ఓం శక్తి ఓం ।
ఇచ్ఛా శక్తి ఓం-క్రియా శక్తి ఓం- లయా శక్తి ఓం-అనంత శక్తి ఓం ।
ఆదిశక్తి ఓం-పరాశక్తి ఓం-మహాశక్తి ఓం-అనంత శక్తి ఓం ।
ఓం శక్తి-ఓం శక్తి-ఓం శక్తి ఓం॥

## 39

జననీ శివకామినీ జయశుభకారిణి విజయరూపిణి ॥

1. అమ్మవు నీవే అఖిల జగాలకు
అమ్మలగన్నా అమ్మవు నీవే
నీ చరణములే నమ్మితినమ్మా
శరణము కోరితినమ్మా భవానీ ॥

2. నీ దరినున్న తొలగు భయాలు
నీ దయయున్న కలుగు జయాలు
నిరతము మాకు నీడగ నిలిచి జయము నీయవె అమ్మా భవానీ ॥

## 40

కరుణాల రాశివి నీవెగా దుర్గాభవాని రావో
దరి చేర్చుకోవమ్మా నీలో దేవీ ॥క॥

1. అంబవు నీవే జగదంబవు నీవే
శంభుని సతి పరమేశ్వరివి నీవే
కంచి నగరి కామాక్షివి నీవే
మధుర నగరి మీనాక్షివి నీవే ॥క॥

2. అమృతపానము నీ నామధ్యానము
ఆదర్శము నీ అపురూప తేజము
ఆదిశక్తి కాళీ మహాదేవి
ఆలసింపక వరమీయవమ్మా ॥క॥

3. ధర్మమే ఇల నశియించెనమ్మా
సత్యమన్నది మరుగాయెనమ్మా
పాపవినాసిని పలురూపరాణి
కోపమేలనే కరుణించవమ్మా
దేవి....... దేవి...... జననీ జగజ్జననీ ॥క॥

## 41

భక్తితో నిన్ను జయ దుర్గా - పూజించెదమూ మనసారా

1. మనసులోని బాధలనన్నీ - మాయము చేసే దేవతవు
నిరతము నిన్నూ పూజించెదము - మరువక వేగమే కాపాడవా ॥భ॥

2. జయదుర్గా మము దయతోడా - జగదంబా వేవేగమే రమ్మా
జగదీశ్వరీ మా తల్లివి నీవే - జగమందున మము కాపాడుమా ॥భ॥

3. పాపములన్నీ బాపెడి తల్లీ - కోపము మాని కోరికలిమ్మా
అమ్మా జననీ ఆది దేవతవు - కనకదుర్గా కాపాడుమా ॥భ॥

4. అంధకారమే నా బ్రతుకు - వెలుగుచూపే దారేదీ
దారిని జూపి నీ దరి జేర్చి - మోక్షమొసంగుము శ్రీజననీ ॥భ॥

## 42

శ్రీ గౌరీ శ్రీ గౌరియే శివుని శిరమందు
ఏ గంగ చిందులు వేసినా ॥

1. సతిగా తనమేను చాలించి పార్వతిగా - మరుజన్మ ధరియించి
పరమేశునికై తపియించి - ఆ హరు మేను సగమై పరవశించినా
2. నగకన్యగా తాను జనియించినా - జగదంబ యైనది హైమవతీ
సురలోకమున తాను ప్రభవించినా - తరళాత్మయైనది మందాకినీ
ఒదిగి ఒదిగి పతి పదములందు - నివసించి యుండు గౌరీ
ఎగిరి ఎగిరి పది శిగను దూకి నటియించుచుండు గంగా ।
లలితరాగ కలితాంతరంగ గౌరీ - లలిత జీవనతరంగరంగ గంగా
ధవళాంశు కీర్తి గౌరీ - నవమేణ (ప్రేమ) మూర్తిగంగా
కల్పాంతమైన - భువనాంతమైన - క్షితి యెరుగని - ధృతి యెరుగని నిజమిది ॥

## 43

జయ జయ వైష్ణవి దుర్గే జయ జయ కల్పితసర్గే
జయ జయ తోషితభర్గే జయ జయ కుచజితదుర్గే
1. శ్రీకరసద్గుణజాలే అంబ - సిందూరరంజిత ఫాలే
పాకశాసనమణినీలే అంబ - ప్రాలేయభూధర బాలే
2. పాలిత కిసలయ చాపే అంబ - పార్వతి లోకైకదీపే
కాళిక కోమలరూపే అంబ - ఖండిత త్రిభువన తాపే
3. భక్త జనామరభూజే అంబ - భాసిత లోకసమాజే
రక్త మృదుల పాదాంభోజే అంబ - రంగదుత్తుంగ వక్షోజే
4. శంకరి సత్కృపాపూరే అంబ - సంభృత సన్మణి హారే
సాంకవలిప్త శరీరే అంబ - సంగతాంగ కేయూరే
5. వీణా వినోదిని గిరిజే అంబ - నిద్రుమ మణి సన్నిభ గిరిజే
మానిత లోక సమాజే అంబ - మదనగోపాలక సహజే

## 44

సౌభాగ్యలక్ష్మి రావమ్మా......... అమ్మా ॥సౌభాగ్య॥
1. నుదుట కుంకుమ రవి బింబముగ
కన్నుల నిండుగ కాటుక వెలుగ
కాంచనహారము గళమున మెరియగ
పీతాంబరములు శోభలు నిండగ ॥సౌభాగ్య॥
2. నిండుగ కరముల బంగారు గాజులు
ముద్దులొలుకు పాదమ్ముల మువ్వలు

గలగలగలని సవ్వడి జేయగ
సౌభాగ్యవతుల సేవల నందగ ॥సౌభాగ్య॥

3. నిత్య సుమంగళి నిత్యకళ్యాణి
భక్తజనుల మా కల్పవల్లివై
కమలాసనవై కరుణ నిండగా
కనకవృష్టి కురిపించే తల్లి ॥సౌభాగ్య॥

4. జనకరాజుని ముద్దుల కొమరిత
రవికుల సోముని రమణీమణివై
సాధు సజ్జనుల పూజలందుకొని
శుభముల నిచ్చెడి దీవెనలీయగ ॥సౌభాగ్య॥

5. కుంకుమ శోభిత పంకజ లోచని
వెంకట రమణుని పట్టపురాణి
పుష్కలముగ సౌభాగ్యములిచ్చే
పుణ్యమూర్తి మా యింట వెలసిన ॥సౌభాగ్య॥

6. సౌభాగ్యమ్మల బంగరు తల్లి
పురందర విఠలుని పట్టపురాణి
శుక్రవారము పూజలనందగ
సాయంకాలము శుభ ఘడియలలో ॥సౌభాగ్య॥

## 45

దేవీ శ్రీదేవీ మొరలాలించి పాలించి మమ్మేల రావే ॥దేవి॥

1. మదిలో నిన్నే మరువను దేవీ నీ నామ సంకీర్తన నే చేసెద ॥దేవి॥

2. నీ కన్నుసన్నల నిరతము నన్నే - హాయిగానోల లాడించరావే
ఇల దేవతగా వెలసిన దేవీ - ఈడేరే నా కోర్కె ఈనాడె దేవీ ॥దేవి॥

## 46

అమ్మా......... నీవు లేని తావేలేదు నా మదిలో నిలిచిపోవమ్మా ॥

1. దినరాజు కాని నెలరాజు కాని నీ సైగతోనే నడిచేరు తల్లీ
శిలలోని జలము - భూలోక మధువు
నీ కరుణతోనె నిలిచేను తల్లీ ॥అమ్మా॥

2. కన్నీరు గాని పన్నీరు గాని - చిరునవ్వుతోనే దీవించవమ్మా
ఈ లోకులంతా నీ పాపలమ్మా - పాలించవమ్మా లాలించవమ్మా ॥

## 47

అమ్మ మందహాస వదనీ మహేశ్వరి- పాహి జగజ్జననీ
మాతా.......... మాతా............. మాతా జగజ్జననీ - జగజ్జననీ శుభచరణీ
పాహి జగన్మాతా........ మాం పాహి జగన్మాతా ॥

1. జగముల నేలే జగదీశ్వరివే - జనులను బ్రోచే పరమేశ్వరివే
మానవకోటిని కటాక్షింపగ - మహిలో వెలసిన ఆదిశక్తివే ॥

**నామం** ॥

శంకరీ పరమేశ్వరీ శశిశేఖరి అంబా
సర్వేశ్వరీ జగదీశ్వరీ మాహేశ్వరీ అంబా
సుందరీ గుణమంజరీ శివశంకరీ అంబా
కాదంబరీ శాకాంబరీ హరిసోదరి అంబా ॥

## 48

### మోహన - ఆది

వరదాయినీ అనపాయినీ। శుభకారిణీ భవానీ।
నతపాలినీ। గుణశాలినీ। పతితావనీ। శివానీ ......... ॥వర॥

1. పాశాంకుశ ధృత పల్లవపాణీ। శశాంక శేఖరు రాణీ
సామవినోదిని। జన సమ్మోహిని। సకల లోక జననీ...... ॥వర॥

2. పదనత పాలిని। ఫాల విలోచని। సదమలాంఘ్రి యుగళే
మధుమధురే। మధుకైటభ మర్దిని మృదుల గాత్రి విమలే... ॥వర॥

## 49

### శివరంజని

వందనమో మాతా। కాళికా। ప్రియ జననీ
దేవీ। దీనజన పరిపాల। ॥వం॥
కరుణా మయివని శరణము కోరితినే
ప్రఫుల్ల వదన। ప్రశాంతి సదన। ప్రసన్న వగుమా ॥వం॥
నీ కను సన్నలలో, ఈ లోకము మొదలగునే,
కనుదమ్ముల కాంతులలో కలకల లాడుచు మనునే
నీ కనుబొమ ముడిలో। నిఖిలము లయమగునే।
పరమ పావనీ। నత జనావనీ।
ప్రళయ కారిణీ। భవభయ హారిణి। ॥వం॥

## 50

## ఇతర కృతులు

**రాగం: ఉదయ రవిచంద్రిక** **తాళం: ఆది**

ప॥ హిమగిరి తనయే హేమలతే
అంబ ఈశ్వరి శ్రీలలితే మామవ ॥హిమ॥

అ॥ప॥ రమా వాణి సంసేవిత సకలే
రాజరాజేశ్వరి రామ సహోదరి ॥

చ॥ పాశాంకుశేz క్షు - దండకరే అంబ
పరాత్పరే నిజభక్తపరే
ఆశాంబర ధరి కేసవిలాసే (క్లేశ వినాశే)
ఆనందరూపే అమిత ప్రతాపే ॥హిమ॥

## 51

**రాగం: నీలాంబరి** **తాళం: ఆది**

ప॥ శృంగారలహరి ఆశ్రితజన శుభకరి ॥శృం॥

అ॥ప॥ సంగీత బ్రహ్మానంద మధుమాధురి మృదుమదుకరి
మంగళాంగి మదనారి మనోహరి మామవ

చి.స్వరం. సా........ రిసనిప సనిపమగమ పా । గమ పసనిప । గమపని ।
సరిసని । సనిపమ । పనిపమ । పమగమ । రిగమరిగరి । పామా ।
పమ । గమ పనిదని ।
పదపప । మగస । పమగస । నిపమగస । సనిపమగస । రిస నిపమ ।
గామపని । ॥శృ॥

1. వదన శశికళంకిత మృగమదతిలకే విబుధావళి నాయకే
మదనవైరి చుంబన సముదిత పులకే మృదులగాన రసికే
ధృతశారికే సదయ మే హృదయ కైరవ చంద్రికే ॥సా॥శృం॥

2. తరణతరణి కిరణారుణ మృదుచరణే బంధూక గమారుణే
ధృతనిజకరుణే సరస సుగుణ భరణే ఖలవారిణే
గిరితనూజ జగదామకారుణే ॥సా॥శృం॥

3. అంగజారి హృదయాంగమ దరహసిత అఖిలాగమసన్నుతే
భృంగచికురే కరుణారస భరభరితే
ఉత్తుంగజ ఘనలలితే సురసేవితే లింగరాజ వదనాంబుజ పూజితే
॥సా॥శృం॥

## 52
## తత్త్వాలు

ఎన్నెన్ని చిత్రాల బొమ్మ
ఓ యమ్మ ఎన్నెన్ని చిత్రాల బొమ్మ
చిత్రంగ మరలిచావు, చిత్రాలు చేశావు
అమ్మరో ఓ యమ్మ చిత్రాల మాయమ్మ - ఈ కేలుబొమ్మ

1. ఏడేడు జాలే ఈ కీలుబొమ్మ
ఎరిరెగిరి పడుతున్నదమ్మా
ఆటలెన్నెన్నో మరి మరి ఆడేను
ఆడింది తానని తనలోనె పొగేను
తెరటాటు నీవే ఆడించినావే
సూత్రాల బొమ్మనే బంధించినావే ।ఇ

2. కనుగొన్న చాలులే ఆ అమ్మ మార్గం
బొమ్మకు అమ్మకు లేదమ్మా భేదం
అమ్మకు బంధం ఈ భక్తి సూత్రం
మనిషిలో నీవే దాగున్నావే
మనిషికూడి నువ్వాడినావే ॥

## 53
## అష్టలక్ష్మి స్తోత్రం
### 1. ఆదిలక్ష్మి

సుమనస వందిత సుందరి మాధవి । చంద్రసహోదరి హేమమయే
మునిగుణ వందిత మోక్ష ప్రదాయిని । మంజుల భాషిణి వేదమతే
పంకజవాసిని దేవ సుపూజిత । సద్గుణవర్షిణి శాంతియుతే
జయ జహే మధుసూదన కామిని । ఆదిలక్ష్మి జయపాలయమామ్ ॥

### 2. ధాన్యలక్ష్మి

అయికలి కల్మష నాశిని కామిని । వైదిక రూపిణి వేదమయే
క్షీర సముద్ర మంగళరూపిణి । మంత్ర నివాసిని మంత్రమతే
మంగళ దాయిని అంబుజవాసిని । దేవగణాశ్రిత పాదయతే
జయ జహే మధుసూదన కామిని । ధాన్యలక్ష్మి జయపాలయమామ్ ॥

## 3. ధైర్యలక్ష్మి

జయవర వర్షిణి వైష్ణవి భార్గవి । మంద్ర స్వరూపిణి మంత్రమయే
సురగణపూజిత శ్రీఘ్ర ఫలప్రద । జ్ఞానవికాసిని శాస్త్రమతే
భవభయహారిణి పాప విమోచని ।సాధుజనాశ్రిత పాదయుతే
జయ జహే మధుసూదన కామిని । ధైర్యలక్ష్మి జయపాలయమామ్ ॥

## 4. గజలక్ష్మి

జయజయదుర్గతి నాశిని కామిని । సర్వ ఫల ప్రద శాస్త్రమయే
రథగజ తురగ పదాతి సమావృత । పరిజనమండిత లోకనుతే
హరిహర బ్రహ్మ సుపూజిత సేవిత । తాప నివారిణి పాదయతే
జయ జహే మధుసూదన కామిని । రిచీలక్ష్మి జయపాలయమామ్ ॥

## 5. సంతానలక్ష్మి

అయగజ వాహిని మోహిని చక్రిణి । రాగవర్ధిని జ్ఞానమయే
గుణగణవారిధి లోకహితైషిణి। సప్తస్వర సుగానమతే
సకలసురాసుర దేవ మునీశ్వర । మానవ వందిత పాదయుగే
జయ జహే మధుసూదన కామిని ।సంతానలక్ష్మి జయపాలయమామ్ ॥

## 6. విజయలక్ష్మి

జయ కమలాసిని సద్గతి దాయిని । జ్ఞానవికాసిని గానమయే
అనుదినమర్చిత కుంకుమ ధూసర । భూషితవాసిని వాద్యనుతే
కనకధారాస్తుతి వైభవ వందిత । శంకర దేశిక మాన్యపదే
జయ జహే మధుసూదన కామిని । విజయలక్ష్మి జయపాలయమామ్ ॥

## 7. విద్యాలక్ష్మి

ప్రణత సురేశ్వరి భారతి భార్గని । శోక వినాశిని రత్నమయే
మణిమయ భూషిత కర్ణ విభూషిత । శాంతి సమాకృత హాస్యముఖే
నవనిధి దాయిని కలిమల హారిణి । కామ్యఫల ప్రద హాస్యయుతే
జయ జహే మధుసూదన కామిని । విద్యాలక్ష్మి జయపాలయమామ్ ॥

## 8. ధనలక్ష్మి

ధిమి ధిమి ధింధిమి ధింధిమి దుందుభి దుందుభి। నాద సపూర్ణమయే
గుమ గుమ గుంగుమ గుంగుమ గుంగుమ । శంఖ నినాద సువాద్యనుతే
వేద పురాణేతిహాస సుపూజిత । వైదిక మార్గ ప్రదర్శయుతే
జయ జహే మధుసూదన కామిని । ధనలక్ష్మి జయపాలయమామ్ ॥

# శ్రీ శివ కీర్తనలు

## 1

రావోయి మహదేవ దేవ నను కావ - నా దోషమేమున్నదోయి ॥

1. అరుణ కిరణాలలో నిండి మెరయుచున్నా జ్యోతి
అఖిల లోకాలకు ఆధారమా జ్యోతి
నిఖిల జీవాలలో నిండియున్నా జ్యోతి
చూపింపవా మాకు స్వామి - కరుణించవా నన్ను దేవా ॥

2. సంధ్యాకాలపు వెలుగు సాగియున్నా వేళ
ముక్కోటి దేవతలు మురిసి పాడే వేళ
నృత్య భంగమలనా నాట్యమాడే వేళ
కనుపింపవా మాకు స్వామి - కరుణించవా నన్ను దేవా ॥

3. కనకమణి భూషణ కాంతులతో మెరయుచు
ప్రజలు ప్రేమతో సలుపు పూజలను గొనుచూ
కాశికాపురవాస శ్రీ విశ్వనాధా
కనుపించవా మాకు స్వామి - కరుణించవా నన్ను దేవా ॥

## 2

రావా హిమగిరి నిలయా భవహర ॥రా॥

1. హృదయము నీకై వేదన చెందుచు
హరహర బ్రోవగ రావా దేవా - భజనలు చేసెద రావా ॥రా॥

2. గౌరీశా నీవు గుణనిధి కావా
నా హృది అవగునరాసి దేవా ...... ॥రా॥

3. గుణహీనుడను గుఱుతు ఎరుగను
గురువై బ్రోచెద వీవే దయతో ॥రా॥

4. తను మన ప్రాణము నీకై నిలిపితి
జీవితసారము నీవే కావా - జీవన జ్యోతివి నీవే కావా ॥రా॥

## 3

ఓం హరా శంకరా - హర హర ఓం హరా శంకరా
వందనం దిగంబరా వందితా పురంధరా
ఇందుధర దురంధరా హిమాచలాగ్ర మందిరా ॥ఓం॥

1. అంజలిదే గైకొరా - ఆర్తిని బాపవదేరా
మంజులభాష సుధీరా - మామక దోషనివారా
కుంజభవ నుతం దైత్య - భంజనా హరాహరా ॥ఓం॥
2. అంగజ మదసంహారా - ఆర్తిని బాపవదేరా
గంగాధర ముదమారా - గౌరీవర చేరరారా
లింగధృత కురంగ వృష - తురంగ మంగళాకర ॥ఓం॥
3. కుండలి భూషమహేశా - కుంజర దనుజ వినాశా
చండిక హృదయ నివాసా - ఖండిత కాలుని పాశా
మండలంబులెల్ల నిండి యుండినా పరత్పరా ॥ఓం॥

## 4

పరమేశ్వర వరభక్తవ శంకరా
హర హర శంభో గిరిజా రమణా
1. స్థిరముగ మా హృదయారవిందముల
వరదా వశియింపుము ప్రణతులివే ॥పర॥
2. గంగాధర కమనీయజటాధర
అంగజారి సారంగ శశిధరా
మంగళాంగ మహదానందకర
శంభో హర హర సాంబసదాశివ ॥పర॥
3. దీన పోషకుడవని నేనమ్మితి
దేవ దేవ నీ పదములే గతియని
కావరార కరుణానిధే
నా వెత దీర్చవేర దేవేశ మహేశ ॥పర॥

## 5

ప॥ శివ శివ శివ యనరాదా శివనామమె చేదా
శివపాదము మీద నీ శిరసు నుంచరాదా
భవసాగరమీద దుర్భరవేదన కాదా ॥శివ॥
అప॥ కరిపురుగు పాముబోయ మొరలిడగా వినలేదా
కైలాసమే దిగివచ్చి కైవల్యంబిడలేదా ॥శివ॥
చ॥ కరుణాలుడు కాదా శివుని (ప్రభుని) చరణధూళి పడరాదా
హర హర హర అని అంటే మనకరవు తీరిపోదా

మదనాంతకు మీద నీ మనసెన్నడు పోదా
మమకారపు తెర స్వామిని మనసారా గననీదా ॥శివ॥

## 6

శంకరా నీమోము చిన్నబోయినదేమొ
మిన్నకున్నా వేల మారాడవా దేవ ॥
1. చిరునవ్వు చిలికెడి చిన్ని నీ పెదవులు
కలత చెందినవేమొ కానరాకున్నాను ॥
2. గౌరవర్ణపు జడలు గంగామ తల్లియును
చంద్రరేఖలదేమొ చెదరియున్నవి దేవా ॥
3. ప్రకృతీమాత శ్రీపార్వతీ దేవియు
ప్రణయ భావనలోన బాధ కలిగించెనా
నీ భక్తులెవరైన నిలచి బ్రోవుమటంచు
భక్తి పాశాలతో బంధించెరా దేవ ॥
4. నీ అలుక కారణమా నిఖిల లోకాలన్నీ
ద్వేష భావాలతో దద్దరిల్లుచునుండె
కలిమాయలో ప్రజలు నలిగిపోతున్నారు
జాలిచూపుము వేగ జాగేలనో దేవా ॥
5. నా హృదయ సీమలో నవ్య భావాలతో
పవ్వళింపగ నీకు పాన్పు పరచుంచాను
లోక శాంతికి నీవు లోకైక మాతతో
విశ్రమింపుము వేగ ఈడేరు నా కోర్కె ॥

## 7

హృదయమా - దిగులు పడకుమా
ధైర్యము చేకొనుమా
1. వేదన చెందుచు సడలి కృసించి
సాధన చేయక సాధ్యము కాదని ॥
2. నిష్కామముతో నిశ్చల మనసుతో
ఆర్తితో బహు భక్తి భావనతో
ప్రేమాశ్రువులే పూలుగా చేసి
ప్రభు శ్రీ శంకరు పూడ సలుపుమా ॥

3. నీమము తప్పక నీ దోషములను
ప్రభుకెరిగించిన రక్షించునుగా
ప్రేమమయుడు ప్రభు శంకరు నామము
శరణని స్థిరముగా నమ్మి భజింపుమా ॥
నీలకంఠుడే నిను కడతేర్చు ఒక్కడే ప్రభువని నిక్కము నెరుగుమా॥

## 8

ఏమి సేతురా లింగా ఏమి సేతురా
1. గంగ ఉదకము తెచ్చి నీకు లింగ పూజలు చేదమంటే
గంగలోని చేప కప్ప ఎంగిలంటున్నాయి లింగా
మహానుభావా - మహదేవ శంభో - మా లింగమూర్తి ॥
2. అక్షయావుల పాలు తెచ్చి అభిషేకము చేదమంటే
అక్షయావుల లేగదూడలు ఎంగిలంటున్నాయి లింగా ॥
3. తుమ్మి పూవులు తెచ్చి నీకు తుష్టిగా పూచ్చేదమంటే
కొమ్మ కొమ్మకు కోటి తుమ్మెద లెంగిలంటున్నాయి లింగా ॥

## 9

హర ఓం - హర ఓం - హర ఓం - హర ఓం - హర ఓం
1. దాక్షాయని పరపాలన సేయగ - దక్ష యజ్ఞ విధ్వంసన చేసిన
అక్షీణ ప్రమథేశ్వర శంభో - రక్షయ మామ్ ఉమామహేశ్వర ॥
2. మార్కండేయుని మరణము నిలిపిన
మృత్యుంజయ అభయంకర శంకర
నిత్య విభూతి జయించి లయించిన
సత్యరూప ప్రళయంకర శంకర ॥
3. భక్తుల పాలిట పారిజాతమా
శక్తి మించు వరాల నిచ్చెదవు
నక్తంచరులు అవ్యక్తులుకాగా
యుక్తి జయించెడి హే జగదీశ ॥

## 10

శివుడు తాండవము చేయునమ్మా కైలాసగిరిలో ॥శి॥
1. శివుడు తాండవము చేయును నిత్యము
అవిరళముగ జగదాంబ ముందర ॥శివ॥

2. భారతి వీణాచే శృతిపలుక - లయ తప్పకుండగా
బ్రహ్మదేవుండే తాళము వేయ
సారసగతులను సప్తతాళముల
భావము పుట్ట ప్రదోషవేళ ॥శివ॥

3. మురళీ దేవేంద్రుడే పూరింప
నారాయణమూర్తి - మురియుచూ మద్దెల వాయింప
ధిమి ధిమి తద్ధిమి తద్ధిమి యనుచు
భరత ఖండమున ప్రసిద్ధికెక్కెను ॥శివ॥

## 11

శివహర శుభదా శ్రీ పరమేశ్వర
మము కృప గనరావా భవహర ॥

1. నీ పదాబ్జముల నిక్కము గొల్తుము
కమల దళ నయన కరిముఖ జనకా
ఘనుడవనుచు గొల్తున్ భవహర ॥

2. పాప కార్యముల స్వామి నే చేసియు
పలు నిడుముల పడి - పదముల కొరిగి
వదలక ప్రణుతింతున్ ॥భ॥

3. జాలమేలయిక సాంబసదాశివ
సదయహృదయ హర - బుధముని వినుత
మనుపవె శరణార్థిన్ ॥భ॥

## 12

మృగచర్మాంబరధారీ - హాలాహల గళధారీ
మృగచర్మాంబర - చంద్రకళాధర
భోలా శంకర - మాం పాహి ॥

1. కపాల మాలా ధారీ - తాండవ నటన వినోదా
త్రిభువన శంకర శ్రీగౌరీశా
హర హర శంకర శ్రీ గౌరీశా - జటా జూటధరహర శ్రీ గౌరీశా
డమరుక ధర హర మాం పాహి ॥

2. శంభోశంకర సాంబసదాశివ - ఫాలనేత్రధర సాంబసదాశివ
చంద్రమౌళి ధర సాంబసదాశివ

జటాజూటధర సాంబసదాశివ - త్రినేత్రధారీ సాంబసదాశివ
గౌరీశంకర మాం పాహి - ఉమామహేశ్వర మాం పాహి ॥మృ॥

## 13

శంభో శంకరా - శివ శంభో శంకరా
శంభో శంకర - సాంబసదాశివ శంభోశంకరా ॥
పార్వతీ నాయకా - పరమేశా పాహిమాం
భక్తజన ప్రియ - పంకజలోచన - పాహిరక్షమాం ॥

## 14

జయహర శివకీ ప్రభుశంకరకీ
జయ రజితాద్రికి ప్రభు శంకరకీ - జయ నటవర్‌కీ నమో నమో ॥

1. చంద్రచూడ హర జటాజూట ధర గిరిజానాథ్‌కి నమో నమో
భోలానథ్‌కి నమో నమో ॥
2. శూలపాణి ధర గరళ కంఠ ధర - గౌరీనాథకి నమో నమో

## 15

శ్లో॥ *గంగా తరంగ కమనీయ జటాకలాపం*
*గౌరీ నిరంతర విభూషిత వామభాగం*
*నారాయణ ప్రియం అనంగ మదాపహారం*
*వారాణశీ పురపతే భజ విశ్వనాథం ॥*

హర హర మహదేవా శంకర పార్వతీ పతే
కాపాడరారా కైలాసవాసా
పాప విమోచన పరమేశా ॥హర॥

1. సకల లోక సర్వాంతర్యామి - నీలకంఠ నిఖిలాగమ వేద్యా
సాధుజనావన సదాశివా ॥హర॥
2. ఫాలనేత్ర గంగాధర - పన్నగహార - మచిర శోభాంగ దేవా
సర్వమంగళా సమ్మోహనకర - విశ్వంభరహర మహదేవా ॥హర॥
హర మహదేవా - హర మహదేవా - హర హర హర హర మహదేవా

## 16

భోలానాధా ఉమాపతే శంభోశంకర పశుపతే

1. నందివాహన నాగభూషణ - చంద్రశేఖర జటాధరా
గంగాధరా హర గౌరీ మనోహర - గిరిజాకాంతా సదాశివ ॥

2. కైలాసవాసా కనక సభేశా - గౌరీ మనోహర విశ్వేశా
స్మశానవాసా చిదంబరేశా - నీలకంఠా మహదేవా ॥
3. త్రిశూలధారీ - జ్యోతిప్రకాశా
విభూతి సుందర - పరమేశా
నటన మనోహర - డమరుక హస్తా
పార్వతి రమణా - పరమేశా ॥

## 17

మదురము శివమంత్రము - మదిలో మరువకె ఓ మనసా
ఇహపర సాధనమె నరులకు - సురుచిర సుందరమె ॥
1. ఆగమ సంచారా నా స్వాగతమిదె గొనుమా
భావజ సంహారా నన్ను కావగ రావయ్యా ॥
2. పాలను ముంచెదవో - మున్నీటను ముంచెదవో
భారము నీదయ్యా - నీ పాదము విడనయ్యా ॥
3. జయహే సర్వేశా - సతి శాంభవి ప్రాణేశా
కారుణ్య గుణసాగరా - శ్రీ కాళహస్తీశ్వరా
నను కాపాడవా శంకరా ॥

## 18

పరితాపమే నాకు స్థిరమాయెరా
పరులెవ్వరిక నాకు గతి లేరురా ॥
1. సిరిసంపదలు వున్న సుఖమేమిరా - సురలోకనుత నీకు సరిరావురా
సరియైన దారేది కనరాదురా పరమేశ్వరా పాహి జగదీశ్వరా ॥
2. శంభోహరా నిన్నే సేవింతురా - అంబావరా నా మొరాలించరా
బింబాధరా ఎందు కనరావురా - పరమేశ్వరా పాహి జగదీశ్వరా ॥
3. కడుపాపినై నేను కుమిలేనురా - కడతేర్చు భారమ్ము నీదేనురా
నడియేటి పడవాయె నా బ్రతుకురా - పరమేశ్వరా పాహి ॥పా॥
4. ఎన్నాళ్ళు ఈ వేదనలో నుందురా - కనులార నిను కాంచలేనా హరా
ఇన్నాళ్ళ నా పూజలేమాయెరా - పరమేశ్వరా పాహి పరమేశ్వరా ॥పా॥

## 19

దయాకరో శివగంగాధారీ - కృపాకరో శివ హే త్రిపురారీ
నామ మధుర శుభమంగళధారీ అలఖ్ నిరంజన

త్రిశూలధారీ, దయాకరో - భోలా బండారీ దయాకరో
కృపాకరో రక్షాకరో - భోలా బండారీ ॥

## 20

నమశ్శివాయతే - నమోభవాయ - సమానాధికర హితాయ శాంతాయ
స్వప్రకాశాయ - ప్రమోద పూర్ణాయ భక్తాషు పాలనాయ ॥న॥

1. గర్విత దానవలోక ఖండనాయ
శ్రీ రజితాయ పర్వతాగ్ర నిలయాయ
పావనాయ పాపపుంజ నిర్వాపణాయ
శర్వాయ దర్వాకర భూషణాయ - సర్వోత్తమాయ ॥

2. అండజాధిప వాహనాయ - కాండాయ
మేరుశైల కోదండాయ - క్షితి కంఠాయ
పండితాయ - మండిత త్రిపుర జయోద్గండ తాండవాయ ॥
బ్రహ్మాండ నిలయాయ - మహామాయాతీతాయ ॥

## 21

శ్లో॥ *పీఠం యస్య ధరిత్రీం, జలధర కలశం*
*లింగమాకాశమూర్తిం, నక్షత్రం పుష్పమాల్యం*
*గ్రహదళం కుసుమం, నేత్రం చంద్రార్క వహ్నిమ్*
*కుక్షి సప్తసముద్రం, భుజగిరి శిఖరం, సప్తపాతాళ పాదం,*
*వేదం వక్త్రం షడంగం, దశ దిశి వసనం, దివ్యలింగం నమామి ॥*

జయ జయ గంగాధరా - జయ జయ గౌరీవరా
కరుణాకర శంకర - సచ్చిదానంద నిర్మలమూర్తి ॥

1. జటిల జటాధర జటిత మనోహర
నటన కళాపటు హే ప్రభో
శంకరా శంకరా అభయంకరా.....
గిరిసుత ప్రేమ మధురస స్వాదా
ప్రముదిత హృదయ వికాస వినోదా ॥

2. అర్ధశరీర అలంకృత గిరిజా
మూర్ధ విరాజిత గంగా విలాసా (శంకరా)
శశి చూడామణి - రసిక శిఖామణి
మదనశర విజిత ॥జయ జయ॥

## 22

జై జై జై శివలింగ్ - జ్యోతిర్లింగ్ పావనలింగ్
శివలింగ్ ధ్యాన్ ధర్ రే - శివలింగ ధ్యాన్ కర్‌లే ॥

1. అమృతలింగ అద్భుతలింగ్ - పావనలింగ్ సనాతన్ లింగ్
మహాదేవ్ కే మహాలింగ్ కీ - భవసాగర్ తర్ రే (2)

2. జయ పరమేశ్వర్ జై విశ్వేశ్వర్ - జయ సర్వేశ్వర్ జై జై ఈశ్వర్
మహాకాల్ జబ్ తేరా రంగ్ కా - కాల్ కో క్యా డర్ రే (2)

3. హర హర లింగం శశిధర లింగం - ఫణిధర లింగం శుభవర లింగం
జ్యోతిర్మయి శివలింగ్ సుధాసే - హృదికా శుద్ధ్ భర్ రే (2)

4. త్రయంబకేశ్వర్ జయ కాళేశ్వర్ - ఓంకారేశ్వర్ జై రామేశ్వర్
జయ విశ్వేశ్వర్ జయ నాగేశ్వర్ - నిత్ సుమిరన్ కర్‌రే (2)

## 23

శివునకు మాధవునకు ఇసుమంత భేదము లేదురా
శివ శివ నారాయణా మృత్యుంజయా మధుసూదనా

1. హరి హరి గోవిందయనరా - హరహరా మహదేవ యనరా
హరి హరాదుల చరణములపై - నీ హృదయ కుసుమము నుంచరా ॥

2. శ్రీధరా గంగాధరా - శశిధరా దామోదరా
నరహరి మురహరుల పాదములంటి - నీ తలవంచి వేగ తరించరా ॥

## 24

శంభో పురారే శంకర పురారే
శూలధర పాణివర శంకరపురారే
హరే మురారే మధుకైటభారే
గదాధర చక్రధర కేశవ మురారే ॥

## 25

జయగురు శంకర - గిరిజా రమణా
జయ జయ మంగళ - ధీనుత చరణా
జయ మునివందిత - నాగాభరణా
జయ సర్వేశ్వర - సరోజ నయనా ॥జయ॥

1. జయ జయ శంకర - జయ అభయంకర
పార్వతి శంకర - శ్రీ శివశంకర ॥జయ॥

2. సృష్టి స్థితి లయ కారణ కారణ
మృత్యుంజయ గణనాయక నాయక
ఉమాపతే శివశంకర - శంకర
గంగాధర జగదీశ్వర ఈశ్వర ॥జయ॥

## 26

చంద్రశేఖరాయ నమ ఓం - గంగాధరాయ నమ ఓం
హర హర హరాయ నమ ఓం - శివ శివ శివాయ నమ ఓం
ఓం నమశ్శివాయ నమ ఓం - ఓం నమశ్శివాయ నమ ఓం

## 27

నర్తన సుందర నటరాజా - మునిజన వందిత మహేశా
హాలాహలగళ చంద్ర కళాధర - గంగాధరా హర గౌరీ మనోహర
గంగాధర - గంగాధర - హర హర గంగాధరా ॥నర్తన॥

## 28

అడుగు అడుగు త్వరపడి మనసా
ఆదరించు నీ హృదయేశ్వరుడు ॥అ॥

1. ఎదుకు నీకా సందియమొదవు - నంది వాహనుడు నీవాడేగా
ఆశలేని నీ పిలుపు వినగనే - ఎదుట నిలిచి మాటాడునుగా
కష్టవాహినిలో కలవరపడుచు - పిలచుట మానిన ప్రేమెటు కలుగు
వేదనలోనే వినయ భావన - మహాదేవుని మరి మరి పిలచి ॥అ॥

2. ఎన్ని నాళ్ళ ఈ కర్మబంధము - ఇన్నాళ్ళకు విడిపోలేదా
ఎన్నాళ్ళకు నీ కనికరము - ఏనాడో నీ దరిశెన భాగ్యము
నిత్యము నీకా కైలాసంబున - నృత్య వాద్యముల సందిడిలోన
ఎంత పిలిచినా వినరాదా - సుంతైనా దయ లేదా నాపై ॥అ॥

## 29

శివాయ పరమేశ్వరాయ చంద్రశేఖరాయ నమో ఓం
హరాయ గుణ సంభవాయ శివతాండవాయ నమో ఓం

## 30

విశ్వేశ్వర విరూపాక్ష - విశ్వరూప సదాశివ
శరణం భవ భూతేశ - కరుణాకర శంకర

1. హర శంభో మహాదేవ - విశ్వేశ అమర వల్లభ
శివశంకర సర్వాత్మన్ - నీలకంఠ నమోస్తుతే ॥
2. మృత్యుంజయాయ రుద్రాయ - నీలకంఠాయ శంభవే
అమృతేశాయ శర్వాయ - శ్రీ మహాదేవతే నమః
3. మహాదేవ శివశంకర శంభో - ఉమాకాంత హర త్రిపురారే
మృత్యుంజయ వృషభధ్వజ శూలిన్ - గంగాధర మృడ మదనారే
హర శివ శంకర గౌరీశం - వందే గంగాధరమీశమ్
రుద్రం పశుపతి మీశానం - కలయే కాశీపురినాథమ్
జయశంభో జయ శంభో శివ - గౌరీశంకర జయ శంభో ॥

## 31

హర హర హర హర మహాదేవా - శంభో శంకర సదా శివా
1. త్రిశూలధారీ పాపహారీ - పాహిమాం రక్షమాం ॥
2. గిరిజా రమణా - భవ భయహరణా
దీనబంధో - కరుణాసింధో ॥

## 32

ఆనందమే హరసేవా అసమాన ప్రేమకు త్రోవ
శ్రీ హరజై - ప్రభు హరజై - చంద్రశేఖర జై
1. ప్రేమ సుధయే జీవశాంతి
ప్రేమ మయమే ప్రభువు
కామము వీడి ప్రేమతో ప్రభువుని
కాంచి తరించరా జీవా ॥ఆ॥
2. నామజపమే ముక్తికి త్రోవ
ప్రేమమయమే జగము
భోగము వీడి త్యాగము చేసి
ప్రభువుని చేరరా జీవా ॥ఆ॥

## 33

హర గంగ జటాధర - గౌరీ మనోహర - గిరిజా మనోరమణా
జయ మృత్యుంజయ - మహదేవ - మహేశ్వర - మంగళ శుభచరణా
1. నందివాహనా - నాగభూషణా - నిరుపమ గుణసదనా
నటనమనోహర - నీలకంఠ శివ - నీరజదళ నయనా ॥గ॥

2. హిమరాజ సుతావర - హైమవతీ ప్రియ - పశుపతి శశిధారణా
మృగచర్మాంబరధర - మదనాంతక శివ - త్రిభువన లయకారణా
త్రిలోచనాయ - త్రిపురాంతకాయ - త్ర్యయంబకేశ్వరాయ
నందీశ్వరాయ నటరాజాయ - దేవ దిగంబరాయ ॥గ॥

## 34

నీ పాద సంసేవ దయ సేయవా - నిజ భక్త మందార సదా శివా
నెరనమ్మినాను కరుణించవా ॥నీ॥

1. కామిత దాతా చేకొను మిదియే - కోమలపూజా ప్రసూనము
నోచిన నా నోము ఫలించగా - దేవదేవా కరుణింపవా ॥నీ॥

2. తీయనైనా నీ పేరులోనే - తేనియ చిందేను త్రిలోచనా
దాసురాలి ఆశ తీర - దరిసెనమీయగ రావా దేవా ॥నీ॥

## 35

కానరార కైలాస నివాసా - బాలేందుధర జటాధర ॥కా॥

1. భక్తపాల పరిపాల దయాళో
హిమశైలసుతా ప్రేమలోలా ॥కా॥

2. నిన్ను చూడమది కోరితిరా - నీ సన్నిధానమును చేరితిరా
కన్నడ సేయక కన్నులు చల్లగ - మన్నన సేయరా గిరిజారమణ ॥కా॥

3. సర్పభూషితాంగా - కందర్ప దర్ప భంగా
భవపాశ నాశ - పార్వతీ మనోహర
హే మహేశ - వ్యోమకేశ - త్రిపురహరా ॥కా॥

## 36

*శ్లో॥* *హే చంద్ర చూడ మదనాంతక శూలపాణే*
*స్థాణో గిరీశ గిరిజేశ మహేశ శంభో*
*హే పార్వతీ హృదయ వల్లభా చంద్రమౌళీ*
*భూతాధిపా ప్రమథనాథా గిరీశ చాప ॥*

నమో భూతనాథ - నమో దేవ దేవ
నమో భక్తపాల - నమో దివ్యతేజ ॥న॥

1. భవా వేదసారా - సదా నిర్వికారా
జగాలెల్ల బ్రోవ - ప్రభూ నీవె కావా
నమో పార్వతీవల్లభా - నీలకంఠా ॥న॥

2. సదా సుప్రకాశా - మహాపాపనాశా
కాశీ విశ్వనాథా - దయాసిధు నీవే
నమో పార్వతీ వల్లభా - నీలకంఠా ॥న॥

## 37

దేవ దేవ ధవళాచలమందిర - గంగాధరా హర నమో నమో
దైవత లోక సుధాంబుధి హిమకర - లోక శుభంకర నమో నమో............

1. పాలిత కింకర - భవనాశంకర - శంకర పురహర నమో నమో
హలా హలధర - శూలాయుధకర - శైలసుతావర నమో నమో ॥
2. దురిత విమోచన - ఫాల విలోచన - పరమ దయాకర నమో నమో
కరిచర్మాంబర - చంద్రకళాధర - సాంబ దిగంబర నమో నమో
3. నారాయణ హరి నమో నమో - నారాయణ హరి నమో నమో
నారద హృదయ విహారీ నమో నమో..... ॥నారా॥
పన్నగ శయనా పంకజ నయనా
శంకర వినుతా నమో నమో ॥నారా॥

## 38

హర హర హర శంభో ॥శంభో॥

1. హిమగిరి శృంగ వీహారీ - ఉమానాధ శివ గంగాధారీ
చంద్రచూడ చర్మాంబరధారీ - ఈశ గిరీశ పురారీ శంభో
2. శివ శివ అక్షయ లింగా - మహాలింగ స్మర గర్వ విభంగ
భక్త శుభంకర కరుణాపాంగ - వృషభతురంగ శుభాంగ

## 39

నిన్ను విడిచి ఉండలేనయా కైలాసవాసా..... ॥ని॥

1. నిన్ను విడచి ఉండలేను - కన్న తండ్రివగుట చేసి
ఎన్నబోకు నేరములను - శివా హరా సాంబశివా॥ని॥
2. సర్వమును కర్త నీవు - సర్వమునకు భోక్త నీవు
సర్వమునకు అర్థమీవు - పరమ పురుష భవా హరా ॥ని॥
3. వరద పద్మఫాల శంభో - బిరుదులెన్నో గలవు నీకు
కరుణతోడ బ్రోవకున్న - బిరుదులన్నీ సున్నా అన్నా ॥ని॥
4. శివ మహాదేవ శంకర - నీవె తోడు నీడ నాకు
కావుమయ్య శరణు శరణు - దేవదేవ సాంబశివా ॥ని॥

## 40

శివ శివ శంకర భక్తవశంకర - శంభో హర హర నమో నమో

1. పుణ్యము పాపము యెరుగని నేను - పూజలు సేవలు తెలియని నేను
ఏ పూలు తేవాలి నీ పూజకు - ఏ లీల చేయాలి నీ సేవలూ ॥శివ॥

2. మా రేడు నీవని ఏరేరి తేనా - మారేడు ధళములు నీ పూజకు
గంగమ్మ మెచ్చిన జంగమయ్యావని - గంగను తేనా నీ సేవకూ ॥శివ॥

## 41

చంద్రశేఖరాయ నమ ఓం - గంగాధరాయ నమ ఓం

1. ఓం నమః శివాయ నమ ఓం - శివ శివ శివాయ నమ ఓం
హర హర హరాయ నమ ఓం - గంగాధరాయ నమ ఓం

2. భీమేశ్వరాయ నమ ఓం - సోమేశ్వరాయ నమ ఓం
రావణప్రియాయ నమ ఓం - రామలింగేశ్వరాయ నమ ఓం

3. మృత్యుంజయాయ నమ ఓం - మహారూపాయ నమ ఓం
మల్లేశ్వరాయ నమ ఓం -జగన్మంగళకరాయ నమ ఓం

4. ఓం నమఃశివాయ శివాయనమ ఓం -శివశివశివశివశివాయనమ ఓం
హరహరహరహరహరాయనమ ఓం- ఓం నమః శివాయ శివాయ నమ ఓం

## 42

ఓం నమశ్శివాయ - ఓం నమశ్శివాయ
ఓం నమశ్శివాయ - ఓం నమశ్శివాయ

1. గంగాధరాయ నమశ్శివాయ - గౌరీవరాయ నమశ్శివాయ
లింగాకారాయ నమశ్శివాయ - ఓం నమశ్శివాయ

2. రామేశ్వరాయ నమశ్శివాయ - ఓం నమశ్శివాయ

3. త్రిశూలధారీ నమశ్శివాయ - త్రినేత్రధారీ నమశ్శివాయ
నీలకంఠాయ నమశ్శివాయ - ఓం నమశ్శివాయ ॥

## 43

కల్యాణము చూతమురండి
శ్రీ గౌరీ శంకర కల్యాణము చూతము రారండి ॥

1. శివరాత్రులలో కలలు పండగ
కాశీవనములో కన్నుల పండుగ

దేవుడి పెళ్లని దశ దిశ లలర ..... ఆ....
సురలు మునులు భువికేతెంచగ ॥కల్యాణం॥

2. నందివాహనం సొంపుగ నెక్కి - సొంపుగ ఎక్కి
శ్రీహరి బ్రహ్మల సరసన నిలచి - సరసన నిలచి
కాళికాదేవి కరమును బట్టి - ఆ..... (2)
నవ వరుడైన పరమేశ్వరుని ॥కల్యాణం॥

3. శివునే పతిగా కోరిన తల్లి - కోరిన తల్లి
కాళి మహేశ్వరి నోములు పండి - నోములు పండి
అర్థనారీశ్వర తత్వము తెలిపిన.... ఆ.... (2)
అఖిలాండేశ్వరి శ్రీగిరినందిని ॥కల్యాణం॥
ఆనందమానందమాయెనే....... బ్రహ్మానందమానందమాయెనే

## 44

శివ శివేతి శివేతివ - భవ భవేతి భవేతివ
హర హరేతి హరేతివ - భజ మనశ్శివమేవ నిరంతరం
చంద్రశేఖర చంద్రశేఖర - చంద్రశేఖర రక్షమాం
చంద్రశేఖర చంద్రశేఖర - చంద్రశేఖర పాహిమాం

## 45

శివనామమే నా గానము - ఓంకారమే నా ప్రాణము ॥

1. పరిపరి విధముల హర హర అంటిని
నీలకంఠ నను బ్రోవగరావా
నీలాంబరిలో నాట్యము చేసిన
నయన మనోహర నమశ్శివాయ ॥శి॥

2. నీ గుణగానమే చేసెదనయ్యా
సరిగమపదయని స్వరములు పలుక
భరతనాట్య(ము) విన్యాసము చేసిన
గౌరిమనోహర శ్రీ నటరాజా ॥శి॥

3. నీ గళమందున గరళము నిలిపి నిలిపి
ప్రళయము నాపిన ప్రణవమూర్తివే
భజనలు చేసే భక్తజనావళిని
నిజముగ బ్రోచిన గజముఖజనకా ॥శి॥

4. మేమంతా నీ భక్తులమయ్యా
మనసున తలచిన వేగమెరావా
పార్వతినాధా పరుగున రావా
సాంబసదాశివ నమశ్శివాయ ॥శి॥

## 46

ఓం నమో నమో నటరాజ నమో
హర జటాజూటధర శంభో, నమో నమో నటరాజా (2) ॥ఓం॥

1. గంగా గౌరీ హృదయ విహారీ - లీలా కల్పిత సంసారీ
భళిరే భాసుర బ్రహ్మచారీ - భావజ మద సంహారీ ॥

2. ఫణిభూషా భిక్షుకవేషా - ఈశా త్రిభువన సంతోషా
సకల చరాచర అమృతకారీ - హాలాహల గళధారీ ॥

3. మహదేవా - జయ జయ శివశంకరా
హర త్రిశూలధరా - జయ డమరుక ధరా
హే దేవాది దేవ మహేశా - జయ జయ గౌరీశా ॥ఓం॥

## 47

నాలోనున్న శివునికి నేను నమస్కరిస్తున్నాను
మంత్రములనెడి పూవులతో నే పూజలు చేస్తున్నాను ॥

1. నాలో జరిగే నాట్యము నేను - ఇపుడే కనుగొన్నాను
పాపాలన్నీ పోయేటందుకు - ప్రార్థన చేస్తున్నాను ॥

2. నాలో జరిగే ప్రణవ నాదమును ఇపుడే కనుగొన్నాను
చల్లని తండ్రి చంద్రశేఖరుని చరణమె శరణన్నాను ॥

3. ప్రణవమాలను పొందుగ గట్టి నీ మెడలో వేస్తున్నాను
చల్లని తండ్రి చంద్రశేఖరుని చరణమె శరణన్నాను ॥

## 48

## సింధు భైరవి

ఓ విళీనీల కంధరా। నటరాజ సుందరా।
నీవాడ, వీడ, చూడ వేడు కొందురా।
మనో మందిరా .......................... ॥ఓ॥

1. భవభంజన। జనరంజన
ఫాలనయన। జితమదనా।

ఏలా దయ చూడరావు ।
నీలో నను చేర్చుకోవు । ॥ఓ॥

2. వెండికొండపై దొరా ।
అండనాకు నీవెరా ।
పిన్నవాడ వీడబోకు । చిన్నచూపు చూడబోకు ॥ఓ॥

3. కరి, కీటము, కరకుబోయ ।
మొరలిడ దయ చూడలేద ?
దరియగ తడవేల స్వామి ?
దయానిధే రావదేమి ? ॥ఓ॥

## 49

**రామ : భీమ్‌పలాస్**

పరమేశ్వరుని పరమ భక్తుల
పవిత్ర చరితలు వినరా
అందలి పరమార్థము రుచి గనరా
జన్మము తరించి సుఖమున మనరా ॥పర॥

1. సాలె పురుగు వల అల్లి భక్తితో స్వామికి కోవెల నిర్మించె ।
గజము గంగతో అభిషేకించి కలువల దళముల పూజించె ।
ఫణినాథుడు నిజ ఫణాగ్రమున గల మణి స్వామికి భూషణమిచ్చె ।
చర్మ చక్షువుల నిచ్చి కన్నడు జ్ఞాన చక్షువే సాధించె ।
పురుగైనా, పులుగైనా, మాలయైన, బ్రాహ్మణుడైనా
నిర్మల హృదయుని, నిశ్చల భక్తుని జన్మము ధన్యము
చరితార్థమురా ॥పర॥

2. నీవే నాగతి, కావు మనుచు కరి ఆ వైకుంఠుని రప్పించె
డింభకుడా ప్రహ్లాదుడు స్వామిని స్తంభమునందే వెలయించె ।
అబల సక్కు తన అత్తకు భర్తకు హరిచే సేవలు చేయించె ।
అతిథి సేవకై కబీర్‌దాసు తన సుతుని ప్రాణమే అర్పించె ।
పసివాడైనా, పశువైనా, జాతి ఏదైనా, జన్మమేదైనా,
నాథుడొకడెయని నమ్మిన వానికి లేదు జన్మ, మరి లేనే లేదురా ॥పర॥

## 50

**రాగము : కేదార** **తాళము : ఝంపె**

రజతాద్రి శిఖరాన రాజిల్లు దేవరా
నిజతత్త్వమును మాకు నీవె బోధింపరా। ॥రజ॥

1. గిరిజ మా తల్లి నీ సరస చెలువార
దరిశనమ్మిర కన్నుల కరవుదీర।

2. పరమ పావన, మధుర దరహాస సుందరా।
చరణాలె చాలురా। సిరులు వేయేలరా। ॥రజ॥

3. హరివి బ్రహ్మవు నీవె। పరబ్రహ్మవీవెరా।
గురుడవైతివి మాకు కరుణ నిండార ॥రజ॥

4. హరహర మహాదేవ గరళ ఘన కంధరా।
తరుణేందు శేఖరా। దురితాపహార ॥రజ॥

5. భక్తాంతరంగమణి పతివి నీవేరా
ముక్తి గోరెడి వారి గతివి నీవేరా ॥రజ॥

## 51

### నామము

శివ శివ శివ శివ శివా।
హర హర హర హర హరా।
భవ భవ భవ భవ భవా।
శంకర శంకర శంకరా।

## 52

హర హర శంకర గిరిజామనోహర।
పరమ దయాకర కరుణను గనరా।
దురితక్షయకర శరణంటినిరా।

1. దరిలేని భవము తరియింప తరమా ?
క్షణ భంగురమౌ బ్రతుకు సంబరమా ?
చర్విత చర్వణ జనన మరణ తతి
సమయింపగ నీ చరణమె గతిరా ॥హర॥

2. శంభో। శంకర। సాంబ। సదాశివ
ఫాల నయన। శశి బాల మౌళి ధర।

కాల కంఠ ధృత హాలాహల । శంభో శంభో ।
కాల కంఠ ధృత హాలాహల । జిత
కామా । శీత నగధామా । పరాత్పర ॥ ॥హర॥

## 53

# పరమేశ్వర మాతృకా వర్ణమాలా స్తోత్రమ్

సాంబసదాశివ - సాంబసదాశివ

అ. అద్భుత విగ్రహ అమరాధీశ్వర - అగణిత గుణగణ అమృత శివా
సాంబసదాశివ సాంబసదాశివ సాంబసదాశివ సాంబశివ

ఆ. ఆనందామృత ఆశ్రితరక్షక - ఆత్మానంద మహేశ శివ ॥సాంబ॥

ఇ. ఇందుకళాధర ఇంద్రాదిప్రియ - సుందరరూప సురేశ శివ ॥సాంబ॥

~~ఈ.~~ ~~ఈ~~శ సురేశ మహేశ జనప్రియ - కేశవసేవిత పాద (కీర్త) శివ ॥సాంబ॥

ఉ. ఉరగాది ప్రియభూషణ శంకర - నరకవినాశ నటేశ శివ ॥సాంబ॥

ఊ. ఊర్జిత దానవనాశ పరాత్పర - ఆర్జిత పాపవినాశ శివ ॥సాంబ॥

ఋ. ఋగేద శ్రుతి మౌళివిభూషణ - రవిచంద్రగ్ని త్రినేత్ర శివ ॥సాంబ॥

ౠ. ౠపమనాది ప్రపంచ విలక్షణ - తాపనివారణ తత్త్వ శివ ॥సాంబ॥

లింగ స్వరూప సర్వబుధ ప్రియ - మంగళమూర్తి మహేశ శివ ॥సాంబ॥

తాధీశ్వర రూప ప్రియశివ - వేదాంత ప్రియ వేద్య శివ ॥సాంబ॥

ఏ. ఏకానేకస్వరూప విశ్వేశ్వర - యోగి హృదిప్రియవాస శివ ॥సాంబ॥

ఐ. ఐశ్వర్యాశ్రయ చిన్మయ చిద్ఘన - అచ్యుతానంత మహేశ శివ ॥సాంబ॥

ఓ. ఓంకార ప్రియ ఉరగవిభూషణ - హ్రీంకారాది మహేశ శివ ॥సాంబ॥

ఔ. ఔరస లాలిత అంతక నాశన - గౌరిసమేత గిరీశ శివ ॥సాంబ॥

అం. అంబరవాస చిదంబరనాయక - తుంబురు నారద సేవ్య శివ ॥సాంబ॥

అః. ఆహారప్రియ ఆదిగిరీశ్వర - భోగాదిప్రియ పూర్ణ శివ ॥సాంబ॥

క. కమలాక్షార్చిత కైలాస ప్రియ - కరుణాసాగర కాంతిశివ ॥సాంబ॥

ఖ. ఖడ్గశూల మృగఢక్కాద్యాయుధ - విక్రమరూప విశ్వేశ శివ ॥సాంబ॥

గ. గంగాగిరిసుత వల్లభ గుణహిత - శంకర సర్వజనేశ శివ ॥సాంబ॥

ఘ. ఘాతుకభంజన పాతకనాశన - గౌరిసమేత గిరీశ శివ ॥సాంబ॥

ఙ. ఙశ్రిత శ్రుతిమౌళి విభూషణ - వేదస్వరూప విశ్వేశ శివ ॥సాంబ॥

చ. చండవినాశన సకలజన ప్రియ - మండలాధీశ మహేశ శివ ॥సాంబ॥

ఛ. ఛత్ర కిరీట సుకుండల శోభిత - పుత్రప్రియ భువనేశ శివ ॥సాంబ॥
జ. జన్మ జరా మృతి నాశన కల్మషరహిత తాపవినాశ శివ ॥సాంబ॥
ఝ. ఝుంకారాశ్రయ భృంగిరిట ప్రియ ఓంకారేశ మహేశ శివ ॥సాంబ॥
ఞ. జ్ఞానా Z జ్ఞాన వినాశక నిర్మల - దీనజన ప్రియ దీప్తశివ ॥సాంబ॥
ట. టంకాద్యాయుధధారణ సత్వర - హ్రీంకారాది సురేశ శివ ॥సాంబ॥
ఠ. ఠంక స్వరూపా సహకారోత్తమ - వాగీశ్వర వరదేశ శివ ॥సాంబ॥
డ. డంభ వినాశన డిండిమ భూషణ - అంబరవాస చిదీశ శివ ॥సాంబ॥
ఢ. ఢం ఢం ఢమరుక ధరణీ నిశ్చల - ఢుంఠి వినాయక సేవ్య శివ ॥సాంబ॥
ణ. నళిని విలోచన నటన మనోహర - అళికులభూషణ అమృత శివ ॥సాంబ॥
త. తత్త్వ మసీత్యాది వాక్యస్వరూపక - నిత్యానంద మహేశ శివ ॥సాంబ॥
థ. స్థావరజంగమ భువన విలక్షణ - భావుక మునివరసేవ్య శివ ॥సాంబ॥
ద. దుఃఖవినాశన దళిత మనోన్మన - చందన లేపిత చరణ శివ ॥సాంబ॥
ధ. ధరణీధర శుభ ధవళ విభాస్వర - ధనదాది ప్రియ దానశివ ॥సాంబ॥
న. నానామణిగణ భూషణ నిర్గుణ - నటన జన ప్రియ నాట్య శివ ॥సాంబ॥
ప. పన్నగభూషణ పార్వతినాయక - పరమానంద పరేశ శివ ॥సాంబ॥
ఫ. ఫాలవిలోచన భానుకోటి ప్రభ - హాలాహలధర అమృత శివ ॥సాంబ॥
బ. బంధవినాశన బృహదీశామర - స్కందాది ప్రియ కనక శివ ॥సాంబ॥
భ. భస్మ విలేపన భవ భయనాశన - విస్మయరూప విశ్వేశ శివ ॥సాంబ॥
మ. మన్మథనాశన మధుపాన ప్రియ - సుందర పర్వతవాస శివ ॥సాంబ॥
య. యతిజనహృదయ నివాసిత - ఈశ్వర విధివిష్ణ్వాది సురేశ శివ ॥సాంబ॥
ర. రామేశ్వర రమణీయ ముఖాంబుజ - సోమేశ్వర సుకృతేశ శివ ॥సాంబ॥
ల. లంకాధీశ్వర సురగణ సేవిత - లావణ్యామృతలసిత శివ ॥సాంబ॥
వ. వరదాభయకర వాసుకిభూషణ - వనమాలాది విభూష శివ ॥సాంబ॥
శ. శాంతిస్వరూప జగత్రయచిన్మయ - కాంతిమతీ ప్రియ కనకశివ ॥సాంబ॥
ష. షణ్ముఖజనక సురేంద్ర ముని ప్రియ - షాడ్గుణ్యాది సమేత శివ ॥సాంబ॥
స. సంసారార్ణవనాశన శాశ్వత - సాధు హృది ప్రియవాస శివ ॥సాంబ॥
హ. హర పురుషోత్తమ అద్వైతామృత - పూర్ణ మురారిసు సేవ్య శివ ॥సాంబ॥
ళ. ళాళిత భక్తజనేశ నిజేశ్వర - కాళినటేశ్వర కామశివ ॥సాంబ॥
క్ష. క్షరరూపాది ప్రియాన్విత సుందర - సాక్షి జగత్రయ స్వామి శివ ॥సాంబ॥

# తత్త్వాలు
## 54

సాంబ సదాశివ సాంబ సదాశివ
సాంబ సదాశివ సాంబశివా ॥

1. భావశుద్ధియె జ్ఞానసిద్ధి యను - భద్ర వాక్యమును తలపుమయా
భావములోనె బ్రహమ్మన్నది - బ్రహ్మము నీవె సత్యమయా ॥సాంబ॥
2. దేహమె తానను తలపు కలిగినా - దైవప్రాప్తి మరి కలుగదయా
దేహబుద్ధి మరి తొలగినంతనే - దేవుడు తానై వెలుగునయా ॥సాంబ॥
3. లేదు మోక్షమాకాశమందున - లేదు ఎచ్చటను తెలియుమయా
బోధరూపమగు చిత్తశుద్ధియే - శుద్ధమోక్షమని యెరుగుమయా॥సాంబ॥
4. సత్యశీలముల మడుగులోపల - స్నానము చేయుట మంచిదయా
చిత్తములోగల మలినము బోవ -చిన్మయ బ్రహ్మను కాంతువయా ॥సాంబ॥
5. జ్ఞాన జలములో స్నానము చేసిన - జనన మరణములు తొలగునయా
మానసతీరమె తీర్థములందున - ముక్తి తీర్థమని ఎరుగుమయా ॥
6. క్షేత్రములన్నియు తిరిగి కొలచినా - క్షేమము కలదా చెప్పుమయా
క్షేత్రములోగల ఆత్మ నెరిగినా - శాశ్వత సుఖమును కాంతువయా
7. చిత్తవృత్తులున్నంత వరకు మరి - చిత్త శాంతి సమకూడదయా
ఉత్తరాంగములు అభ్యసించిన - వృత్తులన్ని శమించునయా ॥
8. ఇంద్రియంబులను నిగ్రహించిన - బంధములన్నియు తొలగునయా
బంధ విముక్తియె ముక్తికి తెరువని - బుధులు తెల్పిరి సత్యమయా॥
9. బుద్ధికి పరమై ఉండు తత్త్వమును - శ్రద్ధ కలిగి ధ్యానించుమయా
కొద్ది గుణంబులు కూలిపోవ - మరి శుద్ధ బ్రహ్మమును కాంతువయా॥
10. కామక్రోధములె పునర్జన్మకు - కారణమనియును తెలియుమయా
విమల బ్రహ్మమును కాంచినంతనే - కామ క్రోధములు తొలగునయా॥
11. మద్గురువర్యుల బోధలు వినిన - మహదానందము కలగునమా
సద్గురు దేవుడు సనాతనంబగు - సద్గతి మార్గము జూపెనయా॥
12. ప్రణవానందులు పలికిన పలుకులు - పరమ సత్యమని నమ్ముమయా
ప్రణవరూపుడగు పరమ పురుషుని - ప్రార్థన చేయుట మంచిదయా॥

## 55

శివ శివ యనరాదా శివుని తల్చరాదా మనసా

1. శివ శివయని శివుని తలంచిన శివుడే గురుడై
శివపద మిడుగద ॥

2. మాటలు నేర్చితివా జీవా - మాయానాటక మాడెదవా
బూటకములతో పూటలు గడిపిన - బాట దొరుకదిక కోటి
జన్మములకు ॥

3. కాయము కోసం నమ్మకురా జీవా
సంపద బాయుట నిజమగురా
మాయను కోసివేయుము రోసి పాయుము
భక్తిని సేయుము రక్తిని ॥

4. ఉత్తమ జన్మమురా దాని సత్తా గనవలెరా
చిత్తశుద్ధితో శివుని దలంచిన సమచిత్తము చెందుటె ఉత్తమ
యోగము ॥

5. హర హర యనలేవా జీవా హరుని దల్చలేవా
హర హర యనరా హరుని మదిగనరా పరమ కృపాకరు కరుణను
గోరరా ॥

6. సుజనుల దూరకురా - సుఖమని కుజనుల చేరకురా
సుజనపాలితు పురగణ సేవితు సుమనోభావితు సుందర
నుతుగని॥

# శ్రీ రామ కీర్తనలు

## 1

రావో రావో శ్రీ రఘురామా కావవయ్యా నన్ను కోదండరామా

1. భవనాశక భద్రాచల రామా
పావననామా ప్రభు సీతారామా ॥

2. రఘుపతి రాఘవ రాజారామా
పతిత పావన సీతారామా ॥

## 2

నీకై వేచితినయ్యా ఓ ఏకాంతరామయ్యా నీకై కాచితినయ్యా

1. నీ వీక్షణమున వచ్చెదవోయని ఎదురులు చూచితినయ్యా
నీవు నడుతువని త్రోవత్రోవల పూవులు పరచితినయ్యా

2. చిగురాకులలో గాలి కదలినా నీవని భ్రమసితినయ్యా
చిలుక పలికినా నీ పిలుపేయని ఉలుకులు కలిగితినయ్యా ॥

3. నీకు ప్రియముగా విరిసిన పూవులు మాలికలల్లితినయ్యా
మనసున నిలిచిన మంగళ రూపము ఎన్నడు చూచెదనయ్యా ॥

## 3

హరే రామ హరే కృష్ణ అనినోట అనరా
హరి నామమె నీ జన్మను చరితార్ధము చేయునురా

1. శ్రీ రామనామము - భవతాపహరణము
శ్రీ కృష్ణనామము - శ్రిత కలుష హరణము
శ్రీ శంకరు నామము - అపమృత్యు నాశనము
హరి హరుల నామము - ముక్తికి సోపానము ॥హ॥

2. యజ్ఞ యాగ క్రతువులు - నీవు చేయలేవురా
జప తపాది యోగములు - ఆచరించలేవురా
అనుక్షణము మాయ - నీవెంటనంటి యుండునురా
ఆ మాయను దాటగ -హరి నామమే శరణ్యమురా ॥హ॥

## 4

నాకేలను భయము రఘురామ (శ్రీరామ)
వదలను విడువను నీ నామము (పాదము)

1. ఓ కరుణా హృదయా శ్రీకర
శ్రీకర శుభకర నా హృదయేశ్వర ॥నా॥
2. ఎల్ల త్రావులను నిండియుందువు
ఎందు చూచినా కనబడుచుందువు
చల్లని స్వామి సీతారామా
తల్లివై తండ్రివై తోడుగా నీవే నిలబడు ॥నా॥
3. వచ్చెదవా నీ నామము చేసిన
మెచ్చెదవా నీ భజనలు చేసిన
ఇచ్చెదవా నీ ప్రేమ అభయంబును (పదంబును)
హెచ్చరిక మా మీద శ్రీరామా ॥నా॥

## 5

పదములె చాలు రామా నీ పదధూళులే పదివేలు
నీ పదమంటిన పాదుకలు మమ్మాదుకొని నీ దరిచేర్చు
1. కోవెల లోనికి రాలేను నీవు కోరిన కానుక తేలేను
నిను కానక నిమిషము మనలేను నీవు కనపడితే నిను కనలేను ॥
2. నీ దయ గౌతమి గంగా రామయ నీ దాసులుమును గంగ
నా బ్రతుకొక నావ దానిని నడిపే తండ్రివి నీవే రామా ॥

## 6

భజో మన్ రాంరాం భజో మన్ రాం
పాండురంగ శ్రీరంగ భజో మన్ రాం
1. భజో మన్ కేశవ భజో మన్ మాధవ
భజో మన్ యాదవ భజో మన్ రాం ॥పాండురంగ॥
2. భజో మన్ ముకుంద భజో మన్ గోవింద
భజోమన యదునంద భజో మన్ రాం ॥పాండురంగ॥

## 7

పట్టు కొమ్మవంటిది రామనామము
పుట్ట తేనె వంటిది కృష్ణనామము
పట్టు చిక్కినా - పుట్ట తేనె త్రాగినా
పుట్టుట లేదు - గిట్టుట లేదు
వట్టి మాట యిది కాదుర నరుడా ॥పుట్ట॥

1. ఆవు పాల వంటిది - రామనామము
పెరుగు మీగడ వంటిది - కృష్ణనామము
పాలుత్రాగినా - పెరుగు మీగడ తిన్నా
ఎంతో తీపి ఎంతో తీపి - వట్టి మాట ఇది కాదుర నరుడా ॥
2. పూలదండ వంటిది - రామనామము
పూల తేరు వంటిది - కృష్ణ నామము
పూలుతాకినా - పూల తేరు తాకినా
ఎంతో అందం ఎంతో అందం - వట్టి మాట యిది కాదురా నరుడా
3. జున్ను ముక్క వంటిది - రామనామము
జుంటి తేనె వంటిది - కృష్ణ నామము
జున్ను తిన్నా - జుంటి తేనె త్రాగినా
అబ్బబ్బ మధురం.... ఎంతెంతో మధురం వట్టిమాట......
4. నిప్పు కణిక వంటిది - రామనామము
నివురు గప్పిన నిప్పు వంటిది - కృష్ణ నామము
నిప్పు తాకినా - నిప్పు కణిక తాకినా
భస్మం భస్మం పాపం భస్మం - వట్టిమాట యిది కాదురా నరుడా
5. అభయం - త్యాగం - ధర్మం - శీలం రామ నామము
సత్యం - శాంతి - దయ - ప్రేమ కృష్ణ నామము
రామా అన్నా శ్రీ కృష్ణా అన్నా - సద్గురు దేవుల కాళీ ప్రసాదుని చేరుట
తథ్యం ఓరన్నా
సద్గురు నాధుని చేరుట తథ్యం గట్టిమాట ఇది నమ్మర నరుడా ॥

## 8

శ్రీ రామ కథామృతము భవహరము
భావాతీత మనోజ్ఞ రంజితము
జననమరణ సుఖదుఃఖ రహితము ॥

1. ముదముగ శంభుడు గిరితనయకు
తా బోధించిన సకలార్థ సాధనము
సదయులు సనక సనందన మౌనులు
స్మరణచేసి తరియించిన చరితము ॥రా॥

2. ధనము యశము సంపదల నొసంగి
దారిద్ర్యము పోద్రోలు చరిత్రము
వినియు మననమును చేసినవారికి
మోక్షమిచ్చు విజ్ఞాన చరిత్రము ॥

3. ఆదికవిత వాల్మీకి ప్రణీతము
నారదునకు పారాయణ చరితము
వేదసారమని వాసవాదులును
వినుతి చేయు రఘురామ చరిత్రము ॥

## 9

రఘుపతిరాఘవ రాజరామ్ పతితపావన సీతారామ్
సుందర విగ్రహ మేఘశ్యామ్ గంగా తులసీ సాలగ్రామ్
భద్రగిరీశ్వర సీతారామ్ భక్తజనప్రియ సీతారామ్
జానకిరామణా సీతారామ్ జయ జయ రాఘవ సీతారామ్

## 10

శ్రీ రామ నీ నామము ఎంతో రుచిగా ఉన్నాది
ఎప్పుడూ ఏ వేళా మనసు మరువకున్నాది

1. మోహపాశమనె - మొలక త్రుంచమన్నాది
కష్ట కామక్రోధములను - కడకు త్రోలమన్నాది ॥శ్రీ॥

2. పామరులతోను - పొందు వద్దన్నాది
సజ్జనులతోను వాదు - సౌఖ్యమన్నాది ॥శ్రీ॥

## 11

రామనామ మాలా భజరే
ఈ ప్రేమ సుమాలా భజరే భజరే రామనామ మాలా

1. మాలా సీతా స్వయంవరంలో సాధించిన మాలా
మాలా భరతుడు పదునాల్గేండ్లు పూజించిన మాలా ॥

2. మాలా మారుతి ఎల్లవేళలా ధ్యానించిన మాలా
మాలా భర్గుడు ఎల్లవేళలా జపియించిన మాలా ॥

3. మాలా శబరి ఎంతో భక్తితో సేవించిన మాలా
మాలాగుహుడు ఎంతో భక్తితో పూజించిన మాలా ॥

## 12

శ్రీరామ రామ అనవేలా చిత్తమున శాంతి పడవేలా
మిగిలేది చివరి కిలలోనా రఘురామచంద్ర పదసేవా ॥

1. రాకాసి మూక చంప - ఈలోకాన అవతరించి
లోకాలు కాచినట్టి - ఆ లోకేశు రామచంద్ర
పదసేవలోనె కలిగేను - పరమార్థమెంతో మిగిలేను ॥

2. కౌసల్యారామనామం - ఇల కలిగించు సౌఖ్యధామం
మాదారి పూలబాటై ఇల - మనుచుండు మృదువుగాను
కోదండరామ అనగాను - వైదేహి కరుణ కలిగేను ॥

3. కష్టాలనన్ని తృటిలోన - ఇలకడతేర్చి కాచునట్టి
ధర్మాన్ని నాల్గుపాళ్ల - ఈ ధరలోన నడిపినట్టి
శ్రీరామ నామస్మరణంబే - శ్రీరామరక్ష మనకెపుడు ॥

## 13

రామ నీలమేఘశ్యామా కోదండరామా
రఘుకులాబ్ధి సోమా పరంధామా సార్వభౌమా
రఘురామ్ రామ్ రామ్ రఘురామ్ ॥

1. తల్లి తండ్రి గురువు నీవే - తోడు నీడ నీవే
ధరణినెల్ల పాలన చేసే - పరంజ్యోతివే
జాగు యిక చాలును రామయ్యా - దాసులను బ్రోవగ రావయ్యా
తెలియ తరమా - పలుకవశమా - నీదు మహిమా రాఘవా ॥

2. రాతినైన నాతిగ చేసే నీ దివ్యనామము
కోతినైన జ్ఞానిగ చేసే నీ నామము
నీదుసరి దైవము లేరయ్యా - నిన్ను నేనమ్మితి రామయ్యా
నీదు చరణం - పాపహరణం - మాకు శరణం రాఘవా ॥

## 14

శ్రీరామ నామము ఎంతో మంచి మధురము
మధురాతి మధురము మనకందే అమృతము

1. తాటకి మర్దించి మునుల కాపాడిన నామము
రాతిని నాతిగ మార్చిన రమ్యమైన నామము

రావణాది రాక్షసులను వధియించిన నామము
వాసిగ భద్రాచలమున వసియించిన నామము ॥శ్రీరామ॥

2. శ్రీ కృష్ణనామము ఎంతో మంచి మధురము
మధురాతి మధురము మనకందే అమృతము
గోపీజన హృదయములో విహరించిన నామము
గోవర్ధన గిరినెత్తి కీర్తిగొన్న నామము
కాళీయునిపై తాండవ మాడినట్టి నామము
కంసాది దానవులను ఖండించిన నామము ॥శ్రీకృష్ణ॥

3. శ్రీ శివనామము ఎంతో మంచి మధురము
కరిచర్మము కపాలము ధరియించిన నామము
కరములెత్తి వేడిన మన కభయ మొసగు నామము
కైలాసములో గౌరితో కూడియున్న నామము
కాలవిషము కంఠమున దాల్చినట్టి నామము ॥శ్రీ శివ॥

4. శ్రీ వేంకటేశ నామము ఎంతో మంచి మధురము
పుడమి ఏడుకొండలపై వెలసియున్న నామము
పదునాలుగు భువనాలను పాలించెడు నామము
నమ్మికొన్నవారికి తన సొమ్మియ్యెడి నామము
ఆపదలను బాపి మోక్షమొసగు నట్టి నామము

5. శ్రీ కాళీబాబు నామము ఎంతో మంచి మధురము
కాళీస్మరణచే మోక్షము పొందినట్టి నామము
కామినీకాంచనముల త్యజింయించిన నామము
మానవ సేవయే మాధవసేవ యనెడు నామము
మన ఎదుటె మందిరములో వెలసియున్న నామము

6. శ్రీ కనకదుర్గ నామము ఎంతో మంచి మధురము
ఇంద్రకీలాద్రి నున్న సుందరమగు నామము
ఎందరో రాక్షసులను వధియించిన నామము
కలిలోని మానవులను కల్పతరువు నామము
వల్లీపతి తల్లి ఆ వరదాయని నీ నామము ॥మ॥ఎం॥

## 15

రఘువర శ్రీ రామా - రామచంద్రపాహిమాం
పాహిమాం సీతారామచంద్ర పాహిమాం

1. హరే మురారే పరేశశౌరే నమామి నమామి నమామి త్వామ్ ॥
2. ప్రసన్నశీల నృసింహపాలా భజామి భజామి భజామి త్వామ్ ॥

## 16

శ్రీరామ మంత్రము శ్రితపారిజాతము
ఘోరాఘ దూరము గురుతరానందము

1. పరమార్థ సారము భక్తి ప్రబోధము
చిర స్మరణీయము చిన్మయానందము ॥
2. నిత్యము సత్యము నిర్మల మంత్రము
స్థిరభక్తి హరేరామ నామమె స్తోత్రము ॥
3. పరతత్వవేత్తల పాలిట మంత్రము
ప్రత్యగభిన్నాత్మ తానై బరగెడు మంత్రము ॥

## 17

శ్రీరామ జయరామ జయజయరామ రఘురామ జయ

1. ఒకమాట ఒకబాణం ఒకపత్ని నీవ్రతమూ
ఈ యుగధర్మము నిలుపగవచ్చిన జగదభిరామా
2. దండిరాక్షసుల దండనసేయగ కోదండధరుడవు రాఘురామ ॥
దుష్ట శిక్షణకు శిష్టరక్షణకు అవతరించితివి రామా ॥
3. శరణముకోరిన శత్రువునైనా కరుణింతువయా
అరిభంజనుడే జనరంజనుడే వరగుణధామ రామా
4. అయోధ్యరామా అనంతరామా రఘువంశాంబుధి సోమా
పరంధామ హే పరాత్పరా హే సురముని సన్నుత రామా

## 18

శ్రీరామా రామా జయ జయ రామా
రఘువీరం రణధీరం

1. ఆత్మారామా అనంతరామా - ఆనంద సదా అచ్యుతరామా
2. సత్యమేవ సత్స్వరూపరామా - శమ దమాదిగుణ వైభవ రామా
3. తారకనామా దనుజ విరామా - త్రిభువన నామా త్రిగుణధామా ॥

## 19

శరణము నీవే శ్రీరామా పావనరామా రఘురామా
1. దశరథనందన శ్రీరామా - దానవభంజన జయరామా
రిపుభీమా శౌర్యపరాజిత భృగురామా - సాధుజనావన రఘురామా ॥
2. కారుణ్యాలయ శ్రీరామా - నీరజలోచన ఘనశ్యామా
జయరామా పరంధామా - శ్రితజన పోషణ శ్రీరామా
పతిత పావనా రఘురామా ॥

## 20

ఆత్మనివాసీరామ్ ఆత్మనివాసీరామ్ - సీతారామ్ ఆత్మనివాసీరామ్ -రాజారామ్
దశరథనందన రామ జయ జయ - జానకి జీవనరామ్ ॥
1. అయోధ్యవాసీ రామ్, అయోధ్యవాసీ రామ్ ॥దశరథ॥
2. అహల్య మోచనరామ్, అహల్య మోచనరావ్ ॥దశరథ॥, 3.
3. అరణ్యావాసిరామ్ ,అరణ్యావాసిరామ్॥దశరథ॥
4. భక్తవత్సలా రామ్,భక్తవత్సలా రామ్ ॥దశరథ॥

## 21

నీ దయరాదా నిరుపమ రామా నీలపయోధర శ్యామా రామా ॥
నీ పదములకే నామనసమ్మి నీ నామమునే నెరనమ్మి
వేడెదరా కైవల్యము చేర - వేగమె చేకొనరారా ॥
రామ రామ సీతారామ్ - దీనపోషక తారకరామ్
రాజసోమ రాఘవరామ్ - దివ్యపాద దశరథరామ్
పాపనాశన పావన రామ్ - పద్మనాభ రవికుల రామ్
మోక్షదాయక మంగళరామ్ - మోహననయన నిర్గుణరామ్ ॥

## 22

*దైవము తల్లి దండ్రి తగు దాత గురుండు సఖుండు నిన్నె తా*
*భావన సేయుచున్న తఱి పాపములెల్ల మనోవికార దు*
*ర్భావితు జేయుచున్నవి కృపామతివై నను కావుమీ జగ*
*త్పావన మూర్తి భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ ॥*
ప. శరణంటినిరా సీతారామ పావననామ భద్రాచలరామా
1. మాకీ జగమున మా అనువారెవ్వరు- నీకన్న దైవము వేరెవ్వరు లేరు
ఏ రీతిగా నైన మము కరుణించే భారము నీదేనురా శ్రీ రామా ॥శ॥

2. భారములన్నిటికి నీవేగలవని - నిర్భయముగా నేనున్న వాడరా
నీ కరుణకు నే వేచి యుంటిరా - బ్రోవగ రావేలరా శ్రీరామ ॥శ్రీ॥

## 23

జగదభిరాముడు శ్రీరాముడే - రఘుకులసోముడు ఆ రాముడే ॥

1. జనకునిమాట తలపై నిలిపి - తన సుఖములు విడి వనితామణితో
అడవులకేగిన ధర్మావతారుడు ॥

2. కరమున ధనువు శరములు దాల్చి - ఇరువది చేతుల దొరనే కూలిచి
సురలను గాచిన వీరాధి వీరుడు ॥

3. ఆలూమగలా అనురాగాలకు - పోలిక సీతారాములె యనగా
వెలసిన ఆదర్శ ప్రేమావతారుడు ॥

4. నిరతము ధర్మము నెరపి నిలిపీ - నరులకు సురలకు తరతరాలకు
వరవడియైన నవయుగ పురుషుడు ॥

5. ఇనకులమణి సరితూగే తనయుడు - అన్నయు ప్రభువును లేనేలేడని
జనులు భజించే పురుషోత్తముడు ॥ జయ జయరాం జయ రఘురాం॥

## 24

శ్రీరామ జయరామ సీతారామా ॥ సీతాపతే జయ జానకిరామా ॥
అహల్యోద్ధారక అయోధ్యరామా - రావణ సంహార కోదండరామా
రాజాధిరాజా రఘువంశ సోమా - నవనవ కోమల సుగుణాభిరామ ॥

## 25

రామ రామ అంటేనే చాలదా - కామితములు తీరగా। తామసములు
తొలగగా ॥రా॥

1. నారాయణ మంత్రములో 'రా' బీజము
పంచాక్షరి మంత్రంలో 'మా' బీజము
రెండక్షరాల సంపుటియగు అక్షరబ్రహ్మమైన
శ్రీరామ నామమే రాజీవము। ప్రాణ రాజీవము ॥రా॥

2. అవధి లేని భవజలధిని అధిగమించు నావ
అది అజ్ఞాన తిమిరగతుల అణగించే త్రోవ
చిత్తశాంతి పొందగా, చిదానందమందగా।
ఏ తపమూ సేయకయే ఏకాగ్ర సమాధినీయ ॥రా॥

3. అశాంతియే అలుముకున్న తరుణములో

ఆదరించి ఒడిజేర్చే అమ్మవంటిది
ఆవేదన ముసురుకున్న అన్ని వేళలందున
ఆనందం ప్రసాదించు బ్రహ్మవంటిది నాదబ్రహ్మ వంటిది
రామ్ రామ్ రామ్ సీతారామ్ రామ్

## 26

*।దీ॥ జయతు జయతు మంత్రం జన్మ సాఫల్య మంత్రం*
*జనన మరణ ఖేద క్లేశ విచ్ఛేద మంత్రం*
*సకల నిగమ మంత్రం సర్వశాస్త్రైక మంత్రం*
*రఘుపతి నిజ మంత్రం రామరామేతి మంత్రమ్*

నీ నామమే ధ్యానము శ్రీరామ - నీ సేవయే భాగ్యము

1. పరమాత్మ నీ పాదరజమే కదా - శిలలోన జీవాలు చివురించు గాదా
నెరనమ్మియున్నాను కరుణించరాదా రామా
నీకు న్యాయమా కనరావు నాదు పాపమా ॥
2. హరవిల్లు ఛేదించు రవితేజమా - శరణన్న పగవాని మన్నించు రామా
దరిచేర్చుకోవేల తెరచాటులేల రామ
నీకు న్యాయమా - కనరావు నాదు పాపమా ॥
3. నిను బాసి నేను మనలేను రామా - పదదాసి పైన దయవుంచుమా
లోకాలనేలే హే పరంధామా..... ఆ.....
రఘుపతి రాఘవ రాజారామ్.... సీతారామ్.....

## 27

శ్రీరామ నీనామ మెంతో రుచిరా
ఎంతో రుచి ఎంతో రుచి ఎంతో రుచిరా

1. పాలు మీగడల కన్నా పంచదార చిలకలకన్నా
లడ్డూ జిలేబి కన్నా పాలకోవాల కన్నా ॥శ్రీ॥
2. రాతినే ఇల నాతిగమార్చి - కోతికే పలు నీతులు నేర్పి
మహిమలెన్నో చూపినదేవా - మము బ్రోవ రావేల ॥శ్రీ॥

## 28

తారకనామమె మధురమురా - ఆ స్మరణే ముక్తికి మార్గమురా
పలుతలపులతో పరుగిడువానికి - ఫలితము శూన్యమురా

1. మానవులందరు ఒకటేరా - ఈ అంతరములు నీకెందుకురా
మానవసేవే మాధవసేవా - మనుజులు దీనిని మరువరాదురా ॥
2. కలిమిబలిమి అధికారాలు - కనులకు వేయును పొరలు తెరలు
జీవితమే ఒక గారడిరా నీవూ నేనను భేదమేలరా
3. సత్యము ధర్మము స్థాపించుటకై - నారాయణుడే నరుడవురా
ఈ పరమార్థము ఎరిగిన నరుడే - నారాయణుడై వెలుగుజూపురా ॥

## 29

శ్రీరామ నామమే - రఘురామ నామమే

1. క్రొవ్విన యెద్దులవలె నింద్రియములు
కుదురులేక అర నిముసంబేనియు
పలు ముఖంబులకు పరువు లెత్తురా - వాటిని అదుపుకు తేవాలంటే ॥శ్రీరామ॥
2. ఆలుబిడ్డలను పోషింపగ కలకాలము
లోకుల కొంపలుమాపె వాళ్ళపై
నెన్నడు రవంతయును కాలుడు దయచూపడురా బాబూ ॥
3. లోని శత్రువుల నార్వుర నెటులో - తరిమి తరిమిదూరము చేయుమురా
చిత్రగుప్త లెక్కలలో నీ పేరెక్కదు - పరమార్థము దక్కునురా ॥
4. దేహస్మృతి లేకుండ నిద్రించువేళ సైతము
గాచి రక్షించు దేవ దేవుని విడనాడి
ఈ పాడు దేహమ్మును నమ్ముకొందు వేటికి ॥
5. రామనామమే స్మరణము చేసిన, ఉపవాసమ్మునకన్న విలువరా
ఉబుసుపోక పస్తుండి కొంపలో - ఉరుకులు పరుగులెత్తించకురా ॥
6. అసువులు బాసిన పశుచర్మంబే - పనికిరావచ్చు పాదరక్షలకు
నరునితోలు చిల్లగవ్వకు నైనా - కొరగాదురా ఈ పరమార్థ మెరిగి
7. వేదశాస్త్రములు వల్లించితినని - పురాణములు నే చెప్పగలనని
విర్రవీగబోకే అవి అన్నియు - పంజరమ్ములో చిలుక పలుకులే ॥
8. భారమెల్ల వహియించి ప్రేమించి - ప్రక్కనున్న పరమాత్మ నెరుంగక
అది లేదని ఇది లేదని ఎంతో - అల్లాడెదవేల కడవేళ
9. బొందినుండి ఈ జీవము చనుచో - గోవిందా అని స్మరింపబోవు
నిలయంబులు తెగకాలుచుండగ - నీటికొరకు నూతులు త్రవ్వుదురా ॥

10. ధ్యానము చేతనే చూడవచ్చునని - వాసుదేవుడే ధనంజయునకు
నాడు తెలిపే గీతాశాస్త్రమున - నేడయ్యది నీవాచరించరా ॥
11. పరమశివుడె సద్గురు రూపంబున - పరిపూర్ణులుగావింప దర చేరె
చరితార్థులకు అద్వైత సంసిద్ధి - హరేరాం నామం రామప్రసాదము ॥రా॥

## 30

శ్రీరామ శ్రీరామ సీతారామ
కరుణించమంటిర కళ్యాణరామా
శరణార్థినంటిర జానకిరామా
పసివాడనంటిరా పట్టాభిరామా
దాసానుదాసుండ దశరథరామా
దిక్కు నీవనుకొంటి ధీనుతరామా
ఆదరింపగ రారా అయోధ్యరామా
పాలించవేలర పట్టాభిరామా
ఆలించ వేలర ఆనందరామా
దారి  చూపించరా దశరథ రామా
మాట్లాడవేలరా మాథవరామా
ముత్యాలు రాలునా ముద్దులరామా
కానిమ్ము ఎటులైనా కళ్యాణరామా
పోనిమ్ము ఏమైనా భువనేశురామా
రానిమ్ము నీకృప రఘువరరామా
పాదాలు పట్టితి పట్టాభిరామా
పట్టింక విడువను పావనరామా
మోహములో ముంచకు మోహనరామా
మాయలో ద్రోయకు మా పతి రామా
జాలికలుగదేల జానకిరామా
నే ననాథుడను రా నిర్మలరామా
నీ దయామృత మిమ్ము నిఖిలేశరామా
కడుపార జూపైద కళ్యాణరామా
మోమైన జూపరా మోహనరామా
శోకము బాపరా సుందరరామా

సేవింప నీయుము సీతారామా
భారమా నే నీకు భవనుత రామా

## 31

శ్రీరామ హరే సుఖధామహరే సీతాపతి రాఘవరామహరే ।
గోవిందహరే గోపాలహరే జయజయప్రభు దీనదయాళు హరే ॥

1. దశరథనందన రామహరే జయ్ । నందనందన శ్యామహరే
2. కౌసల్యాసుర రామహరే । యశోదానందన శ్యామహరే
3. జానకిజీవన రామహరే । రాధామనమోహన శ్యామహరే
4. మనమోహన సుందరశ్యామహరే । ఘనశ్యామహరే ఘనశ్యామహరే
5. జయతు ఖరారీ రామహరే । జయతు మురారీ శ్యామహరే
6. శ్రీకృష్ణహరే గోవిందహరే । జయ జయ గిరిధర గోపాలహరే
7. జయ దుఃఖహారీ రామహరే । జయ సుఖకారీ శ్యామహరే
8. మనమోహన సుందర రామహరే । జయ జగమోహన శ్యామహరే
9. విపినవిహారీ రామహరే । గోవర్ధనధారీ శ్యామహరే
10. సీతారామ హరే రాధేశ్యామహరే । రాధేశ్యామహరే సీతారామహరే
11. రమాచ్యుత సీతారామ హరే । రాధిక కృష్ణ శ్యామహరే

## 32

రామ రామ రామ రామ రామనామ తారకం
రామ కృష్ణ వాసుదేవ భక్తిముక్తి దాయకం
జానకీ మనోహరం సర్వలోకనాయకం
శంకరాది సేవ్యమాన దివ్యనామ కీర్తనం ॥రా॥

రామహరే - కృష్ణహరే - వాసుదేవ - భక్తిముక్తి దాయకం
నామస్మరణాధన్యోపాయం - నహి పశ్యామో భవతరణే ॥

## 33

*॥శ్లో॥* కప్పకై పొంచియుండెడి సర్పమట్లు
కాలసర్పంబు మనకయి కాచియుండె
కాన నిను గొల్చు దీక్షను బూనితయ్య
రమ్య గుణసాంద్ర భద్రాద్రి రామచంద్ర ॥

నీవే తల్లివి - నీవే తండ్రివి - నీవే గురుడవు - నీవే దైవము
నీవు తప్ప నా కితరము లేదని - నిన్ను నమ్మితిని - నన్ను బ్రోవరా
రాం రాం రాం - సీతా రాం రాం రాం
రామ రామ రామ - సీతా రామ రామ రామ సీతా

1. నిత్యోత్సంబగు కర్మాచరణము
నిశ్చలభక్తితో - తన్మయభావము
నిస్సంకల్పిత - ధ్యానవిధానము
నిఖిలాధీశ్వర - ప్రసాదించరా ॥రాం॥

2. అనవరతము - నీ నామమె తలతును
ఆత్మలోన - నీరూపమె తలతును
అఖిల జీవులను -దైవరూపముగ
ఆరాధిచెడి - వరము నీయరా ॥రాం॥

3. సత్యము - శాంతము - సహనము - శీలము
సమతా భావము - సహజ విలాసము
సంకటములలో - సౌఖ్య విధానము
సకలాధీశ్వర - దయ సేయుమురా ॥రాం॥

4. ధర్మపథంబున - జీవితరథమును
ధైర్యముతోనే - నడుపగబూనితి
ధర్మాధీశ్వర - ఇంద్రియాశ్వముల
క్రమ మార్గంబున - నడిపింపుమయా ॥రాం॥

5. నిఖిల సంపదల - నేనొల్లను మది
నీదగు దైవీ సంపదతోడుగ
నిజదేహమ్మును భక్తాధీనము
నీ అభీష్టమును నేనొనర్తునురా ॥రాం॥

## 34

జయ జయా జయ జయా శ్రీరామ ॥
జయ జయ జయ జయ........ ఆ.....
భయవిదూర శ్రీ తారకనామా - జయము గూర్పుము శ్రీ తారకనామ॥

1. శాశ్వతుడవు, సత్యరూపుడవు - ఈ సకల జీవులకు కర్తవు నీవే
ఈశ్వరుడవు బ్రహ్మవు నీవే - విశ్వమంతయును నిండియున్నట్టి
సనక సనందన సనత్కుమారులు - సదా నీదు నామము జపియింతురు
శ్రీరామ్ - జైరామ్ - జైజైరామ్ - శ్రీరామ్ జైరామ్ జైజైరామ్
నిను మనమున తలచిన వారి కిలను - నిత్య శుభము లొనగూర్చు
గుణధామ ॥జయ॥

2. నీదు నామమే నాదు బలంబని - నెరనమ్మిన దానను నీ దాసిని
వేదవేద్య విశాల విక్రమ - వేమరు నిను భజియింతు శ్రీరామ
తాటకి ద్రుంచి, దనుజుల గూల్చి - తపసి యాగమును గాచిన రామా
శ్రీరామ్ జైరామ్ జైజైరామ్ - శ్రీరామ్ జైరామ్ జైజైరామ్
వ్రేటున వాలిని పరిమార్చియు - సుగ్రీవుకు పట్టము గట్టిన రామా ॥జయ॥

## 35

నిన్ను చూచునందాక కన్నుల వెలుగుండేనా
కన్నతండ్రి నిన్ను చూడ కన్నులు కరవాయేనా
(కన్నతండ్రి ! ఎన్నాళ్ళని నిలచే నీ ఉసురు ఇంక) ॥ని॥

1. ఈ వాకిట తోరణమై - ఈలా వేలాడివాడి
రామాయని పిలచిన - నీ రాకే కరవాయేనా ? ॥ని॥

2. అదిగో యిదిగో యనిమరి - ఎదు రరయుట చేతగాదు
ఎదురుగ వద్దామంటే - ముదుసలి ఇది కదలలేదు ॥ని॥

3. బడలిన పువ్విది వాడునొ - తొడిమ వీడి పడి రాలునొ
అడుగుల పడి రామాయని అంటే అంతే చాలును
(అడుగులకడ రామాయని పడితే అంతే చాలును) ॥ని॥

## 36

జయ జయ రామా - జయ రఘురామా
సీతారామా - రామా రామా.....

1. పసుపతి రంజన పావననామా - పాప విభంజన తారకనామా
రామా రామా జానకిరామా ॥

2. రఘుపతి రాఘవ రాజారామా - పతితపావన సీతారామా ॥

3. సుందర విగ్రహ మేఘశ్యామా - గంగాతులసీ సాలగ్రామా ॥

4. రావణ సంహార రాఘవరామా - రాక్షసభంజన రఘుకుల సోమా ॥

## 37

*సాకీ॥ రఘుకుల తిలకా నీ ఆనతి చరియించెద*
*నీ ధరిత్రిన్ ప్రకృతికి అధిపతివి నీవే - అతులిత కైవల్య గతివి నీవే॥*

జగమే రామ మయం - మనసే అగణిత తారకనామ మయం ॥

1. నీలజలద రమణీయ రూపం
నిగమాంచల మందిర మణిదీపం
సుందర జానకి వందిత చరణం
సురముని శరణం భవతాపహరణం ॥జ॥

2. ఆ చిరునవ్వే అమృతపు జల్లు
అఖిల జగము లేలు ఆ చేతి విల్లు
అతని నామమే అందరకు సేవ్యం
అన్నియుగాలకు నవ్యాతి నవ్యం
ఎవని కనులు కమనీయ పదము చూపించె అహల్యకు ముక్తి పదము రామ్ రామ్
ఎవని చంద్రికా మృదుల కరము అందించెను శబరికి దివ్యవరము రామ్ రామ్
ఎవని ఏలుబడి ఇంటికొక్క గుడి నిలిచెనో
ఎవని రాజ్యమే రామరాజ్యమై వెలసెనో
ఆ రాముడు నా అంతరంగమున నిండగా
అహము మరచి ఇహము మరచి
జన్మాంతర బంధము లెల్ల కడచి
ఆ మహర్జ్యోతిలో లీనము కానా
ఆ మహా ప్రభునిలో లీనము కానా
ఓ రామా ! రఘురామా ! కైవల్యరామా !

## 38

ఎన్నాళ్ళు వేచేను ఓరామా
నీకు యికనైన దయరాదా శ్రీరామా ఓరామా

1. రామా..... నీ అండ నే చేరరాలేను రామా
నా చెంతకే నీవు రావాలి రామా ఎన్నాళ్ళకై
నా జపమూ నా తపమూ నీవే నీవే రఘురామా
జగదభిరామా శ్రీరామా రఘురామా

2. పూలు వేరైన పూజ ఒకటని నేటికి తెలిసెను దేవా
రాముడవైనా కృష్ణుడవైన
ఆది దేవుడవు నీవేనయా ॥
హరేరామా హరే కృష్ణా ॥ హరే రామా హరే కృష్ణా

## 39

రామనామమే మధురము మధురము
చూడరా చవిచూడరా
ఒకపరి కొకపరి ఇంకొక పరిమరి మరీ............

1. తొలి పలుకైనది బోయవానికి
తులసీ మానస రాజహంసమది
వెలసి మొల్ల మదిలో మధువైనది
కలికి పార్వతికి పతి తెలిపినది ॥నామమే రామ నామమే॥

2. మారుతి మేనెల్ల మారుమ్రోగినది
మారవైరినే మురిపించినదీ
కరకు రాతిలో జీవము పోసినది
వరమై శబరికి పరమొసగినదీ ॥నామమే రామ నామమే॥

3. చెర విడిపించెను రామదాసును
చేరదీసె కబీరుదాసును
సిరులొల్లని త్యాగయ్య మనస్సుచే
రామ సన్నిధే సుఖ మనిపించెను ॥నామమే రామ నామమే॥

## 40

జయ జయ దశరథ ప్రియతనయా
జయ విజయా భవ జానకి వల్లభ ॥జ॥
గారి గరి సద, రీసరి సదప, పాదసదపగ
కిటతక కిటతక కిటతక తాం
దాపదపగరి, తక్తోం తక్తోంతక
పాగపగరిస, దిరికిట దిరికిట తాం
సరీ గరి సరిగా పగరిగ పదస
ససరి, దదస, పపద, గగపప, గరిస - 3 ముక్తా ॥

1. మౌనికౌశికుని యాగ రక్షణను
దక్షత మీరగ నెరిపితివాహా
నీపాదమ్ములు సోకినంతనే
రాయే నాతిగ మారగ లేదా ॥జ॥

ససరిగ, రిరిగప, గగపద, పదసా
సగరిసద, దరిసదప, దసదపగ, గరిసా
సగరీస, రిగపా, గదపాగ, పదసా
దగరిగా, దరిసరీ, దసదప, దపగరిస ॥ముక్తా॥

2. శివుని చాపమును ద్రుంచి వైచితివి
భూమిజ హృదయము దోచుకొంటివి
పరశుధారినే భంగ పరచిన
పరమ చరిత్ర పావనరామా ॥జ॥

గగారిసదస, రిరీసదపద, ససాదపగప
దదదా, గాపదాపగప, దాసరీసదస, సారిగా
రిగప, పపపా, సగరి, సరిస, దసద, పదప
పగరిస, సగరి, రిపగ, గదప, పసద, గపదస ॥

3. పితృ పాలనకు వనములకేగి
ముదము గూర్పగా జానకి కొరకై
మాయలేడినే సంహరించెనె ఆ......
మానుష రూప మాన్య చరిత్ర ॥జ॥
గారిగరి సదా (ముక్తా)

4. పక్షి కోరికను మీరగ దీర్చ
ఎంగిలి ఫలముల శబరిని బ్రోచి
వానర మందల నాయకు జేరి

వాలిని చంపిన వీర శిఖామణి ॥జ॥
ససరిగ (ముక్తా)

5. పవనపుత్రుని వేగమె పంపి
జానకి జాడను తెలుసుకొంటిని
తేల్చుచు రాళ్ళను వారధిగట్టి
వానరసేనను నడిపించితివి ॥జ॥
గగరి సదస (ముక్తా)

6. శరణనివచ్చిన తమ్ముని గాచి
రావణు వేగమె త్రుంచి వైచితివి
అగ్ని యిచ్చిన సీతను చేకొని
పట్టణమేగిన పట్టాభిరామా
రామరాజ్యమును నెలకొల్పితివి
వేడెదనిన్నే కావగ రావా
వీరభద్రనుత బ్రోవగ రావా (2) ॥
సాద సాద సాద సదపగ
దాప దాప దాప దపగరి
పాగ పాగ పాగ పగరిస (2) ॥
సరీ, గరిస, రిగాపగరి, గపదస
ససరి, దదస, పపద, గగప, పగరిస....

## 41

నా దేహమే నీ దేవళం నా జీవమే ఆరాధనం
నే దినదినము షోడశోపచార పూజ చేసెదను రామా ॥నా॥

1. అంతరంగమున నిన్నే తొలుత -ఆవాహన చేసితి రామా
నా హృదయ కమలమె నిరతము - నీ ఆసనమైనది రఘురామా
ఆనందాశృవులె పాద్యము - అర్ఘ్యము ఆచమనీయాలయ్యా
అనరాగామృత ధారల నిత్యము - అభిషేకించెదనయ్యా ॥నా॥

2. స్వాంతనతోనే నేసిన వస్త్రము - స్వామీ నీవు ధరించు
విశ్వాసాన పేనితినయ్యా - జందెము స్వీకరించు
ఆశల పరిమళ గంధములున్నవి - అయ్యా అవధరించు

చేసిన పుణ్యము పుష్పము కాగా - శ్రీశా చిత్తగించు ॥నా॥

3. ధూప దీప నైవేద్యాలకు - ఊపిరి అర్పించేనా
తొందర సున్నము, గుండెలు వక్కలు - మమతలు తాంబూలమ్ము
ప్రాణాలైదూ నీ చుట్టూ- ప్రదక్షిణ నిత్యము చేయూ
బ్రతుకంతా నీ పాద సన్నిధి - ప్రణామమైనది స్వామీ ॥నా॥

## 42

శ్రీరామ జయరామ - సీతారామా
కారుణ్యధామా - కమనీయనామా ॥

1. నీ దివ్య నామం మధురాతిమధురం
నేనెన్న తరమా నీ నామ మహిమా ॥శ్రీ॥

2. చరణాలు కొలిచే - నగుమోము చూచే
సామ్రాజ్యమిచ్చావు - సాకేత రామా(భక్తి సామ్రాజ్య)
నీ కీర్తి చాటగా - నాకోసమే నీవు
అవతారమెత్తేవు - సుగుణాభిరామా ॥శ్రీ॥

3. నిలకడ లేని అలకోతిమూకచే
కడలిపై వారధి కట్టించినావే(పెను కడలిపై)
నీ పేరు జపియింప తీరేను కోర్కెలు
నేనెంత నుతియింతు నా భాగ్యగరిమ ॥శ్రీ॥

## 43

శ్రీరామ పరంధామా - జయరామ పరంధామా
రఘురామ రామ - రణరంగ భీమ - జగదేక సార్వభౌమా ॥శ్రీ॥

1. సూర్యాన్వయాబ్ధి సోమా - సుగుణాభిరామ శుభనామ
కారుణ్యధామ దశకంఠ విరామ - రాఘవ రాజలలామా ॥శ్రీ॥

2. సాకేత పురాధిప రామా - సీతా మనోహర శ్రీరామా
అరవిందలోచన - సుందర సురుచిత - ఇందీవర శ్యామా ॥శ్రీ॥

## 44

రామా రామా చంద్రమా శ్రీ రామా రామచంద్రమా
రామ చంద్రమా రఘుకులాబ్ధి సోమా శ్రీ రామ జయ రామా రఘురామా॥

1. మట్టిలో పుట్టించి మట్టిలో పెరిగించి మట్టిబొమ్మలచేత నాటకములాడించి,

మాయ వేషంబులను మరి మరి కల్పించి, ॥రా॥ రామ రామ జయసీతా
రాం॥ రామ రామ జయరాజా రాం॥

2 .ఆలుమగలందును ఆటలను ఆడించి
కన్నబిడ్డలటంచు కనికరము కల్పించి
మోహ పాశంబులను మదిలో సృష్టించి ॥రా॥

3.ఘోరమౌ సంసార కూపంబులో త్రోసి
ఘోర బాధలతోడ జీవయాత్ర గడిపించి
సారమే లేనట్టి సంసారమీదించి ॥రా॥

## 45

రామ కథను వినరయ్యా
ఇహ పర సుఖముల నొసగే సీతా రామ ॥

1. ఆయోధ్యా నగరానికి రాజు - దశరథ మహారాజు
ఆ రాజుకు రాణులు ముగ్గురు - కౌసల్య, సుమిత్రా, కైకేయీ..... ॥
నోము ఫలములై వారికి కలిగిరి కొమరులు నల్వురూ.......
రామ ,లక్ష్మణ, భరత, శతృఘ్నులు............. ఆ... ॥రా॥

2. గడియయేని రఘురాముని వీడి - గడుపలేని ఆ భూజాని.
కౌశికు యాగము కాచిరమ్మనీ - పనిచెను నీరదశ్యామునీ....... ॥రా॥

3. తాటకి దునిమి - జన్నముగాచి - తపసుల దీవెన తలదాల్చీ
జనకుని యాగము చూచు నెపమ్మున
చనియెను మిథిలకు దాశరధీ ॥రా॥

4. మదన కోటి సుకుమారుని కనుగొని
మిథిలకు మిథిలయే మురిసినదీ
ధరణిజ మదిలో మెరసిన మోదము
కన్నుల వెన్నెల విరిసినదీ ॥రా॥

5. హరుని విల్లు రఘునాధుడు చేకొని
ఎక్కిడ ఫెళ ఫెళ విరిగినదీ
కళకళలాడే సీతారాముల
కన్నులు కరములు కలసినవీ ॥రా॥

## 46

వినుడు వినుడు రామాయణ గాధ - వినుడీ మనసారా
ఆలికించినా ఆలపించినా - ఆనంద మొలికించే గాధ ॥వి॥
1. శ్రీరాముని రారాజు సేయగా - కోరెను దశరధ భూజాని
పౌరు లెల్ల ఉప్పొంగిపోయిరా మంగళవార్త వినీ
కారు చిచ్చుగా మారెను కైక - మందర మాట వినీ ॥
2. అలుక తెలిసి యేతెంచిన భూపతి - నడిగెను వరములు ఆ తన్వి
సలుపవలయు పట్టాభిషేకము - భరతునికే పృధివీ
మెలగ వలయు పదునాలుగేడులు - రాముడు కారడవీ
చెలియ మాటకు ఔను కాదని - పలుకడు భూజాని కూలే భువిపైనీ॥
3. కౌసలేయు రావించి మహీపతి ఆనతి తెలిపెను పినతల్లి
మోసమెరిగి సౌమిత్రి కటారీ దూసెను రోసిల్లీ
దోసమనీ వెనుదీసె తమ్మునీ రాముడు నయశాలీ
వనవాస దీక్షకు సెలవు కోరె పినతల్లి పదాల వ్రాలీ ॥వి॥
4. వెడలి నాడు రాఘవుడు అడవికేగగా
పడతి సీత సౌమిత్రి తోడు నీడగా
ఘోడు ఘోడునా అయోధ్య ఘొల్లుమన్నదీ
వీడకుమా మనలేనని వేడుకొన్నది
అడుగుల పడి రాఘవా ! ఆగమన్నది - ఆగమన్నది -
అడలి అడలి కన్నీరై అరయుచున్నదీ ॥

## 47

శ్రీరాముని చరితమును - తెలిపెదమమ్మా
ఘనశీలవతి - సీతకథ - వినుడోయమ్మా ॥
1. చెలువు మీర పంచవటి సీమలో
తను కొలువు సేయ సౌమిత్రి ప్రేమతో
తన కొలువు తీరె రాఘవుడు భామతో ॥
2. రాముగని ప్రేమగొనె - రావణు చెల్లి
ముకు చెవులు కోసె - సౌమిత్రి రోసిల్లి
రావణుడా మాట విని - పంతము బూని
మైథిలిని గొనిపోయె - మాయలు పన్ని ॥

3. రఘుపతిని రవిసుతుని - కలిపెను హనుమ
నృపు చేసెను సుగ్రీవుని - రామ వచన మహిమ
ప్రతి యుపకృతి సేయుమని - పనిచెను కపుల
హనుమంతుడు లంకజేరి - వెదకెను నలు దిశల ॥
4. హా ! నాథా ! రాఘునాథా ! పాహి ! పాహి ! పాహి
పాహియని అశోకవనిని శోకించె సీత
దరికి జని ముద్రిక నిడి - తెలుపె విభుని వార్త
ఆ జనని శిరోమణి - అందుకొనె పావని
లంక కాల్చి రాముని - కడ కేగెను రిపు రివ్వుమని ॥
5. దశరధసూనుడు లంకను డాసి - దశకంఠు తలలు గోసె
అతని తమ్ముని రాజుగ చేసి - సీతను తెమ్మని పనిచె (పలికె)
6. చేరవచ్చు ఇల్లాలిని జూచి - శీలపరీక్ష కోరె రఘుపతి
అయోనిజ పైనే అనుమానమా
ధర్మమూర్తి - రామచంద్రుని యిల్లాలికా ఈ పరీక్ష
పతి యానతి తలదాలిచి - అగ్ని దూకె సీత
హుతవాహుడు చల్లబడి - శ్లాఘించెను మాత
సురలు పొగడ ధరణిజతో - పురికి తరలె రఘునేత ॥

## 48

సీతారాముల కల్యాణము
చూతము రారండి - శ్రీ సీతారాముల ॥క॥
1. చూచువారలకు - చూడముచ్చటట
పుణ్య పురుషులకు - ధన్యభాగ్యమట
భక్తియుక్తులకు - ముక్తిప్రదమట
సురలును మునులును చూడవత్తురట
2. దుర్జనకోటిని దర్పమడంచగ
సజ్జన కోటిని సంరక్షింపగ
ధారుణి శాంతిని స్థాపన చేయగ
నరుడై పుట్టిన పురుషోత్తముని ॥క॥
3. దశరథరాజు సుతుడై వెలసి
కౌశికు యాగము రక్షణజేసి

జనకుని సభలో హరువిలు విరచి
జానకి మనసును గెలిచిన రాముని ॥క॥

4. సంపెంగ నూనెను - కురులను దువ్వి
సొంపుగ కస్తూరి - నామము దిద్ది
చెంప జవాజి - చుక్కను బెట్టి
పెండ్లికొడుకై - వెలసిన రాముని ॥క॥

5. సిరికల్యాణపు - బొట్టును బెట్టి
మణి బాసికమును - నుదుటను గట్టి
పారాణిని పాదాలకు బెట్టి
పెండ్లికూతురై - వెలసిన సీతా ॥క॥

6. జానకి దోసిట - కెంపులు ప్రోవై
రాముని దోసిట - నీలపు రాసై
ఆణిముత్యములు - తలంబ్రాలుగా
శిరముల మెరసిన - సీతారాముల ॥క॥

ఆనందమానందమాయెనే -పరమానంద మానందమాయెనే

## 49

శ్రీరామ నామాలు శతకోటి
ఒకొక్క పేరూ బహుతీపి, బహుతీపి

1. తండ్రి ఆనతి తలదాల్చు తనయుడు
దశరథరామయ్య స్తవనీయుడు
కడు మేటి విలువిరిచి కలికిని చేపట్టు
కల్యాణరామయ్య కమనీయుడు - కమనీయుడు

2. సుదతి జానకి తోడ శుభసరస మాడేటి
సుందరరామయ్య సుకుమారుడు
కోతిమూకలతో లంకపై దండెత్తు
కోదండరామయ్య రణధీరుడు - రణధీరుడు

3. పవనమానసుతుడు పాదాలు పట్టగ
పట్టాభిరామయ్య పరంధాముడు
అవనిలో సేవించు ఆశ్రితుల పాలించు
అచ్యుత రామయ్య అఖిలాత్ముడు ॥అఖిలా॥

## 50

శ్రీయుతమౌ శ్రీరామ పాదం ఆశ్రితజన మందారం
పావన మీ రఘురామ పాదం పాపవినాశకరం ॥

1. కలుషమ్ములు ప్రక్షాళన చేసే - గంగ జనించిన పాదం
అసుర మదమ్మును పాతాళానికి - అణచివేసిన పాదం
రాతిని నాతిగ చేసిన పాదం - అడవికి అందం పోసిన పాదం
ఈ చరణమ్మే శరణమ్మనగా - ఇచ్చును పెన్నిధానం ॥

2. అవలీలగ జలధిని దాటిన మేటి - పవన కుమారుడు పట్టేపాదం
బ్రహ్మేంద్రాదులు కొలిచే పాదం - పరబ్రహ్మ పదానికి మూలం
తాను ధరించిన పాదుకలకు - ధర పట్టము గట్టిన పాదం
తమ్ముడు భరతుని తరతరాలకు - ధన్యుని చేసిన పాదం ॥

## 51

శ్రీకరమౌ శ్రీరామనామం - జీవామృతసారం
పావన మీ రఘురామ నామం - భవతారకమంత్రం ॥

1. దధి క్షీరమ్ములకన్నా ఎంతో - మధుర మధురనామం
సదా శివుడు ఆ రజతాచలమున - సదా జపించే నామం
కరకుబోయ తిరగేసి పలికినా - కవిగా మలచిన నామం
మరా మరా మరా మరా మా రాళ్ళు నీళ్ళపై తేల్చిన నామం
రక్కసి గుండెలశూలం ॥

2. వేయి జపాల కోటి తపస్సుల విలువ ఒక్క నామం
నిండుగ దండిగ వరము లొసంగే - రెండక్షరముల నామం
ఎక్కడ రాముని భజన జరుగునో - అక్కడ హనుమకుస్థానం
చల్లని నామం మ్రోగే చోట - చెల్లదు మాయాజాలం ॥

## 52

రాయినైనా కాకపోతిని - రామపాదము సోకగా
బోయనైనా కాకపోతిని పుణ్య కావ్యము వ్రాయగా
పడవనైనా కాకపోతిని - స్వామికార్యము తీర్చగా
పాదుకనైనా కాకపోతిని - భక్తి రాజ్యము నేలగా ॥

1. అడవి లోపల పక్షినైతే - అతివ సీతను కాచనా
అందువలన రామచంద్రుని - అమిత కరుణను నోచనా

కడలి ఒడ్డున ఉడుతనైతే - ఉడుత సాయము చేయనా
కాలమెల్ల రామభద్రుని - వేలిగురుతులు మోయనా ॥
2. కాకినైనా కాకపోతిని - ఘాతుకము గావించుదు
గడ్డి పోచను శరము చేసిన - ఘనత రాముడు చూపగ
మహిని ఈ మూగజీవులె - మహిమలెన్నో నోచగా
మనిషినై జన్మించినాను - (మద) మచ్చరమ్ములు రేగగా ॥

## 53

పంతము సేయకురా నాతోన - వంతు లేటి కిక రారా ॥
1. గజపతి బ్రోచిన ఘనుడ వనుచు నీ - భజన కోరితిని శ్రీరామా
అజ సుర మునులకు ఆధారుడవని - ఆశ్రయించితిని శ్రీరామా ॥
2. సాధుల పాలిట సౌభాగ్యంబని - చాల నమ్మితిని శ్రీరామా
వేదవేద్య నీవే దిక్కని మది - నమ్మితి నిరతము శ్రీరామా ॥

## 54

మా ఇలవేలుపు నీవేనయ్యా
మము కాపాడే రామయ్యా ॥
1. అనుదినము నిను కొలిచెదము
నీ శుభనామము పలికెదము
మా తోడునీడై - మా ఇంటి సిరివై
మమ్మేలుకోవయ్యా...... మము కాపాడే రామయ్యా
రామ్ రామ్ సీతారామ్
2. అన్నదమ్ములకు ఆలుమగలకు
ఆదర్శమూర్తులు మీరే
సంసార జీవిత సౌభాగ్యమంతా
నీ చలవేనయ్యా.... మము కాపాడే రామయ్యా

## 55

రామయ తండ్రి ఓ రామయ తండ్రి
మా నోములెల్ల పండినాము రామయ తండ్రి
మా స్వామివంటె నీవేలే రామయ తండ్రి ॥
1. తాటకిని ఒక్కేటున కూల్చావట
శివుని విల్లు ఒక దెబ్బకె విరిచావట

పరశురాముడంతవాణ్ణి పారదరిమినావంట
నీ కథలు చెప్పుకుంటె విని ఒళ్ళు మరచిపోతుంటం ॥

2. ఆగు బాబు ఆగు.... అయ్యా నే వత్తుండ బాబూ నే వత్తుండ
నీ కాలు దుమ్ము సోకి రాయి ఆడది అయినాదంట
నా నావమీద కాలుపెడితే ఏమవుతాదో తంట
దయచూపి ఒక్కమారు నీ కాళ్ళు కడగనీయమంట
ముమ్మూర్తులా నీవు నారాయణమూర్తివంట ॥రా॥

3. అందరినీ తరిచేర్చు మా రాజువే
అద్దరిని చేర్చమని అడుగుచున్నావే
నువ్వు దాటలేక కాదులే రామయ తండ్రి
నన్ను దరిచేర్చగ వచ్చావు రామయ తండ్రి ॥
హరే రామ రామ హరే రామా - హరే కృష్ణ కృష్ణ హరే కృష్ణ.....

## 56

రఘునందన రాఘవ రామ హరే
సియ రామ హరే సియ రామ హరే
యదునందన కేశవ శ్యామహరే
రాధేశ్యామ హరే రాధేశ్యామ హరే ॥

## 57

రామన్న రాముడూ కోదండరాముడు శ్రీరామచంద్రుడు
వచ్చాడురా సీతమ్మతల్లితో వచ్చాడురా

1. నెల మూడు వానలూ కురిసేనురా
బంగారు పంటలూ పండేనురా
కష్టజీవుల వెతలు తీరేనురా
బీదాసాదా బ్రతుకు మారేనురా ॥రా॥

2. రామయ్య వంటి కొడుకు కావాలనే
సీతమ్మ వంటి బిడ్డ కావాలనే
ఇల్లువాకిలి పరువు నిలపాలని
చల్లంగ నూరేళ్ళు వెలగాలని ॥రా॥

3. పేదతనము భూమి మీద వుండబోదురా
భేదాల కిక మీద తావు లేదుర

దొంగతనాల బాధ తొలగిపోవుర
రామరాజ్యమాయె - మనకు లోటు రాదురా ॥రా॥
4. న్యాయమ్ము పాలించి నడుపు వాడుర
ధర్మమ్ము గిరి గీసి నిలుపుతాడురా
మనులందరిని గాచు మొనగాడురా
ముందుగా చెయ్యెత్తి మొక్కుదాముర

## 58

అనవోయి రామనామం
కనవోయి శాంతి ధామం ॥ ॥అన॥
1. కాలము పరిమితమేనోయ్
కాలుడు నీ వెనకేనోయ్
ఆయువు ముగిసే లోగా
మాయని పదమును గనవోయ్ ॥అన॥
2. కడకెవడు వెంట రాడోయ్
విడువని తోడతడేనోయ్
రాముని నమ్మట మేలోయ్
రామ నామమె చాల్చాలు పోవోయ్ ॥అన॥
3. పాదము పట్టిన చాలోయ్
సాధనలిక వేరేలోయ్
వేదనలిక మరి లేవోయ్
వేదరహస్యమిదేనోయ్ ॥అన॥
4. శ్రీరామ రామ రామ
సీతామనోభిరామ
రామ శ్రీరామ రామ
మామక మనోభిరామ
సకల సుగుణాభిరామ
సద్గురు సార్వభౌమ ॥శ్రీరామ॥

## 59

జయ జయ రామ దాశరధే। జయరఘు రామ దాశరధే
రవికుల సోమ దాశరధే। దాశరధే దయా శరధే ॥ ॥జయ॥
1. కౌసల్యాసుత దాశరధే। కారుణ్యాలయ దాశరధే ॥
జానకి జీవన దాశరధే। దాశరధే దయా శరధే ॥ ॥జయ॥
2. వానర రంజన దాశరధే। వారిధి బంధన దాశరధే
రావణ భంజన దాశరధే। దాశరధే దయా శరధే ॥జయ॥
3. జయ జయ రామ శౌర్యనిధే। శమ దమాది సుగుణాంబుధే
కౌసల్యాసుత దాశరధే। దాశరధే దయ శరధే ॥జయ॥
4. తాటకి మర్దన దైత్యహరా। శాపవిమోచన పాపహరా
మునిమఖ రక్షణ శోకహరా। జనక తనూజా మనోహరా ॥జయ॥

## 60

### కాఫీరాగం

నీకే చెల్లునయా రామా। నీకే చెల్లునయా
కాకుత్స వంశ జలనిధి సోమా ॥ ॥నీకే॥
1. అనితరమతులై। శరణాగతులై
అనవరతము నిను కొలిచే వారల
అనుగ్రహ వీక్షణ। అఘ ప్రక్షాళన
అనుక్షణ శిక్షణ। పరీక్షా రక్షణ, దీక్షా, దక్షత ॥నీకే॥
2. కుమతులనైనా। పతితులనైనా
విమల మతులుగా స్మరణ రతులుగా
పదనతుల చేసి శుభ యుతుల చేసి
పర హితుల చేసి సద్గతి కూర్పగ ॥నీకే॥
3. జానకీ హృదయ సారస భృంగా
మామక మానస గగన విహంగా
పరమహంస జన పరిషత్సంగా।
గురు కరుణా భరితాంతరంగా ॥నీకే॥

## 61

రామ రామ రఘురామ పరాత్పర
రావణ సంహర రణధీరా

కృష్ణ కృష్ణ గోవింద జనార్దన
కష్ట నివారణ యదువీరా ॥రామ॥
రఘుకుల వర్ధన, రావణ మర్దన
జానకిజీవన దాశరథే
నంద యశోదా నయనానందా
నారాయణ కరుణా శరథే ॥రామ॥

## 62

హైలో హైలెస్స హైలో । ఏలో నీకు భయమేలో ॥
రామ రామంటా యిరామవేఁ లేకండ
నానాల నీ పాట నానోట, తీపిరాగాల నీ పాట నా నోట
ముద్దు రాగాల నీపాట నానోట ॥హైలో॥
1. సాగరం సేరగా సాగేటి గంగలా
సాగాల రాగాల నా పాట
గల గలా సాగేటి గంగమ్మ తల్లిలా
కులుకుతూ సాగాల నా పాట ॥హైలో॥
2. లోకాల నేలేటి వొయికుంట నాదుడే
నాకళ్ళు సల్లగా రావాల
సిమ్మ సీకటి బతుకు జిమ్మంట ఎలిగింప
అమ్మ కూడా ఎంట రావాల
సీతమ్మ కూడా ఎంట రావాల । మాయమ్మ కూడా ఎంట రావాల ॥హైలో॥
3. సాటి లేనీ పెబువు । సాకేత రామయ్య
సాకార బెమ్మమై నల్లంగ సూడగా
సీకు సింతాలన్ని తోక ముడవాల
అరసేత ఒయికుంట మందుకోవాల ॥హైలో॥

# శ్రీరామదాసు కీర్తనలు

## 63

అంతా రామమయం ఈ జగమంతా రామమయం అంతరంగమున
ఆత్మారాముడనంతరూపముల వింతలు సలుపగ ॥అం॥

1. సోమసూర్యులును సురలు తారలును
ఆ మహాంబుధులు అవనీజంబులు ॥అం॥
2. అండాండంబులు పిండాండంబులు
బ్రహ్మాండంబులు బ్రహ్మలు మొదలు ॥అం॥
3. నదులు వనంబులు నానామృగములు
విదితకర్మములు వేదశాస్త్రములు ॥అం॥
4. అష్టదిక్కులును నాదిశేషుడును
అష్టవసువులును నరిషడ్వర్గములు ॥అం॥
5. ధీరుడు భద్రాచల రామదాసుని
కోరిక లొసగెడి తారకనామము ॥అం॥

## 64

గరుడగమన రారా నను నీ కరుణ నేలుకోరా
పరమపురుష ఏ వెరవు లేక నీ మరుగుజొచ్చితిని అరమర సేయక ॥గ॥
1. పిలువగానేరమ్మి అభయము తలపగానె యిమ్మి
కలిమిబలిమి నాకిలలో నీవని పలవరించితిని నలువను గన్నయ్య ॥గ॥
2. పాలకడలిశయనా దశరథబాల జలజనయనా
పాలముంచినను నీటముంచిన నీపాలబడితినిక జాలము సేయక ॥గ॥
3. ఏలరావు స్వామీ నను నిపుడేలుకోవదేమి
ఏలువాడవని చాలనమ్మితిని ఏలరావు కరుణాలవాల హరి ॥గ॥
4. ఇంతపంతమేల భద్రగిరీశ వరకృపాల
చింతలణచి శ్రీరామదాసుని అంతరంగపతివై రక్షింపుము ॥గ॥

## 65

తారక మంత్రముకోరిన దొరికెను ధన్యుడనైతిని ఓరన్నా
మీరిన కాలుని దూతలపాలిటి మృత్యువుయని మది నమ్మన్నా ॥తా॥
1. మచ్చికతో నికపాతకంబుల మాయలలో బడబోకన్నా
హెచ్చుగ నూటయెనిమిది తిరుపతు లెలమితిరుగ పనిలేదన్నా
ముచ్చటగా నాపుణ్యానదులలో మునుగుట పనియేమిటికన్నా
వచ్చెడి పర్వపుదినములలో సుడివడిపడుటలు మానుమికన్నా ॥తా॥
2. ఎన్ని జన్మలనుండి చూచినను ఏకో నారాయణుడన్నా
అన్నిరూపులైయున్న ఆ పరమాత్ముని నామము కథవిన్నా

ఎన్ని జన్మముల జేసిన పాపములీ జన్మముతో విడునన్నా
అన్నిటికిది కడసారి జన్మము సత్యంబిక పుట్టుక సున్నా ॥తా॥

3. నిర్మ మంతర్లక్ష్యభావము నిత్యానందముతోనున్న
కర్మంబులువిడి మోక్షపద్ధతిని కన్నులనే జూచుచునున్న
ధర్మముతప్పక భద్రాద్రీశుని తన మదిలో నమ్మకయున్న
మర్మము దెలిసిన రామదాసుని మందిరమున కేగుచును ॥తా॥

## 66

నందబాలం భజరే నందబాలం
బృందావన వాసుదేవ బృందాలోలం ॥నంద॥

1. జలజ సంభవాది వినుత చరణారవిందం
లలిత మోహన రాధా వదన నళిన మిళిందం ॥నంద॥

2. నిటలతట స్ఫుటీకుటిల నీలాలకబృందం
ఘటిత శోభిత గోపికాధర మకరందం ॥నంద॥

3. గోదావరి తీరావాస గోపికా(బృందం) కామం
ఆదిత్యవంశాబ్ధి సోమం భద్రాద్రి రామం ॥నంద॥

## 67

తక్కువేమి మనకు రాముండొక్కడుండువరకు
ప్రక్కతోడుగా భగవంతుడు మన చక్రధారియై చెంతనె యుండగ

1. ప్రుచ్చు సోమకుని మును జంపినయా
మత్స్యమూర్తి మన పక్షముండగను ॥త॥

2. సురలకొరకు మందరగిరి మోచిన
కూర్మావతారుని కృప మనకుండగ ॥త॥

3. దురాత్మునా హిరణ్యాక్షు ద్రుంచిన
వరాహమూర్తి మనవాడైయుండగ ॥త॥

4. భూమి స్వర్గమును పొందుగ గొలిచిన
వామనుండు మనవాడైయుండగ ॥త॥

5. ధరలో క్షత్రియులను దండించిన
పరశురాముడు మన పాలిట నుండగ ॥త॥

6. దశగ్రీవు మును దండించినయా
దశరథ రాముని దయ మనకుండగ ॥త॥

7. ఇలలో యదుకులమందుదయించిన
బలరాముడు మన బలమైయుండగ ॥త॥

8. దుష్టకంసుని ద్రుంచినట్టి శ్రీ
కృష్ణుడు మనపై కృపతో నుండగ ॥త॥

9. కలియుగాంత్యమున కలిగిన దైవము
కలికిమూర్తి మముగాచి యుండగ ॥త॥

10. రామదాసుని గాచెడి శ్రీమ
న్నారాయణు నెరనమ్మి యుండగ ॥త॥

## 68

చరణములే నమ్మితి నీదివ్య చరణములే నమ్మితి

1. వారధిగట్టిన భద్రాచల వరదా వరదా వరదా అయ్యా నీదివ్య ॥చ॥
2. ఆదిశేష నన్నరమర చేయకుమయ్యా అయ్యా నీదివ్య ॥చ॥
3. వనమున రాతిని వనితగ చేసిన చరణము శరణము శరణము నీదివ్య ॥చ॥
4. పాదారవిందమే యాధారమని నేను పట్టితి పట్టితి పట్టితి నీదివ్య ॥చ॥
5. బాగుగ నన్నేలు భద్రాచల రామదాసుడ దాసుడ దాసుడ ॥చ॥

## 69

పలుకే బంగారమాయెనా కోదండపాణి ॥పలుకే॥

1. పలుకే బంగారమాయె పిలచిన పలుకవేమి
కలలో నీ నామస్మరణ మరువ చక్కని తండ్రి ॥పలుకే॥

2. ఇరవుగ నిసుకలోన బొరలిన యుడుత భక్తికి
కరుణించి బ్రోచితివని నెరనమ్మితి నిన్నే తండ్రి ॥పలుకే॥

3. రాతి నాతిగ జేసి భూతలమున ప్ర
ఖ్యాతి చెందితివని ప్రీతితో నమ్మితి తండ్రి ॥పలుకే॥

4. ఎంత వేడిన నీకు సుంతైన దయరాదు
పంతంబుసేయ నేనెంతటివాడను తండ్రి ॥పలుకే॥

5. శరణాగతత్రాణ బిరుదాంకితుడవు గావ
కరుణించు భద్రాచల వరరామదాసపోష ॥పలుకే॥

## 70

నను బ్రోవమని చెప్పవే సీతమ్మతల్లీ
నను బ్రోవమని చెప్పవే

1. నను బ్రోవమని చెప్పు నారీశిరోమణి
జనకుని కూతుర జనని జానకమ్మ ॥నను॥
2. ప్రక్కన చేరి నీ చెక్కిలి నొక్కుచు
చక్కగ మరుకేళి జొక్కియుండెడు వేళ ॥నను॥
3. లోకాంతరంగుడు శ్రీకాంత నినుగూడి
ఏకాంతమున నేక శయ్య నుండెటి వేళ ॥నను॥
4. అద్రిజ వినుతుడు భద్రగిరీశుడు
నిద్ర మేల్కొను వేళ నెలతరో భోధించి ॥నను॥

## 71

కమలనయన వాసుదేవ కరివరదా మాంపాహి
అమల మృదుల నళిన వదన అచ్యుతం ముదందేహి
1. జారచోర మేరుధీర సాధుజన మందారా
సారరహిత ఘోరకలుష భవజలధి విదూరా ॥
2. నారదాది గానలోల నందగోప బాల
వారిజస నానుకూల వందిత గుణశీలా... ॥
3. కామజనక శ్యామసుందర కనకాంబరధరణా
రామదాస వందిత శ్రీరాజీవార్చిత చరణా ॥

## 72

ఏ తీరుగ నను దయజూచెదవో ఇనవంశోత్తమ రామా
నా తరమా భవసాగరమీదను నళినదళేక్షణ రామా ॥ఏ॥
1. శ్రీరఘునందన సీతారమణాశ్రిత జనపోషక రామా
కారుణ్యాలయ భక్తవరద నిను కన్నది కానుపు రామా ॥ఏ॥
2. మురిపెముతో నాస్వామివి నీవని ముందుగదెల్పితి రామా
మరువక యికనభిమానముంచ నీమరుగుజొచ్చితిని రామా ॥ఏ॥
3. క్రూరకర్మములనేరక చేసితి నేరములెంచకు రామా
దారిద్ర్యము పరిహారముచేయవే దైవశిఖామణి రామా ॥ఏ॥
4. గురుడవు నామది దైవము నీవని గురుశాస్త్రంబులు రామా
గురుదైవంబని యెరుగకతిరిగెడు క్రూరుడనైతిని రామా ॥ఏ॥
5. తాండవమున నఖిలాండకోటి బ్రహ్మాండ నాయకా రామా
భండనమున నీనామముదలచిన బ్రహ్మానందము రామా ॥ఏ॥

6. వాసవ కమలభవా సుర వందిత వారధి బంధన రామా
భాసురవర సద్గుణములు కల్గిన భద్రాద్రీశ్వర రామా ॥ఏ॥
7. వాసవనుత రామదాసపోషక వందన మయోధ్య రామా
దాసార్చిత మాకభయ మొసంగవె దాశరధీ రఘు రామా ॥ఏ॥

## 73

రామకృష్ణ గోవింద నారాయణా
శ్రీరామకృష్ణ గోవింద నారాయణా ॥
1. రామకృష్ణాయని ప్రేమతో పిలిచిన
మోమైన జూపవేమి నారాయణా ॥రామ॥
2. అండజవాహన పుండరీకాక్ష నీదు
అండ జేరినామయ్య నారాయణా ॥రామ॥
3. మధవ విష్ణు మధుసూదన
శ్రీధర శేషశయన శ్రీమన్నారాయణా ॥రామ॥
4. వాసుదేవ ముకుంద వనమాలి చక్రధర
నారసింహాచ్యుత నారాయణా ॥రామ॥
5. పతితుడనని నిన్ను బ్రతిమాలుకొన్న సీతా
పతి నన్ను గావవేమి నారాయణా ॥రామ॥
6. రామదాసుని బ్రోవ ప్రేమతో భద్రాచల
ధాముడవైన శ్రీమన్నారాయణా ॥రామ॥

## 74

శ్రీరామ నీ నామమెంత రుచిరా
ఓరామ నీనామ మేమి రుచిరా ॥శ్రీ॥
1. కరిరాజ ప్రహ్లాద ధరణిజ విభీషణుల
గాచిన నీ నామ మేమి రుచిరా ॥శ్రీ॥
2. కదళీ ఖర్జూరాది ఫలముల కన్నను
పతితపావన నామ మేమిరుచిరా ॥శ్రీ॥
3. నవరస పరమాన్న నవనీతముకంటె
నధికమౌ నీ నామ మేమి రుచిరా ॥శ్రీ॥
4. సదాశివుడు నిను సదా భజించెడి
సదానంద నామ మేమి రుచిరా ॥శ్రీ॥

5. సారములేని సంసారమునకు
తారకమగు నీనామ మేమి రుచిరా ॥శ్రీ॥
6. శరణన్న జనముల సరగున రక్షించు
బిరుదుగల్గిన నామ మేమి రుచిరా ॥శ్రీ॥
7. అంజనా తనయ హృత్కంజ తలమునందు
రంజిల్లు నీ నామ మేమి రుచిరా ॥శ్రీ॥
8. దధి ఘృత మధురస ఫలముల కన్నను
పతిత పావన నామమేమి రుచిరా ॥శ్రీ॥
9. పనస జంబూ ద్రాక్ష ఫలరసముల కంటె
అధికమౌ నీ నామ మేమి రుచిరా ॥శ్రీ॥
10. తుంబురు నారదులు డంబుమీరగ
గానముచేసెడి నామ మేమి రుచిరా ॥శ్రీ॥
11. అరయ భద్రాచల శ్రీరామదాసుని
ఏలిన నీనామ మేమి రుచిరా ॥శ్రీ॥

## 75

నీ సంకల్పంబెటువంటిదొ కననెంతవాడ రామా।
వాసి దొలగి నీ దాసజనులు భువిగాసి పడిన యా ఘనతయెవ్వరిదో? ॥నీ॥

1. ప్రోచిన మరి విడజూచిన నీ కృపగాచియుందు గానీ
తోచి తోచకును దొడరి కరంబులు
దాచి పరుల నే యాచన సేయను ॥నీ॥
2. పటుతరముగ నీ మటుమాయలకును
నెటువలె నోరుతును?
చటుల తరంబుగ జెలగు భవాంబుధి
నెటు దాటుదు నే నెవెరిని దూరుదు? ॥నీ।
3. భావజపురినుత పరమపురుష నీ
భావము దెలియదుగా
దేవ దేవ నీ సేవక జనులకు
సేవకుడను ననుగావుమ మ్రొక్కెద ॥నీ।
4. దరిజేర్చెదవని ధైర్యముతో నీ
దరి జేరితి గానీ

అరసి ప్రోవకయె యారడి బెట్టుట
నెరుగనైతి నా దొరవనుకొంటిని ॥నీ॥

5. శరణాగత రక్షణ భవసాగర
తరణా రిపుహరణా
కరుణ జూడు భద్రాద్రి నివాసా
అరమర సేయకు హరి నిను నమ్మితి ॥నీ॥

## 76

1. కోదండరామ - కోదండరామ
కోదండరామ - కోదండరామ ॥కో॥
2. నీవండ నాకు - నీవెందు బోకు
వాదేల మీకు - వలదు పరాకు ॥కో॥
3. మణిమయభూష - మంజుల భాష
రణ విజయ ఘోష - రమణీయ వేష ॥కో॥
4. తల్లివి నీవె - తండ్రివి నీవె
దాతయు నీవె - దైవము నీవె ॥కో॥
5. సరసిజ నేత్ర - సౌందర్య గాత్ర
పరమ పవిత్ర - భవ్య చరిత్ర ॥కో॥
6. పుట్టింప నీవె - పోషింప నీవె
ఫలమియ్య నీవె - భాగ్యము నీవె ॥కో॥
7. శరణన్న చోట - క్షమసేయుమాట
బిరుదు నీదౌట - యెరిగిన మాట ॥కో॥
8. లాలితహాస - లక్ష్మీవిలాస
పాలిత దాస - భద్రాద్రి వాస ॥కో॥

## 77

ఆలోల తులసీ - వనమాలా భూషణ
శ్రీరామ రామహరే - శ్రీమన్నారాయణా కృష్ణ
గోవింద జగన్నాధ - పురుషోత్తమాం పాలయ ॥

1. నందనందన ఇందువదన - శ్రీరామ రామ హరే
2. దశరథపాలా దశముఖకాలా - శ్రీరామ రామ హరే

3. భక్తపాలక ముక్తిదాయక - శ్రీరామ రామ హరే
4. భరతానంద భద్రాద్రివాసా - శ్రీరామ రామ హరే

## 78

ఎవరు దూషించిన నేమి? మెచ్చి
ఎవరు భూషించిన నేమి
అవగుణము మానిపి ఆర్చేరు తీర్చేరా
నవనీత చోరుడు - నారాయణుడుండగ ॥ఎవరు॥

1. పిమ్మట నాడిననేమి - మంచి ప్రియములు పలికిన నేమి
కొమ్మరో రమ్యని - కోరిక లొసగెడు సమ్మతి నా పాలి సర్వేశుడుండగ
॥ఎవరు॥

2. వారి పంథము మాకేల - వట్టివాదుల తోడ పోరేల
భాషించువారితో పలుమారు పొందేల
గాచి రక్షించెడు - ఘనుడు రాముడుండగ ॥ఎవరు॥

3. అపరాధముల నెంచువారు - మాకు ఉపకారులై యున్నారు
విపరీత చరితలు వినుచును - ఎల్లప్పుడు
కపట నాటకధారి కనిపెట్టియుండగ ॥ఎవరు॥

4. వారి వన్నెలు సల్పనేల - మూడు వాసనలకు భ్రమయ నేల
వాసి భద్రాద్రి వాసుడై నిరతము
భాసురముగ రామదాసుడై యుండగ ॥ఎవరు॥

## 79

పాహిమాం శ్రీరామ యంటే పలుకవైతివీ - నీ
స్నేహ మెట్టిదని చెప్ప - నో హో హో హో హో హో హో హో

1. ఇబ్బంది నొంది యాకరి - బొబ్బ పెట్టినంతలోనె
గొబ్బున గాచితివని - జబ్బు సేయక
నిబ్బరముగా నే నెంతో - కబ్బుమిచ్చి వేడుకొన్న
తబ్బిబ్బు చేసెదవు రామ - అబ్బబ్బబ్బబ్బబ్బబ్బ ॥పాహి॥

2. సన్నుతింతువారి నెల్ల - మున్ను దయతో బ్రోచితివని
పన్నగశాయి! నే విని, విన్నవించితి
విన్నపము వినక యెంతో - కన్నడ సేసేవు రామ
ఎన్నటికి నమ్మరాదు - రన్నన్నన్నన్నన్నన్న ॥పాహి॥

3. చయ్యన భద్రాద్రి నిలయ - స్వామివని నమ్మి నేను
వెయ్యాఱు విధముల నుతి - చెయ్యసాగితి
ఇయ్యెడను రామదాసుని - కుయ్యాలించి బ్రోవకున్న -
యొయ్యార మేమనవచ్చు - నయ్యయ్యయ్యయ్యయ్యయ్యయ్య
॥పాహి॥

## 80

**(శ్రీశ్రీశ్రీ గురుదేవులు శ్రీ తారక పరబ్రహ్మశాస్త్రిగారిచేత తరచూ పాడించుకొని ఆనందిన ఈ కీర్తనను కూడా ఇచ్చట పొందుపరచు చున్నాము)**

వందనము సేతురా వాసుదేవా........
అభినందనము సేతురా వాసుదేవా కృష్ణా.....
ఇందిరా నాయకా సందియము నొందనేల
ఇందు రార ముందుగాను ॥వందనము॥

1. మూడు మూర్తులకును మూలమీవనీ కృష్ణా
చూడగా మది గోరి (నిన్ను)
నాడు నేడు కోడిగములాడ గొల్లవాడవని

2. ఏలా ఈ కోపము నన్నేమంటిరా కృష్ణా ॥వందనము॥
చాలగా నమ్మినాడ
జాలమేల ఏలు కరుణాలవాల శూలినుత ॥వందనము॥

3. ఏరి నీ సాటివారలు ఈ జగంబున కృష్ణా
నీరదాకారా మా నేరమెంచ నేరగాదు
రార జారచోర నీకు ॥వందనము॥

4. న్యాయమా నను విడనాడియుండుట
తోయజా లోచనా కాయజారి
సాయక ప్రభేద సుబ్బరాయ నుత ॥వందనము॥

# శ్రీ త్యాగరాజ కీర్తనలు

(శ్రీ సద్గురుదేవులు తరుచూ పాడుచూ, పాడించుకొనుచూ
ఆనందించిన కొన్ని కృతులు మాత్రమే ఇవి)

## 81

**రాగం: కళ్యాణి** **తాళం : చాపు**

నిధి చాల సుఖమా? రాముని స -
న్నిధి సేవ సుఖమా? నిజముగ బల్కు మనసా ! ॥ని॥

అ॥ప॥ దధి నవనీత క్షీరములు రుచో
దాశరధి ధ్యాన భజన సుధారసము రుచో

చ॥ దమశమమను గంగాస్నానము సుఖమా?
కర్దమ దుర్విషయకూప స్నానము సుఖమా?
మమతా బంధన యుత నరస్తుతి సుఖమా?
సుమతి త్యాగరాజనుతుని కీర్తన సుఖమా? ॥ని॥

## 82

**రాగం : అభేరి** **తాళం : ఆది**

నగుమోము( గనలేని నా జాలి దెలసి
నను( బ్రోవ రాదా శ్రీరఘువర నీ

అ॥ప॥ నగరాజధర నీదు పరివారు లెల్ల
ఒగి బోధన జేసే వారలు కారే యటులుందురు నీ ॥న॥

చ॥ ఖగరాజు నీయానతి విని వేగ చనలేదో
గగనానికి ఇలకు బహుదూరంబనినాడో
జగమేలే పరమాత్మా యెవరితో మొఱలిడుదు
వగజూపకు తాళను నన్నేలుకోరా త్యాగరాజ నుత నీ ॥న॥

## 83

**రాగం : పూరి కళ్యాణి** **తాళం : రూపకము**

ప॥ జ్ఞాన మొసగ రాదా ! గరుడ గమన ! వాదా ? ॥జ్ఞా॥

అ॥ప॥ నీ నామముచే నామది నిర్మలమైనది ॥జ్ఞా॥

చ॥ పరమాత్ముడు జీవాత్ముడు - పదునాలుగు లోకములు

నరకిన్నర కింపురుషులు - నారదాది మునులు
పరిపూర్ణ !నిష్కళంక ! నిరవధి సుఖదాయక !
వరత్యాగ రాజార్చిత ! వారము తాననే ॥జ్ఞా॥

## 84

**రాగం: మలయమారుతము తాళం: రూపకం**

ప॥ మనసా యెటులోర్తునే
నా మనవిని చేకొనవే ॥మనసా॥
అ॥ప॥ దినకరకుల భూషణుని - దీనుడవై భజనచేసి
దినము గడుపుమనిన నీవు - వినవదేల గుణవిహీన ॥మనసా॥
చ॥ కలిలో రాజస తామస - గుణములు గల వారిచెలిమి
కలసి మెలసి తిరుగుచు మఱి - కాలము గడుపకయే
సులభముగా గడతేరెడు - సూచనలను తెలియజేయు
ఇలను త్యాగరాజుమాట - వినవదేల గుణవిహీన ॥మనసా॥

## 85

**రాగం: సామ తాళం: ఆది**

ప॥ శాంతము లేక సౌఖ్యము లేదు
సారస దళ నయన ! ॥శాం॥
అ॥ప॥ దాంతునికైన వే - దాంతునికైన ॥శాం॥
1. దార సుతులు ధన ధాన్యము లుండిన
సారెకు జప తప సంపద గల్గిన ॥శాం॥
2. ఆగమ శాస్త్రము లన్నియు( జదివిన
బాగుగ సకల హృద్భావము దెలిసిన ॥శాం॥
3. యాగాదికర్మము లన్నియు( జేసిన
భాగవతు లనుచు బాగుగ( బేరైన ॥శాం॥

## 86

**రాగం: హరికాంభోజి తాళం: రూపకం**

ప॥ రామ నన్నుబ్రోవ రా - వేమొకో (ప్రేమతో) లోకాభి ॥రా॥
అ॥ప॥ చీమలో బ్రహ్మలో శివకేశవాదులలో
ప్రేమమీర వెలుగుచుండే బిరుదువహించిన సీతా ॥రా॥

చ॥ మెప్పులకై కన్న తావు నప్పుబడక విఱ్ఱవీగి
తప్పుపనులు లేకయుండే త్యాగరాజవినుత సీతా ॥రా॥

## 87

**రాగం: అఠాణ** **తాళం: ఆది**

ప॥ ఏల నీ దయ రాదు? పరాకు జేసెద -
వేల ? సమయముగాదు ॥ఏ॥

అ॥ప॥ బాల ! కనకమయ చేల ! సుజన పరి -
పాల ! శ్రీరమాలోల ! విధృత శర -
జాల - శుభద ! కరుణాలవాల ! ఘన -
నీల ! నవ్య వనమాలికాభరణ ! ॥ఏ॥

1. రారా, దేవాదిదేవ ! రారా, మహానుభావ !
రారా, రాజీవనేత్ర ! రఘువర పుత్రా !
సారతర సుధాపూర హృదయ పరి
వార జలధి గంభీర ! దనుజ సం
హార ! మదన సుకుమార ! బుధజన వి
హార ! సకల శ్రుతి సార ! నాదుపై ॥ఏ॥

2. రాజాధిరాజా ! మునిపూజిత పాద ! రవి
రాజలోచన ! శరణ్యా ! అతి లావణ్యా !
రాజ ధరనుత ! విరాజ తురగ ! సుర -
రాజ వందిత పదాబ్జ ! జనక ! దిన
రాజ కోటి సమతేజ ! దనుజ గజ
రాజ నిచయ మృగరాజ ! జలజముఖ ! ॥ఏ॥

3. యాగ రక్షణ ! పరమ భాగవతార్చిత !
యోగీంద్ర సుహృద్భావిత ! ఆద్యంతరహిత !
నాగ శయన ! వరనాగ వరద ! పు -
న్నాగ సుమధుర ! సదాఘ మోచన ! స
దాగతిజ ధృపదా ! గమాంతరచర !
రాగరహిత ! శ్రీ త్యాగరాజనుజ ! ॥ఏ॥

## 88

**రాగం : గౌళిపంతు** **తాళం : ఆది**

ప॥ తెర తీయగ రాదా - నాలోని ...... ॥తెర॥
తిరుపతి వేంకట రమణ మత్సరమను ॥తెర॥

అ॥ప॥ పరమ పురుష ! ధర్మాది మోక్షముల
బారద్రోలుచున్నది - నాలోని ॥తెర॥

1. మత్స్యము యాకలిగొని గాలముచే
మగ్నమైన రీతినున్నది
అచ్ఛమైన దీపసన్నిధిని మరు
గడ్డపడి చెరచినట్లున్నది ॥తెర॥

2. ఇరవొందగ భుజియించు సమయమున
నీగ తగులు రీతినున్నది - హరిధ్యానము
చేయువేళ చిత్తము అంత్యజువాడకు బోయినట్లున్నది ॥తెర॥

3. వాగురమని తెలియక మృగగణములు
వచ్చి తగులు రీతినున్నది
వేగమె నీమతము ననుసరించిన
త్యాగరాజనుత మదమత్సరమను ॥తెర॥

## 89

**రాగం: లలిత(వసంత)** **తాళం: రూపకం**

ప॥ సీతమ్మ మాయమ్మ
శ్రీరాముడు మాకు తండ్రి ॥

అ॥ప॥ వాతాత్మజ సౌమిత్రి - వైనతేయ రిపుమర్దన
తాత భరతాదులు సోదరులు మాకు ఓ మనసా !

చ॥ పరమేశ వశిష్ఠ పరాశర నారద శౌనక శుక
సురపతి గౌతమ లంబోదర గుహసనకాదులు
ధరణిజ భాగవతాగ్రేసరులెవరో వారెల్లరు
వరత్యాగరాజునికి పరమ బాంధవులు మనసా !

## 90

**రాగం: జయంతశ్రీ** **తాళం: ఆది**

ప॥ మఱుగేలరా ఓ రాఘవా ॥మ॥

అ॥ప॥ మరుగేల చరాచరరూప పరా
త్పర సూర్య సుధాకరలోచన

చ॥ అన్ని నీవనుచు అంతరంగమున
తిన్నగా వెతకి తెలిసికొంటినయ్య
నిన్నెగాని మది నెన్నజాల నొరుల
నన్ను బ్రోవుమయ్య త్యాగరాజనుత ॥మ॥

## 91

**రాగం: భైరవి** **తాళం: ఆది**

రామా కోదండరామ రామ కళ్యాణ రామ
రామ పట్టాభిరామ రామ సీతారామ ॥

1. రామ సీతాపతి రామ నీవే గతి
రామ నీకు మ్రొక్కితి రామ నీచే జిక్కితి ॥
2. రామ నీకెవరు జోడు రామ క్రీగంట జూడు
రామ నేను నీవాడ రామ నాతో మాటాడు ॥
3. రామ నామమే మేలు రామ చింతనే చాలు
రామ నీవు నన్నేలు రామ నాకదె పదివేలు ॥
4. రామ నీకొక్క మాట రామ నాకొక్కమూట
రామ నీపాటే పాట రామ నీబాటే బాట ॥
5. రామ నేనెందైనను రామా వేరెంచలేను
రామ ఎన్నడైనాను రామ బాయగలేను ॥
6. రామ విరాజరాజ రామ ముఖజితరాజ
రామ భక్తసమాజ రక్షిత త్యాగరాజ ॥

## 92

**రాగం: ముఖారి** **తాళం: రూపకం**

ప॥ ఎంతనినే వర్ణింతును శబరీ భాగ్య ॥ఎం॥

అ॥ప॥ దాంతుల వరకాంతలు జగ - మంత
నిండియుండగ ॥ఎం॥

చ॥ కనులార సేవించి - కమ్మని ఫలముల నొసగి
తనువు పులకరించ పాదయుగములకు మ్రొక్కి
ఇనకులపతి సముఖంబున - పునరావృత్తి రహితపదమును
పొందిన త్యాగరాజ నుతురాలి పుణ్యంబును ॥ఎం॥

## 93

**రాగం: ధన్యాసి** **తాళం: ఆది**

ప॥ సంగీత జ్ఞానము భక్తివినా
సన్మార్గము గలదే మనసా ? ॥సం॥

అ॥ప॥ భృంగినటేశ సమీరజ ఘటజ
మతంగ నారదాదు లుపాసించు ॥సం॥

చ॥ న్యాయాన్యాయము దెలుసును, జగములు
మాయామయమని దెలుసును, దుర్గుణ
కాయజాది షడ్రిపుల జయించెడి
కార్యము దెలుసును త్యాగరాజునికి ॥సం॥

## 94

**రాగం: పున్నాగవరాళి** **తాళం: ఆది**

ప॥ తవదాసోహం - తవదాసోహం
తవదాసోऽహం - దాశరథే
(ఎవరేమన్నారురా - సీతారామ నిన్నేవరేమన్నారురా)

1. వరమృదు భాష విరహిత దోష
నరవరవేష దాశరథే ॥తవ॥
2. సరసిజనేత్ర పరమపవిత్ర
సురపతి మిత్ర దాశరథే ॥తవ॥
3. నిన్ను కోరితిరా నిరుపమ శూర
నన్నేలుకోరా దాశరథే ॥తవ॥
4. మనవిని వినుమా మరవ సమయమా
ఇనకుల ధనమా దాశరథే ॥తవ॥
5. ఘనసమనీల మునిజన పాల
కనక దుకూల దాశరథే ॥తవ॥
6. ధరను నీవంటి దైవము లేడని

మొరలిడుచుంటిని దాశరథే ॥తవ॥

7. ఆగమ వినుత రాగవిరహిత
త్యాగరాజ నుత దాశరథే ॥తవ॥

## 95

**రాగం: పున్నాగవరాళి** **తాళం: ఆది**

గంధము పూయరుగా - పన్నీరు గంధము పూయరుగా ॥గం॥
అందమైన యదునందనుపై - కుందరదన లిరువొందగ పరిమళ ॥గం॥

1. తిలకము దిద్దరుగా కస్తూరి తిలకము దిద్దరుగా
కలకల మను ముఖకళ గని సొక్కుచు
పలుకుల నమృతములొలికెడి స్వామికి ॥గం॥

2. చేలము గట్టరుగా బంగరు చేలము గట్టురుగా
మాలిమితో గోపాలపబాలులతో నాల మేపిన విశాలనయనునికి ॥గం॥

3. హారతు లెత్తరుగా ముత్యాలహారతు లెత్తరుగా
నారీమణులకు వారము యౌవన మవాదిగ నొసగెడు వారిజాక్షునికి ॥గం॥

4. పూజలు చేయరుగా మనసారా పూజలు చేయరుగా
జాజులు మరి విరిజాజులు దవనము రాజిత త్యాగరాజనుతునికి

# శ్రీ రాధాకృష్ణ కీర్తనలు

## 1

కృష్ణా మా యింటికి రావో

1. గజ్జెలందియలు ఘల్‌ఘల్లని మ్రోయంగ
బొజ్జలో ఈరేడు భువనాలు కదలంగ ॥

2. బృందావనమున గోపికలను గూడి
రాసక్రీడలు సలిపిన మురళీధర రావోయి ॥

3. రాస హృదయ విహార రాక్షస సంహార
దీనజన మందార దేవకీసుత రార ॥

4. ఉట్ల మీదను వెన్న పెరుగును త్రాగెదవా
కాళియ మర్దనా కౌస్తుభ మణిహార ॥

5. శిరమున నెమలి పింఛము తూగి ఆడంగ
మురళి మ్రోగించుచు బిరబిర రావోయి ॥

6. మన్ను తింటివటంచు తల్లి నిన్నదలింప
విశ్వరూపము నోట వెలయించినా స్వామి ॥

7. రాధామానస చోర రమణీయ మణిహార
నందగోకుల బాల బృందావన విహారా ।

## 2

రావోయీ రావోయీ ఓ మాధవా
అందాల రాధా అలిగింది ఈ వేళ - వేగ రావోయీ
రావోయీ ఓ మాధవా ॥

1, పొదరింటి నీడలలో పొంచింది రాధ
ఎదురు తెన్నులు చూచి విసిగింది రాధ
ఇంత జాగేల మురళీ మోహనా ॥వేగ॥

2. తన ప్రేమ వేణువులో దాచింది రాధ
అనురాగ రాగసుధ అందించరావా
ఇంత జాగేల మురళీ మోహనా ॥వేగ॥

## 3

పరుగు పరుగున రావోయి బాలకృష్ణా
గోపాలకృష్ణ రాధాకృష్ణా

1. మొగమునందున చిరునవ్వు మొలకలెత్త
పలుకు పలుకున అమృతంబు లొలుకుచుండ
మాటలాడుదుగాని మాతోటి నీవు
పరుగు పరుగున రావోయి బాలకృష్ణా ॥

2. తలను శిఖిపింఛ మదినింత తళుకులీన
నుదుట కస్తూరి తిలకంబు కుదురుకొనగ
మురళివాయించుచు జగన్మోహనముగ
పరుగు పరుగున రావోయి బాలకృష్ణా ॥

3. భువనములనుద్ధరించగ పుట్టినావు
చక్కగా నీదు పాదాల నొక్కసారి
ముద్దుపెట్టుకొందును కండ్ల కద్దుకొనుచు
పరుగు పరుగున రావోయి బాలకృష్ణా ॥

4. నిన్ను చూడక నిముషంబు నిలువలేను
కాలమంతయు నాటల గడిపెద వీవు
ఒక్కసారైన వద్ద కూర్చుండవెట్లు
పరుగు పరుగున రావోయి బాలకృష్ణా ॥

5. మరులకొన్నది నీ మీద మనసు నాకు
ఏమి చేసెదో ఏ రీతి ఏలుకొనెదో
కాలయాపన సైపగా జాలనింక
పరుగు పరుగున రావోయి బాలకృష్ణా ॥

6. వెన్నయున్నది మా ఇంట కన్నతండ్రి
పెరుగు మీగడతో బువ్వపెట్టెదెను
జాలమింకేల నా మది సంతసిల్లా
పరుగు పరుగున రావోయి బాలకృష్ణా ॥

7. ఎంత పిలిచిన రావేమి పంతమేల
అందుచేతనే నిన్ను నమ్మరయ్యా జనులు
నన్ను రక్షింప వేవేగ కన్నతండ్రీ
పరుగు పరుగున రావోయి బాలకృష్ణా ॥

8. భువన మోహన రూపంబు పొందగోరి
అలమటించుచునుండెనా ఆర్త హృదయము

అన్నా భక్తార్తి హరుడన్న యశము నిలువ
పరుగు పరుగున రావోయి బాలకృష్ణా ॥
9. ఆర్తి తోడ రావేయని అడివి మృగము
కేకలిడగానె వచ్చి రక్షించుతండ్రు
హృదయపూర్వకముగ కేకలిడుచు నుంటి
పరుగు పరుగున రావోయి బాలకృష్ణా ॥
10. నిలువజాలను రాకున్న పరమ పురుష
నీదు కరుణారసము చిందు నేత్రయుగము చూచి పొంగ
నా హృదయము వేచి యుండే
పరుగు పరుగున రావోయి బాలకృష్ణా ॥

## 4

రారా గోపాలకృష్ణా - రారా గోవిందకృష్ణా
రారా నవనీతచోరా - రారా ముద్దుల కృష్ణా
1. చిరుత గజ్జెల తోడ చిన్ని మువ్వల తోడ
చిట్టి గంతులిడుచు రారా కృష్ణా ॥
2. నెమలి పింఛముగట్టి నీటుగ బొట్టుపెట్టి
నిలువెల్ల సొమ్ములిడుకొని రారా కృష్ణా ॥
3. చేత మురళి ధరించి సిగపూలు పుడమి రాల
చిరునవ్వు వెన్నెలలు కాయుమురా ॥
4. పట్టు వస్త్రముగట్టి పాలబుగ్గలు మెరయ
పాలింప నడచి వేగమె రారా కృష్ణా ॥

## 5

జోహారు శిఖి పింఛమౌళీ ఇదె జోహారు
రసరమ్య గుణశాలి వనమాలి ॥
1. కలికి చూపులతోనె చెలులను కరగించి
కరకు చూపులతోనె అరులను జడిపించి
నయగార మొక కంట జయవీర మొక కంట
చిలవరించి చెలువు మించి నిలచిన శ్రీకర
నరవర సిరి దొర ॥జోహారు॥

2. నీ నాద లహరిలో నిదురించు భువనాలు
నీ నాట్య కేళిలో నినదించు గగనాలు
నిగమాలకే నీవు సిగబంతి వైనావు
యుగయుగాల దివ్య లీల నెరపిన
అవతారమూర్తి ఘనసారకీర్తి ॥

3. చకిత చకిత హరిణేక్షణా వదన - చంద్రకాంతు లివిగో
చలిత చలిత నవనీచేలాంచల - చామరమ్ము లివిగో
ఝుళం ఝుళిత సుర లలనా నూపుర - కలరవమ్ము లివిగో
మధుకర రవమ్ము లివిగో - మంగళరవమ్ము లివిగో
దిగంతములు అనంతముగ గుబాళించు
సుందరనందన సుమమ్ములివిగో
జోహార్ ! జోహార్ ! జోహార్ ! జోహార్ !

## 6

పొన్నచెట్టు మీద కూర్చున్న చిన్ని మాధవా
ప్రొద్దుకుంకె రార రంగ భూమికి రమాధవా

1. పున్నమి జాబిల్లి మోము వెన్నెలలు కాయగా
కన్నెకొక్క కృష్ణుడవై కలసి రాససేయగా
సన్నిధిలో నున్న దివ్య సౌఖ్యమీయ రారా ॥ప్రొద్దు॥

2. సౌరభమ్ము పూని మందమారుతమ్ము వీవగా
శారికా శుకాదు లెంతో శ్రావ్యముగా పాడగా
పారిజాతకుంజము శోభాయమానమయ్యెరా ॥ప్రొద్దు॥

3. సారహీనమైన సంసారయాత్రలోన
నీ సంగ సుఖ మొక్కటే గోపాల నా భాగ్యమ్మురా
విశ్రాంతి యిప్పుడిప్పుడె కాస్తంత దొరికెరా ॥పొద్దు॥

4. బాలకృష్ణ రారా గోపాలకృష్ణా రారా
మా బాల కృష్ణ తోటి ఎడబాటు కోర్వలేమురా
గోపాలకృష్ణ నీవే వ్రేపల్లెకు జీవమురా ॥పొద్దు॥

## 7

క్షీరసాగర తరంగ శీకర - ఆసార తారకిత చారుమూర్తయే
భోగి భోగ శయనీయ శాయినే - మాధవాయ మధువిద్విషే నమః

చింతయామి హరిమేవ సంతతం - మందమంద హాసితా ననాంబుజమ్
నందగోపతనయం - పరాత్పరం - నారదాది ముని బృందవందితమ్
శంకరస్య చరితా కథామృతం - చంద్రశేఖర గుణానుకీర్తనమ్
నీలకంఠ తవపాదసేవనం - సంభవంతు మమ జన్మ జన్మని
రామ రామ శ్రీరామచంద్రమా - రామ రాఘవ పరాత్పరా హరే
కామితార్థ ఫలదాయక ప్రభో - కావ రావె కరుణాపయోనిధి
ఆంజనేయ మతి పాటలాననం - కాంచనాద్రి కమనీయ విగ్రహమ్
పారిజాత తరుమూల వాసినం - భావయామి పవమాన నందనం
యత్ర యత్ర రఘునాథకీర్తనం - తత్ర తత్ర కృత మస్తకాంజలిమ్
భాష్పవారి పరిపూర్ణ లోచనమ్ - మారుతిం నమత రాక్షసాంతకమ్

## 8

సాకీ॥ *దీనుల కాపాడుటకు దేవుడే ఉన్నాడు*
*దేవుని నమ్మినవాడు ఎన్నడూ చెడిపోడు*
*ఆకలికి అన్నమూ - వేదనకు ఔషధం*
*పరమాత్ముని సన్నిధికి రావే ఓ మనసా !*

రారా కృష్ణయ్యా రారా కృష్ణయ్యా
దీనులను కాపాడ రారా కృష్ణయ్యా ॥రారా॥

1. మా పాలిట ఇలవేలుపు నీవేనయ్యా
ఎదురుచూచు కన్నులలో కదిలేవయ్యా
పేదల మొరలాలించే విభుడవు నీవే
కోరిన వరముల నొసగే వరదుడవీవే
అజ్ఞానపు చీకటికి దీపము నీవే
అన్యాయము నెదిరించే ధర్మము నీవే -నీవే కృష్ణా-నీవే కృష్ణా ॥రా॥

2. కుంటివాని నడిపించే బృందావనం
గ్రుడ్డివాడు చూడగలుగు బృందావనం
మూఢునకు జ్ఞానమొసగు బృందావనం
మూగవాని పలికించే బృందావనం
అందరిని ఆదరించు సన్నిధానం
అభయమిచ్చి దీవించె సన్నిధానం - సన్నిధానం

దేవుని సన్నిధానం బాబు సన్నిధానం ॥రారా॥

3. కరుణించే చూపలతో కాంచవయ్యా
శరణొసగే కరములతో కావవయ్యా
నీ దాసుల దరిచేర్చి బ్రోవవయ్యా
కన్నయ్యా నిన్ను చూసి మురిసేమయ్యా
నిను చూసిన భవబాధలు తొలగేనయ్యా
ఆధారం నీవేరా రారా కృష్ణా ॥రారా॥

## 9

బృందావనుని మంగళమూర్తికి ప్రణతులివే
ప్రణామములే ॥

1. ప్రేమమీర పూజింతురా కృష్ణా
ఆర్తితోడ ఆరాధన సేతురా
హృదయమారా నిను సేవింతునురా
మనసున నిలచిన మన్మధరూపము ॥బృందా॥

2. వంశీధరుని మోహన రాగము
వీనుల విందుగ సోకిన వేళ
తనువూ మనసూ సర్వమూ మరచి
ఏకాకృతిగా మిగిలిన వేళ ॥బృందా॥

## 10

శ్రీ కృష్ణా నీ పేరెంతో మధురమురా
కన్నయ్యా నీ పేరంటే ప్రాణమురా
నీ పేరంటే నాకెంత ఇష్టమో
చెప్పలేనురా కృష్ణా ......... నే చెప్పలేనురా కృష్ణా

1. (ఆ) నాడు వంటరిని నేడు వంటరిని
రేపు వంటరిని కృష్ణా - నాకెవరూ లేరిక కృష్ణా ॥
ఎల్లవేళల నీ నామము నను వీడని జంటరా కృష్ణా
ఎడబాయని జంటరా కృష్ణా

2. నీ నామము చేసే అమాయకులతో
గారడి చేస్తావా కృష్ణా మాతో గారడి చేస్తావా
జయ రాధే గోవింద, రాధే గోపాల జై హరి గోవింద ॥

## 11

నా హృదయ సదనమున అనవరతము
వసియింపర గిరిధర గోపాలా ॥

1. నీ వేణుగాన సుధారసమును నా వీనులనింపరా గోపాలా
ఏ పాపచింతనల పడనీయక కాపాడరా మురహర గోపాలా ॥

2. నీ మోవి తేనియ నిత్యము గ్రోలెడు
మురళి భాగ్యమే భాగ్యమురా
నీ సేవ కొరకు అర్పించిన
మానవ జీవి జీవితమె ధన్యమురా ॥

3. నా అంతరంగమకారణముగ నీ కంకితమయ్యెరా గోపాలా
ఈ అఖిల భూతముల సాక్షిగ నే కృష్ణార్పణమైతిరా గోపాలా
నీ కర్పితమైతిరా గోపాలా - నీ కంకితమైతిరా గోపాలా ॥

## 12

ఊదరా ! నీ మురళీ ! మరలా ఒకసారి ! కృష్ణా !
ఏదిరా మురళీ రవళీ కృష్ణా
యాదవ జన z నందా దీపావళి
ఊదరా నీ మురళీ మరలా ఒక్కసారి
నాదబ్రహ్మానుసారీ శౌరీ ....... ॥ఏదిరా॥
లోకాలన్నీ పరవశింపగా
ఆకాశ వీధి విరులు కురియగా
ఓంకార జలధి పొంగి పొరలగ
ఓం ఓం అని విశ్వమెల్ల నిండగ ॥

## 13

ఎదురైనారా ఎవరైనా ఈ యమునా నదీ తీరాన ॥

1. శిరమున సుందర పింఛముతో
ఉరమున మరకత పతకముతో
కమ్మదనాలను కరిగిపోయి ఆ
కరమున మోహన వేణువుతో ॥

2. వెడద వెడదలగు కన్నులతో
బెడదలను బాపు చూపులతో

కాళీయ భుజంగ ఫణములనూ
(కరిగించిన) మురిపించిన చిన్ని అడుగులతో ॥

## 14

శ్లో॥ మేఘై ర్మేదుర మమ్బరం వనభువ శ్శ్యామా స్తమాలద్రుమైః
నక్తంభీరు రయం త్వమేవ తదిమం రాధే ! గృహం ప్రాపయ,
ఇత్థం నందనిదేశత శ్చలితయోః ప్రత్యధ్వకుంజద్రుమం
రాధామాధవయో ర్జయన్తి యమునాకూలే రహః కేళయః
స్వైరిణీ అన్నారు నన్ను శ్యామసుందరా

1. నీరవ నిశి వెన్నెలలో నీదు మధుర మురళి రవము ...
ద్వారములను తెరచి ప్రతి హృదయము పిలిచె నిలువ నీదె ॥
(పిలుపు నీదె) ॥స్వైరిణి॥

2. స్నాన సమయమున యమునా నదీతటిని సఖీజనులు
నిన్ను చూసి మైమరచిన
నన్ను చూసి నవ్వినారు ॥స్వైరిణి॥

3. బంధువులను పతిని సకల
బంధములను వదలివైచి ..... బృందావని నీదురాగ
బంధమొదవ తరలితినని ॥స్వైరిణి॥

## 15

తలుపు తీయునంతలోన తత్తరమది ఏలనోయి
తలుపు తీతు వీలు చూచి
తాళుము కృష్ణా కొంతసేపు తాళుము కృష్ణా ॥

1. పతి నిద్దుర పోవలేదు మది సందియ మొందునేమో
పతికి కునుకు పట్టగ లోపలికి వత్తుగాని ॥తాళుము॥

2. నుదుట బొట్టు దిద్దలేదు
చెరగివున్న ముంగురులను కుదురు సేయలేదు
ఏల పదెపదె పిలిచెదవుగా ॥తాళుము॥

3. ఏల అంత తత్తరమ్ము
ఏల అంత భయము స్వామి
నిన్ను గాక వేరొక్కరినెట్లు వలువగలను కృష్ణా ॥తాళుము॥

## 16

వాయించవోయీ నీ మురళీ కృష్ణా .....
హాయిమించెను నీదు అమృత గీతారవళి ॥

1. మ్రోయించవోయి నీ మోహనరాగాలు
మా అనురాగాల మంగళ గీతాలు

2. నందయశోదా కిశోరా కృష్ణా
నవమన్మధాకారా నతజనమందారా
చంద్రమండల వదనా సామజవరగమనా
శ్యామసుందర (వదనా) మదనా సాధు మానస సదస ॥

## 17

శ్రీకృష్ణా యను నామమంత్ర రుచి
సిద్ధించుట నాకెన్నటికో
శ్రీ గురు పాదాబ్జంబులు మదిలో
స్థిరముగ నిలచే దెన్నటికో

1. మరువక మాధవు మహిమలు పొగడే
మర్మము తెలిసే దెన్నటికో
హరి హరి హరియని హరినామామృత
పానము చేసేదెన్నటికో

2. కమలాక్షుని నా కన్నులు చల్లగ
కని సేవించే దెన్నటికో
లక్షణముగ శ్రీ లక్ష్మీ రమణుని
దాసుడనయ్యే దెన్నటికో ॥

3. ఆత్మలోనె పరమాత్ముని చూచే
మూలము తెలిసేదెన్నటికో
పద్మదళాక్షుడు అభయము నొసగి
నా పాలిట నిలచే దెన్నటికో ॥

4. పంచాక్షరీ మంత్రము మదిలో
పఠియించుట నాకెన్నటికో
ఆదిమూర్తి శ్రీ కాళీప్రసాదుని
భక్తుడనయ్యే దెన్నటికో ॥

నామం ఓం కృష్ణా ఓం కృష్ణా కృష్ణాయ నమః
శ్యామసుందర మదన మోహన కృష్ణాయనమః
వంశీకృష్ణా ! గోపీకృష్ణా ! కృష్ణాయ నమః
రాధాకృష్ణా ! రాధాకృష్ణా ! కృష్ణాయ నమః

**18**

ఎంత ఘనుడవయ్యా యదునందన ఆనందమోహనా ॥
1. ఎంతటి ఘనుడవు ఎంత హుంతకారివి
అంతు తెలియదయ్యా నీ లీలలు ॥
2. పరమపురుష నిను నమ్మినవారిని
సరసముగా దరికి చేరదీసి
కయ్యమొ వియ్యమొ తెలియని తీరుగ
కవ్వించి నవ్వించి గారడి చేసేవు ॥
3. నీ ఆదరణలో అర్ధమేమో
నీ ఆగడములో ఆంతర్యమేమో
వివరంపవా కనువిప్పు సేయవా
వేదాంత వీధుల విహరించు విన్నాణి ॥

**19**

రాధేశ్యామా హే ఘనశ్యామా రాధా మాధవ మంగళధామ ॥
జయ జయ జయహే మేఘశ్యామా
జయ జయ జయ బృందావనధామా ॥

**20**

నీ దయ చాలునురా కృష్ణా
కాదనకీరా నాకీ వరము ॥నీ॥
1. వంతులు కోరను రుక్మిణితో
సామంతములాడను సత్యభామతో
నెమలి పింఛమునై మెలగను
నెమ్మోవిని పిల్లనగ్రోవి కానురా ॥నీ॥
2. సవ్యముగా నీ కాలిని ఘల్లన
మువ్వల నన్నొక మువ్వ సేయరా
నీ పదకమలము పై నాడుచు
నెమ్మేనును మరచే భాగ్యమీయరా ॥కాదనకీరా॥

## 21

ఆటలాడుకోరా నా ముద్దుల మూటాగదరా గోపాలా ॥

1. గజ్జెలందియలు ఘల్లుఘల్లుమన గంతులు వేయరా గోపాలా
బొజ్జనిండ పాలారగించి నీ మురళీగానము సేయుమురా ॥

2. కనికరమెంతయు లేక యశోదనిన్ కట్టి వైచెనా నా తండ్రీ
కట్టు విప్పెదను పారిపోకుమా
కన్నుల పండుగ సేయుమురా ॥

3. నందకుమారా నవనీతచోరా బృందావనభువి సంచారా
అందమెల్ల నీ సొమ్మే గదరా
నా (హృదయ) మందిరమును విడనాడకురా ॥

## 22

ఏలా పలుకవురా కృష్ణా నందకుమారా నవనీత చోరా ॥

1. ప్రేమ మీర పలుకాడర కృష్ణా
ధీర దాసజన హృదయ (విహారా) తరంగ
పాహి శుభాంగ పాండురంగ మొర వినసమయము రారా రంగా ॥

2. మౌనమేలరా గోకుల బాలా
తాళజాలనిక తరుణము రారా
విసిగింపకురా వేణువిహారా
వైజయంతికాహార మనోహర ॥

3. కలికలుష హరా కాదనబోకురా
కృపానాధ నే వేడితి కదరా
వరములడిగి నే విసిగించితినా
వరదా పాండురంగ వచన కీర్తనా ॥

## 23

వేళాయె నీ వేళా శ్రీ వేణుగోపాలా
నీ సాటి ఎవరోయీ నా స్వామి

1. నీ అందచందాలు ఎంతని దరియగ
ఏమి భాగ్యమో నేడు కాంతపై దయ గల్గె ॥

2. కాంతుడ నీ రూపు కనుగొంటి కనులారా
స్వాంతమ్ము నీకిత్తు ప్రేమ చూపర స్వామి ॥

## 24

పలికింపవా రాగం పలికింపవా
మోవిపై మురళితో -అనురాగ డోల లూగింపవా
నన్నే లాలించరా జగముల పాలించరా - కృష్ణా పలికింపవా ॥

1. యమునా రూపముగొన్న నీల మేఘ శ్యామ
అల్లరి చూపుల అందాల శ్యామ
చల్లని చూపుల ఓ చందమామ
సరిలేరు జగమున నీ సాటి ఎవరూ ॥

2. పూవులు వేరైనా పూజలు ఒకటే
మనుషులు వేరైన మమతలు ఒకటే
భళిరా మమ్మేలిన ధీరుడు నీవేనురా
మిగలాలి హృదిలో చివరకు నీ చెలిమి ॥

## 25

ఆడెను మీరా - పాడెను మీరా
అందెలు ఘల్లనగా - కాలి అందెలు ఘల్లనగా

1. బంధువులన్నారు కులనాశిని అని
పలికిరి లోకులు ఉన్మాదిని అని,
ఎరుగలేరు వీరెవరూ మీరా
హరి చరణాబుంజదాసి అని ........ ॥

2. రాణా పంపిన విషపాత్రను
మీరా గ్రహియించె నగుమోముతో
ఆశ్రితావనుడు మీరా ప్రభువే
అనునయించెను నను దయతో ॥

## 26

గిరిధరా ఏలరా ....... కినుక నా మీద
ఏదైనా తప్పైనా ఎరిగించరాదా

1. నిఖిల సుగుణాలకు నెలవైన నా స్వామీ
జన్మజన్మలకు నీ చరణదాసిని కానా ॥

2. భక్త జనావళి పాదపద్మముల ఆత్మసర్వమూ అర్పణ చేసితి
మీరా ప్రభువే నన్ను దాసిగా చేరదీయగా చరితార్థనైతి ॥

## 27

గోపీ జనమణి హృదయ విహారీ
గోవర్ధన గిరిధారి హరే ॥
1. సర్వ వేదముల సారము నీవే,
సర్వవేదముల రూపము నీవే
(తత్త్వము) పరమపదమునకు మార్గము నీవే
భవబంధముక్తికి మూలము నీవే ॥
2. ఏనాడు ధర్మము గతితప్పునో
ఆనాడే నీవవతరింతువు,
దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ పరమావధియైన పరమాత్మ

## 28

రాధికలోలా - రాధాస్వామీ (రాధాశ్యామా)
మురళిని వినిపించరా
ఒకసారి నీ మురళి వినిపించరా ॥
1. ముసిరే తుమ్మెద మురళీ శృతియ
యమున తరగలె అమరతాళమట
బృందరాగములు నీ గానములట
దనిసనిదమ గమదమగరి గమదని ॥మురళిని॥
2. నిత్యానందము నీదు గానమట
అమృత పానము నీ గానమట
గోపీజనులు నీ గీతములట
దనిసనిదమ గమదమగరి గమదని ॥మురళిని॥

## 29

ఓ కృష్ణయ్య - గోపీలోలా ..... రాధా పిలిచినా ..... రావేమయ్యా ....
ఆటలాడు కృష్ణయ్య పాట పాడవేమయ్యా
మురళిగాన మాధురిలో మునిగిపోవనీవయ్య ॥
1. అందరాని చందమామ అంబరాన వెలిగెనులే
చల్లని ఈ వెన్నెలలో - ఝల్లని మది పొంగెనులే ॥
2. యమునా తటి తరునీడల జాములెన్నో వేచినాను
ఊదవోయీ నీ మురళీ ఆడెద నీ నీడలలో ॥

3. విరహములో మరగిపోవు - రాధను నీ దాసినోయి
రాధ వలపు బాధ బాప రావేల కృష్ణయ్యా ॥

## 30

కస్తూరి తిలకము కళకళలాడగ చందనచర్చిత సుందరదేహము॥

1. బృందావనమున మందానిలమున
నీలి కాంతులును నెమలి పింఛమును
మురళీ రవమున మోహనరాగము
పలికే కృష్ణా ఏలుకో మమ్మేలుకో ॥

2. తరుణులు గోపీ తరుణులు
జనములు - తాపస జనములు
రక్తికి ముక్తికి కోరగా .... నిను, వేడగా
విభవము నొసగే అభయమునిచ్చే
కృష్ణా...... ఏలుకో.... మమ్మేలుకో ॥క॥

## 31

చల్లగాలిలో - యమునా తటిపై
శ్యామసుందరుని మురళి - మురళీ ......

1. ఉల్లము చల్లగనే మధురగీతులు (మధుగీతము)
మెల్ల మెల్ల చెవిసోకునదే ॥చల్లి॥

2. ధూళిరాలు వటపత్రంబులపై
తెలి తెలిపడు అడుగులవే
పూల తీవ పొదరిండ్ల మాటున
పొంచి చూచు శిఖిపింఛమదే ॥

3. తరువు తరువు కడ దాగి దాగి
నన్నరయు కన్నుగవ మురుపులవే
మురిసి మురిసి నా మోము దరిసి
కనుమూయు చివురు కెంగేళులవే ॥

## 32

మ్రోగనే మురళీ తేనెలే పారెనే తరలీ

1. కానలో కనరాని కోనలో సెలయేటి వీణపై
ఆ పాట మధురాతి మధురమై

దిశలందు మార్మోగెనే
ప్రియసఖీ శౌరిగానమే తీయనే ॥

2. పువ్వులా వెలిగేటి రవ్వలా వనలక్ష్మి నవ్వులా
అనిపించె బృందావనం బెల్ల బాటలు
పులకించెనే ప్రియసఖీ....... పరమ సత్యము చెందెనే

3. అందమే ఆనందకందమే దివ్యానుబంధమే
యీ పాట దీనికొరకై నేను రాగ విహ్వాలనైతినే
ప్రియసఖీ....... రసరాజ్యరమనైతినే ॥

## 33

భజగోపాలం రాధాలోలం భజగోపాలం భజే
జీవనం రాధాలోలం భజే ॥

1. అఖిలాండకోటి (బహ్మాండ,అండాండ) బ్రహ్మాండ నాయకం
2. బ్రహ్మాండ నాయకం బ్రహ్మపరిపాలనం ॥

## 34

ఏహి మురారీ కుంజ విహారీ
ఏహి ప్రణత జనబంధో
హే మాధవ మధుమదన వరేణ్య
కేశవ కరుణా సింధో ॥ఏహి॥

1. రాసనికుంజే గుంజతి నీతం
భ్రమరస పంకిల కాంతా
ఏహి నిభృత పథ పాంధా
త్వామి హయాచే దర్శన దానం
హే మధుసూదన పాహి ॥ఏహి॥

2. నవనీరజధర శ్యామల సుందర
చంద్ర కుసుమ రుచి వేషా
గోపీజన హృదయేశా
బృందావన చర పీతాంబరధర
వంశీధర పరమేశా ॥ఏహి॥

3. రాధా రంజన కంస నిషూదన
ప్రణతి తావక చరణే

నిఖిల నిరాశ్రయ శరణే
ఏహి జనార్దన పీతాంబర ధర
కుంజే మందర పవనే ॥ఏహి॥

## 35

మధుర మధుర మీ కృష్ణ స్మరణము
ఇంత మధురిమకు ఏమి కారణమో

1. కరమును కమలము - పదమ కమలమట
నయనము కమలము - హృదియు కమలమట
వదనంబరవిందామోదమ్మట - తనువిందీవర శ్యామమట ॥

2. నవ్వులు గులాబీ పూల రివ్వులట
కనుసన్నలు మరుకోల జిమ్ములట
పలువరుసలు మల్లెల దొంతరలట,
ఉరమున మొరయునదియు వనమాలట
ఇన్ని పువ్వులొక ఎడని గూడుటయు
ఈ అద్భుత మధురిమకు కారణమో ? ॥

3. పాలకడలి శయనము కారణమా ?
పొరుగు పాల హరణమె కారణమా ?
సతత భక్తి స్మరణమె కారణమా ?
పరమహంస గురు గుణమె కారణమా ?
ఇంత మధురిమకు ఏమి కారణము ?
ఎంతగా తరచినా తెలియదిదేమో ॥

4. రాసవిహారిణి రసవిస్తారిణి
రాధా హృదిని వరలుట కారణమా ?
రాస రచనలో రసిక శ్రేష్ఠుడై
ప్రేమసుధల నలరుట కారణమా ?
ప్రేమ స్వరూపులు రాధాకృష్ణులు - ఏక స్వరూపులు రాధాకృష్ణులు
విడని జంట ఔటయె కారణమా ?
ఇంత మధురిమకు అసలు కారణము ?
ఎంతగా తరచినా తెలియదిదేమో ॥మ॥

## 36

మాధవా హరే కృష్ణా మధుర మోహనా స్వామి
గోకుల పాలనా దేవకి నందనా ॥
వేణువినోదనా పాప విమోచనా
1. రాధిక జీవనా  రాజీవ నయనా
నందసునందనా గోపీరమణా ॥
2. దేవకి నందన దీనోద్ధరణా
దేవాదిదేవా గోపాలదేవా ॥

## 37

మురళీ మోహన గోపాలా ముకుంద మాధవ గోపాలా
మురహర జైజై గోపాలా - గోపాల్ గోపాల్ గోపాల్ గోపాల్ ॥
1. నీ లీలామాధురిలోన హృదయము లీనమైనదిరా
నీ బాల్యక్రీడలలో పాల్గొని మది పవిత్రమైనదిరా
వనమాలి నీ నామమే జపమంత్రమైనదిరా
గోపాలా నీ ప్రేమలోనే పరవశమైతినిరా ॥
2. నీ నీలి మబ్బులలోన యమున నీలమైనదిరా
తమాల వృక్ష చ్ఛాయలలోనా నెమళ్ళ గుంపులలో
గోపాల నీ వన్నెలు చిన్నెలు ప్రకటిత మైనవిరా
శ్రీలోలా నే తన్మయత్వములో పడిపోతినిరా ॥
గోపాల్........... గోపాల్ ............... గోపాల్

## 38

పాట పాడుమా కృష్ణా పలుకు తేనెలొలుకునటుల
మాటలాడుమా ముకుంద మనసు తీరగా ॥
1. శృతిలయాదులన్నీ చేర్చి యతులు నిన్ను మదిని తలచి
సదమల హృదయా నిన్ను సన్నుతించు వరనామము ॥
2. సామవేద సారము సంగీతము సాహిత్యమేగా
దానికందమగు గానము పాటగుచ్చి పాడుమా ॥

## 39

నల్లనివాడా - నే గొల్ల కన్నెనోయ్
పిల్లనగ్రోవూదుమా - నా ........... ఉల్లము రంజిల్లగా ॥

1. నీ తీయని పాటలకై రేతిరి - ఒంటిగ వచ్చితినోయ్
నా తనువూ మనసూ - నా మనికే నీది కదా ॥పిల్లన॥
2. అకసాన మబ్బులనే - చీకటులే మూగెననీ
నేనెరుంగనైతిని - నీ తలపే వెలుంగాయె ॥పిల్లన॥
3. మెరుపే నీ దూతికయై - వలపే నా నెచ్చెలియై
తోడి తెచ్చె నీ దరికీనాడు
పండె నా నోములు ॥పిల్లన॥

## 40

యమునా తీరాన - నీ వేణుగానం
యెద కదిలించే - ఎనలేని మధురం ॥
1. నీ ప్రియవదనం - వికసితజలజం
నీ మృదువీక్షణ - జాబిలి కిరణం
నీ దరహాసం - నాకిక శరణం
నిరతము నీవే - ఈ రాధకు శరణం ॥
2. నీ చేరువలో - యుగమే క్షణము
నీ దూరువలో - క్షణమే యుగము
ఆలాపనలో - ఆరాధనలో
నిరతము నీవే - ఈ రాధకు శరణం ॥

## 41

మధురానగరి సమీపములో
మలయాయాత సమీరములో
అర్థ నిమీలిత దృక్కులతో నే ఎదురుచూతునోయీ
కృష్ణా పరితపింతునోయీ ॥
1. వెల్లివిరిసెనీ వెన్నెల సారం,
ఝల్లున కురిసెను మధుర తుషారం
పలుకరింతునా మధుర స్మృతులతో
పలవరింతునోయీ కృష్ణా పరితపింతునోయీ ॥
2. వేణువుగాన విలాసములో
బిరాన వరాల కరాల సాతు
దరికి చేరవోయి కృష్ణా ........... నీ దాన రాధనోయి

## 42

దీన దయాళో హరి పరమ కృపాళో
రాధారమణ హరి గోవింద గోపాల్ ॥
మధురానాధా కృష్ణా గోపాలా
రాధా రమణ హరి గోవింద గోపాలా
మీరాకే ప్రభు గిరిధర బాలా
బృందావన ఘనశ్యామ గోపాలా ॥దీన॥

## 43

॥ప॥ మరువగలేదు నీ స్మరణ మాకితరేచ్ఛ మరేమిలేదు కా
పురమును నమ్మలేదు జలబుద్బుద సంపద కోరలేదు నీ
చరణములాన దర్శన విచారణ మాత్రమే చాలు
భవదీయ పదాబ్జముల్ చూపగదే మహాప్రభూ !

భవ పాపాలు బాపే నీ పాదయుగళి
చూపించుమా మాధవా ............
రాధేశ్యామ్ ........ రాధే శ్యామ్........
1. శృతి శిఖరాల వెలిగే పాదము ॥రాధేశ్యామ్॥
యోగి హృదయాల మెలిగే పాదము ॥రాధేశ్యామ్॥
నీ పాదార విందము ఆనందకందము
జగదేక సుందరము ........ రాధేశ్యామ్ .......
2. ఘన కాళీయు తలపై ఆడిన ॥రాధేశ్యామ్॥
వ్రజకాంతాళి వలచి వేడిన ॥రాధేశ్యామ్॥
ఘన దనుజాళిమేచి సురపాళి గాచిన
చరణాల చూపవయా ॥రాధేశ్యామ్॥

## 44

నీ గుణగానము నీ పదధ్యానము
అమృతపానము రాధేశ్యాం హే రాధేశ్యాం
1. నీలాద్రి శిఖరాన నెలకొని యున్న - నీ నగుమోము అందము కన్న
ఏ అందమైనా వెగటేనన్నా - జగదేక మోహన సుందరాకారా ॥
2. ఏ ఈతి బాధ ఎదురైనగాని - మోహ వికారము మూసినగాని

నీ పాదసేవ విడదీయకన్నా - శరణాగతావన హే జగన్నాధా ॥

## 45

మధువన సంచారి శ్యామమురారీ
హే మధుసూదన మురళీధారీ
1. మాధవ మురహర మయూర మకుటధర
మధురానాధా ప్రభుగిరిధారీ ॥
2. పీతాంబరధర బృందావనచర
అతి సుకుమారా శ్యామసుందరా ॥

## 46

మధుర మధుర - మురళీ ఘన శ్యామా
మధురాధిపతే - రాధే శ్యామా ॥మ॥
సూర్‌దాస ప్రభు - హే గిరిధారి
మీరాకే ప్రభు - శ్యామ్ మురారి ॥మ॥

## 47

జయ కృష్ణ కృష్ణ గోవింద హరే జయరామ కృష్ణ గోపాల హరే
ప్రియ నామ సుధా మధుపానమే - ఆనంద విధానము కృష్ణ
1. నీతి ధర్మము తప్పని వారికి నీవే కాదా ఆధారం,
యిల స్వర్గమె కాదా సంసారం ॥ఆ....॥
2. మా తోడ మా యింట దయసేయరావా
నీకన్న నాకెవరు గోపాల దేవ ॥ఆ....॥

## 48

గొల్లల దేవుని పిల్లనగ్రోవితో
చల్లగ పాడేదెపుడో
పెల్లుగ మురిసేదెపుడో
1. గీత మెరుగ సంగీతమెరుగను - సామమెరుగ సాహిత్య మెరుగను
కామము విడి నీ నామ భజనలో - నిత్యానందము నాకెపుడో
2. వేద మెరుగ వేదాంతమెరుగను
వాదమెరుగ సంవాదమెరుగను
రోదన విడి నీ నామ సాధనలో
నిత్యానందము నాకెపుడో నాకెపుడో ॥

3. వీణనెరుగ నీ వేణునెరుగను
వీణాపాణి వాణి నెరుగను
వీణను మీటిన నీ ప్రేమ వడిలో
నిత్యానందము నాకెపుడో నాకెపుడో ॥

## 49

హే మాధవా ! యదునందనా - మన్‌మోహనా హే మధుసూధన
జనార్దనా రాధా జీవనా - గోపాలనా గోపీరంజనా ॥

## 50

వందే నందకుమారం - వందే - వందే నందకుమారం
నవనీతచోరం రాధికలోలం - గోపిచిత్త విహారం వందే ॥వందే॥

1. శ్రీ ధరణీశం - జగదాధారం
భవభయదూరం భక్తమందారం
గోపి చిత్త విహారం వందే వందే ॥వందే॥

2. వేణు వినోదం వేదసుసారం
కరుణాలోలం కాంచనచేలం
కమనీయ గాత్రం కంస సంహారం
యమునా తీరవిహారం వందే వందే

3. మునిజనపాలం మోహన రూపం
మురళీలోలం మదన గోపాలం
బృందావన సంచారం వందే వందే

## 51

రాధా సమేతా కృష్ణా

1. నందకుమారా నవనీత చోరా
బృందావన గోవింద మురారీ ॥రాధా॥

2. గోపీ మనోహర గోకులబాల
గోపిక మురళీ గాన విలోల
సుందర మన్మధ కోటి ప్రకాశా ॥రాధా॥

## 52

హాయిగా హాయిగా హాయిగా పాడితివా కృష్ణ
మ్రోడున చివురులు మొలకలెత్తగా

వేణువునూదితివా కృష్ణా

1. శిలలు కరగి ప్రవహించే

చెవికింపొనరించే

మధుర గానముల మనసూరించే

వేణువు నూదితివా కృష్ణా ॥హా॥

2. ప్రకృతి నిదురలో మునిగే

భావములుప్పొంగే

తుమ్మెద పాటలు ఝుమ్మని రేగే

కమ్మగ పాడితివా కృష్ణా (కమ్మగ) ॥హా॥

## 53

వంశీధరా కన్నయ్యా ఘనశ్యామసుందరా

గిరిధారి గోపబాల బృందావనా విహారా

గోవింద మాధవా హరే మధుసూదనా ముకుందా

రాధే గోవింద రాధే గోపాల రాధే గోవింద రాధే ॥

1. వ్రజబాల మురళి లోల - చిద్ఘనా చిదానంద

ఆనంద పరమానంద - బ్రహ్మానంద హృదయానంద ॥

2. యాదవా యదునంద - నంద యశోదానంద

వందే గోవింద వందే ముకుంద - వందే యదునంద వందే ॥

3. ఉద్ధరా మాముద్ధరా - ఆధారా లోకాధారా (మాకాధారా సర్వాధారా)

పాహి ప్రభో - మాంపాహివిభో - శరణు ప్రభో - మాంశరణు కిశోరా ॥

## 54

మురళీధర........ మురహరా ......... గిరిధరా ....... యదువరా

నతజన ప్రియహరే శ్రీధరా

బృందావన సంచారా జగదోద్ధారా

నందకుమారా నవనీతచోరా

కంససంహారా కౌస్తుభహారా

వేణువినోదా వేదోద్ధారా ॥

## 55

దిక్కునీవని నమ్మితి

నను(గక్కున బ్రోవుము శ్రీకృష్ణా

1. ఏమని పాడుదు ఏమని వేడుదు
నీమములేని మనుసులతో
నిముషమైనను నిలకడలేదే
నన్నెటు బ్రోతువో శ్రీకృష్ణా ॥

2. ఎన్ని జన్మములు ఎత్తగ ఎత్తగ
ఈ నరజన్మము దొరికినది
సతతము నీవే గతియని భాగ్యము
మరువక మనసున నిలుపుమయా ॥

3. దిక్కునీవని అడలెదను మా మ్రొక్కులన్నియూ వినరాదా
నిక్కముగా నా ప్రభువను కొంటిని - గ్రక్కున జేర్చుము నీ దరికి ॥

## 56

మురళీ గానలోల కృష్ణా మాధవా
వేణుగానలోల కృష్ణా కేశవా
మధురాధిపతే రాధాలోలా హే నందలాలా
మధురమధురహే యదునందబాలా
హే నందలాలా యదునందబాలా ॥

## 57

నీ మురళీరవమే గోపాలా
నిగమాతీతము కర్ణరసాయనమో శ్రితపాలా ॥

1. గీతాసారము భువనాధారము
దివ్యసుధామయ మో మృదుశీల
జగదానందము నవమోహము
సాటిలేని రుచులీను మరందము ॥

2. శ్యామల తను కాంతులు వంతులుగొని
చదలంటి వింతగా గంతులిడ
పవడంపు మోవి చెలిమిగావించి
ప్రణవనాదమ్ము ఒలికింపజాలు ॥

## 58

జయ రాధికా మాధవా
జయ గోవింద గోపాల కేశవా ॥

1. నందకుమారా - నవనీతచోరా
బృందావిహారా - భవభయదూరా
శ్రీ రుక్మిణీనాథ - గిరివరా ॥
2. ఆగమసారా - యోగ విచారా
భోగశరీరా - భువనాధారా
శ్రీ రుక్మిణీనాథ - గిరిధరా ॥జయ॥

## 59

వందనమిదిగో గోపాలా
నవనందకిశోర - గోపాలా
శ్యామ మురళీ - ఘన శ్యామ మురళీ
సుందరవదనా గోపాలా - అతి సుందర వదనా గోపాలా
మందర గిరిధర - గోపాలా - మన్మోహనా - మధుసూదనా
మురళీధరా కృష్ణా - గోపాలా
నందా నందన హరిగోవింద గోపాల
ఘన శ్యామ మనమోహనా - కృష్ణా
ఘన శ్యామ మనమోహనా

## 60

వాసుదేవ గోపీ మనోహర
రాసకేళికా లోల హరే
1. నంద నందన వ్రజ మందిర భూషణ
ఇందుధరా అమర వందిత చరణ
బృందావన గోవింద పరాత్పర
వందే శ్రీ రాధా జీవన ॥వా॥
2. వనమాలాధర - వసుధా భరణా
వర పీతాంబర ధర - మృదు చరణా
వల్లభ నుత - గోపీజన వల్లభ
వందే శ్రీ రాధా జీవన ॥వా॥

## 61

శ్రీ కృష్ణ నందనము గోకుల బృందావనము
శీతల హరిచందనము చేతనాస్పందనము

1. శ్రీకృష్ణ కీర్తనము శృంగార నర్తనము
ఆనంద వర్తనము అనునభవ పరివర్తనము ॥
2. పదియారు వేల మంది పరవశమై ఆడిపాడ
పదిలపరచుకొన్న మందు - అది ఏదో మురళియందు ॥
3. అంగన అంగనకు నడుమ అంతరుడై మాధవుడు
శృంగార పురుషుడొకడె - అంగనలమె మనమంతా ॥
4. గోపగోపాంగనలు ఏ పుణ్యము చేసినారో
గోపాలకృష్ణునితో కాపురమున్నారు కలసి ॥

## 62

దేవకి నందన శ్యామమురారీ బృందావన గోవర్ధనధారీ
1. రాధానామస్మరణ విరాజిత - ధారీకుంతల శ్యామమురారీ ॥
2. మోరమకుటధర కౌస్తుభమణిధర - ధారీకుంతల శ్యామమురారీ ॥
3. రాసవిహారీ రసికవిహారీ మురళీధారీ - ధారీకుంతల శ్యామమురారీ॥

## 63

మంగళముఖిరో మాధవ దేవుని
మధురవాణి వినబోవుదమా ॥
1. సరిజవ్వనులా బృందాయమునలు వేణుగీతికా
పులకిత హృదయులు గోపీ సరసు విహార
వసతులు మోహనాంగుడిట నెలకొన్నాడని
హృదయ వీధిలో చేరి పిలచిరే
2. పున్నమచంద్రుని ముఖ విలాసములు
తొంగి చూచె నవే మబ్బు తెరలపై
రాము రమ్మని మలయమారుతము
పెనుగులాడెనిదె కాంచితివా సఖి

## 64

ఇంతిరో ఈ గోపబాలుడు ఎంత మోడి చేసినే
పంతమాడి పోయేనె నా చెంత చేరడాయెనే ॥
1. ఇంతసేపు వేచినా ............ కనులెంత కాయలు కాచినా
ఇసుమంత కరుణ జూపడే నేనెంత చులకనైతినే ॥

2. మోము చూసి మోసపోయే (మా) దోరమనసులు దోచెనే
జాగుసేయ తలచెనే చేరబోనిక చెలియా వాని

## 65

బాలగోపాల గోపికా మనోవల్లభ
ఓ గోవింద మౌనీంద్రతపోదుర్లభ ॥

1. మరులు గొలుపంగ చాలు నీ సౌందర్యము
వడలు పులకింపజేయు గాన మాధుర్యము
గోకుల భూమికెల్ల మహదైశ్వర్యము

2. మల్లి విరి కన్నియల మోము వికసించెరా
నెమలి పురి విప్పుకొని నృత్యమొనరించెరా
మనోహర రాసక్రీడకు సమయము మించెరా

3. కనులనెటుగన్న నీ మధురరూపంబేరా
ప్రభో ఎటు విన్నా నీ మధురాలాపమ్మెరా
అంతటా నిండుకొని ఆనందము గూర్పరా

## 66

గోవింద కృష్ణ జై గోపాలకృష్ణ జై
గోపాలబాల బాల రాధాకృష్ణ జై ॥
కృష్ణ జై ॥ కృష్ణ జై॥ కృష్ణ జై ॥ కృష్ణ జై ॥ బాల కృష్ణ కృష్ణ జై జై జై

1. గోపిక మాన్ హరిప్యారి మాయి మీరా మనవిహారి
మదన మోహన మురళిధారి కృష్ణ జై ॥

2. నందనందన నవనీతచోర నందబాల నందకుమార
బృందావన మురళిధారి కృష్ణ జై ॥

## 67

ఎంత మనోహరము యమునా తీరము బృందావనము

1. ఏ వనమాలికలోని సుమమ్ముల
తావులిచటనే మూగినవో
ఏ మృదువేణువు నంటి స్వరమ్ములు
సామములై యిటు సాగినవో ॥

2. ఏ నవనీతము లీ యెడ గోపకులానికి
విందులు చేసినవో

ఏ నవ కౌస్తుభ కాంతులు వెన్నెల
మౌన మనమ్ముల కాసినవో

3. ఇటనే పూతన గర్వమణగెనో
ఇటనే గోపిక సర్వమొసగెనో
నరులందరను ఉద్ధరించుటకు నై
వర వైకుంఠమే యిందు నిలచెనో ॥

## 68

హరే రామకృష్ణా గోవిందరామా కృష్ణ హరే
హరే రామకృష్ణా గోపాలరామా కృష్ణ హరే

1. చిత్రచారిత్రుడట శిఖి పింఛధారుడట
నందనందనుడట నవనీతచోరుడట ॥హరేరామ॥

2. మురళీ వినోదుడట మోహనకారుడట
చారు శరీరుడట పీతాంబరధారుడట ॥హరేరామ॥

3. రాధేగోవింద కృష్ణ రాధేగోపాలకృష్ణ
బాధలు మాన్పు కృష్ణ సాధుజీవన కృష్ణ ॥హరేరామ॥

## 69

శ్రీకృష్ణ కృష్ణ గోవింద కృష్ణ - గోపాల బాలకృష్ణా
నందనందనా భక్తచందనా గానలోలకృష్ణా
సుందరవదనా సరోజ నయనా - రాధావర కృష్ణా
యాదవకృష్ణా యశోద కృష్ణ - మురళిగాన కృష్ణ ॥

## 70

గోవింద గోవింద గాయియే - భజొ రాధే గోపాల కృష్ణ గాయియే
మురళీ మనోహర గాయియే - భజ నందాకే లాల్ ప్రభు గాయియే
గిరిధారి గిరిధారి గాయియే - మాయి మీరాకే నాధ్ ప్రభు గాయియే
రాధే గోవింద కృష్ణ గాయియే - రాధే గోపాల కృష్ణ గాయియే ॥

## 71

హే గోపాల రాధికలోల మురళీవాలా మోహన బాల
గిరిధర బాల వేణుగోపాల - కరుణాలవాలా
కమనీయ బాలా నందకె లాల నవనవరసాల

## 72

జయ హరిగోవింద రాధేగోపాలా
మధుర మధుర హే మురళీధరా ॥
బృందవిహారీ కృష్ణమురారీ
మీరాకే ప్రభు హే గిరిధారీ
రాధామాధవ దామోదరా ॥

## 73

రాధామాధవ గానం
మధుర మనోహర వేణు నినాదం ॥

1. ప్రజ వనితాజన ప్రాణాధారం
గోగోపాలక జన పరిపాలం
సకల చరాచర హృదయ విహారం
సామజవరదుని మురళీనాదం ॥

2. వేదశాస్త్ర నిగమాగమసారం
వేదవేద్యుని వంశీనాదం
తాపత్రయహర పరమ పవిత్రం
సారసనేత్రుని మధుర సుగీతం ॥

3. జనన మరణ భయశోకవిదూరం
భక్తజనులకే ముక్తి నిధానం
కామక్రోధ మద మోహ విదూరం
కాంచన చేలుని సుందరగానం ॥

## 74

### కృష్ణ శబ్దం

తద్ధింజతికతధిమి తకిటతకఝుంత
జగతతోంగదృగుడు తకఝుంత
దృగుడు ఝుంఝుం కిణకిణనంత
తకణంతక తకఝుంతక
తళాంగు తకధిమి తకతధిగిణతోం
రారా, స్వామిరారా నీవు రారా ఇటురారా
యదువంశ సుధాంబుధి చంద్ర

ఘనఘనత సరసుడవు రౌరా
మహామేరు సమానధీర
కవిజన పోషక మందార భాసుర
భుజబల రణశూర సంగీతము
నీ సొమ్మేరా భరతశాస్త్ర నిధి నీవేరా
దిత్తా ధిమితా ధిమితా కిటతక
తళాంగు తకధిమి తకతధిగిణతోం
నారీజనమానసచోరా పెదవెంకటేంద్ర హంవీర
నను కరుణ చూచుటకు వేళరా
ఇది వేళరా జాలమేలరా నన్నేలరా నీదానరా
తళాంగు

## 75

గోపాల రాధాలోలా గిరిధర బాలా నందలాలా

1. కేశవ మాధవ జనార్దనా వనమాలా బృందావనపాలా
మురళీలోలా మునిజనపాలా - రాసవిలోలా యదుబాలా ॥
2. మోహన ముకుంద మధుసూధనా దధిచోరా గోపీ హృది చోరా
నందకుమారా నవనీత చోరా - కంస హరాకౌస్తుభధరా ॥
3. శ్రీకర శుభకర దామోదరా - నారాయణా గిరిధర యదురమణా
వ్రజమోహన వ్రజవల్లభ భూషణ - నరనారీ మానస హరణా ॥
4. అచ్యుత అనంత అరిసూదనా అజవినుత అగణిత గుణవైభవ
ఆపద్బాంధవ అనాధనాధా - అమేయా అప్రమేయా ॥

## 76

శ్రీ కృష్ణ చైతన్య ప్రభునిత్యానందం
హరేరామ హరే కృష్ణ రాధేగోవింద ॥

1. అండజ వాహన పుండరికాక్ష నీ
అండచేరితినయ్యా పండరినాధా ॥
2. నీట ముంచిన నీవె - పాలముంచిన నీవె
నిన్నే కోరితినయ్య నీరజనాభా ॥
3. పాహిపాహి అని బ్రతిమాలుకుంటి
నా పాపము లెడబాపి పాలించుమంటి ॥

4. కాపాడినా నీవె కష్టపెట్టిన నీవె
కాచి రక్షింపుము కమల పత్రాక్ష ॥
5. నిన్నే నమ్మితిగాని ఇతర దైవముల
నే నమ్మలేదెప్పుడు నాగశయనయ్య ॥
6. రాధే గోవింద ప్రభు నిత్యానందం
రాధే గోపాలకృష్ణా రాధే గోవింద ॥

## 77

ఎవరు కన్నారెవరు పెంచారు గోపాలబాలుని
1. నోమునోచి నెలలు మోసి నీలమేఘశ్యాము గన్నది దేవకి
లాలపోసి పాలుపట్టి జోల పాడే కలిమి కలిగే యశోదకి ॥
2. తడవతడవకు కడుపు శోకము తాళజాలక - పెంచనిచ్చెను దేవకి
తాను కన్నతల్లి అయ్యెను - తనయుడాయెను దేవుడే యశోదకీ ॥
3. ఎవరూ కనినా ఎవరూ పెంచినా చివరికత డానందమిచ్చినదెవరికీ
అవనిలో తనపైన ఎన్నో ఆసలుంచిన వారికీ తన్నాశ్రయించిన వారికీ॥

## 78

## కృష్ణాష్టకం

1. వసుదేవసుతం దేవం - కంస చాణూర మర్దనమ్ ।
దేవకీ పరమానందం - కృష్ణం వందే జగద్గురుమ్ ॥
2. అతసీ పుష్పసంకాశం - హారనూపుర శోభితమ్ ।
రత్న కంకణ కేయూరం - కృష్ణం వందే జగద్గురుమ్ ॥
3. కుటిలాలక సంయుక్తం - పూర్ణచంద్ర నిభాననమ్ ।
విలసత్ కుండల ధరం - కృష్ణం వందే జగద్గురుమ్ ॥
4. మందారగంధ సంయుక్తం - చారుహాసం చతుర్భుజం ।
బర్హిపింఛావ చూడాంగం - కృష్ణం వందే జగద్గురుమ్ ॥
5. ఉత్ఫుల్ల పద్మ పత్రాక్షం - నీల జీమూత సన్నిభమ్ ।
యాదవానాం శిరోరత్నం - కృష్ణం వందే జగద్గురుమ్ ॥
6. రుక్మిణీకేళీ సంయుక్తం - పీతాంబర సుశోభితమ్ ।
అవాప్త తులసీ గంధం - కృష్ణం వందే జగద్గురుమ్ ॥
7 గోపికానాం కుచద్వంద్వం - కుంకుమాంకిత వక్షసం ।
శ్రీనికేతం మహేష్వాసం - కృష్ణం వందే జగద్గురుమ్ ॥

శ్రీ వత్సాంకం మహోరస్కం - వనమాలా విరాజితమ్ ।
శంఖచక్ర ధరం దేవం - కృష్ణం వందే జగద్గురుమ్ ॥

## 79

గిరిధర వ్రజధర మురళీ అధరధర
ధరణీధర మాధవ పీతాంబరధర
సీస మకుటధర గోపవేషధర
కరధర కమలా పుష్పసారంగధర
చక్రగదాధర అధరసుధాధర
కంబుకంఠ ధర కౌస్తుభమణిధర
వనమాలాధర ముక్తమాలధర
దుష్టకంసకే కేశపాశ ధర
సూరదాస ప్రభు కృష్ణ చరణధర ॥

## 80

నందలాల్ - నందలాల్
నందలాల్ - యదునందలాల్
నందలాలా - ఆనందలాలా
రాధాప్యారే - నందలాల్
మాయిమీరా - మానసచోరా
మాఖన్ ప్యారే - నందలాల్ ॥నంద॥

## 81

నందలాలా యదునందలాలా - బృందావనగోవిందలాలా
రాధా మాధవ నందలాలా - రాసవిహారీ నందలాలా
గోవర్ధనధర నందలాలా - గోపకిశోరా నందలాలా
కుంజవిహారీ నందలాల - మోహనకృష్ణా నందలాలా
కృష్ణ కన్నయ్యా నందలాలా - యమున విహారీ నందలాలా
రాధే గోవిందకృష్ణ నందలాలా - రాధే గోపాల కృష్ణ నందలాలా ॥

## 82

నందలాలా యదునందలాలా - బృందావన గోవింద నందలాలా
గోపాల కృష్ణా నందలాలా - గోపీ మనోహర నందలాలా
గోవర్ధనోద్ధర నందలాలా - గోపీజన వల్లభా నందలాలా ॥నంద॥

రాధాలోలా నందలాలా - రాసవిహారీ నందలాలా
రాధే గోవిందకృష్ణ నందలాలా - రాధే గోపాల కృష్ణ నందలాలా ॥నంద॥
మునిజనసేవిత నందలాలా - ముగ్ధ మనోహర నందలాలా
మురళీలోలా నందలాలా - మమ హృదయ విహారీ నందలాలా ॥నంద॥

## 83

నందలాలా - నందలాలా
నందగోప నంద యదు నందలాలా
నందకుమారా నందలాలా - నవనీత చోరా నందలాలా
యశోదా బాలా నందలాలా - మాఖన్ ప్యారే నందలాలా
రాధాలోలా నందలాలా - రాసవిహారీ నందలాలా ॥

## 84

నందగోకులమైనది ॥ ఆనందగోకుల మైనది
నందనందనుడున్న తావిది - నామది
అందుకొని నెమ్మది - ధన్యమైనది ॥

1. రక్తి వీడి - విరక్తి పొంది - ముక్తి వేడునది (వేడినది)
భక్తి పరవశమొంది - మాధవునెంచి పాడునది
ఇతర చింతల చెంతకైనా - పోనిది
ఏనాడు హరిని మరచి (విడి) మనలేనిది ॥నంద॥

2. రాగసుధయై పొంగిపొరలెను - యమునానదీ
రాసలీలలె సాక్షిగా - తానైనది
వేదనాదము వేణువై - రవళించగా
మోదమొందుచు - పరవశించి - పులకించగా ॥నంద॥

## 85

మాధవ - ముకుంద - మోహన - మురారీ ॥

1. మధుసూదన - శ్యామ సుందర బన్వారీ ॥
2. కాళియ విషమర్దన - కౌస్తుభధారీ ॥
3. గోవింద గోపాల - గోవర్ధనధారీ ॥
4. రాధా మన్మోహన - రాసవిహారీ ॥
5. కృష్ణ మురారీ - కౌస్తుభధారీ ॥

## 86

గోవింద గోవింద యనరా మనరా
హరి భజన సేయరా ॥గో॥
హరి గోవింద గోవింద గోవింద ॥గో॥

1. హరి నీ నామమే గతిరా
గోవింద నీ నామ సుధరా ॥హరి॥

2. నీ నామ ధ్యానమింక నా ఆశ
లేదింక వేరే దురాశ
సడలించరా నిరాశ
ప్రభు నీ దాన శ్రీ వేంకటేశ ॥హరి॥

## 87

పాలవెల్లి నీ పిల్లన గ్రోవి నీలి గగనమె నీ మ్రోవి
ప్రేమామృతమే మురళీ రవళి విశ్వశాంతియే స్వర సరళీ ॥పా॥

1. జగన్నాటకము నీకు వేడుక
క్షణ మాత్రమైన లేదు తీరిక
భక్త శోధనము నీకు వాడుక
భక్తి రూపమే ప్రణయ రాధికా ॥పా॥

2. కర్మ వీరులకే నీ సహకారం
ధర్మ రక్షణకే నీ అవతారం
ప్రశ్నార్థకమే విధాత వ్రాత
ప్రత్యుత్తరమె భగవద్గీతా ॥పా॥

## 88

శశిముఖులార రారే మా పసిబాలునకు
భోగిపండ్లు పోయుదాము ॥

1. అద్దంపు చెక్కిళ్ళు ముద్దులొలుకుచును
మురళి కృష్ణునికి ముకుందునకు వేగ ॥

2. దుష్ట జన శిక్ష శిష్టజన రక్ష బంధములణగించు
భవవిదూరునకు ॥

3. చిన్ననాడే దుష్టపూతనను హరించి
చిన్న కుమారునకు చిత్రముగ యీ రోజు ॥

4. పదునాల్గు భువనముల్ పదిలపరచుకొన్న
పన్నగ శయనునకు పావన చరితునకు ॥
5. భోగ శయనునకు భోగిరోజున
మనము సుదతులార రండు
సుస్థిరముగ భోగిపండ్లు పోసెదము ॥

## 89

గోపాలక్రిష్ణమ్మ లీల పలుకతరమౌనె మనకీ జగాన
గోవర్ధనగిరినెత్తి గోవులకాపాడే
ద్వారకవాసా గోవిందా హరి - హరిలోరంగ హరి - వైకుంఠవాసా హరి
ఏడయా వెన్నదొంగ ఎందుదాగివున్నాడయా
ఇదే యే గొల్లభామ ఎందుకిలా వచ్చావు పిల్లా
జాణవులేవోయీ వన్నెకాడ మోట సరసాలు చాలించు కన్నెతోడ
గోపాలబాలుడు మా పాలి దేవుడు రేపల్లె వాడకు వెన్నెలరేడు ।
కాళియు పడగల పై ధిమిధిమి యని తాండవమాడెనురా
కంసుణ్ణి వధియించి కష్టాలు తొలగించి జగములు గాచెనురా ॥
నవనీత చోరుడంట విన్నావా - అవతారమూర్తి తాను కన్నావా ?
మన్ను తిన్నాడంట చిన్నారి మాధవుడు చిరుబొజ్జలోనె వుండి విన్నావా
పదునాలుగు భువనాలుకన్నావా
పిల్లనగ్రోవిని చల్లగా మ్రోగించు
బృందావన సీమలోన విన్నావా - అందాల రాసలీల కన్నావా
నల్లనల్లనివాడు నామాలు కలవాడు
ఈ మంద పాలు త్రాగి ఏ మందకేగినాడో
బాలగోపాలుని లీలా వినోదాలు
కనులార కనని వినని జన్మమేలరా ॥

## 90

కృష్ణమ్మా గోపాల బాలా కృష్ణమ్మా
భజగోవింద బాల కృష్ణమ్మ ॥
1. నందకుమార నవనీతచోర

కుందనపు కృష్ణుడుబాబు పొందునీకిచ్చెదరారా ॥

2. కాళ్ళకు గజ్జెలు కట్టి వేళ్ళ కుంగ్రాలు పెట్టి
గోళ్ళూ సాగదీసి గోరింత పెడుదురారా ॥

3. కండ చక్కెర ద్రాక్ష పండు మామిడిపండు
మెండుగ బొజ్జనిండ తిండి భుజింతువు రారా ॥

4. ధరణిలో నంబూరు పురమందు వెలసిన
వరవేణుగోపాలా వరమిచ్చి బ్రోవరా ॥

## 91

జై రాధామాధవ కుంజ విహారీ
గోపి జన వల్లభ గిరివర ధారీ

1. యశోదానందన వ్రజజన రంజన
యమునాతీర వనచారీ ॥జై॥

2. కలిమలభంజన గోకులరంజన
బృందావనభువి సంచారీ ॥జై॥

హరే కృష్ణా హరే కృష్ణా కృష్ణ కృష్ణా హరే హరే
హరే రామా హరేరామా,రామరామా హరే హరే

## 92

1. రామకృష్ణ గోవింద నారాయణ
కృష్ణరామ గోవింద నారాయణ ॥రామ॥

2. కేశవ నారాయణ జయ మాధవ
గోవిందా విష్ణు నారాయణ ॥రామ॥

3. జయ మధుసూధన త్రివిక్రమ వామన
శ్రీధర హృషీకేశ నారాయణ ॥రామ॥

4. జయ పద్మనాభ - జయ దామోదర
సంకర్షణ శ్రీమన్నారాయణ (హరినారాయణ) ॥రామ॥

5. జయ వాసుదేవ - జయ ప్రదుమ్న
అనిరుద్ధా లక్ష్మినారాయణ ॥రామ॥

6. జయపురుషోత్తమ - జయ అధోక్షజ
నరసింహ నమో నారాయణ ॥రామ॥

7. జయ జయ అచ్యుత - జయ జనార్దన
జయ ఉపేంద్ర హరి నారాయణ ॥రామ॥

8. కృష్ణ నారాయణ రామ నారాయణ
రామకృష్ణ గోవింద నారాయణ ॥రామ॥

## 93

రాధే కృష్ణా - గోవిందా
గోపాల రాధే మాధవా ॥
గోపాల రాధే మాధవ
గోవింద రాధే మాధవ ॥

## 94

గోవిందేతి సదా స్నానం - గోవిందేతి సదాజపం
గోవిందేతి సదా ధ్యానం - సదా గోవింద కీర్తనం
నామస్మరణం - భవసాగర తరణం
కృష్ణం కృష్ణం గోవింద రాధే

## 95

నటవరలాల్ గిరధర గోపాల
జయ జయ నందా యశోదాకె లాల్
లాల్ లాల్ సబ్‌కే లాల్
రాధా రసిక వర రాసవిహారి ॥నట॥
సార్ సార్ సబ్‌కే సార్
మురళీ మనోహర్ మదనగోపాల్ ॥నట॥

## 96

గోవింద కృష్ణ విఠలే వేణు గోపాల కృష్ణ విఠలే
రంగ రంగ విఠలే జయ పాండు రంగ విఠలే
జయ పాండు రంగ విఠలే,జయపండరినాథ విఠలే
జయపండరినాథ విఠలే, కావేటి రంగ విఠలే
కావేటి రంగ విఠలే, కాళీ ప్రసాద విఠలే

## 97

నటవర కృష్ణ - నటవర కృష్ణ - నటన కుమార్
హరే మాధవ - హరే కేశవ - హరే గోపికాలోల

కృష్ణా ఘన ఘన శీల - జయ కృష్ణా గోకుల బాలాట
హరే మాధవా - హరే కేశవ - హరే గోపికాలోల ॥

## 98

ప్రభు నీ పాదరాధనే తపోసాధనా
నీ సందర్శానందమే సదానందము ॥

1. గిరులు తరులు విరిసిన పూలు
పావన గంగా జీవనదీ శ్రీలు
ప్రభూ రూపాంశమే అవికావా కనరావా
రూపగుణా రమణ ధీరగుణ
తరుణా కరుణా భూషణా
సదా నీదు దర్శనమె చిదానందము ॥

2. చెరకు తేనె మీగడపాలు
చక్కెరపండ్లు సార విహీనాలు
ప్రభు నీ నామమె మధురంబు రుచింరంబు
రాగధరా సరస ప్రేమమయా
సదయా సుమనోమోహనా సదానీదు
దర్శనమె చిదానందము ॥

## 99

కనరాని దేముడే కనిపించినాడే
కనిపించి అంతలో కన్నుమరుగాయె

1. అలనీలి గగనాన వెలిగె నీరూపు
ఆనంద భాష్పాల నిలిచే నా చూపు
మనసార నిను చూడలేనైతి స్వామీ
కరుణించి ఒకసారి కనుపించవేమీ ఆ............

2. అందాల కన్నయ్య కనిపించగానే
బృందావనంబెల్ల పులకించిపోయె
యమునమ్మ కెరటాల నెలరాజు నవ్వె
నవ్వులో రాధమ్మ స్నానాలు చేసే ॥

3. వలపుతో పెనవేయు పారిజాతమునై
ఎదమీద నిదురించు అడియాస లేదు

గడ్డిలో విరబూయు కన్నె కుసుమమునై
నీ చరణ కమలాల నలిగిపోనీవా............... ॥

## 100

దయరాదా నా మీద మరియాదా
యశోదా ప్రమోదా..........

1. నమ్మిక లేక సమ్మతికాక పొమ్మను చెలిపైన గారాలా
దాపున చేరి వినతులు చేసే
నాపై కోపాలా గోపబాలా ॥

2. కన్నులు నీకై కాయలు కాచే ఎన్ని దినాలో యీ దోబూచి
అన్నియు నీవని నమ్మిన చెలినే నన్నిక ఏలేది ఎన్నడయ్యా ॥

## 101

ఏమిటయా నీ లీల కృష్ణా ఎందులకీ గోల మాయాలోల ॥

1. మట్టి బొమ్మలకు ప్రాణముపోసి మతినొసగి మదుమత్తుల చేసి
అధార్మికుల అణగార్చు నెపాన
అవతారములే దాల్చితివయ్యా ॥ఏమి॥

2. పరమాత్ముడవు హే గిరిధారి
నీ ధ్యానము చేయని జన్మలేల
నీరజ నేత్ర ధన్య చరిత్ర
నిను చూడలేని కన్నులేల ॥ఏమి॥

3. దీనులపాలిట దైవము నీవట
అమరులనేలెడి అయ్యవు నీవట
భక్తకోటికి చింతామణివట
నిను నెరనమ్మిన లోటేలేదట ॥

4. అఖిలము నెరిగిన అంతర్యామికి వివరించే
పనిలేదు గదా ! నమ్మిన వారిని నీదరి చేర్చుట
నీదే భారము హే గిరిధారి ॥

## 102

నీల గగన ఘనశ్యామా దేవా - నీల గగన ఘనశ్యామా
హాని కలిగితే అవతారాలను పూని బ్రోచినది నీవే కావా ॥

1. చదువులు హరించి అసురుండేగిన

జలచర మైతివి ఆగమరూపా
వేదవిధులను విధాత కొసగిన ఆదిదేవుడవు నీవేకావా ॥

2. క్షీరసాగరము వీడక నిరతము
దుష్టుల శిక్షణ శిష్టుల రక్షణ
చిత్రచిత్రముల రూపము లన్నియు
చేసే దైవము శ్రీహరి ఒక్కడే ॥

3. కడలి మధించగ కదిలే నగమును
వెడలి కూర్మమై వీపున మోసి
అతివ రూపమున అమృతము నొసగిన
ఆదిదేవుడవు నీవేకావా ॥

4. సుజనుల కోసము ఎపుడే వేషము
ధరియించెదవో తెలియగనేరము
అజహరాది సురవందిత చరణ
కలుషవిదూరా కాళీ ప్రసాదా ॥

## 103

శ్రమపడజాల పరాకిది మేలా
మొరవినవేల దయా నిలయా
నను బ్రోవగ భారమా విఠోబా ॥

1. అందాలు చిందే బృందావనిలో
బందీవైనావో కృష్ణా
రాధా వధూటి సరసను చేరి
సరసాలాడెదవో
నను చేరగా దూరమా విఠోబా ॥

2. రుక్మిణీదేవి నగరిలోన
కొలువై వున్నావో కృష్ణా
చెలి సేవలోన జగమే మరచి
మురిసే పోయెవో
నను కావగ నేరమా విఠోబా ॥

## 104

ఎన్నాళ్ళని నా కన్నులు కాయగ ఎదురు చూతురా గోపాలా
ఎంత పిలిచినా ఎంత వేడినా
ఈ నాటికి దయరాదేలా
గోపాలా నందగోపాలా

1. వీనుల విందుగ వేణుగానము విని తరించగ వేడితిరా
వేచి వేచి ఈ వెన్నముద్దవలె కరిగిపోయెరా నా బ్రతుకు ॥

2. వెన్న మీగడలు జున్ను పాలకు ఏమి కొరతరా మన యింట
పాలను మృచ్చిలి పరుల చేతిలో దెబ్బలు తినకుర కన్నాయ్యా
నీ తల్లి హృదయము ఓర్వలేదురా ॥

## 105

దేవా ప్రేమావతారా నిను నెరనమ్మితిరా గోపాలకృష్ణా ॥

1. కాళీయనాగుని గర్వము నణచి
తాండవమాడిన యదుబాలా
గోవర్ధనగిరి గోటను నిలిపి
గోవులకాచిన గోపాలా
ముల్లోకములా ముగ్ధుల చేసిన మోహన మురళీలోలా ॥

2. నీ పదచింతన మీరిన మంత్రము
నీ పద సేవకు మించిన పూజ
నీ సరితూగే దైవమె లేరు మోహన మురళీలోలా ॥

## 106

జయహే నవనీల మేఘశ్యామా - వనమాలికాభిరామా
నీ గానమ్ములో ఈ లోకమ్ములే పులకించు దేవదేవా ॥

1. వేదాలకొసలందు వెలుగొందు స్వామీ
వ్రేపల్లెవాడలో వెలసినావేమీ
మానవుని దేవునిగ మలచెనేకాదా
ఔలే సరేలే భలే లీలలే ॥

2. ఇలలోన ధర్మంబు నెలకొల్పనెంచి
ఎన్నెన్నో రూపాల యేతెంతువీవు
వేడినవారిని విడనాడబోవు

నిజం నిజం ముమ్మాటికి నిజం

3. మధురం మధురం అధరం మధురం నామం మధురం
రూపం మధురం పిలుపే మధురం తలపే మధురం నీవే మధురం ॥

## 107

జాగేలా గోపాల బాలా కావగరావేలా కృష్ణా

1. ఆనాడు సభలో ద్రౌపది వేడ
మొరలాలించి పాలించ లేదా
నమ్మిన నాపై దయరాదా ॥

2. శరణనినా ఎవ్వారినైనా కరుణించే దొరవే
మొసలి వాతపడి మొరలిడగా ఆ కరిరాజును గాచితివా
భక్తజనావన పాండురంగా
పండరినాథా పాండురంగా
జయ జయ విఠలా పాండురంగా
రంగా రంగా రంగా

## 108

ప్రభుగిరిధారి శౌరి రావయా నన్ను కరుణించి
వరము లీయరావయా ॥

1. దారీతెన్నూ తెలియని నన్ను ఈ దరిచేర్చితి వెందులకయ్యా
ఏ గతి నా కథ సాగింతువయ్యా
యదువర శుభకర దేవా ॥

2. కలలో చెలిమి దూరమయేనా
కలలే నిజమై నెరవేరేనా
నీవే శరణిక ఏదెటులైనా
మురహర శ్రీధర దేవా ॥

3. గోవర్ధన గిరి గోటను నిలిపి
గోవుల శోకము తీర్చిన దేవా
నీ పదదాసిని కాపాడలేవా
నగధర మాధవ దేవా ॥

## 109

మాధవా మౌనమా సనాతనా
కనరావా కమలనయనా ॥

1. హే పరంధామ కారుణ్య సింధో
సత్యవ్రత నామ హే దీనబంధో
కనుల నిను చూడ నే నోచలేనా
కావగ రావా ప్రభూ ॥

2. నీదు రూపంబె మదిలో నిండ
నీదు నామంబె స్మరియించుచుండ
వేగ రావేలర మము బ్రోవ దేవ
కావగరావా ప్రభూ
నారాయణా సత్యనారాయణా ॥

## 110

ఎందుదాగి ఉన్నావో బృందావిహారీ
నీ పాదధూళినై నిలువనీయవోయి ॥

1. తీసిన గంధము వాసనలారెను, అల్లిన దండలో మల్లెలు వాడెను,
కన్నయ్యా నీ సన్నిధి కరవై
గడియే యుగమై పోయెనురా ।
నా బ్రతుకే బరువైపోయెనురా ॥

## 111

మనసే అందాల బృందావనం
వేణు మాధవుని పేరే మధురామృతం
కమ్మని నగుమోము - కాంచుటె తొలినోము
కడగంటి చూపైన - కడుపావనం ॥మనసే॥
రాధను ఒకవంక లాలించునే
సత్యభామను - మురిపాల తేలించునే
మనసార నెరనమ్మ - తనవారినే
కోటి మరులందు సుధలందుతనియించునే ॥మనసే॥

స్వరం 1 దనిస । సనినినిద । దమదని । నిదదమ । గమదద । మమగగ ।
గగమమ । గగసస । నిసగసా । మగా । దమాని । గమదనిసగ ॥బృందా॥

స్వరం 2 మా । గామగస । దా । మాదమగ । నీ । దానిదమ ।
గమమద । దనినిస ।
నిదామ । దమాగ । మగస । గమ దనిసగ ॥బృందా॥

స్వరం 3 దనిసస । నినిదప । మదనిని । దదమమ ।
గమదద । మమగగ । సగమమ । గగసస
నిసగ । సా । మగా । దమాని । గమదనిసగ ॥బృందా॥

స్వరం 4 సమగస । గమదని - సా సస - ససస
గదమగ । మదనిస - గా గగ - గగగగ
మనిదమ । దనిసగ - మా మమ - మమ................
ఆ............ ఆ......................... మనసే అందాల బృందావనం

## 112

నిను చూచిన మా నయనాలు
అందాలొలికే బృందావనాలు ॥నిను॥

1. వలువలు నొసగి ద్రౌపది కాచిన - శ్రితజన మందారా
వేదసాగరమౌ గీతను పలికిన - జగదానందకరా
ప్రేమ మహిమను జగతికి చూపిన - రాధా రమణి మనోహరా ॥నిను॥

2. మనసు మలినమై మసలే వారు - నిను చూడగా లేరు
తనువు దాటినా ధరణి దాటినా - నిను దాటిపోలేరు
జ్ఞానము నొసగే జీవన జ్యోతులు - మాలో వెలిగించవా ॥నిను॥

## 113

పాడెద నీ నామమే గోపాలా
హృదయము లోన పదిలముగానే -నిలిపెద నీ రూపమేరా ॥

1. మమతలతోనే మాలికలల్లి నిలిపితి నీ కోసమేరా
ఆశలతోనే హారతి చేసి పదములు పూజింతురారా ॥

2. నీ మురళీగానమే పిలిచెరా
కన్నుల నీ మోము కదలెనులేరా
పొన్నలు పూచే బృందావనిలో
వెన్నెల కురిసే యమునా తటిపై
నీ సన్నిధిలో జీవితమంతా కానుక చేసెద రారా ॥

## 114

నిను కన్న కనులే కనులు స్వామీ
నీవున్న తావులే బృందావనులూ
1. నయనాల కమలాల నిన్నే చూచి నీకై వేచి నిలచేనురా
దరహాస కిరణాలు నాపై బరపి నన్నే బ్రోచి కరుణించరా
మకరందము కన్నా మధురము నీ మురళీ
మరి మరి పలికించరా నాలో మధురిమ లొలికించరా ॥
2. నిను చూసి యమునమ్మ ఉల్లము పొంగి
ఝల్లులు రువ్వి పులకించెరా
నినుగాంచి పూపొదలు తనువే మరచి పూవులవాన కురిపించెరా
వెన్నెల విరిసింది వ్రజమే మురిసింది
వేణువు మ్రోగించరా కృష్ణా ప్రణవము వినిపించరా
జగముల ఊయల లూగించరా ॥

## 115

జాబిల్లి వెలుంగులో కాళింది చెంత
గోవిందుడు వున్నాడట రాడాయె వింత ॥
1. నిన్నెడబాయనని మన్నన సేయుమని
తాననె యింతలో యీ వంచనా
రాధ క్షమియించునా ఇంత శృతిమించునా
నందకిశోరుడె ఇలా చేయునా ॥
2. వెన్నెల రేయి కదా కన్నుల పండువుగా
ఆ రాస విలాసమె చూపించరా
మురళి వాయించరా - ముద్దు చెల్లించరా
జాగు సేయకురా తాళజాలరా ॥

## 116

వేణుగానమ్ము వినిపించెనే - చిన్ని కృష్ణయ్య కనిపించడే
1. దోరవయసున్న కన్నియల హృదయాలను
దోచుకున్నాడని విన్నాము - చాడీలను
అంత మొనగాడటే - వింత కథలేనటే - ఏడి కనబడితే
కనులారా చూడాలి వానినే ॥వేణు॥

2. మన్ను తిన్నానని యశోదమ్మ అడిగిందట - లేదు లేదనుచు
లోకాలు చూపాడట - అంత మొనగాడటే - ఒట్టి కథలేనటే !
ఏడి కనబడితే నిలవేసి అడగాలి వానినే ॥వేణు॥

3. దుడుకు కృష్ణయ్య మడుగులోన దూకాడట
జడిసి రేపల్లె ప్రజలంతా మూగారట
ఘల్లు ఘల్‌ఘల్లన - గుండె ఝల్ ఝల్లన
తాను ఫణిరాజు పడగపై తారంగ మాడేనట ॥వేణు॥

## 117

అలిగిన వేళనే చూడాలి గోకుల కృష్ణుని అందాలు
రుసరుసలాడే చూపులలోనే ముసిముసి నవ్వుల చందాలు

1. అల్లన మెల్లన నల్లనయ్య వెన్నను దొంగిల గజ్జెలు ఘల్లన
తల్లి మేలుకొని తనయుని చూచి అల్లరిదేమని అడిగినందుకే ॥

2. మోహన మురళీగానము వినగా తహతహలాడుచు తరుణులు రాగా
దృష్టి తగులునని జడిసి యశోద తనను చాటుగా దాచినందుకే ॥

## 118

ఏనాటికైన ఈ మూగవీణ రాగాలు పలికి రాణించునా

1. నిను చేరి నా కథ వినిపించలేను
యెదలోని వేదన ఎలా తెలుపను
మనసేమొ తెలిసి మనసార పిలచి
నీలోన నన్నే నిలుపుము స్వామీ

2. ఏ వన్నెలేని ఈ చిన్న పూవు నా స్వామి మెడలో నటియించునా
ఏలాటి కానుక తేలేను స్వామీ
కన్నీటి పాదాలు కడిగేను స్వామీ ॥

## 119

॥సాకీ॥ *వేయి వేణువులు మ్రోగేవేళ - హాయి వెల్లువలై పొంగేవేళ*
*రాసకేళిలో తేలేవేళ - రాధమ్మను లాలించేవేళ*

నను పాలింపగ నడచి వచ్చితివా
మొరలాలింపగ తరలి వచ్చితివా ...... గోపాలా .........

1. అరచెదరిన తిలకముతో అల్లదిగో రాధమ్మ
అరజారిన పైయ్యెదతో అదిగదిగో గోపెమ్మ
ఎరుపెక్కిన కన్నులతో ఇదిగిదిగో సత్యభామ
పొద పొదలో ఎద ఎదలో నీ కొరకై వేచియుండగ
2. కంసుని చెరసాలలో ఖైదీగా పుట్టావు
కాంతల కౌగిళ్ళలో ఖైదీగా పెరిగావు
కరకు రాతిగుళ్ళలో ఖైదీగా నిలిచావు
ఈ భక్తుని హృదయంలో ఖైదీగా వుండాలని ॥

## 120

వేణుగానలోలుని గన వేయి కనులు చాలవులే
సరసరాగ మాధురిలో సకల జగము సోలునులే ॥
1. చిన్నవాడు గోపెమ్మల చిత్తములలరించి
మన్ను తిన్న ఆ నోటనె మిన్నలన్ని చూపించి
కాళీయుని పడగలపై లీలగా నటియించి
సురలు నరులు మురిసిపోవు ధరణినేలు గోపాలుని ॥వేణు॥
2. అతని పెదవి సోకినంత అమృతము కురిసేను
అతని చేయి తాకినంత బ్రతుకే విరిసేను
సుందర యమునా తటిలో - బృందావన సీమలలో
కలసి మెలసి అలసి సొలసి వలపు తెలుపు వేళలలో ॥వేణు॥

## 121

యమునా తీరాన నీ వేణుగానం ఎద మరపించే
మధురానురాగం
1. నీ దివ్యరూపం నా ప్రణయ దీపం
నీ మురళీ రవము నా మధుర గీతం ॥
2. శృతి నీవైన రాగము నేను
వేణువు నీవైనా నాదము నేను
నెలరాజు నీవైన కలువను నేను
కొమ్మవు నీవైన కోయిల నేను ॥
3. నీదరి నాకు యుగమే క్షణము
నీ యెడబాటే క్షణమే యుగము

నీ చిరునవ్వే శారదరాత్రి
నీ వీక్షణమే చల్లని కాంతి ॥

## 122

శ్రీహరి కేశవ నామా మధురిపు తారకనామా
1. మాధవ నిన్నే మదిలో తలచి
కానలలోన కాపురమున్న
కొలచిన వారికి కొరతేమి లేదు
భేదము లేవీ రానేరావూ కోరిన వరముల
నన్నీ నొసగెడివాడవు కావా దేవా ॥శ్రీహరి॥
2. దారుణమైన శాపమునైన
దునిమెడి బాణము నీ తిరునామమె
భాగ్యములందు పెనుబాధలందు
దాసులనీవు వీడవు స్వామీ
నీ శుభ పదముల సేవా ............ కవచము వంటిది కాదా ॥శ్రీహరి॥

## 123

నిలుమా మధుసూదనా - నను వీడి పోబోకుమా
కనుపించి కనరావిదేమీ
స్వామీ ఇది న్యాయమా
జగమేలే పరంధామా కృష్ణా పోబోకుమా ॥
నను వీడకుమా కృష్ణ పోవకుమా నిను చూడనిదే
మనలేను సుమా ॥

## 124

నందకిశోరా నవనీత చోరా నాదవిహారా శ్రీధరా
ముగ్ధమనోహర కృష్ణ మురారీ మోహన మురళీధారీ ॥నంద॥
1. నవ్వుల వెన్నెల మనసుల నింపీ నమ్మినవారిని నమ్మించీ
కరుణను పూనెడు దీనులబ్రోచి - కాలవినాశము బోధించీ
నిన్ను భజింపగ ఎల్లరు చేరీ సన్నుతులందేవు శౌరీ ॥నంద॥
2. కంసుని క్రౌర్యము అవధులు దాటగ - కంఠము నరికిన దనుజారీ
వినయము మీరగ పార్థుడు వేడగ - విజయము నొసగిన గిరిధారీ
దుష్టుల దునిమి శిష్టుల కాచే - తోయజనాభా శ్రీహరీ ॥నంద॥

## 125

నేనె రాధనోయీ గోపాలా అందమైన యీ బృందావనిలో ॥

1. విరిసిన పున్నమి వెన్నెలలో చల్లని యమునా
తీరములో నీ పెదవులపై వేణుగానమై
పొంగిపోదురా నేనీవేళ ॥

2. ఆడే పున్నల నీడలలో నీ మృదు పదముల
జాడలలో నేనే నీవై నీవే నేనై ఆ.........
అనుసరింతురా నేనీవేళ ॥

## 126

కరుణాలోలా ! శ్రితజనపాల ! ఈ జగమే నీ లీలా ............. హే ॥

1. బాధలైనా ఆవేదనలైనా - నీదయ గాదే భేదము లేక
నీ పరీక్షలో నిలచిన వారే - నిర్మల యోగులు శౌరీ ॥హే॥

2. నీపదసేవ సుగతికి త్రోవ - నమ్మిన వారికి .............. దేవా
ఆపదలైనా, ఆరడులైనా - లోపమురాదు ముకుందా ॥హే॥

## 127

పదిమందిలో పాటపాడినా అది
అంకితమెవరో ఒకరికే
విరితోటలో పూలెన్ని పూసినా
గుడికి చేరేది నూటికొక్కటే

1. గోపాలుని కెంతమంది గోపికలున్నా
గుండెలోన నెలకొన్న రాధ ఒక్కటే
ఆకాశ వీధిలో తారలెన్ని ఉన్ననూ
అందాల జాబిల్లి అసలు ఒక్కటే ॥

2. ఏడాదిలో ఎన్ని ఋతువులున్ననూ
వేడుక చేసే వసంతమొక్కటే
నా కన్నులందు ఎన్ని వేల కాంతులున్ననూ
ఆ కలిమికి కారణం నీ ప్రేమ ఒక్కటే

## 128

రాధకు నీవేరా ప్రాణం
ఈ రాధకు నీవేరా ప్రాణం
రాధా హృదయం మాధవ నిలయం
ప్రేమకు దేవాలయం ॥

1. నీ ప్రియ వదనం - వికసిత జలజం
నీ దరహాసం - జాబిలి కిరణం
నీ మృదు చరణం - ఈ రాధకు శరణం ॥రాధకు॥

2. బృందావనికి అందము నీవే
రాసక్రీడకు సారథి నీవే
యమునా తీరం - రాగాల సారం ॥రాధకు॥

## 129

కరుణా చూపవయా - వరము లీయవయా
మురళీ మోహనా వినీల మేఘశ్యామా ॥

1. మనసు నీపైన మరలిన చాలుగా
పులులే జింకలయి లెంకలుగా మారుగా,
నిరుపమలీలానిలయా దయామయా ॥

2. మదిలో నీ స్మరణ సలిపిన హాయిగా
బ్రతుకే తీయనయై వెన్నెలయైకాయుగా
త్రిభువన పావన శరణా సనాతనా ॥

## 130

నీ పేరు తలచినా చాలు మదిలో పొంగు
శతకోటి యమునా తరంగాలు ॥

1. ఏమి మురళి అది ఏమి రవళిరా
పాట వినగ ప్రాణాలు కదలురా
మురళీధరా నీ స్వర లహరులలో
మరణమైన మధురమేరా ॥

2. వెదురు పొదలలో తిరిగి తిరిగి
నీ పద పల్లవములు కందిపోయెరా

ఎదపానుపుపై పవ్వళించరా
నా పొదిగిన కౌగిట పులకించరా ॥

3. గోపాలా - నందబాలా - నవమంజుల మురళీలోల మృదు సమీర కంపిత
మనోజ్ఞ కుంతల తమాల పల్లవజాలా కృష్ణా ॥

4. ఏమి పిలుపు అది ఏమి పిలుపు
బృందానికుంజములు పూలు పూచి
శరదిందు చంద్రికల కేలు సాచి
కరుణా తరంగముల దాగి దాగి
చెవి అందెలందు చెలరేగిరేగి
నను తొందరించెరా తొలకరించెరా
వలపు జల్లుగా పలుకరించెరా
వలవీర మణి చల్లని ఉల్లము
అల్లన ఝల్లన పరవశించెరా కృష్ణా ॥

## 131

మనసే కోవెలగా మమతలు మల్లెలుగా
నిన్నే కొలిచెదరా నన్నెన్నడు మరువకురా కృష్ణా ..................

1. కన్నీరొలికే కన్నులతో నిన్నే అంతట వెతికాను
ప్రతి రేయీ చీకటిగా బ్రతుకు బరువుగా గడిపేనూ

2. నా పిలుపే వినలేవా నా వేదన కనలేవా
నిన్నే నిన్నే వెతికే నన్నూ నీ చెంతకు రమ్మనలేవా ॥

## 132

పాడమని నన్నడగవలెనా పరవశించి పాడనా
కృష్ణా................ పరవశించి పాడనా ॥

1. పొదలమాటున పొంచి పొంచి ఎదను దోచిన వేణుగానము
ఒలకబోసిన రాగసుధకు మొలకలెత్తిన లలితగీతి ॥పాడమని॥

2. చిలిపి అల్లరి తెలిసినంతగ వలపు తెలియని గోపకాంతలు
మెచ్చలేరే వెచ్చని హృదయాల పొంగెడి మధురగీతి ॥పాడమని॥

3. ఎవరూ లేని యమునా తటిని - ఎక్కడో ఏకాంత మందున
నీవు నేనై నేను నీవై - పరవశించిన ప్రణయగీతి ॥పాడమని॥

## 133

నీవు లేక వీణా పలుకలేనన్నది
నీవు రాక రాధ నిలువ లేనన్నది ........

1. జాజిపూలు నీకై రోజు రోజు పూసే
చూసి చూసి పాపం సొమ్మసిల్లిపోయె
చందమామ నీకై తొంగి తొంగి చూచె
సరసన లేవని అలుకలుబోయె ॥నీవు॥

2. కలలనైన నిన్ను కనుల చూతమన్నా
నిదురరాని నాకూ కలలు కూడా రావే
కదలలేని కాలం విరహగీతి రీతి
పరువము వృధాగా బరువుగ సాగే ॥నీవు॥

3. తలుపులన్ని నీకై తెరచి వుంచినాను
తలపులెన్నో మదిలో దాచివేసినాను
తాపమింక నేనూ ఓపలేను స్వామి
తరుణిని కరుణతో ఏలగరావా ॥నీవు॥

## 134

పాట పాడనా ప్రభు నీ కౌగిట నీడను నేనై
నీ పెదవిని వేణువు నేనై పాట పాడనా ప్రభూ పరవశించనా ॥

1. పాదాలను పూజించుటకై పారిజాత కుసుమము నేనై
పరిమళాలు దోసిట నింపీ
మురిసిపోదునా ప్రభూ పొంగిపోదునా ॥

2. నీ చూపుల వెన్నెలలోన నిదురలేచు కలువను నేనై
కొలనులోని తరగల మీద నిలచి ఆడనా
ప్రభూ నిన్ను వేడనా ॥

3. గుడి లోపల నీ సన్నిధిలో గోరంతటి దీపము నేనై
కొండంత నీ వెలుతురులో నిండిపోదునా
నీలో కలసిపోదునా ఆ................. ॥

## 135

మోహనరూపా గోపాలా
ఊహాతీతము నీ లీలా ॥

1. వలదని నిన్ను వారించు వారల
వదలక వెంట తిరిగెదవయ్యా
వేణువు నూదుచు వేడుక సేయగ
వేడిన వారికి దరిశెనమీయవు ॥మోహన॥
2. అవని భారము అమితము కాగా
అవతరించితివి ఎన్నిసారులో
అన్నిటికన్న అపురూపమైనది
కన్నులవిందగు ఈనాటి రూపము ॥మోహన॥

## 136

నను నీ మురళిగా మలచుకో
తీయని రాగాలు పలికించుకో ప్రభూ ॥
1. అరుణాధరము నంటి -పులకరించిన మేన
మధురానురాగ రసవాహినులు ఉప్పొంగ ॥నను॥
2. నీ చిరుపాదాల - అందెల రవళికి
పరవశించి మది - పల్లవి పాడగా ॥నను॥
3. గోపీ రమణికి - ప్రాణమైన నీ
వేణువు వినిపించు - ప్రణవనాదమే
అణువణువున - నాలోన మ్రోగగా
నీవే నేనై - మురసిపోవగ ॥నను॥

## 137

రావయ్యా నల్లనయ్యా
నీరాధ మనవి వినవయ్యా ॥రా॥
1. బృందావనిలో ఆటలాడి - యమునాతటిపై పాటపాడి
వెన్నెలలో సురపొన్నల నీడల - హాసముతో విలాసముతో
సదా నిను కొలుచుటె భాగ్యమయా - సదా నిను కొలుచుటె భాగ్యమయా॥రా॥
2. అనురాగానికి నీవె నిలయం - ఆత్మీయతకు నీవె రూపం
అందరికీ నీ చరణమె శరణం -రాగముతో సరాగముతో
సదా నిను కొలుచుటె భాగ్యమయా - సదా నిను కొలుచుటె
పుణ్యమయా ॥రా॥

## 138

గోవిందా మాధవా - గోపాల కేశవ
జయ నందముకుందా నందగోవిందా - రాధే గోపాలా

1. గిరిధారి గిరిధారి రాధే గోవిందా
ఘన శ్యామ్ శ్యామ్ శ్యామ్ జైజై రాధే గోపాలా ॥గో॥

2. వనమాలీ వనమాలీ రాధే గోవిందా
నందలాల్ లాల్ లాల్ జైజై రాధే గోపాలా ॥గో॥

3. మురళీధర మురళీధర దేవకీనందనా
రాధానాథ్ నాథ్ నాథ్ జైజై రాధే గోపాలా ॥గో॥

4. గోవింద గోవింద గురుదేవ ఆనంద
గోవింద గోపాల గురుదేవ జయ జయ
గిరిధారి గోపాల గురుదేవ ఆనంద
గోవింద గోపాల గురుదేవ జయ ॥గో॥

## 139

మీరజాలగలడా నా యానతి
వ్రతవిధాన మహిమన్ సత్యాపతి
నటనసూత్రధారీ మురారీ
ఎటులదాటగలడో నా యనతి
వాదులాడగలడా నాతోనిక ॥మీర॥
మధుర మధుర మురళీ గాన రసాస్వాదనమున
అధరసుధారసమును నే గ్రోలగ ॥మీర॥

## 140

రాధే శ్యామా- హే ఘన శ్యామా
రాధా మాధవ - మంగళ నామా(ధామా)

1. జయ జయ జయహే మేఘ శ్యామా
జయ జయ  జయ బృందావన ధామా ॥రాధే॥

2. కలుషవిదూరా - కాళీ ప్రసాదా
హే కృష్ణా - ఓ ఆపద్బాంధవ ॥రాధే॥

3. మురళీలోలా - హే ఘన శ్యామా
మోహనరూపా - మునిజనపాలా ॥రాధే॥

## 141

వేదాంత వీధుల్లో విహరించు గిరిధారి
ఏదిర నీ మురళి ఊదర ఒకసారి ॥వేదాంత॥

1. పండు వెన్నెల రేయి - ప్రణవనాదమె హాయి
నిండి వెల్లెగదోయి - నిరవధి సుఖదాయి ॥వేదాంత॥

2. ఎందు దాగినావో - ఏ వాడ నున్నావో
అందముగ మా మ్రోల ఆడరర గోపాలా
నంద గోకులబాల - నారద ముని లోల
సాంద్ర సద్గుణజాల - సాధుమానసలోల ॥వేదాంత॥

## 142

రాధా రాధా రాధా కృష్ణ రాధా
రాధాకృష్ణా రాధా రాధాకృష్ణ రాదా
కృష్ణ కన్హయ్యా రాధా - రాధా కృష్ణ రాధా
నందకేలాలా రాధా యశోదా కే లాల రాధా ॥రా॥
మదనగోపాలా ॥రా॥ రూపరసాలా ॥రా॥
నయన విశాలా ॥రా॥ - పరమ కృపాల ॥రా॥ ॥రా॥
రాసవిహారీ ॥రా॥ - రసిక బిహారీ ॥రా॥
హే బనవారీ ॥రా॥ - బిపిన విహారీ ॥రా॥ ॥రా॥
బాకె బిహారీ ॥రా॥ -హే బనవారీ ॥రా॥
మదనమురారీ ॥రా॥ - గోవర్ధనధారీ ॥రా॥
హే బ్రజ జీవన ॥రా॥ - రాధా మన మోహన రాధా ॥రా॥
మీరాకే ప్రభు ॥రా॥

## 143

కల్లాకపటం రూపైవచ్చే నల్లనివాడా రా
చల్లాలమ్మే పిల్లల వెదికే అల్లరివాడా రా

1. ద్వారక వీడి నీరధిలోన దాగిన ధీరా రా
చెరలో పుట్టి చెరలో పెరిగిన మాయలమారి
గొర్రెలు, బర్రెలు మేపేవానికి రాజ్యము లేలయ్యా
అవనీపాలన అతివలతోటి ఆటలు కాదయ్యా ॥

2. అష్టమి పుట్టినవాడా - ముదిపామును గొట్టినవాడా
మద్దులు గూల్చినవాడా - ముసలెద్దును చంపినవాడా
కొంటె కృష్ణా రారా, గోపీకృష్ణా రారా, అనాథ కృష్ణా, కన్నెలదొంగ
వెన్నదొంగ, దారులదొంగ చీరలదొంగ అల్లరి కృష్ణా రారారా
కల్లాకపటం కానరాని చల్లని స్వామీరా
ఎల్లరికీ సుఖము కోరు చల్లని స్వామీరా
3. వైరి నైన కరుణనేలు పరమాత్మా రా
సభలో ద్రౌపదిని దయకనిన ప్రభూ రా
4. భ్రమతో నిన్ను దూరె - నా కనుల పొరలు తొలగె
నిందసేయు నోటితోన - పొగడ చేయు నీ మహిమ ॥

## 144

నీపైని నా భావమంతా నిలచిందదేమో యీ వింత
నిను చేరలేనా నీకు పగేనా నిజమైన ప్రేమ ఇదేనా ॥నీ॥
1. కనులారా నినుగాంచలేనా - కష్టాలకే నోచినానా
వున్నావనే ఊహలోనే - నేనీకై తపించిపోనా ॥నీ॥
2. నంద యశోదా కుమారా నన్నేలరా ప్రేమమీరా
ఎందున్నా నీదాన కదరా - యీ సందేహమేల నను చేర ॥నీ॥
3. పరదాననా నీకు స్వామీ - పరిశోధనము చేతువేమి
జగదావనుడు వన్న బిరుదు - యిక సరిపోయెనా పలుకవేమీ ॥నీ॥

## 145

శ్రీకృష్ణ గోవింద గోపాల శ్యామ్ - రాధా మాధవ - రాధిక శ్యామ్
గోపాల శ్యామ్ - రాధిక శ్యామ్ - గోవింద శ్యామ్ - గోపాల శ్యామ్
రాధా మాధవ - రాధిక శ్యామ్ ॥

## 146

రాధామోహన రాసవిహారి - యదుకుల పూజిత వనమాలి
గోపాలా నందగోపాలా
మురళీలోలా - మునిజనపాలా - సురసుత సేవిత - గిరిధారీ ॥గోపాలా॥
1. మధురం మధురం - మాధవ స్మరణం
ఆత్మశాంతికదె - మూలధనం
సనక సనందన - మునిజన సేవిత

నందకుమారుడె దైవమురా ॥గో॥

2. శ్యామ సుందరుని - కోమల రూపుని
యమున విహారిని - కొలువుమురా
హరియేరా - శ్రీహరియేరా
హరిపద స్మరణమె - చరితార్థమురా
(సద్గురు పదస్మరణమె పరమార్థమురా) ॥గో॥

## 147

కిత్తనబావా! మా కిత్తనబావా! నువ్వు
సత్తెకాలపోడివయ్యా కిత్తనబావా! మనసుల్లో
ఎత్తుపల్లాలెరుగవయ్యా కిత్తనబావా! ఉన్న
సత్తెమెరుక పరిచే సుతి మత్తని బావా ॥

1. ఉన్నది నువ్వొక్కడివే కిత్తనబావా! నీ పక్క
సున్నాలం మేమంతా కిత్తనబావా!
ఒకటి పక్క సున్నాలకి వాయమ్మో ఎంతిలవో
ఆ యిలవే సాలు మాకు - నీ సలవే యేలు మాకు ॥

2. గజ్జెకట్టి పాడితే కిత్తనబావా! నీ
బొజ్జలోని లోకాలే పులకించేనోయ్
గజ్జె కట్టి పాడినా కన్నెలతో ఆడినా
ముజ్జగాల నేలేటి మొనగాడవు నువ్వేనోయ్ ॥

3. సెమ్మసెక్కలాడదామ కిత్తనబావా! మనం
బొమ్మలాటలాడదామ కిత్తనబావా!
గోటుబిళ్ళలాడినా కొండలెక్కి దూకినా
లేదు మాకు వేరెవరూ తోడు అమ్మతోడు ॥

4.. వట్టి బతుకులోయ్ మావి కిత్తనబావా!
మట్టి బతుకులోయ్ మావి కిత్తనబావా!
మట్టి ఎబతుకులైనాను కిత్తనబావా! మా
మనసంతా ఎన్నేనోయ్ కిత్తనబావా!
మన్నే తిన్నావో మరి ఎన్నే తిన్నావో గాని
మా బతుకులు పండించిన మారాజువు నువ్వేనోయ్ ॥

5. బావంటే బావా! పంచదార కోవా

నీలో మమ్ము సూసినావ మాలో నిన్ను సూపినావ ॥
6. వేల్లసందు మాగాయి కిత్తనబావా! అది
మల్లీ మల్లీ దొరకడోయి కిత్తనబావా!
సల్లులారగిత్తానే, పిల్లంగోరూత్తానే
గొల్లల నేత్తాన్ని గట్టి, గోవిందుడవైనావోయ్ ॥
7. గ్యానమిత్తావ్‌ట గదా కిత్తనబావా నువ్వు
మోచ్చమిత్తావంటగదా కిత్తనబావా!
(కృష్ణయ్య- అవునవును, మీక్కావాలంటే ఇప్పుడే ఇచ్చేస్తాను)
గ్యానమేందొ మోచ్చమేందొ కాబట్టదు మా కసలే
కంటికెదర నువ్వు మాకు కనపడతంటే సాలు
(కృష్ణయ్య- అదేమిటర్రా అలా అంటారు?ఆ జ్ఞానం కోసం మోక్షం కోసం, ఆ మునులంతా ఎంతకాలంనుంచి అలా తపస్సు చేస్తున్నారో వాళ్ళ జుట్టు జడలు కట్టి, గడ్డాలు మీసాలు ఎలా పెరిగి పోయాయో చూశారా?)
అలాగా కిట్టయ్యా? అయితే,
8. ఆ గ్యానము ఆమోచ్చమూ ఆ గడ్డపోల్లకిచ్చేసి
నువ్వే మా కల్లల్లో నిలబడిపోవోయ్ బావా
నిండుగా నువ్వల్లా నిలబడిపోతేనే సాలోయ్
గుండెల్లో గూడు కట్టి కొలుసుకుంటామోయ్ బావా ॥
9. కిత కితలెడతంటావోయ్ కిత్తనబావా!
మంచి కతలే సెబుతుంటావోయ్ కిత్తనబావా!
కిత్తనబావ కితకితలు,పక్కనోల్ల పకపకలు
అనుబయించినోల్లకేమొ అసల్లేవు తికమకలు॥
10. (కృష్ణయ్య: “ బావ, బావ, బావంటూ ప్రాకులాడకండర్రా భగవంతుణ్ణే మీకు ప్రత్యక్షం చేస్తాగా!)
బగమంతుడు మా కొద్దు! బావే మాక్కావాలి!
బావే మా కందరికీ బగమంతుళ్ళే పోవోయ్ ॥
11. గొల్లలమైతే నేవోయ్ కిత్తనబావా!
వట్టి గుల్లమనసులోయ్ మావి కిత్తనబావా!
గుల్లమనసులన్ని నిండి గోవిందుడివున్నావోయ్

కల్లకాదు గురుడి మాట గొల్లా గుల్లా గోయిందా ॥

12. నీకాడే ఉంటామోయ్ కిత్తనబావా! మాకు
లోకంతో పని లేదోయ్ కిత్తనబావా!
నీకాడే మేముంటే శోకాలే ఉండవోయ్
లోనా! బయటా! నిండా! నువ్వే మా లోకమోయ్ ॥

13. మీగడ పెరుగు తిందామా కిత్తనబావా! మనం
దాగుడుమూత లాడదామ కిత్తనబావా!
కొనిటెవాడివైనువ్వు కొండెక్కి కూకుంటే
కొండకేకలెడతామోయ్! గోయిందా! గోయిందా!గోయిందా

## 148

శ్యామసుందర మదన మోహన రాధే గోపాల్
బృందావన కృష్ణ చంద్ర రాధే గోపాల్

1. కౌస్తుభమణిధర ముకుంద ॥రాధే॥ వనమాలాధర గోవింద॥రాధే॥
2. సాక్షాన్మన్మథ మన్మథ ॥రాధే॥ సచ్చిదానంద బాలముకుంద ॥రాధే॥
3. యశోదానంద ఆనందకంద॥రాధే॥ గోవిందచంద కంసనికంద॥రాధే॥
4. అచ్యుతానంద చిన్మయానంద॥రాధే॥ రామగోవింద కృష్ణముకుంద ॥రాధే॥
5. మాధవా శ్రీమన్నారాయణ ॥రాధే॥ కేశవా దీనజన శరణ్య ॥రాధే॥
6. కృష్ణమురారీ బాంకేబిహారీ ॥రాధే॥ రాసవిహారీ సంసారవైరీ ॥రాధే॥
7. జై గిరిధారీ జై బలిహారీ ॥రాధే॥ కుంజవిహారీ హేబనవారి ॥రాధే॥
8. నవనీతచోర నందకుమార ॥రాధే॥ మానసచోర మందరధర ॥రాధే॥
9. రాధికలోల గోపాలబాల ॥రాధే॥ కరుణాలవాల వేణుగోపాల ॥రాధే॥
10. భక్తవత్సలా మనదగోపాల ॥రాధే॥ మురళీవాలా దీనదయాలా ॥రాధే॥
11. జనార్దనా మనమోహన ॥రాధే॥ దధివామన మధుసూదన ॥రాధే॥
12. సనాతన దీనజనావన ॥రాధే॥ పావనా భక్త పుర చందన ॥రాధే॥
13. కంబుకంఠధర గోవర్ధనధర ॥రాధే॥ దయాసాగర అతిసుకుమార ॥రాధే॥

## 149

కృష్ణవాసుదేవ హరే। వాసుదేవ కృష్ణ హరే

1. కృష్ణ కృష్ణ ముకుందా జనార్దనా। కృష్ణ గోవింద నారాయణాహరే।
అచ్యుతానంత గోవింద మాధవా। సచ్చిదానంద నారాయణా హరే।
2. రామ రామ నరసింహా పురుషోత్తమా।రాఘవా రామ నారాయణాహరే।

రావణారే కోదండ రామ రఘువరా।శ్రీధరా రామ నారాయణా హరే।
3. గరుడ గమన కంసారే మధుసూదనా।శేషశయనా।శ్రీ నారాయణా హరే।
మురళికృష్ణ మురారి మనమోహనా।మదనగోపాల నారాయణా హరే।
4. వాసుదేవ గోవిందా దామోదరా।నందనందన నారాయణా హరే।
వామనా విష్ణు శౌరీ లక్ష్మీధరా।వేణుగోపాల నారాయణా హరే।
5. పద్మనాభా పరమేశా సనాతనా।పరమ పురుషశ్రీ నారాయణా హరే।
పాండురంగ విఠల పురందరా। పుండరీకాక్ష నారాయణా హరే।
6. శ్రీనివాస అనిరుద్ధా ధరణీధరా।అప్రమేయాత్మ నారాయణా హరే।
దీనబంధూ భగవంతా దయానిధే।దేవకీతనయ నారాయణా హరే।

## 150

1. హరికేశవ గోవింద - వాసుదేవ జగన్మయ
శివశంకర రుద్రేశ - నీలకంఠ త్రిలోచన ॥హ॥
2. గోపాల ముకుంద మాధవ - గోపతి శ్రీదామోదర
గౌరీపతి శివ శివ హర - దేవ దేవ గంగాధర ॥హ॥
3. నారాయణ నారసింహ - నాగశయన శ్రీనటవర
నాగేశ్వర నందీశ్వర - నటరాజ శివ మహేశ్వర ॥హ॥
4. చతుర్భుజ చిదానంద - చిన్మయ పీతాంబరధర
చంద్రచూడ చండీశ్వర - చిన్మయ చర్మాంబరధర ॥హ॥
5. పద్మనాభ పురషోత్తమ - పాపహర జయ మురహర
పంచానన ఫాలలోచన - పశుపతి శివ మృడ హరహర ॥హ॥
6. మధుసూదన మదనమోహన - మధువైరి మంగళకర
మహాదేవ మహేశ్వర - మృత్యుంజయ భవభయహర ॥హ॥
7. కంబుకంఠ కైటభరిపు - కమలాక్ష కమలాకర
కాలకంఠ కాలరిపు - కంజాక్ష కామేశ్వర ॥హ॥
8. జయ పరేశ జగదీశ - సర్వేశ కేశినాశ
జయమహేశ ప్రమథేశ - గిరిజేశ వ్యోమకేశ ॥హ॥
9. జయ జయ శ్రీహరి శౌరి - శంకచక్ర గదాధర
జయ జయ జయ శ్రీశివ హర - ఖడ్గమాల డమరుకధర ॥హ॥
10. విష్ణో వైకుంఠ వామన - శ్రీధర జయ జగదీశ్వర
విశ్వంభర వీరభద్ర - విరూపాక్ష విశ్వేశ్వర ॥హ॥

11. సీతానాథ రాధానాథ - లక్ష్మీనాథ జగన్నాథ
గంగానాథ గౌరీనాథ - దీనానాథ విశ్వనాథ ॥హ॥

## 151

హరి వాసుదేవ - జయ వాసుదేవ
గోవింద (ముకుంద) అచ్యుత శ్రీధర కేశవ
రాఘవ (విష్ణో) లక్ష్మీనాయక నరసింహా ॥
హరి వాసుదేవ జయ వాసుదేవ - రామ నారాయణ వాసుదేవ
కృష్ణ నారాయణ వాసుదేవ, కేశవకంసారి ॥వా॥
దేవ మహాదేవ ॥వా॥ శ్రీధర మనోజవ ॥వా॥
మాధవ అధోక్షజ ॥వా॥ సుందర మధుసూదన ॥వా॥
భగవాన్ వామన ॥వా॥ అజ అమిత విక్రమ ॥వా॥
దుర్గమ దురతిక్రమ ॥వా॥ క్షరాక్షరసువ్రత ॥వా॥
ఆనంద అజిత ॥వా॥ భూతాత్మ పరమాత్మ ॥వా॥
అక్షర పరమాత్మ ॥వా॥ అమిత అమేయాత్మ ॥వా॥
సత్యధర్మ పరాయణ ॥వా॥ పుణ్య శ్రవణ కీర్తన ॥వా॥
స్వాపన శుభేక్షణ ॥భవభూత భావన ॥ శివ శ్రీమతాంవర ॥
శ్రీ చక్రగదాధర ॥ పవిత్ర పురుషోత్తమ ॥అచ్యుత త్రివిక్రమ ॥
అజ అనాదినిధన ॥ అచల భక్తవత్సల ॥ పురంద పురాతన ॥గిరిధర
గోపాల ॥గిరిధర గోవింద ॥ముకుంద దామోదర ॥మురళీ మనోహర॥
దేవకీ నందన ॥ జయ జయ జనార్దన ॥నందనందన గోవింద॥
శ్రీ రాధారమణ ॥

## 152

గోపాల గోవింద కృష్ణ వాసుదేవ । రాధికా చంద్ర చకోర కృష్ణ వాసుదేవ
1. దామోదర అచ్యుత మురళీ మనోహర
వాసుదేవ హరి వాసుదేవ హరి వాసుదేవ ॥వాసు॥
2. దేవకినందన శ్రీనివాస వాసుదేవ । విష్ణు హృషీకేశ శౌరి వాసుదేవ
నారద మునీంద్రనుత । నంద యశోదానంద ॥వాసు॥
3. భక్తవత్సల వేణగోపాల వాసుదేవ । దీనబాంధవ కమలనయన వాసుదేవ
కృష్ణ రుక్మిణీ రమణ । బాలగోపాల భవహరణ ॥వాసు॥
4. శ్యామసుందర మనోహర వాసుదేవ । పద్మనాభ కమలేక్షణ వాసుదేవ
శ్యామల కోమల అంగ । శేషశయన కేశవ ॥వాసు॥

5. నందనందన జనార్దన వాసుదేవ । దీననాథ దుఃఖభంజన వాసుదేవ
దయాసింధు ధరణీధర । మంగళమందిర జయ ॥వాసు॥
6. గోపీనాథ మదనమోహన వాసుదేవ । నవనీతప్రియ దధిచోర వాసుదేవ
కృష్ణ కమలలోచన । గోపీలోల వనమాలి జయ ॥వాసు॥
7. నిత్య నిర్గుణ నిరంజన వాసుదేవ । అతిమధుర సుందర రూప వాసుదేవ
చారు చంద్రావతంస । చందనా లేపనాంగ ॥వాసు॥
8. ముక్తిదాయకా ముకుందా వాసుదేవ । యాదవేంద్ర యదుభూషణా వాసుదేవ
కేవల గోపాల । వనమాలి రమావల్లభ ॥వాసు॥
9. శ్రీవత్సలక్షణాంచిత వాసుదేవ । గోవత్సగణ సంవృత వాసుదేవ
దేవ గంధర్వసేవిత । మునివందిత ఆనందిత ॥వాసు॥
10. భక్త మందార వరధీర వాసుదేవ । పరమానంద దివ్యసుందర వాసుదేవ
భవబంధన విమోచన । ద్వారకానాయక ॥వాసు॥
11. నీలమేఘశ్శరీర వాసుదేవ । జగన్మోహన గిరిధర వాసుదేవ
నవనీతచోర నర । నారాయణావతార ॥వాసు॥
12. నవ నవనీత రసిక వాసుదేవ । అగణిత లోకనాయక వాసుదేవ
భవ్యయోగి భయవారకా । భక్తోద్ధారకా ॥వాసు॥
13. కస్తూరీ శోభితానన వాసుదేవ । కంజలోచన నిరంజన వాసుదేవ
పుణ్యశ్రవణ కీర్తన । పుష్కరేక్షణ పురాతన ॥వాసు॥
14. అనంత కళ్యాణ గుణ వాసుదేవ । సకల లోక శరణ్యా వాసుదేవ
పూతనా జీవితహర । వామన సనాతనా ॥వాసు॥
15. అనాది బ్రహ్మచారీ వాసుదేవ । నరకాంతక మురారీ వాసుదేవ
ముష్టికాసుర చాణూర । మల్లయుద్ధ విశారద ॥వాసు॥
16. కంసారి సంసారవైరి వాసుదేవ । బృందావనాంత సంచారీ వాసుదేవ
జలక్రీడా సమాసక్త గోపీవస్త్రాపహారక ॥వాసు॥
17. పన్నగాశన వాZహన వాసుదేవ । బర్హిబర్హావతంసకా వాసుదేవ
కాళీయఫణి మాణిక్య । రంజిత పదారవింద ॥వాసు॥
18. ఓంకార స్వరూప వాసుదేవ । నళినిదళలోచన వాసుదేవ
మోహన మురళీధర । జయ గోవర్ధనధర ॥వాసు॥
19. భక్తవర ప్రహ్లాద వరద వాసుదేవ । గదా పద్మశంఖ చక్రధర వాసుదేవ
వశిష్ఠ వామదేవ । శుక శౌనక వందిత ॥వాసు॥
20. తేజోమయ నిరంజన వాసుదేవ । వాజసన వసుప్రద వాసుదేవ
సురానంద సువర్ణ । సుతప పూతాత్మా ॥వాసు॥
21. దేవేంద్ర దురతిక్రమ వాసుదేవ । వారుణ సంకర్షణ వాసుదేవ

యదుపతి యజ్ఞపతి । భూతపతి భూపతి ॥వాసు॥

22. పరాత్పర పరాకాశ వాసుదేవ । చిదానంద చిదాకాశ వాసుదేవ
చిన్మయ అమృతమయ । చరాZ చరమయ ॥వాసు॥

23. భక్త భక్త ఉరచందన వాసుదేవ । వాసవాది మునివందిత వాసుదేవ
అవధూతేంద్ర సేవత । సంతత ఆనందిత ॥వాసు॥

## 153

## మధురాష్టకం

1. అధరం మధురం వదనం మధురం
నయనం మధురం హసితం మధురమ్
హృదయం మధురం గమనం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్

2. వచనం మధురం చరింతం మధురం
వసనం మధురం వలితం మధురమ్,
చలితం మధురం భ్రమితం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్

3. వేణుర్మ్ధురో రేణుర్మ్ధురః
పాణిర్మ్ధురౌ పాదౌ మధురౌ
నృత్యం మధురం సఖ్యం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్

4. గీతం మధురం పీతం మధురం
ముక్తం మధురం తిలకం మధురం
రూపం మధురం తిలకం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్

5. కరణం మధురం తరణం మధురం
హరణం మధురం రమణం మధురమ్
వమితం మధురం శమితం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్

6. గుంజా మధురా మాలా మధురా
యమునా మధురా వీచీ మధురా
సలిలం మధురం కమలం మధురం

మధురాధిపతే రఖిలం మధురమ్

7. గోపీ మధురా లీలా మధురా

యుక్తం మధురం భుక్తం మధురమ్

ఇష్టం మధురం శిష్టం మధురం

మధురాధిపతే రఖిలం మధురమ్

8. గోపా మధురా గావో మధురా

యష్టిర్మధురా సృష్టిర్మధురా

దళితం మధురం ఫలితం మధురం

మధురాధిపతే రఖిలం మధురమ్

రాధాకృష్ణ రాసలీల మధుర మధురహో

రాధాకృష్ణ రాసలీల మధుర మధురహో ॥

## 154

నామం॥ కృష్ణా కృష్ణా గోపాలా - జనార్దనా

వాసుదేవా ముకుందా - దామోదరా

రాధేకృష్ణా - గోపాలకృష్ణా

గోపాల గోవింద - పాహిముకుందా ॥

## 155

నామం ॥ బాలముకుందా - జై నందలాలా

కృష్ణకన్హయ్యా - జై గోపాలా

## 156

నందారే నంద బాలుడే - నందారే నంద బాలుడే

1. కాళీయ పడగలపైన - హోయ్ హోయ్

కథకళి చేసినాడు -

కంసుణ్ణి పరిమార్చినాడు -

ధర్మాన్ని కాపాడినాడు -

2. రేపల్లెవాడలలోన -

గోపికలతోకూడినోడు -

పాలుపెరుగులుత్రాగినాడు -

లోకాలనిచూపినాడు -

3. నల్ల నల్లనివాడు -
నామాలు గలవాడు -
వెన్న ముద్దల తిన్నోడు -
ఆల మందలు కాచినోడు -

4. నూరు తప్పులు సైసినోడు -
నూటొక్కటి సైసనోడు -
శిశుపాలుని వధియించినాడు -
శివాలెత్తి ఊగినాడు -
నందారే నందాబాలుడే - నందారే నందా బాలుడే॥

శ్రీకృష్ణ చైతన్య ప్రభు, నిత్యానంద, శ్రీ అద్వైత గదాధర
శ్రీ వాసాది, గౌర భక్త వృంద్ కీ జై ॥

## 157

యమునా కళ్యాణి

కుందరదన । గోవింద ముకుందా ।
నంద నందనా । నయనానందా ।
సుందర గోప వధూజన బృందా ।
వందిత । వేణు రచిత మకరందా । ॥కుంద॥

1. కాళీయ ఫణి ఫణ ఘట్టన లోలా ।
కేళీ మధు ప్రముదిత వ్రజ బాలా ।
వ్యాళ విశ్రుత మధుర గాన శీలా ।
తాళనేమి నయ నర్తన లీలా । ॥కుంద॥

2. పావన బృందావన సంచారీ
పాలిత నతజన హృదయ విహారీ ।
పరమ పురుష గోవర్ధన ధారీ ।
బాలకృష్ణ భవబంధ విదారీ । ॥కుంద॥

3. మంగళ తులసీ మాలా భరణా ।
మధుసూదన సురవందిత చరణా ।
కరుణామృత భరితాంతః కరణా ।
సరసిజ నాయనా । సంకట హరణా । ॥కుంద॥

## 158

### భీమ్ పలాస్

గోవింద మాధవ మధుసూదనా।
గోపాల రాధా మన మోహనా॥ ॥గోవింద॥

1. ఘనశ్యామ సుందర వంశీధరా
మీరామనోహర నటనాగరా ॥గోవింద॥

2. యదువంశ సాగర రజనీకరా।
గోవర్థనోద్ధర గోపీవరా।
కాళీయ విషహర కరుణాకర।
కంసాది దానవ గర్వాహరా॥ ॥గోవింద॥

3. జగతికి నీరాక జ్ఞానోదయం।
బృందావనం లో చంద్రోదయం।
భక్త జనులకది భాగ్యోదయం
మానవాళికది మహోదయం ॥గోవింద॥

## 159

నంద నందనా। ఆనంద వర్ధనా।
మందర గిరిధారి। కోటి మదన మోహనా।
గోవర్థన ధరా। గోప గోపికా మనోహరా। ॥నంద॥

1. శ్యామసుందరా। నీకు సాటి ఎవరురా।
నా మదిలో నిలిచి సదా నాట్యమాడరా।
కాళియాహి గర్వహరణ।
కౌస్తుభ మాలా భరణా॥ ॥నంద॥

2. విశ్వ మందిరా। నన్ను వీడబోకురా। నిన్ను వీడబోనురా।
వేణుగానలోల పరుల వేడబోనురా।
నీవులేని జీవితాలు రేవులేని నావలురా।
దరిచేరలేని నావలురా
చుక్కాని లేని నావలురా ॥నంద॥

కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ జై జై
కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ జై జై

కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ జై జై
రారాకృష్ణ రాధా కృష్ణ బాలకృష్ణ జైజై ॥నంద॥

## 160

నా మనో నాథా మురళీధర।
మొరవినరా। ప్రభూ
నీ పాద దాసిని గానా ప్రభూ। నీ దయ రాదా ............... ॥నా॥
1. నీ కొరకై ఈ లోకము రోసి
నిలిచెను రాధ।
నిందలెన్నో మోసెను కాదా।
ఆ సాహస మింతైనా నాలో లేదు కదా।
ఏమీ చేతకాని అవివేకినని విడచెదవో
శ్రితావన బిరుదము నిలుపుకొనెదవో
భారము నీదే ॥నా॥
2. నీ మృదు పదము సోకిన రాయే
సుందరి ఆయె।
విషధరమ్మే గతవిషమాయే।
బృందావనమే స్వర్గముగా భువినాయే।
యీ నా మనసు కఠినమ్మే।
విషమయమే, అరణ్యమే
ఐనా నీ పద మానిన పోదా।
అది మారును కాదా
మనసే మారును కాదా ॥ ॥నా॥

## 161

### శివరంజని - ఖండతాళం

నిన్నడుగ నోరాడదయ్యా
ఎన్నరానివి తప్పులెన్నెన్నో చేసితిని
విన్న వించెద నన్ను కన్నయ్య కావుమని ॥నిన్న॥
1. సతిభ్రాంతి। సుతభ్రాంతి। జననీ జనకభ్రాంతి
పశుభ్రాంతి। రసభ్రాంతి। బంధుభ్రాంతి।

ఎంతనుభవించినా సుంత తరుగని భ్రాంతి
శాంతినొందగలేక వంతనొందిన గాని ॥నిన్న॥
2. ధనమదము । బలమదము । తరుణ ప్రాయపు మదము
భూపతిత్వపు మదము । రూప మదము ।
ఈ జగతి నాకెవరు ఎదురులేదను మదము
పొరల కనుగమ్మి నిను మరుగు చేసిన గాని ॥నిన్న॥
3. ఇంత దొరకినను మరింత వలెనను ఆశ।
ఎంత దొరకిన తరగనంత ఆశ।
అంతులేని సుఖాలు అనుభవింపగ ఆశ।
గొంతెమ్మ కోరికలు గొంతుమూసిన గాని
(శ్రీ పురందర దాసు కన్నడ కీర్తనకు అనువాదము)

## 162

పద్మనాభ పురుషోత్తమ ।
పరమాత్మ సనాతనా ।
వాసుదేవ దామోదర ।
వైకుంఠ నికేతనా ॥ ॥పద్మ॥
1. కమల నయన గరుడ గమన
కరివరదా కలుష హరణ ।
కేశి మధన కంస నిధన ।
కేశవ హరి - వామనా ॥ ॥పద్మ॥
2. మాధవ, గోవింద, విష్ణు ।
మధుకైటభ మర్దనా ।
దానవ కుల మర్దనా ।
యాదవకుల వర్ధనా ॥ ॥పద్మ॥

## 163

మురళీధరా మురారీ । కరుణాంత రంగ శౌరీ ॥
1. కమనీయ కృష్ణ నామా । రమణీయ మేఘ శ్యామా
రమణీ జనాభి రామా । ॥మురళీ॥
2. యమునా తటీ విహారీ । యదువంశ నవకిశోరీ
మధురేశ మద విదారీ ।

గోపీ మనోపహారీ । గోవర్ధనాద్రి ధారీ
గోపాల మోదకారీ, గోవింద నిర్జితారీ ॥మురళీ॥

3. భక్త ప్రమోద దాయీ భవదూర శేష సాయీ
లోకత్రయీ విధాయీ । తనువూ, మనసూ, నీవేనోయీ దర్శన
మీగదోయీ
నినుగన్న నా కన్నుదోయి । నిజముగ ధన్యమోయి
ననుకావ రాగదోయి । నీదాన రాధనోయి ॥మురళీ॥

## 164

యమునా నది వంపుల గలగలలో
క్రీడించే పడుచుల కిలకిలలో
తనువులు ముంచెత్తే పులకలలో
మోహన కృష్ణుని మృదు మురళి
మన మురళీకృష్ణుని మధుమురళి ॥యమునా॥

1. పచ్చని చేలూ, విచ్చిన పూలూ
పతికౌగిట మలగిన జవరాలూ
పచ్చిక మేసే పశుల మందలూ
తలలూచే కృష్ణుని మురళి ॥మోహన॥

2. గోవుల గాచే గోపాలకులూ
ముక్త సంగులగు ముని శ్రేష్ఠులూ
చల్లలమ్మ జను గొల్ల వనితలూ
చిందులు ద్రొక్కే చిన్మురళి ॥మోహన॥

3. మడిదున్నే కర్షకుడి హలాన్నీ
విధి లిఖియించే నలువ కలాన్నీ
ప్రళయ శివుడి చేతి త్రిశూలాన్నీ
ఠక్కున నిలిపే ట్రిక్ మురళీ ।
చక్కగ నడిపేది మురళీ ।
వడి వడి నడిపేది మురళీ
ఎడ ఎడ నిలిపేదీ మురళీ ॥మోహన॥

4 పతిపద సేవా రతయౌ సతినే
ఘన వల్లించే ముని వటువులనే

నిరవధిగా పరువిడు కాలాన్నే
మైమరిపించేదీ మురళీ ॥మోహన॥

5. కలిమి లేములూ చెలుములు పగలూ
సుఖదుఃఖాలూ జపమూ ముదిమీ
రాతిరి పవలూ గీమూ బయలూ
ఏకం చేసేదీ మురళీ ॥

6. మందారంలో మకరందాన్నీ
కోకిల పాటలో తీయదనాన్నీ
మామిడి ఫలముల మధుర రసాన్నీ
వెగటనిపించేదీ మురళి ॥మోహన॥

7. మామిడినలమిన మాధవిలతకు
కృష్ణుని కౌగిట కరగిన రాధకు
బృందను సందిట గొను రేరాణికి
మోహము నించినదీ మురళి
విరహము పెంచినదీ మురళి ॥మోహన॥

## 165

వంశీ మోహనా। తగునా శోధనా।
ఈ తనువూ మనసూ నీవైనిండిన
నీ రాధ గానా.......... ॥వంశీ॥

1. కన్నయ్యా నీ తెన్నులు కనికని
కన్నులు కాయలు కాచినవే
కనులారా నిను కానక నాకొక
క్షణమే యుగమై తోచినదే
రారా। యదువీరా।
సుకుమారా। చిత్తచోరా ॥ ॥వంశీ॥

2. నీ చిరునవ్వుల వెన్నెల జల్లులు
కురిసిన నామది మురిసినదే
శ్యమల దేహము ఆమని చాటై
నా మది మబ్బులు కమ్మినదే
రారా!యదువీరా !

సుకుమారా! చిత్తచోరా ॥వంశీ॥

## 166

హేఘనశ్యామ, రాధే ఘనశ్యామ
బృందావన ధామ, హే బృందావన ధామ ॥ ॥హే॥

1. ఏ విద్య లేని వారు, నీవే శరణన్నవారు ।
పావనులైనారు, గోవులు, గోపులు, గోపీ మణులు ॥హే॥

2. ఈ సృష్టికి కర్తవు నీవే
ఈడులేని భర్తవు నీవే
కర్తవు, భర్తవు, హర్తవు అయినా
కలుషములంటని సాక్షివి నీవే ॥హే॥

3. వెన్నంటే తిన్నావనుకో
మన్నెందుకు తిన్నావంటే
వెన్నా మన్నూ హుళక్కి లేవోయ్ ।
ఉన్నది నేనే అన్నావంట ॥హే॥

# శ్రీ జయదేవ అష్టపదులు

## 167

### జయ జగదీశ హరే

1. ప్రళయ పయోధి జలే ధృత వానసి వేదం
విహిత విహిత్ర చరిత్ర మఖేదమ్
కేశవ! ధృత మీన శరీర! జయ జగధీశ హరే ॥

2. క్షితి రతి విపులతరే తవ తిష్టతి పృష్టే
ధరణీ ధరణ కిణ చక్ర గరిష్టే
కేశవ! ధృత కచ్ఛపరూప! జయ జగదీశ హరే ॥

3. వసతి దిశిన శిఖరే ధరణీ తవ లగ్నా
శశిని కళఙ్కలేవ నిమగ్నా
కేశవ! ధృతసూకరరూపా! జయ జగదీశ హరే ॥

4. తవ కర కమలే నఖ మద్భుత శృఙ్గం
దళిత హిరణ్య కశిపు వర భృఙ్గమ్
కేశవ! ధృతనరహరిరూపా! జయ జగదీశ హరే ॥

5. ఛలయసి విక్రమణే బలి మద్భుత వామన!
పద నఖ నీర జనిత జన పావన !
కేశవ! ధృతవామన రూపా! జయ జగదీశ హరే ॥

6. క్షత్రియ రుధిరమయే జగదపగత పాపం
స్నపయసి శమిత భవతాపం
కేశవ! ధృతభృగుపతిరూపా! జయ జగదీశ హరే ॥

7. వితరసి దిక్షు రణే దిక్పతి కమనీయం
దశముఖ మౌళి బలిం రమణీయం
కేశవ! ధృతరామశరీరా! జయ జగదీశ హరే ॥

8. వహసి వపుషి విశదే వసనం జలదాభమ్
హల హతి భీతిమిళిత యమునాభమ్
కేశవ! ధృతహలధరరూపా! జయ జగదీశ హరే ॥

9. నిన్దసి యజ్ఞ విధే రహహ శృతి జాతం
సదయ హృదయ దర్శిత పశు ఘాతమ్
కేశవ! ధృతబుద్ధ శరీరా! జయ జగధీశ హరే ॥

10. మ్లేచ్ఛ నివహ నిధనే కలయసి కరవాలం
ధూమకేతుమివ కిమపి కరవాలమ్
కేశవ! ధృతకల్కి శరీరా! జయ జగధీశ హరే ॥

11. శ్రీజయదేవ కవేరిద ముదిత ముదారం
శ్రుణు శుభదం సుఖదంభవసారమ్
కేశవ! ధృతదశవిధ రూపా! జయ జగధీశ హరే ॥

## 168

## చందన చర్చిత

చందన చర్చిత నీల కళేబర పీత వసన వనమాలీ
కేళీ చలన్మణి కుండల మండిత గండ యుగస్మిత శాలీ
హరిరిహ ముగ్ధవధూనికరే విలాసిని విలసిత కేళిపరే ॥చందన॥

1. పీనపయోధర భారభరేణ హరిం పరిరభ్యసరాగమ్
గోపవధూరను గాయతి కాచి దుదఞ్చిత పంచమ రాగం ॥చందన॥

2. కాzపి విలాస విలోల విలోచన ఖేలన జనిత మనోజమ్
ధ్యాయతి ముగ్ధ వధూరధికం మధుసూదన వదన సరోజం ॥చందన॥

3. కాz పి కపోలతలే మిళితా లపితుం కమపి శ్రుతి మూలే
కాz పి చుచుమ్బ నితంబవతీ దయితం పులకైరనుకూలే ॥చందన॥
4. కేళికళా కుతుకేన చ కాచి దముం యమునా జలకూలే
మంజుల వంజుల కుంజగతం విచకర్ష కరేణ దుకూలే ॥చందన॥
5. కరతల తాళ తరళ వలయా వళి కలిత కలస్వన వంశే
రాసరసే సహ నృత్యపర హరిణా యువతిః ప్రశశంసే॥చందన॥
6. శ్లిష్యతి కామపి చుంబతి కామపి రమయతి కామపి రామాం
పశ్యతి సస్మిత చారుపరామపరా మనుగచ్ఛతి వామాం॥చందన॥
7. శ్రీజయదేవ భణిత మిద మద్భుత కేశవ కేళి రహస్యమ్
బృందావన విపినే లలితం వితనోతు శుభానియశస్యమ్॥చందన॥

## 169

## రాసే హరిమివ విహిత విలాసం

1. సంచర దధర సుధా మధుర ధ్వని ముఖరిత మోహన వంశమ్
చలిత దృగంచల చంచల మౌలి కపోల విలోల వతంసమ్
రాసే హరి మిహ విహిత విలాసం
స్మరతి మనో మమ కృత పరిహాసమ్
2. చంద్రక చారు మయూర శిఖండ కమండల వలయిత కేశమ్
ప్రచుర పురందర ధనురనురంజిత మేదుర ముదిర సువేశమ్॥రాసే॥
3. గోప కదంబ నితంబవతీ ముఖ చుంబన లంభితలోభం
బంధు జీవ మధురాధర పల్లవ కలిత దరస్మిత శోభం ॥రాసే॥
4. విపుల పులక భుజ పల్లవ వలయిత వల్లవ యువతి సహస్రం
కర చరణోరసి మణిగణ భూషణ కిరణ విభిన్నతమిస్రమ్॥రాసే॥
5. జలద పటల చల దిందు వినిందక చందన బిందు లలాటం
పీన పయోధర పరిసర మర్దన నిర్దయ హృదయ కవాటమ్॥రాసే॥
6. మణిమయ మకర మనోహర కుండల మండిత గండ ముదారం
పీతవసన మనుగత ముని మనుజ సురాసుర వర పరివారమ్॥రాసే॥
7. విశ కదంబతలే మిళితం కలి కలుష భయం శమయంతమ్
మామపి కిమపి తరంగ దనంగ దృశా మనసా రమయంతమ్॥రాసే॥
8 శ్రీయదేవ భణిత మతి సుందర మోహన మధురిపు రూపం
హరిచరణ స్మరణం ప్రతి సంప్రతి పుణ్యవతామనురూపం॥రాసే॥

## 170
### సఖి! కేశిమదన ముదారం

1. నిభృత నికుంజ గృహ్యం గతయా నిశి రహసి నిలీయ వసంతం
చకిత విలోకిత సకల దిశా రతి రభస భరేణ హసంతం
సఖి! హే కేశిమథనముదారం
రమయ మయాసహ మదన మనోరథ భావితయా సవికారం
2. ప్రథమ సమాగమ లజ్జితయా పటు చాటు శతైరనుకూలం
మృదు మధుర స్మిత భాషితయా శిథిలీకృత జఘన దుకూలం॥సఖి॥
3. కిసలయ శయన నివేశితయా చిర మురసి మమైవ శయానం
కృత పరిరంభణ చుంబనయా పరిరభ్య కృతాధర పానమ్॥సఖి॥
4. అలస నిమీలిత లోచన యా పులకావలి లలిత కపోలం
శ్రమజల సకల కళేబరయా వర మదన మదాదతి లోలమ్॥సఖి॥
5. కోకిల కలరవ కూజితయా జిత మనసిజ తంత్రవిచారం
శ్లథ కుసుమాకుల కుంతలయానఖ లిఖిత ఘన స్తనభారమ్॥సఖి॥
6 .చరణ రణిత మణి నూపురయా పరిపూరిత సురత వితానం
ముఖఱ విశృంఖల మేఖలయా సకచగ్రహ చుంబన దానమ్॥సఖి॥
7. రతిసుఖ సమయ రసాలసయాదర ముకుళిత నయన సరోజం
నిస్సహ నిపతిత తనులతయా మధుసూదనముదితమనోజమ్॥సఖి॥
8. శ్రీజయదేవ భణిత మిద మతిశయ మధురిపు నిధువన శీలమ్
సుముఖత్కంఠిత గోపవధూ కథితల వితనోతు సలీలమ్॥సఖి॥

## 171
### సా విరహే తవదీనా

*శ్లో॥ మేఘైర్మేదుర మమ్బరం వనభువ శ్యామాస్తమాలద్రుమైః*
*సక్తంభీరురయం త్వమేవ తదిమం రాధే! గృహం ప్రాపయ*
*ఇత్థం నంద నిదేశత శ్చలితయోః ప్రత్యధ్వ కుంజద్రుమం*
*రాధామాధవ యోర్జయంతియమునాకూలేరహః కేళయః*

సా విరహే తవదీనా రాధా ॥సా॥
1. నిందతి చందన మిందు కిరణమను విందతి ఖేద మధీరమ్

వ్యా' నిలయ మిళనేన గరళమివ కలయతి మలయ సమీరమ్
మాధవ మనసిజ విశిఖ భయాదివ భావనయా త్వయిలీనా॥సా॥

2. అవిరళ నిపతిత మదన శరాదివ భవద వనాయ విశాలమ్
స్వహృదయ మర్మణి వర్మ కరోతి సజల నళినీదళ జాలమ్॥సా॥

3. కుసుమ విశిఖ శర తల్ప మనల్ప విలాస కలా కమనీయమ్
వ్రతమివ తవ పరిరంభ సుఖాయ కరోతి కుసుమశయనీయమ్॥సా॥

4. వహతిచ పలిత విలోచన జలధర మానస కమల ముదారమ్
విధుమివ వికట విధుంతుద దంత ధళన గలితామృత ధారమ్॥సా॥

5 విలిఖతి రహసి కురంగ మదేన భవంత మసమశరభూతమ్
ప్రణమతి మకర మధో వినిధాయ కరే చ శరం నవ చూతమ్॥సా॥

6. ధ్యానలయేన పురః పరికల్ప్య భవంత మతీవ దురాపమ్
విలపతి హసతి విషీదతి రోదితి చంచతి ముంచతి చాపమ్॥సా॥

7. ప్రతి పద మిదమపి నిగదతి మాధవ! తవ చరణే పతితాz హం
త్వయి విముఖే మయి సపది సుధానిధి రపితనుతేz తనుదాహం॥సా॥

8. శ్రీజయదేవ భణిత మిద మధికం యది మనసా నటనీయం
హరి విరహాకుల వల్లవయువతి సఖీ వచనం పఠనీయమ్॥సా॥

## 172

## రాధికా కృష్ణా రాధికా

రాధికా కృష్ణా రాధికా! తవ విరహే కేశవా॥

1. స్తన వినిహిత మపి హార ముదారమ్
సా మనుతే కృశతన రివ భారమ్
సరసమసృణ మపి మలయజ పంకమ్
పశ్యతి విషమివ వపుషి సశంకమ్ ॥రాధికా॥

2. శ్వసిత పవన మనుపమ పరిణాహమ్
మదనదహన మివ వహతి సదాహమ్
దిశి దిశి కిరతి సజల కణజాలమ్
నయన నళిన మివ విగళిత నాళమ్ ॥రాధికా॥

3. నయన విషయ మపి కిసలయ తల్పమ్
కలయతి విహిత హుతాశన కల్పమ్
త్యజతి న పాణితలేన కపోలమ్

బాలశశిన మివ సాయమలోలమ్ ॥రాధికా॥

4. హరిరితి హరిరితి జపతి సకామమ్
విరహ విహిత మరణేన నికామం
శ్రీ జయదేవ భణిత మితి గీతం
సుఖయతు కేశవ పదముపనీతమ్
రాధికాకృష్ణ ! రాధికా
రాధికా తవ విర హే కేశవ ! ॥కేశవ॥

## 173

ధీర సమీరే యమునా తీరే - వసతివనే వనమాలి
గోపీ పీన పయోధర మర్దన - చంచలకర యుగశాలి

1. రతిసుఖసారే గతి మభిసారే మదన మనోహర వేశం
నకురునితంబిని ! గమన విళంబన మనుసరతం హృదయేశం ॥ధీర॥

2. నామసమేతం కృతసంకేతం వాదయతే మృదువేణుం
బహుమనుతే ననుతే తనుసంగత పవన చలితమపిరేణుం ॥ధీర॥

3. పతతి పతత్రే విచలచి పత్రే శంకిత భవదుపయానమ్
రచయతి శయనం స చకిత నయనం పశ్యతి తవ పంథానమ్ ॥ధీర॥

4. ముఖర మధీరం త్యజ మంజీరం రిపుమివ కేళిషులోలం
చల సఖి ! కుంజం స తిమిరపుంజం శీలయ నీలనిచోలమ్ ॥ధీర॥

5. ఉరసి మురారే రుపహిత హారే ఘన ఇవ తరళ బలాకే
తటి దివ పీతే ! రతి విపరీతే రాజసి సుకృత విపాకే ॥ధీర॥

6. విగళిత వసనం పరిహృత రసనం ఘటయ జఘన మపి ధానం
కిసలయ శయనే పంకజ నయనే ! నిధి మివ హర్షనిదానమ్ ॥ధీర॥

7. హరిరభిమానీ రజనిరిదానీ మియమపి యాతి విరామం
కురు మమ వచనం సత్వర రచనం పూరయ మధురిపు కామం ॥ధీర॥

8. శ్రీ జయదేవే కృత హరిసేవే భణతి పరమ రమణీమయ్
ప్రముదిత హృదయం హరిమతి సదయం నమత సుకృత కమనీయమ్ ॥ధీర॥

## 174

### నాధ హరే జగన్నాధ హరే

1. పశ్యతి దిశిదిశి రహసి భవంతం
త్వదధర మధుర మధూని పిబంతమ్

నాథ ! హరే ! జగన్నాథ ! హరే !
సీదతి రాధా వాసగృహే
2. త్వదభిసరణ రభసేన వలంతీ
పతతి పదాని కియంతి చలంతీ ॥నాథ॥
3. విహిత విశద స కిసలయ వలయా
జీవతి పర మిహ తవ రతికలయా ॥నాథ॥
4. ముహు రవలోకిత మండనలీలా
మధురిపు రహ మితి భావనశీలా ॥నాథ॥
5. త్వరిత ముపైతి న కథ మభిసారమ్
హరిరితి వదతి సఖీ మనువారమ్ ॥నాథ॥
6. శ్లిష్యతి చుంబతి జలధరకల్పమ్
హరి రుపగత ఇతి తిమిర మనల్పమ్ ॥నాథ॥
7. భవతి విలంబిని విగళిత లజ్జా
విలపతి రోదితి వాసక సజ్జా ॥నాథ॥
8. శ్రీ జయదేవకవే రిద ముదితమ్
రసికజనం తనుతా మతిముదితమ్ ॥నాథ॥

## 175

## కాZపి మధురిపుణా

1. స్మర సమరోచిత విరచిత వేశా
గళితకుసుమదరవిలుళితకేశా
కాZపి మధుతరిపుణా
విలసతి యువతి రత్యధికగుణా ॥కాZపి॥
2. హరి పరిరంభణ వలిత వికారా
కుచకలశోపరి తరళిత హారా ॥కాZపి॥
3. విచల దలక లలితానన చంద్రా
తదధర పాన రభస కృత తంద్రా ॥కాZపి॥
4. చంచల కుండల దలిత కపోలా
ముఖరిత రశన జఘున గతిలోలా ॥కాZపి॥
5. దయిత దవిలోకిత లజ్జిత హసితా
బహువిధ కూజిత రతి రస రసితా ॥కాZపి॥

6. విపుల పులక పృథు వేపథు భంగా
శ్వసిత నిమీలిత వికస దనంగా ॥కాZపి॥
7. శ్రమజల కణభర సుభగ శరీరా
పరిపతితోరసి రతిరణధీరా ॥కాZపి॥
8. శ్రీ జయదేవ భణిత హరి రమితమ్
కలికలుషం జనయతు పరిశమితమ్ ॥కాZపి॥

## 176

## రమతే యమునా పులినవనే

1. సముదిత మదనే రమణీవదనే చుంబన లలితాధరే
మృగమదతిలకం లిఖతి సపులకం మృగ మివ రజనీకరే
రమతే యమునా పులిన వనే విజయీ మురారి రధునా
2. ఘన చయ రుచిరే రచయతి చికురే తరళిత తరుణాననే
కురవక కుసుమం చపలా సుషమం రతిపతి మృగకాననే ॥రమతే॥
3. ఘటయతి సుఘనే కుచయుగ గగనే మృగమద రుచి రూషితే
మణివర మమలం తారక పటలం నఖ పద శశిభూషితే ॥రమతే॥
4. జిత బిసశకలే మృదు భుజయుగళే కరతల నళినీదళే
మరకత వలయం మధుకర నిలయం వితరతి హిమశీతలే ॥రమతే॥
5. రతిగృహ జఘనే విపులాపఘనే మనసిజ కనకాసనే
మణిమయ రశనం తోరణ హసనం వికిరతి కృతవాసనే ॥రమతే॥
6. చరణ కిసలయే కమాలా నిలయే నఖమణి గణపూజితే
బహి రపవరణం యావక భరణం జనయతి హృది యోజితే॥రమతే॥
7. రమయతి సుదృశం కామపి సుభృశం ఖలహలధరసోదరే
కిమఫల మవసం చిర మిహ విరసం వద సఖి ! విటపోదరే ॥రమతే॥
8. ఇహ రసభణనే కృతహరిగుణనే మధురిపుపదసేవకే
కలియుగచరితం న వసతు దురితం కవినృపజయదేవకే ॥రమతే॥

## 177

## యా రమితా వనమాలినా

1. అనిల తరళ కువలయ నయనేన
తపతిన సా కిసలయశయనేన
సఖి! యా రమితా వనమాలినా

2. వికసిత సరసిజ లలిత ముఖేన
స్ఫుటతి నసా మనసిజ విశిఖేన ॥సఖీ॥
3. అమృత మధుర మృదుతర వచనేన
జ్వలతిన సా మలయజ పవనేన ॥సఖీ॥
4. స్థల జలరుహ రుచికర చరణేన
లుఠతిన సా హిమకర కిరణేన ॥సఖీ॥
5. సజల జలద సముదయ రుచిరేణ
దళతిన సా హృది విరహభరేణ ॥సఖీ॥
6. కనక నికష రుచిశుచి వసనేన
శ్వసితి న సా  పరిజన హసనేన ॥సఖీ॥
7. సకల భువన జనవర తరుణేన
వహతి న సా రుజ మతి కరుణేన ॥సఖీ॥
8. శ్రీజయదేవ భణిత వచనేన
ప్రవిశతు హరి రపి హృదయ మనేన ॥సఖీ॥

## 178

## ప్రియే ! చారుశీలే

1. వదసి యది కించి దపి దంతరుచి కౌముదీ
హరతిదర తిమిర మతి  ఘోరమ్
స్ఫుర దధర శీధవే తవ వదన చంద్రమా
రోచయతు లోచన చకోరమ్
ప్రియే! చారుశీలే! ప్రియే! చారుశీలే!
ముంచ మయి మాన మనిదానం
సపది మదనానలో దహతి  మను మానసం
దేహి ముఖకమల మధుపానం ॥ప్రియే॥
2. సత్యమేవాసి యది సుదతి! మయికోపినీ
దేహి ఖర నఖర శరఘాతం
ఘటయ భుజబంధనం జనయ రద  ఖండనం
యేన వా భవతి సుఖజాతం ॥ప్రియే॥
3. త్వమసి మమ భూషణం త్వమసి మమ జీవనం
త్వమసి మమ భవజలధి రత్నమ్

భవతు భవతీహ మయి సతత మనురోధినీ
తత్ర మమ హృదయ మతి యత్నం ॥ప్రియే॥

4. నీల నళినాభమపి తన్వి! తవ లోచనమ్
ధారయతి కోకనదరూపమ్
కుసుమ శరబాణ భావేన యది రంజయసి
కృష్ణమిద మేతదనురూపం ॥ప్రియే॥

5. స్ఫురతు కుచకుంభయో రుపరి మణిమంజరీ
రంజయతు తవ హృదయ దేశమ్
రసతు రశనాz పి తవ ఘన జఘన మండలే
ఘోషయతు మన్మధ నిదేశమ్ ॥ప్రియే॥

6. స్థల కమల గంజనం మమ హృదయ రంజనం
జనిత రతి రంగ పరభాగమ్
భనమ సృణ వాణి! కరవాణి చరణ ద్వయమ్
సరస పద లక్తక సరాగమ్ ॥ప్రియే॥

7. స్మర గరళ ఖండనం మమశిరసి మండనం
దేహి పద పల్లవ ముదారమ్
జ్వలతి మయి దారుణో మదన కదనానలో
హరతు తదుపాహిత వికారమ్ ॥ప్రియే॥

8. ఇతి చటుల చారు పటు దారు మురవైరిణో
రాధికా మధి వచన జాతమ్
జయతి జయదేవకవిభారతీ భూషితమ్
మానినీ జన జనిత శాతమ్ ॥ప్రియే।

## 179

## ప్రవిశ రాధే

శ్లో॥ *యది హరి స్మరణే సరసం మనో*
*యది విలాసకలా సుకుతూహలం*
*మధుర కోమల కాంత పదావళీం*
*శ్రుణు తదా జయదేవ సరస్వతీమ్ ॥*

1. మంజుతర కుంజతల కేళిసదనే
ఇహవిలస రతిరభస హసిత వదనే
నవభవ దశోకదళ శయనసారే ఇహవిలస కుచకలశ తరళహారే
ప్రవిశరాధే ! మాధవ సమీప మిహ కురు మురారే మంగళ శతాని

2. కుసుమచయ రచిత శుచి వాసగేహే
ఇహవిలస కుసుమ సుకుమార దేహే
చల మలయవన పవన సురభిశీతే
ఇహవిలస మదనశర నికరభీతే ॥ప్రవిశ రాధే॥

3. వితత బహువల్లి నవపల్లవ ఘనే
ఇహవలస పీనకుచ కుంభజఘనే
మధుముదిత మధుపకుల కలితరావే
ఇహవిలస కుసుమశర సరసభావే ॥ప్రవిశ రాధే॥

4. మధు తరళ పిక నికర నినద ముఖరే
ఇహ విలస దశన రుచి రుచిర శిఖరే
విహిత పద్మావతీ సుఖసమాజే
భణతి జయదేవకవిరాజరాజే ॥ప్రవిశ రాధే॥

# శ్రీ నారాయణ తీర్థ తరంగాలు
## 180

ఆలోకయేశ్రీ బాలకృష్ణం - సఖి
ఆనంద సుందర తాండవ కృష్ణం

1. నవనీత ఖండ దధి చోర కృష్ణం - భక్త
భవపాశ బంధ మోచన కృష్ణం

2. నీలమేఘ శ్యామ సుందర కృష్ణం - నిత్య
నిర్మలానంద బోధ లక్షణ కృష్ణం

3. చరణ నిక్వణిత నూపుర కృష్ణం -కర
సంగత కనక కంకణ కృష్ణం

4. కింకిణీ జాల ఘన ఘణిత కృష్ణం - లోక
శంకిత తారావళి మౌక్తిక కృష్ణం

5. సుందర నాసా మౌక్తిక శోభిత కృష్ణం - నంద
నందన మఖండ విభూతి కృష్ణం
6. కంఠోపకంఠ శోభి కౌస్తుభ కృష్ణం - కలి
కల్మష తిమిర భాస్కర కృష్ణం
7. వంశనాద వినోద సుందర కృష్ణం - పరమ
హంసకుల శంసిత చరితకృష్ణం
8. గోవత్స బృంద పాలక కృష్ణం - కృత
గోపికా జాల ఖేలన కృష్ణం
9. నంద సునందాది వందత కృష్ణం - శ్రీ
నారాయణ తీర్థ వరద కృష్ణం

## 181

కలయ కళ్యాణి నారాయణాయ
బలభద్రాZ పరజాయ నారాయణాయ
1. సరసిజ నయనాయ సకలలోకహితాయ
నరలోక సంభవాయ నారాయణాయ
శరదిందు వదనాయ శత మన్మథ సమాయ
నిరవధి కరుణాయ నారాయణాయ
2. నందగోప సుతాయ నగరాజ ధీరాయ
సుందర చరణాయ నారాయణాయ
ఇందిర మందిరాయ ఈప్సిత ఫలదాయ
చందనాది గంధితాయ నారాయణాయ
3. గురుతర కరుణాయగోకుల భూషణాయ
పరిజన పాలనాయ నారాయణాయ
నిరుపమ సుందరాయ నీలమేఘ నిభాయ
పరమ పురుష లక్షణాయ నారాయణాయ
4. నవ పల్లవ కరాయ నవమణి భూషితాయ
కవిజన నాయకాయ నారాయణాయ
అవనీ వల్లభాయ ఆశ్రిత వత్సలాయ
శివ నారాయణ తీర్థ సంసేవితాయ

## 182

కృష్ణం కలయ సఖి సుందరం - బాల
కృష్ణం గతవిషయ తృష్ణం జగత్ప్రభ
విష్ణుం సురారిగణ జిష్ణుం సదా - బాల

1. నృత్యంత మిహముహు రత్యంత మపరమిత
భృత్యానుకూల మఖిల సత్యం సదా - బాల

2. ధీరం భవజలధి సారం సకలవేద
సారం సమస్త యోగి తారం సదా - బాల

3. శృంగార రస భర సంగీత సాహిత్య
గంగా లహరీ ఖేల సంగం సదా - బాల

4. రామేణ జగదభిరామేణ బలభద్ర
రామేణ సహావాప్త కామేన సదా - బాల

5. రాధారుణాధర సుధాపం సచ్చిదానంద
రూపం జగత్రయ భూపం సదా - బాల

6. దామోదర మఖిల కామకరం ఘన
శ్యామాకృతి మసుర భీమం సదా - బాల

7. అర్థం శిధిలీకృతానర్థం శ్రీనారాయణ
తీర్థ పరమ పురుషార్థం సదా - బాల

## 183

ప॥ గోవర్ధనగిరిధర గోవింద
గోకులపాలక పరమానంద

అ॥ప॥ శ్రీవత్సాంకిత శ్రీ కౌస్తుభధర
భావక భయహర పాహి ముకుంద

1. పురుహూత మఖవి ఘాత సుచతుర
పురుషోత్తమ పూరిత జగదుదర
మేరుభూరి ధైర్యాఘ విదూర
మీనకేతుశత కోటి శరీర

2. అమిత కళ్యాణగుణ అగణిత లీల
అపరిమితానంద ఘన నందబాల
శమిత దైత్యదంభ శాంత్యాదిమూల

విమలమానవృత్తి విలసితశాల

3. పహతోజగదండ కోటీ స్త వేదం
వరద కి మద్భుత మచలేంద్రవహనం
మహనీయకీర్తి మావహసిదేహి ముదం
మాఘవనం మద మపనయసి కథం

4. ఆనందామృత వారధి ఖేల
అలఘు పరాక్రమ అనుపమలీల
శ్రీనందాత్మజ శ్రితజనపాల
శ్రీకర కిసలయ లాలనలోల

5. పాటిత సురరిపు పాదపబృంద
పావన చరిత పరామృతకంద
నాట్యరసోత్కట నానాభరణ
నారాయణతీర్థార్చిత చరణ

## 184

బాలగోపాల మా ముద్ధర - కృష్ణ పరమ కళ్యాణ గుణాకర
నీరద నీల కళేబర కృష్ణ నిరుపమ కౌస్తుభ కంధర

1. నంద నందన భక్త చందన - సురబృందచితబహు వందన
మందస్మిత సుందరానన - కోటి మదనసుందర జగన్మోహన
ఇందిరామందిర - భక్త - సుందర హృదయారవింద
భృంగ భక్తి మకరంద - నందిత గోపికాబృంద
తాంతాహతధైదత్తత్తాం -తక్కతో ధిమ్మిణాంగిణతో ధిమ్మిరే -క
కతోధిమ్మిధిమికిట తో ధిమ్మిరే - తక్కతో ధిగిణాంగంగిణత్తోం
గధిర్గుడుదధిర్ఘుదుధత్తోంగ - తోధిగిణం గత్థిరుత్తోంగ - దధిర్గుఢు
దధికితకిటదధిగణతోం - బాల గో...

2. యజ్ఞాదికర్మ ఫల ప్రద - కృష్ణ యదుకులజాత సుఖ ప్రద
యజ్ఞ సంరక్షణ దీక్షిత - కృష్ణ యతిజన ముక్తిద సువ్రత
తాధైయ్యధైయత్తతా - కిటతకతధత్కిణ్ణం - తరికిట తరికిటధిమి
ధింధింధిమికిట - తోంగిటకిటత్తోంగతోంగిణ - కిణ కిణధరిదరి
కుంతకతక - ధిర్గుడుతకతకతధీర్గడుతక - గణపతి గురు శ్రీపతి
షణ్ముఖ - జయ జయ జయ - ఝుంతరికిటతకతత్తోంగిటతోంగి

- త్తకగిణదినుహతధిమితాతాధాం - తకధిర్గుడుతకదధిగిణతోం -
దినహతధిమితాతాధాం - తకధిర్గుడుతకదధిగిణతోం
చింతితజన చింతామణిగణ సంతత సుఖసంతానప్రద
మందరధర మంజుళమౌక్తిక నందితజన నందాత్మజ వర
బృందావన బృందారగణ వందితపద వసుదేవాత్మజ
జయ జయ జయ -ఝుంతరికిటతకతత్తోంగిటతోంగి త్తొకగిణదినహ
తధిమితాతాధాం - తకధిర్గుడుతకదధిగిణతోం - బాలగో...

## 185

బృహిముకుందేతి-
హేరసనే పాహిముకుందేతి॥

1. అక్రూర ప్రియ చక్ర ధరేతి
హంస నిరంజన కంస హరేతి॥
2. రాధా రమణ హరే రామేతి
రాజీవాక్ష ఘనాశ్యామేతి॥
3. కేశవ మాధవ గోవిందేతి
కృష్ణానంద సదానందేతి॥
4. అచ్యుత కృష్ణహరేరామేతి
హరి నారాయణ తీర్థ పరేతి॥

## 186

*శ్లో॥ బుద్ధ్యాది తత్త్వ పరచిహ్నిత గోపవేషమ్*
*సిద్ధాను భావితమ్ అశేష జగన్నివాసమ్*
*నాసాగ్ర లగ్న నవమౌక్తిక చంద్రబింబమ్*
*బింబాధరమ్ భవభయ ప్రశమమ్ నమామి*

1. మత్స్య కూర్మ వారాహ నరమృగ - వామనామర భార్గవ
కుత్సితారి విరామ దశరథ - రామ హలరామా భవ
కృష్ణా కృష్ణా - గోవిందా - మాధవా -మురారీ - శౌరీ
2. కృష్ణ కృష్ణ కృపా సముద్ర వితృష్ణ బుద్ధ గుణాకర
కృష్ణ కల్కి శరీర ఖలజన - కృంతనామర సుఖకర -కృష్ణ కృష్ణ
3. నిత్య శుద్ధ సుఖానుభూతి - నిరంజ నాఖిలరంజన
ప్రత్యగేక రసైక విగ్రహా - పరమపావన - కృష్ణ కృష్ణ

4. గోప గోపీ గోపనా వన - గూఢ పరతత్వాచ్యుత
తాపహర నారాయణ తీర్థసం - తారక విజయ గోపాలక - కృష్ణ కృష్ణ
(తాపహర నారాయణ తీర్థ సంతారకా గోపాలకా)

## 187

పద్యం॥ *అఖిల జగమ్ముల నరచేత ఆటలాడించు (నాడించు)*
*ఏటికందని బొమ్మలాటగాడు*
*ధర్మ సంస్థాపనార్థము ప్రభవించి*
*భవమెరుంగని మాయ బాటసారి*
*పదునారువేల గోపాంగనలనుగూడి*
*పాపంబెరుంగని బ్రహ్మచారి*
*గడియ తీరిక లేక కర్మిష్ఠుడై యుండి*
*రాగంబెరుంగని రాజయోగి*
*కరమునన్ వీర చక్రమ్ము కలిగియుండి*
*చక్రమంటని విజ్ఞాన చక్రవర్తి*
*విష్ణు భగవానుడగు ఆదివిష్ణు జిష్ణు*
*నితని సామాన్య నరుడని యెంచదగునే?*

పాహి పాహి జగన్మోహన కృష్ణ పరమానంద శ్రీకృష్ణ
దేవకి వసుదేవ నందన కృష్ణ - దివ్యసుందరశ్రీ కృష్ణ
1. నందయశోదానంద కృష్ణ - ఇందువదన శ్రీ కృష్ణ
కుందరదన కుటిలాలక కృష్ణ - మందస్మిత శ్రీకృష్ణ
2. కింకిణి రచిత ఘణంఘణ కృష్ణ - క్రీడాలోల శ్రీ కృష్ణ
కుంకుమ పంక విపంకిల కృష్ణ - గూఢ మహిమ శ్రీ కృష్ణ
3. చంచల ఝుళ ఝుళ నూపుర కృష్ణ - మంజుళ వేష శ్రీకృష్ణ
తరళిత కుండల మండిత కృష్ణ - తాండవలోల శ్రీ కృష్ణ
4. సాధు సాధు నటవేష కృష్ణ - సత్యసంధ శ్రీకృష్ణ
పాలితనారాయణ తీర్థ కృష్ణ - పరమపావన శ్రీ కృష్ణ

## 188

పూరయ మమకామం గోపాల - పూరయ మమకామం
వారం వారం వందనమస్తు తే - వారిజదళ నయన గోపాల

1. మన్యే త్వామిహ మాధవ దైవం
మాయా స్వీకృత మానుష భావం
ధన్యై రాదృత తత్త్వ స్వభావం
ధాతారం జగతా మతివిభవం

2. బృందావనచర బర్హావతంస
బద్ధ కుంజనవన బహుల విలాస
సాంద్రానంద సముద్గీర్ణ హాస
సంగత కేయూర సముదిత దాస

3. మత్స్య కూర్మాది దశ మహితావతార
మదనుగ్రహా దవ మదన గోపాల
వాత్సల్య పాలిత పరయోగి బృంద
వర నారాయణ తీర్థ వర్థిత మోద

## 189

ప॥ బాల గోపాల కృష్ణ పాహిమాంపాహి

అ.ప॥ నీల మేఘ శరీర నిత్యనందం దేహి

1. కలభసుందర గమన కస్తూరిశోభితానన
నళినదళాయత నయన నందనందన
మిళిత గోపవధూ జన మీనాంక కోటి మోహన
దళిత సంసారబంధన దారుణ వైరి నాశన

2. యజ్ఞ యజ్ఞ సంరక్షణ యాదవవంశాభరణ
యజ్ఞ ఫల వితరణ యతి జనశరణ
అజ్ఞానఘన సమీరణ అఖిలలోక కారణ
విజ్ఞనదళితావరణ వేదాంతవాక్య ప్రమాణ

3. వ్యత్యస్తపాదారవింద విశ్వవందిత ముకుంద
సత్యాఖండ బోధానంద సద్గుణ బృంద
ప్రత్యస్త మిత భేద కంద పాలిత నందసునంద
నిత్యద నారాయణ తీర్థ నిర్మలానంద గోవింద

## 190

ప॥ వీక్షేకదా దేవ దేవం గోపాలమూర్తిం

అ॥ప॥ సాక్షాన్మదనకోటి సౌందర్య భావం

1. ప్రకట మృగ మద తిలక రమణీయఫాలం
సకలగుణ సంపత్తి సహిత మురుఖేలం
2. బృందావనాంత భువి విశ్రుత విహారం
నందనందన మఖిల నందితాకారం
3. కాలమేఘ శరీర కలిత విద్యుద్వసనం
కేళీ కలా కుతుక కించిత్కుంచితాధరం
4. తధిమి ధిమికి ధిమీతి తాండవ విలోలం
సిద్ధజనవినుత ప్రసిద్ధతరశీలం
5. సరస మురళీ గీత రసామృత లహరీ
నిరత నారాయణ తీర్థ నిర్మల మనోహంసం

## 191

ప॥ శరణం భవ కరుణామయ కురు దీన దయాళో
కరుణఆరస వరుణాలయ కరిరాజ కృపాళో
అ॥ప॥ అధునా ఖలు విధినామయి సుధియా సురభరితం
మధుసూదన మధుసూదన హర మామక దురితం
1. వరనూపుర ధర సుందర కర శోభిత వలయ
సుర భూసుర భయవారక ధరణీధర కృపయా
త్వరయా హర భర మీశ్వర సురవర్య మదీయం
మధుసూదన మధుసూదన హర మామక దురితం
2. ఘృణి మండల మణికుండల ఫణి కుండల శయన
అణిమాది సుగుణ భూషణ మణిమంటప సదన
వినతాసుత ఘనవాహన మునిమానస భవన
మధుసూదన మధుసూదన హర మామక దురితం
3. అరిభీకర హలిసోదర పరిపూర్ణ సుఖాబ్ధే
నరకాంతక నరపాలక పరిపాలితజలధే
హరిసేవక శివనారాయణతీర్థ పరాత్మన్
మధుసూదన మధుసూదన హర మామక దురితం

## 192

కృష్ణా కృష్ణా శ్రీనికేతనా - కృష్ణా కృష్ణా శ్రితజనావనా
కృష్ణా కృష్ణా మధుసూదనా - కృష్ణా కృష్ణా హరిజనార్దనా

1. కృష్ణ కృష్ణ ఆదికారణా - కృష్ణా కృష్ణా అసురమారణా
కృష్ణ కృష్ణ అనంత ధారణా - కృష్ణా కృష్ణా అసురమారణా
2. కృష్ణ కృష్ణ కమలలోచనా - కృష్ణ కృష్ణ కాళీయమర్దనా
కృష్ణ కృష్ణ కలుషహారణా - కృష్ణ కృష్ణ కౌస్తుభధారణా
3. కృష్ణ కృష్ణ సత్యభాషణా - కృష్ణ కృష్ణ సంసార తారణా
కృష్ణ కృష్ణ సన్నుతావనా - కృష్ణ కృష్ణ సరసిజాననా
4. కృష్ణ కృష్ణ పద్మలోచనా - కృష్ణ కృష్ణ పరమపావనా
కృష్ణ కృష్ణ పాపభంజనా - కృష్ణ కృష్ణ పతితపావనా
5. కృష్ణ కృష్ణ మురళిధారణా - కృష్ణా కృష్ణా మురవిదారణా
కృష్ణ కృష్ణ మోహవారణా - కృష్ణ కృష్ణ మృదులభాషణా
6. కృష్ణ కృష్ణ రసరంజనా - కృష్ణ కృష్ణ రాగపోషణా
కృష్ణ కృష్ణ రాసజీవనా - కృష్ణ కృషారాధామోహనా
7. కృష్ణ కృష్ణ గోపపాలకా - కృష్ణ కృష్ణ గోపరిపాలకా
కృష్ణ కృష్ణ గోవర్ధనధారణా(కా) - కృష్ణ కృష్ణ గీతనాయకా

## 193

1. కృష్ణ ప్రేమమయీ రాధా - రాధా ప్రేమమయో హరిః
జీవనే నిధనే నిత్యం - రాధాకృష్ణౌగతిర్మమ ।
2. కృష్ణ ప్రాణమయీ రాధా - రాధా ప్రాణమయో హరిః
జీవనే నిధనే నిత్యం -రాధాకృష్ణౌగతిర్మమ ।
3. కృష్ణస్య ద్రవిణం రాధా - రాధాయా ద్రవిణం హరిః
జీవనే నిధనే నిత్యం - రాధాకృష్ణౌగతిర్మమ ।
4. కృష్ణ ద్రవమయీ రాధా - రాధాద్రవమయో హరిః
జీవనే నిధనే నిత్యం - రాధాకృష్ణౌగతిర్మమ ।
5. కృష్ణ దేహే స్థితా రాధా - రాధాదేహేస్థితో హరిః
జీవనే నిధనే నిత్యం - రాధాకృష్ణౌగతిర్మమ ।
6. కృష్ణ చిత్తేస్థితా రాధా - రాధా చిత్తే స్థితో హరిః
జీవనే నిధనే నిత్యం - రాధాకృష్ణౌగతిర్మమ ।
7. నీలాంబరాధరా రాధా - పీతాంబరధరా హరిః
జీవనే నిధనే నిత్యం - రాధాకృష్ణౌగతిర్మమ ।
8. బృందావనేశ్వరీ రాధా -కృష్ణ బృందావనేశ్వరః
జీవనే నిధనే నిత్యం - రాధాకృష్ణౌగతిర్మమ ।

# శ్రీ పాండురంగ కీర్తనలు

## 1

కస్తూరి రంగయ్యా కరుణించవయ్యా
సుస్థిరముగనిన్నే నమ్మితినయ్యా ॥క॥

1. నిస్తుల వైభవ అస్తి వరద
పరవస్తువనుచు నిన్ను ప్రస్తుతించెదనయ్యా ॥క॥

2. ఘోర సంసార మహార్ణవమేరీతి
గొబ్బున దాటెదను రంగా
సారసాక్ష యే నేరమెంచక
నన్నేరీతి గాచెదో నీరజ నిభగాత్ర ॥క॥

3. కుమతిని మూఢుని గుణహీనుని నను
విమలుని సేయరాదా రంగా
సుమశర జనక నీ మహిమ లెన్నగ వశమే
కమలభవా అభవా అమరేంద్రులకైనా ॥క॥

4. తీరైన కావేరీ తీరమునను
ప్రణవాకార మందిర మందున
కూరిమి నెలకొన్న వారిజనాభా
నీ వాడను వీడను(కు) వేడుక తోడను ॥క॥

## 2

పాలించరా రంగా పరిపాలించరా రంగా
కరుణాంతరంగా శ్రీరంగా ॥

1. మరువని తల్లివి, తండ్రివి నీవని నెరనమ్మితిరా శ్రీరంగా
మొరవిని పాలించే దొరవని శరణంటినిరా శ్రీరంగా ॥

2. మనసున నీ స్మృతి మాయక మునుపే
కనులను పొరలు మూయక మునుపే
కనరారా నీ కమనీయాకృతి కనియెద మనసారా ॥

3. కరులును, హరులును మణిమందిరములు
సురభోగాలను కోరనురా దరి కనరాని భవసాగరమును
దాటించుమురా గరుడ తురంగా ॥

## 3

జయతు జయ విఠలా నిమ్మ నామవు
శాంతిధామవు సౌఖ్యదా రామా ॥

1. పావనాంగా పండరినాధా - పాదసేవా పుణ్య వనీదా
కరుణసి బారయ్య - దరిశనతోరయ్య
నీయన్న భాగ్యవయ్య పాండురంగ పాండురంగయ్యా ॥జయతు॥

2. కనసు మనసిన దైవవు నీవే - అంతరాత్మద భావవు నీవే
అన్యవు ఇల్లయ్యా - ఎల్లవు నీవయ్యా
ఉపాయన్నతోరుసయ్య - పాండురంగ పాండురంగయ్య॥జయతు॥

## 4

నువ్వెవరయ్యా నేనెవ్వరయ్యా
నువ్వా నేనూ ఒకటేనయ్యా విఠలా ! విఠలా
నువ్వే నేననీ నేనే నువ్వనీ నమ్మినవాడిని నేనయ్యా ॥విఠలా॥

1. జీవనమునకై మట్టికుండలను చేసి అమ్ముకొను కుమ్మరి నేను
జీవము పోసిన బొమ్మలు చేసే
బ్రహ్మను చేసిన కుమ్మరి నీవు విఠలా !
పాండురంగ విఠలా జయ జయ విఠలా !

2. యాగాలెరుగను యోగాలెరుగను
రాగభోగముల రక్తిని కోరను - అనురక్తితో
నీ నామామృతమును ఆస్వాదించే సాధన చాలును
పుండరీక వరదా జయ పాండురంగా - పాండురంగ విఠలా జయ
పాండురంగా

## 5

పాండురంగ నామం పరమ పుణ్యానామం
అదే మోక్షతీరం వేదసారం మధురం మధురం

1. ఎంత పాడుకున్నా అంతులేని కావ్యం
ఎన్నిమార్లు విన్నా నవ్యాతి నవ్యం

2. పాండురంగ సన్నిధి మాసిపోని పెన్నిధి ॥పా॥
ప్రభుని కరుణ లేనిది జగతినేమి ఉన్నది? ॥పా॥

3. దాసులైన వారికి దాసుడీ తుకారాం
ధన్యజీవులారా అందుకోండి నామం
పాండురంగ హరి జైజై రామకృష్ణ హరి జైజై ॥పా॥

## 6

జయ పాండురంగ ప్రభో విఠలా - జగదాధారా జయ విఠలా
పాండురంగ విఠలా - పండరినాధ విఠలా ॥జ॥

1. శ్రీరమణీ హృదయాంతరంగా - మంగళకర కరుణాంతరంగా
ఆశ్రిత దీనజనావన రంగా - ప్రభో పాండురంగా ॥జ॥

2. నీ కనుల అలరారే వెలుగే - నీ పెదవుల చెలువారే నగవే
పాపవిమోచన సాధన రంగా - ప్రభో పాండురంగా ॥జ॥

## 7

*సాకీ॥* *నందనవనముగ ఈ లోకమునే సృష్టించిన*
*ఓ వనమాలీ మరచితివో మానవజాతిని దయమాలి....*

బలే బలే అందాలు సృష్టించావు - ఇలా మురిపించావు
అదే ఆనందం అదే అనుబంధం ప్రభో మాకేల ఈయవు?

1. మాటలు రాని మృగాలు సైతం - మంచిగ కలిసి జీవించేనూ
మాటలు నేర్చిన మానవజాతి మారణహోమం సాగించేను
మనిషిపెరిగి మనసే తరిగి మమతే మరిచాడు మానవుడు...నీవేల మార్చవు?

2. చల్లగ సాగే సేలయేటివోలే మనసు నిర్మలమై వికశించాలి
గుంపుగ ఎగిరే గువ్వల వోలే అందరు ఒక్కటై నివసించాలి
స్వార్థం మానుకొని సమతే పెంచుకొని
మంచిగ మానవుడే మాధవుడై... మహిలోన నిలవాలి ॥

3. మనిషిని మనిషి హింసించే ఈ అమానుషత్వం కనలేవా
ఈర్ష్యా ద్వేషం రోషం వంచన మాలో మాపగలేవా?
అందమైన ఈ సృష్టిలోన అరాచకాలే ఆపగలేవా?

## 8

మనసున నీవే నిలిచిన వేళ
జపములు తపములు ఇంకేలా ॥మ॥

1. పండిపైరు నిండినన యేరు - రవి కిరణాలు తెలిమేఘాలు
అన్నిట నీవే వున్నావయ్యా - కమలనయన విఠలా ॥మ॥
2. సూర్యచంద్రులే నీ నయనాలు - పంచభూతములే నీ రూపాలు
అంతట నిన్నే కాంతును నేను - పరమ పురుష విఠలా ॥మ॥
3. నీవే ఆ దైవము -ఈ జగతికి మూలము - బీజము నాటిన నొకటి
అది కోటి కోటి జన్మలెత్తి తరించేను రా
ఎన్ని రూపులై ధరించేను - అంతులేనిసృష్టి అంతా నీవేరా
ఏ రూపైనా ఏ పేరైనా ఒకటే దేవుడు నాడు నేడు
ఏనాడూ అదే సత్యము తుకారాం పాట ఇదే సత్యము
పాండురంగ హరి జైజై రామకృష్ణ హరీ జైజై

## 9

రాధేశ్యాం పాండురంగ విఠల రఖుమాయి
పాండరంగ పురందర విఠల రఖుమాయీ ॥రాధేశ్యాం॥
1. కలిమాయలోచిక్కి కష్టాలపాలైతి
కాపాడరా రంగా కావేటి రంగా రంగా ॥రాధేశ్యాం॥
2. కరుణాసాగర కాళీప్రసాదా
కాపాడరా రంగా కస్తూరి రంగా రంగా
కరిణించి పాలించు కావేటి రంగా రంగా ॥రాధేశ్యాం॥

## 10

హరి ఓం హరి ఓం హరి ఓం
ఘనా ఘన సుందరా! కరుణారస మందిరా
అది పిలుపో మేలుకొలుపో -అతి మధుర మధుర మధురమౌ
ఓంకారమో - పాండురంగ పాండురంగ ॥ఘనా॥
1. ప్రాభాత మంగళ పూజావేళ - నీ పద సన్నిధి నిలబడి
నీపద పీఠిక నిలబడి నిఖిల జగతి నివాళులిడగా
వేడెదా, కొనియడెదా - పాండురంగ! పండురంగ ॥ఘనా॥
2. గిరులూ ఝరులూ తరులూ విరులూ - నిరతము నీ నామ గానమే
నిరతము నీరూపధ్యానమే - సకల చరాచర లోకేశ్వరేశ్వరా
శ్రీకరా! భవహరా! - పాండురంగ !పాండురంగ! ॥ఘనా॥

## 11

రామకృష్ణ హరి ముకుంద మురారి
పాండరంగ పాండరంగ పాండురంగ హరి ॥రామ॥
1. మకర కుండల ధారి భక్త బంధుశౌరి
ముక్తి దాత శక్తిదాత విఠల నరహరి ॥రామ॥
2. దీనబంధుకృపాసింధు శ్రీహరి శ్రీహరి
పావనాంగ హే శుభాంగా వాసుదేవ హరి ॥రామ॥
3. తులసిహార కంధరా భక్త హృదయ మందిరా
మందరాద్రి ధరా ముకుందా ఇందిరేశ శ్రీహరి॥రామ॥
4. జగత్రయజీవన కేశవ నారాయణా
కరుణాసాగర అచ్యుచ శ్రీహరి ॥రామ॥
5. రాజస సుకుమారా (నవ)మోహనాకారా
కరుణా సాగర అచ్యుత శ్రీహరి ॥రామ॥
6. పుండరీక వరదా పండరినాధ శుభదా
అండజవాహన కృష్ణా పాండురంగ హరి ॥రామ॥
7. జ్ఞానదేవ సంస్థితా నామదేవ కీర్తితా
తుకారామపూజితా దాస కేశవ సన్నుత ॥రామ॥

## 12

నేడే కనుగొంటిని హరిని కనుగొంటిని
దనుజార వంద్యుని జగదీశుని - దివ్య చరణ కమలములను ॥నేడే॥
1. పావనమాయెను కోటి జన్మలు పరిహారమాయెను ఘోర పాపములు
వేరేది కోరను చాలు నిదియె దివ్యరము ॥నేడే॥
2. ఈ ఆత్మ జతగూడి పరమాత్మ నేడు - వెలుపల లోపల వెలుగౌ
మెరుగై సఖియలతోటి నాట్యము సల్పగా - చరణ కింకిణుల ఝణ
ఝణ నాదం హావ భావముల రసమయయోగం - మధుర హాసములు
మందలాస్యములు సకల సరస కళా ప్రపూర్ణుని ॥నేడే॥
3. అసమాన నటుడు నీవయ్య విఠలా - రసడోలలూగించు శృంగార
లీలా యోగివో భోగివో తెలియగలేను - రంగనాయక అనంగజనక
హావభావ విన్యాస నాయక పరము నరసితిని పరవసించితిని -
ప్రణవనాద వినోద శీలుని ॥నేడే॥

## 13

హరి నామమే మధురం అది నమ్ముకో నిరతం ॥హరి॥

1. పొడి పొడి మట్టిని పోలిన మనసును(కు)
హరినామ జలమును చిలికించి తడిపి
చక్రధారిపై చక్కగ తిప్పిన
మోక్షము నీ చేతి బొమ్మయ్యా ॥హరి॥

2. వెదురు ముక్కకు రాగం నేర్పిన వేణులోలుడవయ్యా
విస్తుపోయిన తల్లికి సమస్త విశ్వము చూపిన వాడయ్యా
కాళీయ మర్దనుడు కమనీయరూపుడు - వేదాంత వేద్యుడు వ్రేపల్లె
బాలుడు - గోపాలుడు మా దేవుడు...
గోవింద గోవింద యనరా - నీ డెందమానంద బృందావనముగా
తల్లి తండ్రి వాడే మన తోడు నీడ వాడే
కనువిప్పు కలిగించి కాపాడునయ్యా - పరాత్పరా హరివిఠలా...విఠలా

## 14

శ్యామసుందరా ప్రేమమందిరా నీ నామమే వీనుల విందురా
నీ నామమే వీనుల విందురా

1. అణువణువూ నీ ఆలయమేరా - నీవే లేని చోటు లేదురా
నీవని నేనని లేనే లేదు - నీకూ నాకూ భేదమె లేదు ॥

2. సుఖదుఃఖాలకు నిలయం దేహం - యీ దేహంపై ఎందుకు మోహం
అహము విడిచితే ఆనందమురా - అన్నిట మిన్నా అనురాగమురా
భక్త తుకారాం బోధలు వింటే - తొలిగిపోవును శోకమురా ॥

3. సాధన చేయుమురా నరుడా - సాధ్యము కానిది లేదురా
అలవాటయితే విషమే అయినా - హాయిగ త్రాగుట సాధ్యమురా
ఏకాగ్రతతో ధ్యానము చేసి - లోకేశ్వరుని చేరవచ్చురా
దాసతుకారాం తత్వబోధలతో - తరించి ముక్తిని పొందుమురా ॥

4. అణిగి మణిగి ఉండేవారే - అందరిలోకి ఘనులు,
దొడ్డమానులను కూల్చు తుఫాను - గడ్డి పరకను కదల్పగలదా
చిన్న చీమలకు చక్కెర దొరకును - గొప్ప మనిషికి ఉప్పే కరువు
అణుకువతోనే తుకారాముని - మనసే దేవుని మందిరము

5. పడవెళ్ళి పోతోందిరా ఆ........ ఓ మానవుడా దరిచేరే దారేదిరా
నీ జీవితము కెరటాల పాలాయెరా

6. తల్లి తండ్రి అతటే నీ యిల్లు వాకిలతడే
ఆ పాండురంగడున్నాడురా నీ మనసు గోడు వింటాడురా
నీ భారమతడె మోసేనురా - ఓ యాత్రికుడా నిన్నతడె కాచేనురా ॥
7. బుడగవంటి బ్రతుకు - ఒక చిటికెలోన చితుకు
ఇది శాశ్వతమని తలచేవురా - నీవెందుకని మురిసేవురా
నీవు దరిచేరే దారి వెతకరా
ఓ మానవుడా హరినామం మరువ వద్దురా ॥

## 15

రంగా రంగా యనరండి
మధురము గదండి మది నిలుపరండి
వ్యధలు విడనాడండి ॥
రంగా రంగా రంగా విఠల రంగ రంగ రంగ ॥...... ॥రంగా॥
1. మంగళ కరుడగు శ్రీ పాండురంగని
మనసార స్మరియించండి ।
నారాయణా, శ్రీమన్నారాయణా యని
నోరారా భజియించండి ॥రంగా॥
2. నీమాలు, జపములు, హోమాలు
పూజలతో మీకు పనిలేదండి
హే మాధవా హే మధుసూదనా యని ।
ప్రేమార్తులై పిలవండి ॥రంగా॥

## 16

రంగా రంగ యనండీ అదియే ముక్తికి మార్గమండి ॥
1. సిరి సంపదలు అస్థిరమండీ - హరి స్మరణే పరమార్థమండి
అదియే ముక్తికి మార్గమండి ॥
2. పశువులవలె వ్యామోహము పాలై - నరకములో పడకండీ
భవబంధాలను త్రెంచుకొనండి - అదియే ముక్తికి మార్గమండి ॥

# శ్రీ నారాయణ కీర్తనలు

## 1

॥శ్లో॥ శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథమ్ ॥

క్షీరాబ్ధి శయనా - నారాయణా
శ్రీలక్ష్మి రమణా - నారాయణా
నారాయణా - శ్రీమన్నారాయణా
నతజన పరిపాల - నారాయణా

1. వైకుంఠవాసా - నారాయణా
వైదేహి రమణా - నారాయణా
నారాయణా హరి - నారాయణా
నరహరి రూపా - నారాయణా

2. గోలోకవాసా - నారాయణా
గోపీ మనోహర - నారాయణా
నారాయణా హరి - నారాయణా
నారద మునివంద్య - నారాయణా

## 2

నారాయణం భజ నారాయణం భజ
నారాయణం భజ నారాయణం ॥
సీతాపతే రామ రాధాపతే కృష్ణ
శ్రీరుక్మిణీ సత్యభామాపతే
వాణీపతే బ్రహ్మ గౌరీపతే శంభో
లక్ష్మీపతే శ్రీమన్నారాయణమ్

## 3

రావేలా కరుణాల వాలా దరిశనమీయగ రావేలా ॥నారాయణా హరి॥

1. నతజనపాలా నుతగుణశీలా

కమలాలోలా కాంచనచేలా
నారాయణా హరి నారాయణా ॥నారాయణా హరి॥

2. రవిశశి నయనా పన్నగ శయనా
సుదతీ మోహన సుందరవదనా
భక్తపరాధీన భవ్య సనాతన
కరుణాభరణా కల్మషహరణా ॥నారాయణా హరి॥

3. నిరతము నిన్నే నమ్మితినయ్యా
నీ చరణములే ఆధారమయ్యా
మదిలో నిలిచీ పాలించవయ్యా
శరణం నీవే ఆనందనిలయా ॥నారాయణా హరి॥

4 సురుచిర సుందర చిన్మయరూపా
సుమధుర వేద కలాపా - మాధవ కేశవ
మౌని జనార్చిత - పావనమంగళ చరణా
దురితవారణా సృష్టి కారణా
నారాయణా హరి నారాయణా

## 4

హరి హరి హరి స్మరణ్ కరో
హరి చరణకమల ధ్యాన కరో
మరళీమాధవ సేవ కరో
మురహరి గిరిధారి భజన కరో

## 5

కేశవా నారాయణా మాధవా గోవిందా
విష్ణు మదుసూదనా త్రివిక్రమ వామన

1. శ్రీధర హృషీకేశ పద్మనాభ దామోదర ॥కేశవా॥
సంకర్షణ వాసుదేవ ప్రదుమ్న అనిరుద్ధ

2. జనార్దనా ఉపేంద్రా హరయే కృష్ణ
పురుషోత్తమ అధోక్షజ నారసింహాచ్యుత ॥కేశవా॥

## 6

శ్లో॥ కమలాక్షునర్చించు కరములు కరములు
శ్రీనాధు వర్ణించు జిహ్వ జిహ్వ

సురరక్షకుని జూచు చూడ్కులు
శేషశాయికిమొక్కు శిరము శిరము
విష్ణు నాకర్ణించు వీనులు వీనులు
మధువైరి దవిలిన మనము మనము
భగవంతు వలగొను పదములు పదములు
పురుషోత్తముని మీది బుద్ధి బుద్ధి
దేవదేవుని జింతించు దినము దినము
చక్రహస్తుని ప్రకటించు చదువు చదువు
కుంభినీధవు జెప్పెడి గురుడు గురుడు
తండ్రి హరిజేరుమనియెడి తండ్రి తండ్రి

పాలకడలిపై శేషతల్పమున పవళించేవా దేవా
బాలుని నను దయ పాలించుటకై
అరుదెంచేవ మహానుభావా ॥పాల॥

1. అలకలు అల్లల నాడుచు ముసరగ - నెల నవ్వులు చిలికించే మోము
తెలికన్నుల కరుణారస దృష్టి - తిలకించి మై పులకించి స్వామీ ॥పాల॥

2. ఆదిలక్ష్మి నీ పాదములొత్తగ - వేదమంత్రములు విరించి చదువ
నారదాదిముని ముఖ్యులు చేరి - మోదమలర నిను గానము చేయగ ॥పాల॥

## 7

నారాయణా నారాయణా నారాయణా

1. అచ్యుత కేశవ - గోవింద - మాధవా
గోపాల గోపాల - నారాయణా

2. మురళీమోహన గిరిధర - శ్రీధర
మునిజన హృదయా - నారాయణా

3. భక్త నిరంజన - పాప విభంజన
రంజిత రంజన - నారాయణా

4. ఓ మధుసూదన - కేశినిషూదన
ఓ అరిసూదన - నారాయణా

5. వ్యక్తాZ వ్యక్తా - ముక్తి నిషూదన
శుద్ధ బుద్ధజయ - నారాయణా
6. సుందరరూపా - సుగుణోద్దీపా
వందనమానంద - నారాయణా
7. లోకోద్ధారా - లోకాధారా
లోక అలోకన - నారాయణా
8. ఓ కరుణాకర - ఓ కమలాకర
హరిహర - హరిహర - నారాయణా
9. వేదాతీతా - విశ్వవిధాతా
విశ్వవిభవ జయ - నారాయణా
10. విశ్వధారణా - విశ్వకారణా
విశ్వవిభవ జయ - నారాయణా
11. ఈశ్వర - పరమేశ్వర - విశ్వేశ్వర
హరి హర - హరిహర - నారాయణా
12. దీన జనార్దన - దేవ సనాతన
వాసుదేవ - నమో నారాయణా
13. ధాతా ధాతా - నాధా నాధా
మాతా పితా -గురునారాయణా
14. ఆశ్రిత జనగతి - అమల అమరపతి
సురనుత నరహిత - నారాయణా
15. కుజన భయంకర - సుజన అభయకర
అజ విజయీభవ - నారాయణా
16. సచరాచర జగద్రక్షక - సాక్షీ
అక్షయ లక్ష్మణ - నారాయణా
17. భూతోపకరణా- భూతాపహరణా
పాలయమాం నమో నారాయణా ॥

***నమామి నారాయణ పాద పంకజం***
***కరోమి నారాయణ పూజనం సదా***
***వదామి నారాయణ నామ నిర్మలం***
***స్మరామి నారాయణ తత్త్వమవ్యయమ్ ॥***

## 8

మనసార హరిభజన సేయరా
నోరార నారాయణా అనరా ॥

1. పాటేరాదని, ప్రజలు నగుదురని
గాత్రశుద్ధియే కమ్మగ లేదని
పాటకు సరియగు తాళము లేదని
భయము బిడియము బాధ వలదురా ॥మనసార॥

2. పాటయు తాళము గాత్రమున్నను
మనసే లేని స్మరణే వృధరా
తనువొకచోట మనసొకచోట
ఉన్న మానవుని జన్మము వృధరా ॥మనసార॥

3. యోగియైన మహాభోగియైన
పూర్వజన్మ సుకృతమెపోదురా
నారాయణుని నామస్మరణచే
నరకపు బాధలు నాశనమౌరా ॥మనసార॥

## 9

నమో నారాయణా...... ఆ .......... నమో నారాయణా ॥

1. యజ్ఞ సాధన - యజ్ఞ వాహన
సామగాయనా - శుభేక్షణా
సర్వదర్శన - జనార్దనా
సత్యధర్మ పరాయణ - నిర్గుణ ॥నమో॥

2. మధుసూదన - వామన - సనాతన
దేవకీ నందన - కరణ - కారణా
దుస్స్వప్ననాశన - పరమ(పవన) పావనా
పుణ్యశ్రవణ కీర్తనోత్తరణ ॥నమో॥

3. మాధవ - కేశవ - స్వయంభూ - భవ
మహాదేవ - ఆదిదేవ - దేవా
వాసవానుజ - శుచిశ్రవ
అచిన్త్య - చతుర్భావ - వాసుదేవ ॥నమో॥

4. పద్మనాభ - పరమాత్మ - సనాతన
పురుషోత్తమ - శ్రీపతి - పురంధర
పద్మనిభేక్షణ - ప్రమాణ - ప్రణవ
ప్రాణజీవనా - ప్రాణదా - ప్రాణ (రాధికా ప్రాణ) ॥నమో॥

5. క్షరాక్షరా - క్షమిణాం వర - శ్రీధర
శృతిసాగర - సురేశ్వర - ~~ఈశ్వర~~ (శ్రీకర)
అధోక్షజ - పుష్కరాక్ష వత్సర
ప్రభురీశ్వర - ప్రధాన పురుషేశ్వర ॥నమో॥

6. సర్వశాస్త్ర ధృతాంవర - ఉత్తర
సర్వవాగీశ్వరేశ్వర - ద్యుతి ధర
శర్వరీకర - శిశిర - అక్రూర
శ్రీమతాంవర - శుభాంగ - సుందర ॥నమో॥

## 10

నారాయణ జయ నారాయణ జయ
నారాయణ జయ నమో నమో ॥నా॥

1. కృష్ణానంద ముకుంద మురారే - వామన మాధవ గోవింద
శ్రీధర కేశవ రాఘువ విష్ణో - లక్ష్మినాయక నరసింహా ॥నా॥

2. హరే మురారే ముధుకైటభారే - గోవింద ముకుంద గోపాల కృష్ణా
ఆనంద శ్రీకరా వామనా మాధవా - ఆపదోద్ధారణా త్రివిక్రమా ॥నా॥

## 11

*పద్యం॥ సంసారియై యున్న జనునకు, నీశ్వరకృప*
*ఎప్పుడు నెరయగల్గు అప్పుడు బంధంబు*
*లన్నియు తెగిపోవు బంధమోక్షంబైన ప్రాప్త*
*మగును సత్సంగమంబు, సత్సంగమంబున*
*నీదు భక్తి సిద్ధించు, నీ భక్తి వలన సమ్ముక్తియగు నీకు*

ఓం నమో నారాయణాయ మాంపాహి శ్రీనారాయణా ॥ఓంనమో॥

1. జాలిమాలి మామొర నీ వాలకింపవదేలరా
జాలమేల కావరా కరుణాలవాలా ఏలరా ॥ఓంనమో॥

2. జీవజీవన కారణా భయవారణా భవతారణా
దేవదేవా పావనా మము బ్రోవరా దీనావనా ॥ఓంనమో॥

## 12

పద్యం॥ *బంధువులు బంధువులు అందురు మనుజులు*
*రాబందులని ఎరుగరు వారు*
*మరణంబు పొందవచ్చు రాబందువులు పట్టినచో*
*తిరిగి మరుజన్మఎత్తవచ్చు, బంధువుల బంధనమ్మున చిక్కిన*
*చావలేరు, బ్రతుకలేరు, మరుజన్మ ఎత్తలేరు,*
*ఈ భవబంధముల్ త్రెంచి, శాంతిపధము చూపువాడు*
*శ్యామసుందరుడు, విడువక పట్టవలయు*
*బంగరు పాదపద్మమ్ములు ఈ జన్మంబునే ॥*

దేవ దేవ నారాయణ - పరంధామ పరమాత్మ
నీ లీలలు ఎన్నతరమా - భక్త పారిజాతమా ॥ దేవ దేవ ॥

1. సకలభువన సంచాలక -అఖిల దనుజ సంహారక
ఎపుడెచట అవతరించి - ఏమి నటన సేతువో ॥ దేవ దేవ ॥

2. దీన సుజన పరిపాలక - ముని సన్నుత గుణజాల
ధరణినేమి మహిమ చాట - ద్వారకలో నుంటివా ॥ దేవ దేవ ॥

## 13

సాకీ॥ *కనలేరా కమలాకాంతునీ అదిగో కనలేరా భక్త పరిపాలుని*
*ఇదిగో కనలేరా శంఖ చక్రధారిని*

నారాయణా హరి నారాయణా శ్రీమన్నారాయణా లక్ష్మి నారాయణా

1. దీనావన నీ దివ్య స్వరూపము, మూర్ఖులు మదిలో కనగలరా॥హరి॥

2. పాపాత్ములు నిను పరికింపరుగా, నీపైకోపము వైరము పూని
హే పరమేశా ఎటు చూచిన -నీ రూపమే కాదా లోకేశా ॥హరి॥

## 14

నారాయణ మంత్రం శ్రీమన్నారాయణ భజనం
భవబంధాలు పారద్రోలి వరమునొసంగే సాధనం ॥నారా॥

1. గాలిని బంధించి హరించి గాసిల పని లేదు
జీవుల హింసించే క్రతువుల చేయగ పని లేదు
మాధవా! మధుసూదనా! అని మనసున తలచిన చాలుగా ॥నారా॥

2. తల్లియు తండ్రియు నారాయణుడే, గురువు చదువు నారాయణుడే
యోగము యాగము నారాయణుడే, ముక్తియు దాతయు నారాయణుడే
భవబంధాలు పారద్రోలి ముకినొసంగే సాధనం
నాధ హరే ! శ్రీనాధ హరే జగన్నాధహరే ॥

## 15

శ్లో॥ *హే గోపాలక! హే కృపా జలనిధే, హే సింధు కన్యాపతే ।*
*హే కంసాంతక! హే గజేంద్ర కరుణా పారీణ! హే మాధవా*
*హే రామానుజ! హే జగత్రయగురో! హే పుండరీకాక్ష!మామ్*
*హే గోపీజననాధ! పాలయపరం, జానామి నత్వాం వినా ॥*

కృష్ణ - రామ - ముకుంద - మాధవ (వామన)
వాసుదవ జగత్ప్రభో - వాసుదవ జగత్ప్రభో

1. మత్స్య - కచ్ఛప - నారసింహ
వరాహ - రాఘవ - పాహిమాం ॥కృష్ణ॥

2. కృష్ణానంద - ముకుంద - మురారే
ముకుంద - శ్రీధర - మాధవ - గోవిందా
అచ్యుత - కేశవ - శ్రీధర - రాఘవ - విష్ణో
లక్ష్మి నాయక - నరసింహ ॥కృష్ణ॥

## 16

పద్యం॥ *అచ్చపుజీకటింబడి గృహవ్రతులై విషయప్రవిష్టులై*
*చచ్చుచు బుట్టుచున్ మఱల జర్విత చర్వణులైన వారికిం*
*జెచ్చెర బుట్టునే? పరులు సెప్పిననైన, నిజేచ్ఛనైన, నే*
*మిచ్చిననైన, గానలకు నేగిననైన,హరి ప్రబోధముల్ ॥*

జీవము నీవే కదా బ్రోచే భారము నీవే కదా

1. జనకుడు (కుజనులు) నీపై కినుక వహించి
సుజనుల వధియింప మది నెంచె
చంపేదెవరో సమసే దెవరో
సర్వము నీవే కదా స్వామీ ॥జీవ॥

2. నిన్నే కాని పరులనెరుంగ - రావే వరదా బ్రోవగ రావే
వరదా వరదా అని మొరలిడగ - కరివిభు గాచిన
స్వామివి నీవుండ భయమేలనయ్యా? ॥జీవ॥

3. హే ప్రభో! హే ప్రభో! లక్ష్మీ వల్లభ - నిన్నే నమ్మి
నీ పద యుగళి సన్నుతి చేసే భక్తావళికీ
మిన్నాగుల కన భయమది ఏలా-పన్నగ శయనా నారాయణా॥జీవ॥

4. మదిలో వెలిగే చీకటిబాపి - పథము చూపే పతిత పావనా
భవ జలధిని బడి తేలగలేని - దీనుల బ్రోచే పరమ పురుషా
నను కాపాడి నీ బిరుదమును-నిలుపుకొంటివా శ్రిత మందారా॥జీవ॥

## 17

సత్యదేవుని సుందర రూపము నిత్యము సేవించండీ
నరులు తరించే సులభోపాయము నారాయణ వ్రతమండీ ॥సత్య॥
సంసారవారాసి దాటించు నావా, శ్రీనాధు పాదాలచూపించు త్రోవా
నారాయణ వ్రతమే సత్యన్నారాయాణ వ్రతమే ఆ ఆ ఆ
శాంతి సుఖాల తేలించు నిది ఆనందదాయిని పేరే అది
రారాజుకైనా నిరుపేదకైనా తరియించు మార్గమిదేనండీ ॥సత్య॥

# శ్రీ వేంకటేశ్వర కీర్తనలు

## 1

కొండపై కొలువున్న దేవర మము చల్లగా బ్రోవ రారా
మా తల్లివి తండ్రివి నీవేరా - నీపాదకమలమే మాకు శరణం
స్వామి రావయ్య వేగ బ్రోవ రావయ్యా ॥

1. అందరినీ దరి చేర్చే నీ తిరునామం
బాధైన బరువైన నీదే భారం
ఇడుములను కడతేర్చే దొరవయ్యా అయ్యా
మాకు పరమార్థమే తెలుప రావయ్యా ॥

2. రాళ్ళెన్నో ముళ్ళెన్నో మాపయనంలో
అన్నిటిని మరచేము నీ సముఖంలో
వైతరిణి దాటించే దొరవయ్యా అయ్యా
మా మొర విని ఇపుడైనా రావయ్యా
స్వామి రావయ్యా వేగ బ్రోవ రావయ్యా ॥

## 2

జగదాభరణా పావన చరణా - తిరుపతి వెంకటరమణా ప్రభూ॥తి॥

1. సాటిలేని ఒక మేటి దైవమై - కోటి మదన లావణ్య శోభల
దీటుగ ఏడుకొండలపైన - గోటుచూపు శ్రీ గోవిందరాజ॥

2. ఉరమున ఉభయ దేవేరులు వెలసి - పురుషాకార వైభవము చాటగ
శరణని నిన్ను చేరిన వారికి - వరములు కొల్లలు వరాల తండ్రి ॥

3. తప్పులు చేయుట నైజము మాకు - తప్పులు సైచుట ధర్మమునీకు
ఒప్పులకుప్పా మా తప్పులు గాచి - ఎప్పుడూ కంటికి రెప్పగాచూడు॥

## 3

1. అన్నారా విన్నారా మీరు వెంకట రమణుని చూశారా
ఏడుకొండల వెంకట రమణా - వెంకట రమణా సంకట హరణా
దయానిధే వెంకట రమణ - అనంతవైభవ వెంకటరమణ॥

2. ఆపద్బాంధవ వెంకటరమణ -పురాణపురుష వెంకటరమణా
శేషాద్రినిలయా వెంకట రమణ - పంకజలోచన వెంకటరమణ

అనాధనాధ వెంకటరమణ - అఖండరూపా వెంకటరమణా
అనంతరూపా వెంకటరమణ - అక్రూరవరదా వెంకటరమణా॥
లక్ష్మీనాధ॥ భక్తవత్సల॥ పాహిమాం ప్రభు॥
శ్రీనివాస పాహిమాం ॥ వెంకటేశ రక్షమాం॥

**4**

ఆదిశేషా అనంత శయనా శ్రీనివాసా శ్రీవెంకటేశా
1. రఘుకుల భూషణ - రఘురామచంద్ర
సీతాపతే శ్రీరామచంద్ర ॥
2 యదుకుల భూషణ - యశోదనందన
రాధాపతే శ్రీగోపాలకృష్ణా ॥
3. పీతాంబర ధర -శ్రీవాసుదేవ
హృదయ నివాసా శ్రీ గురుదేవ ॥
4. పన్నగభూషణ -కైలాసవాసా
గౌరీపతే శంభో శంకర ॥
5. పండరినాధా శ్రీ పాండురంగా
జయ జయ విఠల జయహరి విఠల॥

**5**

శ్రీధరనాయక శ్రితజన నుత పద - నళినదళనయనా ॥
1. ఏడు కొండల వెలసి వెలుగు ఘన
మహిత లలిత వనమాలికాభరణ ॥
2. తిరుమల తిరుపతి వెంకటరమణ
పరమ కృపాకర వరము లొసగి మము
మరువక మనుపుము నిరతము కొలుతుము

**6**

సాకీ॥ కాలయాపన చేసి తపించేవు నరుడా
వెంకని నామ స్మరణము చేసి తరించవేరా పామరుడా ॥
తియ్యని వెంకని నామామృతమును - ఆస్వాదించే అనుకూలుడురా
ఆభగవానుడు అనుకూలుడురా॥
1. ధర్మము కొలది మనకీ జన్మ - పునర్జన్మమునేల కోరెదవు
తెలిసి తలియక నేరము చేసిన - పాపము ఒకటే ఫలితము సున్న॥

2. సాగిపోవు దినమంతా -సాధించలేవు ఇసుమంతా
స్వార్థరహితమౌ స్వర్గతుల్యమౌ - జీవన నావను నడుపర వేగ ॥

## 7

శరణు శరణు ప్రభు వేంకటనాయక
శరణు తిరుమలేశా ప్రభు శరణు శ్రీనివాసా ॥

1. అల వైకుంఠపురంబు విడచి - యిల తిరుమలపై వెలసితివయ్యా
దీనులబ్రోవగ దీక్షను బూని - భక్తుల పాలిటి చింతామణివి ॥

2. ఆడిన మాటను తప్పనివాడవు - ఆడి తప్పినా వప్పనివాడవు
ఏడుకొండల వెంకటరమణా - లేదు లేదు నీ ఈడగు వేలుపు ॥

3. వేదార్థంబుల తత్త్వమునీవే - ఉపనిషత్తుల సారము నీవే
సత్యము జ్ఞాన మనంతబైన - పరబ్రహ్మయే మంత్ర మూర్తివి ॥

## 8

దయచూడుమయా తిరుమలనిలయా
భక్తులమొరవిని పాలింపుమయా ॥దయ॥

1 ఏతావునుండైనా నీ కొండ చేరాము
ముడుపులు తెచ్చాము కన్నతండ్రీ నీకై
అజ్ఞానులము మా అపరాధములు సైచి
ఆదుకోవేమయ్య (శ్రీవేంకటేశా) ఏడుకొండలవాడా॥దయ॥

2. అల వైకుంఠము తిరుపతి కొండ
నిత్యకళ్యాణముల నిలయము నీ కొండ
ఆ కొండపై నీవు అలమేలుమంగతో
ఆనందమున తేలి మము మరచినావా ॥దయ॥

3. పిలచిన పలికే దైవము నీవని
కలియుగంబున ఘనత గాంచితివి
చల్లని స్వామీ శ్రీ వెంకటేశ
మొరవినవయ్యా ఓ శ్రీనివాస ॥దయ॥

## 9

శరణం నీ దివ్య చరణం నీనామమెంతో మధురం శ్రీ శేషశైలవాసా ॥శ ॥

1. భక్తుల బ్రోచే స్వామివి నీవే పేదలపాలిట పెన్నిధి నీవే
సకలజీవులను చల్లగ చూచే కరుణామయుడవు నీవే ॥శ ॥

2. త్రేతాయుగమున శ్రీరాముడవై ద్వాపరమందున గోపాలుడవై
ఈయుగమందున వేంకటపతివై భువిపై వెలసితి నీవే ॥శ ॥
3. నీ ఆలయమే శాంతికి నిలయం నిను సేవించే బ్రతుకే ధన్యం
తిరుమలవాసా శ్రీ వేంకటేశా మా ఇలవేలుపు నీవే ॥శ ॥

## 10

తిరుమల గిరివాసా దివ్యమందహాసా -వరదాభయ లీలావిలాసా నవ్య చిద్విలాసా ॥

1. మా కనుదమ్ములె ఆలయమనుకొని
మా మనమే మందిరమనుకొని
వందారు జనమందార
నీ దాసులందరినీ దయతోడ బ్రోచేవా ॥
2. సిరిగలవాడవు నీవని సరసుడవని దరి చేరగ
సానంద పరమానంద - మమ్మేలు సిగపాయచేనంది -చిడిముడి చేసేవా॥
3. కలిలో పరదైవమవై - కొలుచువారి ఇలవేలుపువై
సాకార నిగమాకార - మాకై నీ దీవెనవయ్య శ్రీ వెంకటేశా ॥

## 11

అభయమభయమయ్య శ్రీ వెంకటేశ
శుభ శాంతి దాతా శ్రీ తిరుమలేశ ॥

1. ఎత్తుకొండలపైన ఎవరురారనుకున్న
ఎందేని దాగున్న వెతికేము వెంకన్న
భక్తితో చేరేము మ్రొక్కులను తీర్చేము
వసుధలో వెలసిన వైకుంఠవాసా ॥
2. జాడయే తెలియని ఏడు కొండలనెక్కి
ఏడు తలుపులు దాటి ఎదురుగా నిను మ్రొక్కి
గట్టిగా పిలచిన పలుకకక చూచేవు
నీ పాద సేవకై నిలిచేము దేవా ॥
3. కదలక నిలుచుండి కదిలింతువో జనుల
వెంకన్న గోవింద అని చేరు భక్తుల
మొర వినుచు దరిజేర్చి వరమొసగు దేవా
కలియుగంబున మాకు ఇలవేల్పు నీవయ్యా ॥

## 12

శ్రీ వెంకటేశా దయాసాగరా

1. ఎక్కడో దూరాన ఏడుకొండల మీద
ఎక్కి కూర్చుని ప్రజల మ్రొక్కులందే వాడ
ఇక్కడే మా యింట వెలసినావయ్యా
మా హృదయసీమలో నిలిచినావయ్యా

2. మనసె తిరుపతి కొండ మాకు నీవే అండ
కనులలో నీ పాదకమలాలు నిండ
నిన్ను భావించేము నిన్ను కొలిచేము
ఆదుకోరమ్మని నిన్ను పిలిచేము ॥

3. దేవతలకందరికి దేవుడవు నీవు
తలచినంతనె కనుల మెదలుతుంటావు
పిలచినంతనె బదులు పలుకుతుంటావు
నన్ను నీదాసిగా పాలించవయ్యా ॥

## 13

ఏడుకొండల శ్రీనివాసా మూడుమూర్తుల తిరుమలేశా
ఏడేడు జన్మల పాపములు - ఎడబాపి బ్రోచే వెంకటేశా

1. కోటికి పడగెత్తినా ధనవంతుడు - నీ గుడిముంగిట సామాన్యుడు
కూటికోసం శ్రమపడే నిర్భాగ్యుడు - నీ కృపకెప్పుడూ సమపాత్రుడు॥

2. మమకారాలు ఉండరాదని - మా తల నీలాలు తీసికొందువు
నీది నాదని ఏది లేదని - నిలువు దోపిడి వలుచుకొందువు
వెళ్ళునప్పుడు వెంటరాదని ముడుపులన్ని ఊడ్చుకొందువు
అడుగడుగున వేదాంతమున్నది - నీ ఆరాధనలో సాధనున్నది ॥

3. ఆసేతు శీతాచలమునీవే దైవము
ఆబాల గోపాలమ్ము నిన్నే కొల్తుము
నీ దివ్యమంగళరూపము మా నిత్య దర్శన తేజము
నీ పాదపద్మ యుగళము సంసార సాగర తరణము ॥

## 14

స్వామి శ్రీనివాసా ముద్దు వెంకటశా
బిడ్డల తనిపీ లాలింప - మెల్లగా ఆటల పాలించరా॥

1. నీలి కన్నుల కాంతి నిండుగ కనులకు భ్రాంతి
సూర్యుని కనుగొను రీతి నగవుల తోచెను ప్రీతి
నీ అందానికి నీవెకదా ఆ శశిరేయే వలచి మబ్బుల మరుగాయె
రమ్మా శ్రీనివాసా శుభ్ర మందహాస ॥
2. ధరణిని నీదె అందం నీ నగవే బ్రహ్మానందం
పూర్వపు పుణ్య రాసి కమ్మని నీ అనుబంధం
స్వామిని చూసి మురిసితిని ఈ నాడే దాసి దన్యత చెందినది
నిత్యదివ్యరూపా - అస్మదీయ దీపా
బిడ్డల తనిపి లాలింప - లీలలు చూపి పాలించరా ॥

## 15

ఒక పిలుపులో పిలిచితే పలుకుతావట
ఆ పలుకులో కులుకుతావట
ఆపదమొక్కుల స్వామీ - నీ సన్నిధి నా పెన్నిధి ॥
1. కొండంత దేవుడవని - కొండత ఆశతో
నీ కొండ చేరి వచ్చితిని - అండచేచర్చి కాపాడరా ॥
2. అభయహస్తమున్నదట - అభయమూర్తి నీవేనట
అభయదానమిచ్చి నాకు భవతరణ పథమ్మ చూపు ॥
3. వడ్డీ కాసులవాడవట - వడ్డీ వడ్డీ గుంజుదువట
అసలు లేని దాననయ్య - వెతలు బాపి కావవయ్య ॥

## 16

నీ కొండకు నీవే రప్పించుకో - ఆపదమొక్కులు మాచే ఇప్పించుకో
ఓ తిరుపతి వెంకటేశ్వరా - ఓ తిరుపతి వెంకటేశ ఓ శ్రీనివాసా
నీవిచ్చిన ఈ జన్మకు విలువ కట్టుకో ॥
1. కొండంత సంసారం మోయలేని మానవులం
ఏడుకొండలనెక్కి రమ్మంటే రాలేము
సాటి మనిషి సౌఖ్యానికి సాయపడని దుర్బలులం
స్వర్గానికి నిచ్చెనలు వేయలేము ॥
2. మా మనస్సు మా హృదయం పరస్పరం శత్రువులై
మా లోపలి దివ్యజ్యోతి మసకేసి పోతున్నది
అహంకార మణగించి మమకారం తొలగించి

చేయూతనిచ్చి మమ్ము చేరదీసుకో ॥

## 17

శ్లో॥ వందే ఆశ్రిత రక్షణం శుభకరం వందే కృపా వీక్షణం
వందే కౌస్తుభ భూషణం గిరిధరం శ్రీ వెంకటేశం భజే ॥

జయ జయ శ్రీ వెంకటేశా - జయ జయ శ్రీ శ్రీనివాసా

1. ఆకాశ శిఖరాన అలరారు వైకుంఠ
ధామమ్ము కనిపించు తిరుమల క్షేత్రం
ఏడుకొండలపైన తులలేని గగనాన -వడ్డీ కాసుల దొరా ఆఅఅఅ..

2. మా పూజలనుకొని మమ్మేలు దేవ - పాపాలు పోద్రోలి కాపాడవా
మనవి చేకొని మమ్ము పాలించవా - అలమేలు మంగ పతీ .....

3. కలికాల దైవమై వెలయుచు నున్నావు - ఇందిర హృదయారవిందాగోవిందా
నాగేంద్ర పరితోష నిత్యకళ్యాణ - భోగేంద్ర ఫణిభూషణ ॥

## 18

తిరుమల మందిర సుందరా - సుమధుర కరుణా సాగరా
ఏ పేరున నిను పిలిచేను రా - ఏ రూపముగా కొలిచేను రా ॥

1. పాలకడలిలో శేషశయ్యపై - పవళించిన శ్రీ పతివో
వెండికొండపై నిండు మనసుతో - వెలిగే గౌరీపతివో
ముగురమ్మలకే మూలపుటమ్మగా -భువిలో వెలసిన ఆది శక్తివో ॥

2. కాంతులు చిందే నీ ముఖ బింబము కాంచిన చాలును ఘడియైనా
నీ గుడి వాకట దివ్వెను నేనై - వెలిగిన చాలును రేయైనా
నీ పదములపై కుసుమము నేనై నిలచిన చాలును క్షణమైనా ॥

## 19

శ్రీ వేంకటేశ ఈశా - శేషాద్రి శిఖరవాసా

1. శరదిందు మందహాసా - శతకోటి భాను తేజా

2. నీ మీద భారముంచి - నిలవాలి లోకమంత
మమకార మెల్ల విరిసీ - మెలగాలి మానవాళీ ॥

3. పెడదారి పడినవారి - నడిపించు మంచిదారి
ఏదారి లేనివారి - కాపాడు సూత్రధారీ ॥

## 20

ఓ వేంకటాచలపతీ...... నీ చరణాలే సద్గతి
నిను నిత్యం పూజించే మనిషి మనసె తిరుపతి ॥

1. సకల కళా సంపన్నములోయీ నీ కన్నులు
నిఖిల పాప తిమిర హరములోయీ నీ చూపులు
ఆ కన్నులు ఆ చూపులు మా ఆపదలకు కాపులు
కరుణామృతభరితా శ్రిత వరదాద్భుత విలసిత ॥

2. సంకట శుభ సంచిత వర ధరములు - నీకరములు
అతులిత మహిమాన్విత శ్రీకరములు నీ వరములు
ఆ కరములు నీ వరములు ఆనంద రసాకరములు
ఫలదాయము నీ సాయము దయసేయుము స్వామీ ॥

## 21

తల్లివి నీవే తండ్రివి నీవే
మమ్ము లాలించి పాలించరావా దేవా॥

1. కారు చీకటులు కల్పించినావు - కాంతి రేఖలను అందించినావు
చీకటులను బాపి వెలుగుదారి చూపి - మా పాలిటి దేవుడవై కాపాడవయ్యా

2. నీవు కనరాని చోటే లేదు - నీవు వినలేని పిలుపేలేదు
మా మొరాలకించి మమ్ముల దీవించి - నీ చల్లని నీడలో నిలువనీయవయ్యా

## 22

ఎందులకో యీ తాపత్రయంబు
జీవులకయ్యో తెలియదు పాపం
ఈ లోకమంతా ఈనీ మాయనిండే ॥ఎం॥

1. పరమార్థంబు మదిలోన చింతింపరు
పరమాత్ముని దర్శింప యత్నింపరు
ఇది నాదేనని నాకు నేనేనని
ఈ ఆశల పాశము మెడ చుట్టుకొందురు ॥ఎం॥

2. ఈ మాయల తెర వెనుక ఏమున్నదో
మోహబంధాల త్రుంచేది ఏ ఖడ్గమో
నాకు చూపింపవా నను రక్షింపవా
ఓ వేంకటచలవాస ఓ వేంకటేశా ॥ఎం॥

3. మము శిక్షింప రక్షింప దక్షుండవు
పలపక్షము చూపని మా తండ్రివి
దీన రక్షామణి దైవ చూడామణి
నే దీనుడ బ్రోవవే మోక్షప్రదాతా ॥ఎం॥

## 23

నళినీదళ నయనా శ్రీరమణా
అలుగుట తగునా అరవిందనయనా ॥న॥

1. కలుముల జవరాలు కలదట నీకు
ఫలమేమిటిరా ప్రభువర మాకు
పలు యిడుములు నే పడి నినుగాంచి
పిలువగ రారా వేంకటచలపతి ॥న॥

2. పురి విడనాడి గిరి తెగనాడి
అరుదెంచితివట అరమరవీడి
తిరుపతి గిరిపైన తిరుగుచుంటివట
కరివరదా మము గావుమురా యిక ॥న॥

## 24

వెంకన్న నామమే భక్తితో కొలిచితే
చేలిన పాపములే ఓ జీవ చిలుకా
సర్వము మాయమౌనే ఓ జీవ చిలుకా ॥

1. భక్తికి మార్గము ఆత్మ విచారమే
దీనికి కీలకం సత్యమైన జీవితం
మావారు నీ వారని భేదము చూపెదవు చిలుకా...
దుఃఖము పాలౌదువే ఓ జీవ చిలుకా

2. మేల్ మేల్ మేలని గర్వము చెందెదవు చిలుకా...
నీవే శరణ్యమని వెంకన్న పాదములే
విడువక పట్టుకుంటే ఓ జీవ చిలుకా
జన్మ తరియించు కాదే ఓ జీవ చిలుకా

3. ఏడు కొండలవాడా నాపాలి దేవుడా
శ్రీలక్ష్మి నాధుడా నీ సుతుల బ్రోవరా
శేషగిరి వాసుడా బిరబిర రావేరా

రా రా అని ముచ్చటగా పిలువరాదా ఓ జీవ చిలుకా
ముక్తి ఫలమందరాదా ఓ జీవ చిలుకా ॥

## 25

శ్రీనివాస దయతోడ మమ్ము కావరావేల
శ్రీ పద్మ హృదయేశ ప్రియమారగా శ్రీవేంకటేశ
కరుణాంతరంగ బ్రోవంగ రావేలరా ॥శ్రీ॥
నిరతము నీ కరుణా మాపైనబరపి - నిత్యము భువిలోన కాపాడుమా
మోహము తెగపెంచి మోసము చేసే అహము మాలో అణగించివేసి
మమ్ముల నిరతము కావగరావా - మాదిక్కునీవేనుగా...
ఇలలోనని మ్రొక్కుకొన్నంతమాకు - ఎనలేని సౌఖ్యాల నిప్పించువాడు॥

## 26

జయ జయ జయ శ్రీ వెంకటేశ
జయ జయ జయ ఓం శ్రీతజనపోషా ॥

1. సనకాది ఋషులు సన్నుతి సేయ - లక్ష్మీదేవి నీ పాదములొత్తగ
భృగుకోపమున వైకుంఠము వీడి - భూలోకమునే చేరితివయ్యా॥జ॥

2. వల్మీకమున దాగియుండగా - రుద్రుడు గోవై పాలివ్వ
గొల్లడొకడు నీ శిరమున బాదగ - ఘోరశాపమునె ఇచ్చితివయ్యా॥జ॥

3. కానలలోన ఒంటివాడవై - తిరుగుచు వకుళను చేరితివయ్యా
వకుళమాతకు ముద్దుబిడ్డవై - మురిపెము తోడ పెరిగితివయ్యా॥జ॥

సాకీ॥ అంత ఒక దినమ్మున పూదోట
ఆకాశరాజు తనయ శ్రీ పద్మావతీ దేవిని
గాంచి వలచి వలపించితివో మహానుభావ

4. లోకనాధ నీ కళ్యాణమునకు - కుబేరపతిని యాచించి
ఆ కుబేర ధనముతో మీ కళ్యాణము - మహోత్సవముగా జరిగినదయ్యా
ఆనందమానందమాయెనే -పరమానందమానందమాయెనే॥

సాకీ ॥ ధర్మపత్నితోదారిలోనున్న అగస్త్యముని ఆశ్రమంబున
ఆరు మాసములు అతిధిగ నున్నావో దేవా ॥

5. కొండలపైన తొండమానుడు - ఆలయమొకటి కట్టించెనయా
స్వర్ణ శిఖరపు శేషశైలమున - స్థిరనివాసివై నిలచితివయ్యా ॥

6. రమాదేవి నిను వెదకుచు చేరగ - శిలారూపమున వెలసితివయ్యా
భక్తకోటికిదె నిత్య దర్శనం - పాప విమోచన పుణ్యస్థలమయా
నీ మహత్య పఠనమె మహాస్తోత్రమయ
నీ దివ్యనామమే కైవల్యమయ్యా
దీనుల మమ్ము కరుణించవయ్యా వెంకటేశ
నమో వెంకటేశ - నమః శ్రీనివాస - నమో చిద్విలాస - నమః పరమపురుష
నమో తిరుమలేశ - నమః కలియుగేశ - నమో వేద వేద్య-నమః విశ్వరూప
నమోలక్ష్మీనాథ - నమః జగన్నాథ - నమస్తే మనస్తే నమస్తే నమః

## 27

ఏడుకొండలస్వామి -ఎక్కడున్నావయ్యా
ఎన్నిమెట్లెక్కినా - కానరావేమయ్యా ॥ఏడు॥
1. ఆకాశమంటు ఈ కొండశిఖరమ్ముపై
మనుషులకు దూరంగా మ సలుతున్నావా ॥ఏడు॥
2. ఎచ్చోట గాంచిన నీవుందువందురే
ఏమిటో ఈ మాయ తెలియకున్నామయ్యా
3. ఈ అడవి దారిలో చేయూతనీయవా
నీపాద సన్నిధికి మము చేరనీవా ॥ఏడు॥

## 28

## నిత్య సేవలు

జయవేంకటేశా। జయ తిరుమలేశా।
జయ శ్రీనివాసా। జయతు జయతు స్వామి ॥
1. ఉదయాద్రిపై తోచె - అరుణరేఖల్లు
అల అంబారవము పాలధారుల్లు
పులుగు సంతానాల కలకూజితములు।
విప్రవర్యులు చేయు వేదఘోషల్లు
సుప్రభాతం బయ్యె మమ్మేలు కొనగ
మేలుకో వెంకయ్య మేలుకోవయ్యా ॥
2. అపరంజి కుంభాల ఆకాశగంగ

అందుత్తరంబులను అభిషేకమునకు తెచ్చి
మల్లెలు, మొల్లలు, మంచి తులసిరులు
మందార, కరవీర మాలికలు తెచ్చి
బాగుగా రాజిల్లు మంత్రపుష్పముతో
తోయజేక్షణ నీకు తోమాలసేవా ॥

3. బంగారు వాకిలికి, బయట వేంచేసి
నిత్య కల్యాణ సంపూజితుడవగుచు
పంచాంగ పఠనమ్ము బహుప్రీతి వినుచు
ఆర్జితమ్ముల కనుల నవధరింపుచును
కోటి శాధములు వినుచు, హారతులుగొనుచు
కువలయేక్షణ నీవు కొలువు తీరేవు ॥

4. అఖిలాండ బ్రహ్మాండముల కొలిచి దెలిపి
బ్రహ్మాదిసురకోటి మకుట మాణిక్య
ద్యుతి మండితములైన తిరుపాదములకు
అతిభక్తి శ్రీకృష్ణతులసీ దళాన
నీనామములు గూర్చి వినుతి సేయుచును
అంబుజేక్షణ సహస్రార్చనకు సేవ ॥

5. జే గంట లెల్లను చెలరేగి మ్రోగ
గోవింద గోవింద యనుచు ఘోషింప
బంగారు రంగారు గంగాళములతో
భక్ష్యాలు, భోజ్యాలు, చోష్య, లేహ్యాలు
పానీయములు తెచ్చి ప్రాణాహుతులతో
నళినయేక్షణ నీకు నైవేద్య సేవ ॥

6. పసిడి పయ్యాఖాన పట్టు పరుపులపై
భోగమూర్తివి నీవు పవళించియుండ
కస్తూరి జవ్వాది (జి) ఘనతాహమాది
పరిమళద్రవ్యాలు, ఫలక్షీరములతో
శ్రీదేవి భూదేవి సేవించియుండ
మధురమౌ గీతికల మంత్ర గానములో
ఏడుకొండల స్వామి ఏకాంతసేవ ॥జయ॥

## 29

నమో వెంకటేశా వనమో తిరిమలేశా -నమో నమో తిరుమలేశా
మహానందమాయే - ఓ మహాదేవ దేవా ॥నమో॥

1. ముడుపులు నీకొసగే - మా మొక్కులు తీర్పుమయా
ముక్తికోరి వచ్చే నీ భక్తుల బ్రోవుమయా ॥నమో॥

2. నరకతుల్యమౌ ఈ భువి స్వర్గము చేయుమయా
మనుజులు నిను చేరే పరమార్థము తెలుపుమయా ॥నమో॥

# శ్రీ అన్నమాచార్య కీర్తనలు

## 1

బ్రహ్మ కడిగిన పాదము
బ్రహ్మము తాననే పాదము

1. చెలగి వసుధ గొలిచిన నీ పాదము
బలి తల మోపిన పాదము
తలగక గగనము తన్నిన పాదము
బలరిపు గాచిన పాదము ॥బ్రహ్మ॥

2. కామిని పాపము కడిగిన పాదము
పాము తలనిడిన పాదము
ప్రేమతో శ్రీసతి పట్టెడి పాదము
పామిడి తురగపు పాదము ॥బ్రహ్మ॥

3. పరమయోగులకు పరి పరి విధముల
వరమొసగెడి నీ పాదము
తిరువేంకటగిరి స్థిరమని నమ్మిన
పరమపదము నీ పాదము ॥బ్రహ్మ॥

## 2

కేశవా మాధవా మధుసూదనా
శ్రీధరా వదనఖం చింతయామి యూయం ॥కేశవా॥

1. వామనా గోవింద వాసుదేవ ప్రద్యుమ్న
రామ రామ కృష్ణా నారాయణాచ్యుతా
దామోదరానిరుద్ధ దైవ పుండరీకాక్ష
నామత్రయాధీశ నమో నమో ॥కేశవా॥

2. పురుషోత్తమా పుండరీకాక్ష దివ్య హరి సంకర్షణా అదోక్షజా
నారసింహ హృషీకేశ నగధరా త్రివిక్రమ
శరణాగతరక్షకా జయ జయా సేవే ॥కేశవా॥

3. మహిత జనార్దనా మత్స్యకూర్మ వరాహ
సహజ భార్గవ బుద్ధ జయ తురంగ కల్కి
విహిత విజ్ఞాన శ్రీ వెంకటేశ శుభకరమ్
అహమిహ తవ పద దాస్యం అనిశం భజామి ॥కేశవా॥

## 3

ముద్దుగారే యశోదా ముంగిట ముత్యము వీడు
దిద్దరాని మహిమల దేవకీ సుతుడు ॥ముద్దు॥

1. అంతలింత గొల్లెతల అరచేతి మాణిక్యము
పంతమాడే కంసుని పాలి వజ్రము
కాంతుల మూడు లోకాల గరుడ పచ్చ పూస
చెంతల మాలో నున్న చిన్ని కృష్ణుడు ॥ముద్దు॥

2. రతికేళి రుక్మిణికి రంగుమోవి పగడము
మితి గోవర్ధనపు గోమేధికము
సతమై శంఖ చక్రాల సందుల వైఢూర్యము
గతియై మమ్ము గాచేటి కమలాక్షుడు ॥ముద్దు॥

3. కాళింగుని పడగలపైన గప్పిన పుష్యరాగము
ఏలేటి శ్రీ వేంకటాద్రి ఇంద్రనీలము
పాలజలనిధిలోన బాయని దివ్యరత్నము
బాలుని వలె తిరిగీ బద్మనాభుడు ॥ముద్దు॥

## 4

తందనాన అహి తందనాన హురె
తందనాన భళఆ తందనాన
బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే పర
బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే ॥తంద॥

1. కందువగు హీనాధికము లిందు లేవు
అందరికి శ్రీ హరే అంతరాత్మ
ఇందులో జంతుకులమంతా నొకటే
అందరికి శ్రీహరే అంతరాత్మ ॥తంద॥

2. నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే
అండనే బంటు నిద్ర అదియునొకటే
మెండైన బ్రాహ్మణుడు మెట్టు భూమి ఒకటే
చండాలుడుండేటి సరిభూమి ఒకటే ॥తంద॥

3. అనుగు దేవతలకును అల కామసుఖమొకటే
ఘనకీట పశువులకు కామసుఖమొక్కటే

దిన మహోరాత్రములు తెగి ధనాఢ్యునకొకటే
వొనర నిజు పేదకును వొక్కటే అవియు ॥తంద॥

4. కొరలి శిష్టాన్నములు గొను నాఁకలొకటే
తిరుగు దుష్టాన్నములు తిను నాఁకలొకటే
పరగ దుర్గంధములపై వాయువొకటే
వరసఁ బరిమళముపై వాయువొకటే ॥తంద॥

5. కడిఁగి యేనుగు మీద గాయు యెండొకటే
పుడమి శునకముమీదఁ బొలయు నెండొకటే
కడుఁపుణ్యులను బాప కర్ములను సరిగావ
జడియు శ్రీ వేంకటేశ్వరు నామమొకటే ॥తంద॥

## 5

హరినీవే సర్వాత్మకుడవు, స్థిరమగుభావన నీయగదే ॥

1. పారక మానదు పాపపు మనసిది ఈ రసములలలో ఎందైనా
నీరజాక్ష ఇది నీమహిమేనని ఈ రీతుల తలపీయగదే ॥

2. చూడకమానవు చూచెడి కన్నులు ఏడనేదైన ఇతరములు
ఈడనన్నింట నీ రూపము గన ఈడులేని తెలివీయగదే ॥

3. కలుగక మానవు కాయపు సుఖములు ఇల లోపల గలవెన్నైనా
అలరిన శ్రీ వెకంటాధిపనీకె ఇలనర్పితమగు నిజమీయగదే ॥

## 6

నానాటి బ్రతుకు నాటకము
కానక కన్నది కైవల్యము ॥నానాటి॥

1. పుట్టుటయు నిజము, పోవుటయు నిజము
నట్టనడిమి నీ పని నాటకము
ఎట్టనెదుటగల దీ ప్రపంచము
కట్టగడపటిది కైవల్యము ॥నానాటి॥

2. కుడిచే దన్నము కోక చుట్టెడిది
నడుమంత్రపు పని నాటకము
వొడి గట్టుకొనిన ఉభయ కర్మములు
గడి దాటినపుడె కైవల్యము ॥నానాటి॥

3. తెగదు పాపము తీరదు పుణ్యము
నగి నగి కాలము నాటకము
యెగువనె శ్రీ వేంకటేశ్వరుడేలిక
గగనము మీదిది కైవల్యము ॥నానాటి॥

## 7

భావములోన భాగ్యమునందున
గోవింద గోవింద యని కొలువవో మనసా ॥భావములో॥

1 హరి అవతారములే యఖిలదేవతలు
హరిలోనివే బ్రహ్మాండంబులు
హరి నామములే అన్ని మంత్రములు
హరి హరి హరి హరి హరి యనవో మనసా ॥భావములో॥

2. విష్ణుని మహిమలే విహిత కర్మములు
విష్ణు పొగడెడివె వేదంబులు
విష్ణుడొక్కడే విశ్వాంతరాత్ముడు
విష్ణువు విష్ణువని వెదకవె ఓ మనసా ॥భావములో॥

3. అచ్యుతుడితడే ఆదియు నంత్యము
అచ్యుతుడే యసురాంతకుడు
అచ్యుతుడే శ్రీవేంకటేశ్వరుడు
అచ్యుత అచ్యుత శరణనవో మనసా ॥భావములో॥

## 8

ఏ కులజుడేమి యెవ్వడైననేమి
ఆకడ నాతడే హరినెఱిఁగినవాడు

1. పరగిన సత్య సంపన్నుడైన వాఁడే
పరనింద సేయుఁ దత్పరుడు గాని వాఁడు
అరుదైన భూత దయానిధి యగువాఁడే
పరులు తానే యని భావించువాఁడు ॥ఏ కులజు॥

2. నిర్మలుఁడై యాత్మ నియతి గలుగువాఁడే
ధర్మ తత్పరతబుద్ధిఁ దగిలినవాఁడు
కర్మమార్గములు తడవని వాఁడే
మర్మమై హరి భక్తి మఱవనివాఁడు ॥ఏకులజు॥

3. జగతిపై హితముగాఁ జరియించువాఁడే
పరలేక మతిలోన బ్రతికినవాఁడు
తెగి సకలము నాత్మఁ దెలిసినవాఁడే
తగిలి వేంకటేశు దాసుఁడయినవాఁడు ॥ఏ కులజు॥

## 9

గోవిందాశ్రిత గోకులబృందా
పావన జయ జయ పరమానందా ॥గోవిందా॥

1. జగదభిరామా సహస్రనామా
సుగుణధామ సంస్తుత నామా
గగన శ్యామ ఘనరిపు భీమ
అగణిత రఘువంశాంబుధి సోమా ॥గోవిందా॥

2. గరుడతురంగా (కారో) పారోత్తుంగా
శరవిభంగా ఫణిశయనాంగా
కరుణాపాంగా కమలాసంగా
వరశ్రీ వేంకట గిరిపతి రంగా ॥గోవిందా॥

## 10

నారాయణ తే నమో నమో
భవ నారద సన్నుత నమో నమో

1. మురహర భవహర ముకుంద మాధవ
గరుడ గమన పంకజ నాభా
పరమ పురుష భవబంధవమోచన
నరమృగ శరీర నమో నమో ॥నారాయణ తే॥

2. జలధి శయన రవి చంద్ర విలోచన
జలరుహ భవనుత చరణయుగ
బలిబంధన గోపవధూవల్లభ
నళినోదరతేనమో నమో ॥నారాయణ తే॥

3. ఆదిదేవ సకలాగమ పూజిత
యాదవకుల మోహన రూపా
వేదోద్ధర తిరు వేంకట నాయక
నాదప్రియ తే నమో నమో ॥నారాయణ తే॥

## 11

కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు
కొండలంత వరములు గుప్పెడివాడు

1. కుమ్మరదాసుడైన కురువరతినంబి
ఇమ్మన్న వరములెల్ల ఇచ్చినవాడు
దొమ్ములు సేసినయట్టి తొండమాన్ చక్కురవర్తి
రమ్మన్న చోటికి వచ్చి నమ్మినవాడు ॥కొండలలో॥

2. అచ్చపు వేడుకతోడననంతాళువారికి
ముచ్చిలి వెట్టికి మన్ను మోచినవాడు
మచ్చిక దొలఁక దిరుమలనంబితోడ
నిచ్చనిచ్చ మాటలాడి నొచ్చినఁవాడు ॥కొండలలో॥

3. కంచిలోన నుండు దిరుకచ్చినంబి మీద
కరుణించి తన ఎడకు రప్పించిన వాడు
యెంచి యెక్కుడైన వేంకటేశుడు మనలను
మంచివాడై కరుణ బాలించినవాఁడు ॥కొండలలో॥

## 12

ఎక్కడిమానుషజన్మం బెత్తిన ఫలమేమున్నది
నిక్కము నిన్నే(నే) నమ్మితి నీ చిత్తంబికను

1. మరువను ఆహారంబును మరువను సంసార సుఖము
మరువను ఇంద్రియ భోగము మాధవ నీ మాయ
మరిచెద సుజ్ఞానంబును మరిచెద తత్త్వ రహస్యము
మరిచెద గురువును దైవము మాధవ నీ మాయ॥ఎక్కడి॥

2. విడువను బాపము పుణ్యము విడువను నా దుర్గణములు
విడువను మిక్కిలి యావలు విష్ణుడ నీ మాయ
విడిచెద షట్కర్మంబులు విడిచెద వైరాగ్యంబును
విడిచెద నాచారంబును విష్ణుడ నీ మాయ ॥ఎక్కడి॥

3. తగిలెద బహు లంపటముల తగిలెద బహుబంధముల
తగులను మోక్షపు మార్గము తలఁపున యెంతైనా
అగపడి శ్రీ వేంకటేశ్వర అంతర్యామివై
నగి నగి నను నీవేలితి నాకా యీ మాయా ॥ఎక్కడి॥

## 13

ఇందరికి అభయంబు లిచ్చు చేయి
కందువగు మంచి బంగారు చేయి

1. వెలలేని వేదములు వెదకి తెచ్చిన చేయి
చిలుకు గుబ్బలి కింద జేర్చు చేయి
కలికియగు భూకాంత గౌగలించిన చేయి
వలనైన కొనగోళ్ళ వాడి చేయి ॥ఇందరికి॥

2. తనివోక బలిచేత దానమడిగిన చేయి
నొనరంగ భూదానమొసగు చేయి
మొనసి జలనిధి యమ్ము మొనకు దెచ్చిన చేయి
యొనయ నాగేలు ధరయించు చేయి ॥ఇందరికి॥

3. పురసతుల మానములు పొల్లవేసిన చేయి
తురగంబు బరపెడి దొడ్డ చేయి
తిరు వేంకటాచలాధీశుడై మోక్షంబు
తెరవు ప్రాణులనెల్ల దెలిపెడి చేయి ॥ఇందరికి॥

## 14

అదివో అల్లదివో శ్రీ హరి వాసము
పదివేలశేషుల డగలమయము ॥అదివో॥

1. అదె వేంకటాచల మహితోన్నతము
అదిగో బ్రహ్మాదుల కపురూపము
అదిగో నిత్యనివాస మఖిల మునులకు
నదెచూడుడదె మ్రొక్కుడానందమయము ॥అదివో॥

2. చెంగటనల్లదిగో శేషాచలము
నింగినున్న దేవతల నిజవాసము
ముంగిట నల్లదివో మూల నున్న ధనము
బంగారు శిఖరాలబహు బ్రహ్మ మయము ॥అదివో॥

3. కైవల్యపదము వేంకటనగమదిగో
తిరువేంకటపతికి సిరులైనది
భావింప సకల సంపద రూపమదిగో
పావనములకెల్ల పావనమయము ॥అదివో॥

## 15

చాలదా హరినామ సౌఖ్యామృతము తమకు
చాలదా హితమైన చవులెల్ల నొసగ
ఇది ఒకటి హరినామమింతైన చాలదా
చెదరకీ జన్మముల చెరలు విడిపింప
మదినొకటి హరినామ మంత్రమది చాలదా
పదివేలు నరక కూపములు వెడలింప ॥చాలదా॥
తగు వెంకటేశు కీర్తనమొకటి చాలదా
జగములోకల్పభూజంబులై యుండ
సొగసి ~~ఈ~~ విభుని దాసుల కరుణ చాలదా
నగవు చూపులను - ఉన్నతములను చూపి ॥చాలదా॥
జయ గోవింద హరీ - జయ గోపాల హరీ
భజగోవింద హరీ - భజ గోపాల హరీ
గోవింద జయ జయ గోపాల జయ జయ
భజగోవింద హరీ - భజగోవింద హరీ ॥

# శ్రీ సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు

## 1

చింతా నాస్తి కిలా
తేషాం చింతా నాస్తి కిలా
1. శమ దమ కరుణా సంపూర్ణానాం
సాధు సమాగమ సంకీర్ణానాం ॥
2. కాలత్రయ జిత కందర్పానాం
ఖండిత సర్వేంద్రియ దర్పాణాం ॥
3. పరమహంసగురు పద చిత్తానాం
బ్రహ్మానందామృత మత్తానాం ॥

## 2

ప॥ స్థిరతా నహి నహి రే
మానస స్థిరతా నహి నహి రే
1. తాపత్రయ సాగర మగ్నానాం
దర్పాంహంకార విలగ్నానాం ॥
2. విషయపాశ వేష్టిత చిత్తానాం
విపరీత జ్ఞాన విమత్తానాం ॥
3. పరమహంస యోగ విరుద్ధానాం
బహు చంచలతర సుఖ సిద్ధానాం ॥

## 3

ప॥ స్మర వారం వారం చేతః
స్మర నంద కుమారం ॥
1. గోష కుటీర పయోఘృత చోరం
గోకుల బృందావన సంచారం ॥
2. వేణు రవామృత పాన కిశోరం
సృష్టి స్థితి లయ హేతు విహారం ॥
3. పరమహంస హృత్ పంకజ కీరం
పటుతర ధేనుక బక సంచారం ॥

## 4

ప॥ గాయతి వనమాలీ మధురం

గాయతి వనమాలీ ॥

1. పుష్ప సుగంధ సుమలయ సమీరే
మునిజన సేవిత యమునా తీరే ॥

2. కూజిత శుక పిక ముఖ ఖగ కుంజే
కుటిలాలక బహు నీరద పుంజే ॥

3. తులసీదామ విభూషణహారీ
జలజ భవ స్తుత సద్గుణ శౌరీ॥

4. పరమహంసహృదయోత్సవకారీ
పరిపూరిత మురళీ రవ ధారీ ॥

## 5

సర్వం బ్రహ్మమయం రేరే
సర్వం బ్రహ్మమయం

1. కిం వచనీయం కిమ వచనీయం
కిం రచనీయంకిమ రచనీయం ॥

2. కిం పఠనీయం కిమ రఠనీయం
కింభజనీయం కిమ భజనీయం ॥

3. కిం బోద్ధవ్యం కిమ బోద్ధవ్యం
కిం భోక్తవ్యం కిమ భోక్తవ్యం ॥

4. సర్వత్ర సదా హంస ధ్యానం
కర్తవ్యం భో ముక్తి నిధానం ॥

## 6

ప॥ చేతః శ్రీరామం చింతయ జీమూత శ్యామం ॥

1. అంగీకృత తుంబురు సంగీతం
హనుమ ద్గవయ గవాక్ష సమేతం ॥

2. నవరత్న స్థాపిత కోటీరం
నవ తులసీ దళ కల్పితహారం ॥

3. పరమహంస హృద్గోపురదీపం
చరణ దళిత ముని తరుణీశాపం ॥

## 7

భజరే గోపాలం మానస

భజరే గోపాలం॥

1. భజ గోపాలం భజిత కుచేలం
త్రిజగన్మూలం దితిసుతకాలం ॥

2. ఆగమ సారం యోగ విచారం
భోగశరీరం భువనాధారం ॥

3 .కదన కుఠారం కలుష విదూరం
మదన కుమారం మధు సంహారం॥

4. నత మందారం నంద కిశోరం
హత చాణూరం హంస విహారం ॥

## 8

ప॥ భజరే యదునాథం మానస
భజరే యదునాథం ॥

1. గోప వధూపరి రంభణలోలం
గోప కిశోరమ్ అద్భుత లీలం ॥

2. కపటాంగీకృత మానుష వేషం
కపట నాట్యకృత కృత్స్న సువేషమ్ ॥

3. పరమహంస హృత్తత్వ స్వరూపం
ప్రణవ పయోధర ప్రణవ స్వరూపం ॥

## 9

ప॥ పిబరే రామ రసం రసనే పిబరే రామ రసం

1. దూరీకృత పాతక సంసర్గం
పూరిత నానావిధ ఫలవర్గం ॥

2. జనన మరణ భయ శోక విదూరం
సకల శాస్త్ర నిగమాగమ సారం ॥

3. శుద్ధ పరమహంస ఆశ్రమ గీతం
శుక శౌనక కౌసిక ముఖ పీతం ॥

4. పమహంస వచనామృత సారం
బ్రహ్మానంద గుణాధిక సారం ॥

## 10

మానస సంచర రే, బ్రహ్మణి

మానస సంచరరే ॥
1. మద శిఖి పింఛ అలంకృత చికురే
మహనీయ కపోల విదిత ముకురే ॥మానస॥
2. శ్రీరమణీకుచ దుర్గ విహారే
సేవక జన మందిర మందారే మానస॥
పరమహంసముఖ చంద్ర చకోరే
పరిపూరిత మురళీ రవ ధారే ॥మానస॥

## 11

ప॥ ఖేలతి బ్రహ్మాండే భగవాన్
ఖేలతి పిండాండే ॥
1. హంసః సోzహం, హంస సోzహం,
హంసః సోzహం సో zహమేవేతి ॥
2. పరమాత్మాzహం పరిపూర్ణోzహం
బ్రహ్మైవాహమహం మహం బ్రహ్మేతి ॥
3. త్వక్చక్షుః శ్రుతిజిహ్వా ఘ్రాణే
పంచ విధ ప్రాణోపస్థానే ॥
4. శబ్ద స్పర్శ రసాదిక మాత్రే
సాత్త్విక రాజస తామస మిత్రే (వృత్తే) ॥
5. బద్ధి మనశ్చిత్తాహంకారే
భూ జల తేజో గగన సమీరే ॥
6. పరమహంస రూపేణ విహర్తా
4. పానీ పీకర్ ప్యాస్ బుఝావూఀ
నైనన్ కో కైసే సమ్‌ఝావూఀ
ఆంఖ్ మిచౌలీ ఛోడ్‌కే ఆవో
అబ్ ఘర్ ఆవో అబ్ తూ ఆవో
(మన్ కె వాసీ రే) ॥ద॥

5. నిర్బల్ కే బల్ ధన్ నిర్ధన్ కో
తుమ్ రఖ్‌వారే భక్త్ జనన్ కో
తేరే భజన్ మే సబ్ కుఛ్ పావూఀ
మిటె ఉదా సీ రే ॥ద॥

6. నామ్ జపే పర్ తుఝేన జానే

ఉన్ కో భీ తూ ఆప్‌నా మానే
తేరీ దయాకా అంత్ నహీ హై
హే దుఃఖ నాసీరే ॥ద॥

60

నా బోలె నా బోలె నా బోలె రే రాధా
ఘూంఘట్ కా పట్‌నా ఖోల్‌రే ॥రా॥

1. రాధా కీ లాజ్ భరే అఖియాం కే డోరే
దేఖోగే కైసే అబ్ గోకుల్ కి చోరీ
కైసే మోహన్ కా మన్ డోల్ రే ॥రా॥

2. యాద్ కరో జమునా కినారే సావరియా
ఫోడే థే రాధాకి బాహె డగరియా
ఇస్ కారణ్ నా తుమ్ సంగ్ బోలేరే ॥రా॥

3. ఝూటే హుయే యే నా మానేగి ఛలియా
చర్‌ణోం మో రాధా కీ రఖ్‌దే మురళియా
బాత్ బన్‌జాయే హోలె హోలెరే ॥రా॥

61

మన్ మోహనా రాధే బులావే
బిఖ్‌రే హై బైనీ సకుచే సునైనా
ముఖ్‌సే పుకారే మోరే ప్యారే కాన్హా ॥మ॥
జబ్‌సే గయే హో సుధ్ భీ న దీన్హా
లోక్ లాజ్ ఛోడీ, కులరీతి ఛోడీ
ప్రభు ప్రీతి జోరీ ప్రేమ పంథ్ తేరీ
ముఖ్‌సే పుకారే మోరే ప్యారే కాన్హా ॥మ॥

62

ప్యారే దరిసన్ దీజో ఆజ్
తుమ్ బిన్ రహియో న జాయ్...........

1. జల్ బిన్ కమల్ - చంద్ర్ బిన్ రజనీ
ఐసే తుమ్ దేఖ్యా బిన్ సజనీ
ఆకుల్ వ్యాకుల్ ఫిరూం - రైన్ దిన్
విరహ్ కలేజో ఖాయ్.....తుమ్ బిన్ రహియో న జాయ్........... ప్యారే

2. దివస్ న భూక్ - నీంద్ నహీ రైనా
ముఖ్ సూఁ కహత్ న ఆవో బైనా
కా కహుం కఛ్ కహత్ న ఆవే
మిల్‌కర్ తపన్ బుఝాయ్ తుమ్ బిన్ రహియో న జాయ్......ప్యారే
క్యోం తర్‌సావో అంతర్యామి
ఆయ్ మిలో కృపాకరో స్వామీ
మీరా దాసీ - జనమ్ జనమ్ కీ
పడే తిహారో పాఁయ్ తుమ్ బిన్ రహియో న జాయ్ .... ప్యారే

## 63

కుంజన్ బన్ ఛోడీ హే మాధో
కహా జాఉఁ గుణ్‌దామ్
1. జోమై హోతి ముక్తా మోతీ
గర్ బిఛ్ హోతీ హై...........
చరణ్ ఛులే తోహే మాధో ॥కహాఁ జావూ॥
2. జోమై హోతీ బన్ కి కోయలియా
గయ్యా చరావన్ ఆతీ
బోలియా సునాతీ హే మాధో ॥కహాఁ జావూ॥
3. జో తుమ్‌సే హో మిలన్ హమారా
మీరాకే .................. ఘన్ శ్యామ్
దర్‌శ బినా వ్యాకుల్ హే మాధో ॥కహాఁ జావూ॥

## 64

హరిభజన్‌బినా సుఖ్ శాంతి నహీ
హరినామ్‌బినా ఆనంద్ నహీ
ప్రేమ్‌భక్తి బినా ఉద్దార్ నహీ
గురుసేవ బినా నిర్వాణ్ నహీ ॥హరీ॥

## 65

హరిహరి హరిహరి స్మరణకరో
హరిచరణ కమల్ ధ్యాన్ కరో
మురళీ మాధవ సేవ కరో
మురహరి గిరిధారి భజనకరో ॥

66

మురళియా బాజ్ రే జమునాకే తీర్
మురళీ బజాకే మొరేమన్‌హర్‌లీనో
చిత్త్ ధరత్ నహి ధీర్ ॥ము॥
కారో కన్హయ్యా కారీ కమరియా
కారి జమునాకే నీర్
మీరాకే ప్రభు గిరిధర్ నాగర్
చరణ్‌కమల పర్ శీర్ ॥ము॥

67

జో తుమ్ తోడో పియా (ప్రభూ)
మై నాహి ఛోడూరే
తోరి ప్రీత్ తోడ్ కృష్ణా
కౌన్ సంగ్ జావూం రే ॥ (జో॥ డూ)
1. తుమ్ భయె తరువర్ - మై భయి పంఛియా
తుమ్ భయె సరోవర్ - మై తేరి మచియా
తుమ్ భయె గిరివర్ - మై భయి చారా
తుమ్ భయె చందా - మై భయి చకోరా ॥
2. తుమ్ భయె మోతి ప్రభుజీ (ప్రభు) - హమ్ భయె ధాగా
తుమ్ భయె సోనా - హమ్ భయె సుహాగా
మీరా కహే ప్రభు బ్రిజ్ కే వాసీ
సునో హే గోపాల్ -సునో హే గోపాల్
తుమ్ మేరే ఠాకుర్ - మై తేరి దాసీ ॥జో॥

68

ఆవన్ కీ ఆవాజ్
ఆజ్ సునీ మై హరీ ॥ఆవన్ కీ ఆవాజ్॥
1. మహల్ న ఛఢ్ చఢ్
జో మోరే సజనీ
కబ్ ఆవే మహరాజ్ .... ఆజ్ సునీ మై హరీ
2. దాదురే మోర్ పపీహా బోలే
కోయల్ మధురే సా........జ్

కోయలియా.................. కోయలియా...............కోయలియా
కోయల్ మధురే సాజ్
బర్సే బుందియా మేఘా బోలే
దామిన్ చోరే లా............ జ్ .......... ఆవన్ కీ ఆవాజ్
3. ధర్తీ రూప్ నవా నవ్ ధరియా
పియా మిలన్ కీ ఆజ్
మీరా కా చిత్ మీరా న మానే
వేగ మిలో మహరాజ్
ఆజ్-వేగ మిలో మహరాజ్ ................. ఆవన్ కీ ఆవాజ్

## 69

బసో మోరే నైనన్‌మేఁ నందలాల్
1. సాఁ వర సూరత సోహని మూరత్
నైన్ బనే విశాల్ ॥బ॥
2. అధర మధుర రస మురళీ బాజత
ఉర్ వైజయంతీ మాలా ॥బ॥
3. క్షుద్ర ఘంటికా కటితట శోభిత
నూపుర శబద విశాల్ ॥బ॥
4. మీరా ప్రభు సంతన సుఖదాయీ
భక్త వత్సల గోపాల్ ॥బ॥

## 70

తన్ తంబూరా తార్ మన్ హరికె కర్సే బజ్ రహా
అద్భుత్ హై యే సాజ్ హరికీ హై ఆవాజ్
తన్‌కే తంబూరే మైతో - సాఁసోంకె తార్ బోలే
జై సియరాం - రామ్ - బోల్ - జై రాధేశ్యాం - శ్యామ్
1. అబ్ తో ఇస్ తన్‌కే మందిర్ మే - ప్రభు కా హుఆ బసేరా
మగన్ హుఆ మన్ మేరా ఝూటా - జనమ్ జనమ్ కా ఫేరా
మన్‌కీ మురళీయామే హో - సుర్‌కా సింగార్ బోలే ॥జైసియరాం॥
2. లగన్ లగీకీ రాధాజీసే జగిరే జగ్ మగ్ జ్యోతి
జగిరే జగ్ మగ్ జ్యోతి
రామ్‌నామ్ కా హీరా పాయా - శ్యామ్ నామ్ కా మోతీ

శ్యామ్ నామ్ కా మోతీ
ప్యాసీ దో అఖియోఁమే హో - ఆఁ సువోఁకే ధార్ బోలే ।జై సియరాం॥

## 71

రాధా రాణీకి జై - మహరాణీ కి జై
అమృత బర్సాత్ - బర్సానే వాలీకి జై ॥

1. రామ్ జిన్కా నామ్ హై - అయోధ్యా జిన్కా ధామ్ హై
ఐసే దయాసాగర్కో - హమారా భీ ప్రణామ్ హై ॥
2. శ్యామ్ జిన్కా నామ్హై - గోకుల్ జిన్కా ధామ్ హై
ఐసే కృపాసాగర్ కో - హమారా భీ ప్రణామ్ హై ॥
3. పాండురంగా నామ్ హై - పండరి జిన్కా ధామ్ హై
ఐసే దయాసాగర్ కో - హమారా భీ ప్రణామ్ హై ॥
4. శంభూ జిన్కా నామ్ హై - కాశీ జిన్కా ధామ్ హై
ఐసే ముక్తిదాతాకో - హమారా భీ ప్రణామ్ హై ॥
5. ప్రసాద్ జిన్కా నామ్ హై - మన్ మందిర్ జిన్కా ధామ్ హై
ఐసే కృపాసాగర్ కో - హమారా భీ ప్రణామ్ హై ॥
6. నారాయణ్ జిన్కా నామ్ హై - బదరీ జిన్కా ధామ్ హై
ఐసే దయాసాగర్ కో - హమారా భీ ప్రణామ్ హై ॥

## 72

మేరేతో గిరిధర్ గోపాల్
దూసరోన కోయీ ॥మేరేతో॥

1. జాకె శిర్ మోరముకుట మేరో పతి సోయీ
శంఖ చక్ర గదా పద్మ కంఠమాలా కోయీ ॥మేరేతో॥
2. తాత్మాత్ బంధు భ్రాత ఆపనో న కోయీ
ఛాడదయి కుల్ కి కాన్ క్యాకరే గా కోయీ ॥మేరేతో॥
3. సంతన్ సంగ్ బైఠ్ లోక్లాజ్ ఖోయీ
అబత్ బాత్ ఫైలగయీ జానై సబ్ కోయీ ॥మేరేతో॥
4. అసువన్ జల సీఁచ్ సీఁచ్ ప్రేమ్ బేలి బోయీ
మీరా ప్రభు లగన్ లాగి హోని హోని సో హోయి॥మేరేతో॥

73

హరి నామ్ కా ప్యాలా
ఔర్ హరీకృష్ణ్ కె హాలా
ఐసి హాలా పీపీ కర్కే
చలా చలే మత్ వాలా ॥హ॥

1. రాధా జైసీ బాలా
ఔర్ బృందావన్ కా గ్వాలా
ఐసే గ్వాలా మురళి మనోహర్
జపో కృష్ణ్ కీ మాలా ॥హ॥

2. హరే కృష్ణ్ కా జప్ హో
ఔర్ హరే కృష్ణ్కీ మాలా
దివ్యజ్యోత్ సే హృదయ్ శుద్ధ్ హో
నికలే మన్ కీ జ్వాలా ॥హ॥

3. కృష్ణ్ కే ధున్ మే తన్ హో
హరే కృష్ణ్ మే మన్ హో
ఐసే తన్ మన్ కే మందిర్మే
కృష్ణా హాలా డాలా ॥హ॥

4. హరే కృష్ణ మే బల్ హై
కృష్ణా జల్ ఔర్ థల్ హై
ఐసే జల్ థల్ నభ్ మే పీలే
నారాయణ్ కా హాలా ॥హ॥

74

సాఁ జ్ సవేరే -అధరోఁపె మేరే
బస్ తుమ్హారా హై నైమ్ సావరియా।2।
మై తుమ్హారి దాసీ తుమ్ మరి స్వామీ
మై రాధా తుమ్ శ్యామ్...సావరియా...

1. జాగీభీతో సోయీా రహీ మై
ధాయన్మె తుమ్హరే ఖోయీా రహీ మై
హాయ్ మై క్యా జానూ క్యా జానూ
కబ్ దిన్ బీతా

పనిసా - నిధప - నిధప - ధపమ - నిపమగ
బీత్‌గయిూ కవ్ షామ్ సావరియా...
2. గోకుల్ మధురా తీరథ్ సారే
కితనీ సుందర్ కితనీ న్యారే
పర్ మై న మానూ నా మానూ
పతి చరణన్ సా జగ్ మే కోయిూ ధామ్... సావరియా

75

చరణ్ కమల్ మధు ప్యాసీహూఀ ప్రభు
జనమ కరమ కే పాప్ కె కారణ్
శిక్షామేరీ మంజూర్ హుయీ మరణ్
మానూఀ హర్ ఏక్ క్షణ్ అంతిమ్ క్షణ్
మనసా వాచా కరూఀ తేరె చరణ్ స్మరణ్
భవహరణ్, భరణ్ తరణ్ ప్రభు ॥చరణ్॥
2. మధుప బనూఀ మై । మధురమూరతి ప్రభు
ఝూమ్‌కె గావూఀ, ప్రణవ్ మధుర్ స్వర్
కామ్ క్రోధ్ ఇతి షట్ పద్ మేరే
కాట్ జలాదూఀ, సాథ్ రహూఀ ॥తేరే చరణ్॥
3. బృందావన్ సుందర్ మధువన్ మే
మృదుల మధుర తేరె చరణ మె అంకిత
ఘాస్‌కె టుక్‌డే ధూల్‌కె కణ్ సబ్
ధన్య ధన్య హై ఉన్‌సె మిలూఀ ప్రభు ॥చరణ్॥

76

జై జై సియరామ్ । బోలోరే జై జై సియరాం
కహతే చలోరె । జపతే రహో సజన్‌రే
పల్‌పల్‌మిట్ జాతేరే । దమ్‌దమ్ లుట్ జాతేరే ॥జై జై॥
1. రామ్‌హి పతిహై రామ్‌హి గతిహై
రామ్‌హి సబ్ కుఛ్ తేరా । జైజై సియరాం బోలోరె జైజై సియరాం
బినా రామ్ యహ్ జీవన్ తేరా
బినా కేవట్ నయ్యారే ॥కహతే॥
2. ఏక్ పల్ హస్‌నా ఎక్ పల్ రోనా

జీవన్ రీత్ యహీరే । జైజై సియరాం బోలోరె జైజై సియరాం
రామ్ రమయ్యా భజ్‌తే జప్‌తే
హర్‌పల్ హస్‌తే జియోరే ॥కహతే॥

3. జీనా ఝూటా మర్‌నా ఝూటా
జనమ్ తేరా యహ్ ఝూటా ॥ జైజై సియరాం బోలోరే జైజై సియరాం
రంగ్ బిరంగీ దునియా ఝూటా
రామ్ హి ఏక్ సహీరే ॥కహతే॥

77

దీన బంధు రామ్, కారుణ్యా సింధు రామ్
సాకేత నాథ రామ్ సార్వ భౌమ రామ్ ॥ ॥దీన॥

1. తుమ్హారే హి మధుర మూరతీ, మేరె మన్ మే సదా బసే
తుమ్హారే హి మధుర్ నామ్, మేరే రసన్ పే రటే ॥దీన॥

2. తుమ్ హీ సకల్ వేద్, పురాణోంకే సార్ హో
తుమ్ హీ సకల్ జీవనోంకీ చరమ్ పార్ హో ॥ ॥దీన॥

78

**మోహనరాగం - ఆదితాళం**

మన్ కవాట్ ఖోలో । మలిన విషయ ధోలో
రామ్‌కో బులాలో ( పహచాలో )ప్రేమ్‌సె అప్‌నాలో ॥మన్॥

1. పాండురంగ బోలో । పండరినాథ్ బోలో ।
కమల నయన బోలో । కలుష హరణ్ బోలో । ॥మన్॥

2. సంకీర్తన కర్‌లో । సంసేవన కర్‌లో ।
చరణ్ ధ్యాన్ కర్‌లో । జన్మ ధన్య్ కర్‌లో । ॥మన్॥

3. గుజర్ రహాహై కాల్ । పీఛే పడాహై కాల్ ।
ఖోతా రహాహై జ్ఞాన్ । పడ్‌నా శరణ్ భగవాన్ । ॥మన్॥

79

హరే మురారీ బోల్ రే మన్ కుంజ్ విహారీ బోల్ రే
నందకిశోరీ బోల్‌రే యదునందకిశోరీ బోల్‌రే ॥
యమునాతీర విహారి బోల్‌రే ॥ ॥హరే॥

1. గోపీ మానస చోర్ బోల్
గోవర్ధన గిరిధారి బోల్
శరణాగత జన పరిపాలన ఘన
కరుణాకర హరి బోల్‌రే ॥హరే॥

2. దశరథ నందన బోల్‌రే
అసుర నికందన బోల్‌రే
సనక సనందన ముని జన వందిత
చరణకమల హరి బోల్ రే
హరి చరణ కమల మత్ భూల్ రే
హరి బోల్ రే, మత్ భూల్ రే ॥హరే॥

## 81

అచ్యుతమ్ కేశవమ్ కృష్ణ దామోదరమ్
రామ నారాయణమ్ జానకీ వల్లభమ్
1. కౌన్ కహతాహై భగవాన్ ఆతే నహీ
భక్త మీరా కె జైసే బులాతే నహి ॥అచ్యుతమ్॥
2. కౌన్ కహతా హై భగవాన్ ఖాతే నహీ
బేర్ శబరీ కె జైసే ఖిలాతే నహీ ॥అచ్యుతమ్॥
3. కౌన్ కహతేహై భగవాన్ నాచతే నహీ
తుమ్ గోపీ జైసే నాచతే నహీ ॥అచ్యుతమ్॥
4. నామ్ జపతే చలో కామ్ కరతే చలో
హర్ సమయ్ కృష్ణ కే ధ్యాన్ కరతే చలో ॥అచ్యుతమ్॥
5. యాద్ ఆయేగి ఉన్‌కో కభీ న కభీ
కృష్ణ దర్శన్‌తొ దేంగే కభీ న కభీ ॥అచ్యుతమ్॥

## 82

శ్రీరామ్....... అయోధ్యవాసీరామ్ ॥శ్రీ॥
వైదేహీ ప్రియరామ్ - హే పతిత పావన సీతారామ్
హే మణిమయ భూషణరామ్ - హే కౌసల్యాత్మజయ రామ్
హే రావణమర్దనరామ్ - హే భక్త జనప్రియ రామ్
హే పతిత పావన సీతా రామ్ ॥శ్రీ॥

# మేలుకొలుపు పాటలు

## శ్రీ రామలింగేశ్వర సుప్రభాతం

1. శ్రీమన్ । సర్వజగన్నాధ । ప్రాతస్సంధ్యా ప్రవర్తతే ।
రామలింగేశ్వర స్వామిన్ । ఉత్తిష్ఠ పరమేశ్వర ॥

2. ఉత్తిష్ఠోత్తిష్ఠ గౌరీశ । ఉత్తిష్ఠ ఫణిభూషణ ।
ఉత్తిష్ఠ వృషభారూఢ । లోక కళ్యాణ సిద్ధయే ॥

3. శ్రీ మాతరంబ । జగదీశ్వరి । భద్రమూర్తే ।
శ్రీ కాళికే । గిరిసుతే । శివపార్శ్వవర్తే ।
శ్రీ శారదేంద్ర దయితాస్తుత భవ్య కీర్తే ।
శ్రీ చక్రరాజ నిలయే తవ సుప్రభాతమ్ ॥

4. తవ సుప్రభాతమరుణే । హరప్రియే ।
భవతు ప్రపన్న జన రక్షణోద్యతే ।
పరమ ప్రసన్న సుమనోహరాకృతే ।
పరిపాలయాఖిల జనానరిందమే ॥

5. కాళీవనాంతర నివాస విలాసలోల ।
కాళీ మనోహర । వరాభయ దానశీల ।
బాలేందు శేఖర । గళస్థ విషాగ్ని కీల ।
శ్రీ రామలింగ భగవన్ తవ సుప్రభాతమ్ ॥

6. నాగాజినాంబర । దిగంబర । సంగదూర ।
నాగేంద్రహార । నటరాజ । నతార్తిహార ।
యోగీశ్వరేశ్వర । మహేశ్వర । నిర్వికార ।
శ్రీరామలింగ భగవన్ తవ సుప్రభాతమ్ ॥

7. గంగా తరంగ కమనీయ జటాకలాప ।
భృంగీశ్వర ప్రముఖ సేవిత దివ్యరూప ।
లింగాకృతే । గిరి సుతా హృదయ ప్రదీప ।
శ్రీ రామలింగ । భగవన్ । తవసుప్రభాతమ్ ॥

8. కేదారనాథ । భవ । భూతగణాధినాథ ।
వేదాంతవేద్య । విదళీకృత పాపయూథ ।
ఆద్యంతహీన । విశదీకృత తత్త్వబోధ ।
శ్రీరామలింగ । భగవన్ । తవ సుప్రభాతమ్ ॥

9. శంభోశివ । ప్రమథవందిత । శూలపాణే ।
అంభోరుహాసన హరీంద్ర సమర్చితాంఘ్రే
గంభీర విగ్రహ । భయాపహ । చంద్రమౌళే ।
శ్రీరామలింగ । భగవన్ । తవ సుప్రభాతమ్ ॥

10. మృత్యుంజయాంకిత మృకండు సుతాంతరంగ ।
నిత్యాభిషేకరత । భస్మ విలేపితాంగ ।
కాత్యాయనీ హృదయ కంజ విహార భృంగ ।
శ్రీ రామలింగ । భగవన్ । తవ సుప్రభాతమ్ ॥

## 2

విన్నపాలు వినవలె వింత వింతలు
పన్నగపు దోమతెర పైకెత్తవేలయ్యా ॥

1. తెల్లవారఝామెక్కె - దేవతలు మునులు
అల్లనల్ల మెల్ల మెల్ల - నదిగో వారె
తెల్లని తమ్మిరేకుల - సారసపు కన్నులు
మెల్లమెల్లనే విచ్చి - మేలుకొన వేలయ్య ॥విన్న॥

2. పొంకపు శేషాదులు - తుంబురు నారదులు
పంకజ భవాదులు - మీ పాదాలు చేరి
అంకెల నున్నారు లేచి అలమేలు మంగను
వెంకటేశ్వరా రెప్పలు - విచ్చి చూడవేలయ్యా॥విన్న॥

## 3

మేలుకో శ్రీరామా మేలుకో రఘురామా
మేలుకొని వేగమమ్మేలుకోవయ్యా మేలుకో ॥

1. కులదైవమగు సూర్యుడుదయించు వేళాయె
అరవిందలోచనా మేలుకో, మునికోటి సురకోటి

మువి వాకిటను చేరి నిను కొలువ నిలిచేరు రామా మేలుకో వరదా మేలుకో॥

2. తెల్ల ఏనుగు వచ్చి ముంగిటా నిలిచేను చల్లని నా స్వామి మేలుకో
ఎల్లలోకాలకు ఏకఛత్రమ్ముగా చల్లగా ఏలుకొన మేలుకో॥

3.. పదునాల్గు వర్షాలు వనవాసమొనరించి
బడలిపోయిన స్వామి వేలుకో
అల రావణుని చంపి అవనినే కాపాడి
అలసిపోయిన స్వామి మేలుకో ॥

4. పన్నీట జలకాలనిన్ను సేవించుకొన పడతి జానకి వేచెమేలుకో
అఖిల భువనమ్ములు అభిలషించే శుభము అభిషేక సుదిన మిదె॥

## 4

తెల్లవారవచ్చె తెలిసియు నా స్వామి మళ్ళి పరుండేవు లేరా
మళ్ళి పరుండేవు మసలుతు నుండేవు మారాము చాలింక లేరా ॥

1. కల కలమని పక్షి గణములు చెదరేను కళ్యాణ గుణధామ లేరా
తరుణులందరు దధి చిలికే వేళాయె దైవరాయా నిదుర లేరా ॥

2. నల్లనయ్య రార నను గన్నవాడ
బుల్లితండ్రి రార బుజ్జాయి రారా
నాన్నా! నీయమ్మ గోపెమ్మ పిలిచేను
వెన్న తిందువుగాని లేరా ॥

## 5

మేలుకోవయ్యా - కావేటి రంగా శ్రీరంగా ॥

1. తెల్లవారెనురా - విహగాలు లేచెనురా
అల్లదె ఉదయాద్రిపైన - అరుణ కాంతులు విరిసెరా ॥

2. చల్ల చిలికే భామల - కంకణాల మ్రోత లవిగో
లెమ్మని నిను రమ్మని - పిలిచేను తేటి తియ్యగా ॥మేలుకో॥

3. పసిడి వాకిటిలో - విరజాజి మాలలతో
దాసకోటి వేచినారు - నీకు సేవలు చేయగా ॥మేలుకో॥

## 6

జాగో మోహన్ ప్యారే జాగో
సావరి సూరత్ మోహె మన్ భావే
సుందర్ శ్యామ్ హమారీ ॥జాగో॥

1. ప్రాత సమయ ఉఠో భానూదయ భయో
గ్వాలబాల సబ్ భూపతి ఠాడో
తుమ్హారే దరశకే భూకే ప్యాసే
ఉఠి ఉఠి నంద కిశోరా జాగో...
కృష్ణ కన్హయ్యా జాగో జాగో - నంద దులారే జాగో జాగో
యశోదా ప్యారే జాగో జాగో - రాస్ విహారీ జాగో జాగో
కుంజ విహారీ జాగో జాగో - రసిక విహారీ జాగో జాగో

## 7

జాగియెకృపానిధాన ప్రాణనాథ రామచంద్ర
1 చంద్ర కిరణ సితల్ భయె చకఈ పియ మిలన గయె
త్రివిధ మంద చలత పవన పల్లవ మృదు డోలై
2. ప్రాతభాను ప్రగట భయె రజనీ కా తిమిర గయో
భృంగ కరత గుంజగాన కమలన దళ ఖోలో
3. బ్రహ్మాదిక ధరత ధ్యాన సుర నర ముని కరత గాన
జాగన కీ బేలభయీ నయన ఫలక ఖోలో
4. తులసిదాస అతి ఆనంద నిరఖికే ముఖారవింద
దీనన్‌కో దేత దాన భూషణ అనమోలై ॥

## 8

మేలుకో శ్రీరామా - నీల నీరద శ్యామా
మేలుకో మేలుకో - మేలైన గుణధామ ॥మేలుకో॥
1. అలనీల గగనమ్ము అరుణారుణమ్మాయె
కులదైవముదయాద్రి కొలువొంద పయనించె
కొలను తామరలన్ని పులకించి వికసించె
నళినాబ్జ ఇకనీదు నయనాలు విడవలెను ॥మేలుకో॥
2. మరల విశ్వామిత్ర మహర్షి మేల్కొల్పె
నరశార్దూల నిన్ను అనునయించవలెనా
తరుణి సీతమ్మతల్లి గృహవిధుల మునిగినది
తిరిగి శయనించెవు మరియాద కాదయ్య మేలుకో॥
3. పదయుగళి సేవించి ప్రణతులే యొనరింప
వదనారవిందంబు ముదమార పరికింప

బంగారు వాకిళ్ళ పడిగాపులై యున్న
భక్తకోటిని వేగ పాలింప లేవయ్య ॥మేలుకో॥

## 9

కనుమూసినా కనిపించే నిజమిదేరా
ఇల లేదురా నీతి - ఇంతేను రా లోకరీతి మేలుకో
1. కలకాలము ఈ కాళరాత్రి నిలువదోయి మేలుకో
సుఖము కోరి ఈ ఎడారి సాగేవు రా లేదు దారి ॥మేలుకో॥
2. భ్రమలు కొలిపే మెరుపులేరా జగతిలోన ఆశలు
ఉదయ కాంతి మదికి శాంతి సాగించరా బాటసారి॥మేలుకో॥

## 10

పూజలు సేయ పూలు తెచ్చాను - నీ గుడి ముందే నిలిచాను
తీయరా తలుపులను రామా - ఈయరా దరిశనము ॥పూజలు॥
1. తూరుపులోన తెల తెలవారె - బంగరు వెలుగులు నింగిని చేరె
తొలి కిరణాల హారతులీవె - ఇంకా జాగేలా స్వామి.... ఈయరా దరిశనము
2. దీవించేవో కోపించేవో - చెంతకు చేరి లాలించేవో
నీపద సన్నిధి మా పాలిటి పెన్నిధి - ఇనికా జాగేలా స్వామి... తీయరా
తలుపులను రామా ఈయరా దరిశనము

## 11

బ్రహ్మ ముహూర్తం పరమ పునీతం
గురు పరమాత్ముని పావన గీతం
ఓ మనసా మేలుకో! అలసతమే మానుకో
1. చిరుగాలులలో మురళీ స్వరధుని
విరబూసినది కాళీ మధువని
చైతన్యంతో నింగి నేలా
కదలాడినవి - కాంతులు నిండి
2. కిల కిల పలికెను కొమ్మల చిలుకలు
వినగల వీనుల తేనెల పలుకులు
ఆ పరమాత్ముని మేలుకొలుపులివి
బ్రహ్మముహూర్తపు స్వర్ణ క్షణములివి

3. నిదురకు జ్ఞానం ఆమడ దూరం
జాగరూకులకే ఆ వరదానం
మరువకు మనసా గురు దేవుని సందేశం
విడువకు మనసా జీవన ప్రకాశం

లేచి నిను చూడ ఈ వేళ నోచినానొ
ఏ పూర్వ పుణ్య ఫలముగా ఎరుగలేను
చేసిన పాపాలు నేటితో మాసిపోవ
వేడుకొందును కరుణించు వెంకటేశ

## 12

శ్రీ సూర్యనారాయణా మేలుకో
హరి సూర్య నారాయణా మేలుకో

1. పొడుస్తు బాలుడు - పొన్నపువ్వు ఛాయ
పొన్నపువ్వు మీద - ఉగ్గంపు పొడి ఛాయ
2. ఉదయిస్తు బాలుడు - ఉల్లిపువ్వు ఛాయ
ఉల్లిపువ్వు మీద - ఉగ్గంపు పొడి ఛాయ
3. గడియెక్కి బాలుడు - కంబపువ్వు ఛాయ
కంబపువ్వు మీద - కాకారి పూఛాయ
4. జామెక్కి బాలుడు - జాజిపువ్వు ఛాయ
జాజిపువ్వు మిద సంపెంగపూ ఛాయ
5. మద్యాహ్న బాలుడు - మల్లెపువ్వు ఛాయ
మల్లెపువ్వు మీద - మంకెన్నపొడి ఛాయ
6. మూడు ఝూముల బాలుడు - ములగపువ్వు ఛాయ
ములగపువ్వు మీద - ముత్యంపుపొడి ఛాయ
7. అస్తమాన బాలుడు ఆవపువ్వు ఛాయ
ఆవపువ్వు మీద - అద్దంపు పొడి ఛాయ
8. వాలుతూ బాలుడు - వంగపండు ఛాయ
వంగపండు మీద - వజ్రంపు పొడి ఛాయ
9. గ్రుంకుతూ బాలుడు - గుమ్మడిపువ్వు ఛాయ
గుమ్మడిపువ్వుమీద -కుంకంపుపొడి ఛాయ
శ్రీసూర్యనారాయణా మేలుకో - హరి సూర్యలిరాయణా మేలుకో ॥

# మంగళహారతి పాటలు

## 1

ఓం జై జగదీశహరే స్వామి - స్వామి జై జగదీశ హరే
భక్త జనోంకే సంకట్ దాస జనోంకే సంకట్
క్షణ్‌మే దూర్ కరే ॥ఓం॥

1. జో ధ్యావే ఫల్ పావే దుఃఖవిన్‌సే మన్‌కా
స్వామి దుఃఖ విన్‌సే మన్‌కా
సుఖ సంపతి ఘర్ ఆవే ॥2॥
కష్ట మిటే తన్ కా ॥ఓం॥

2. మాత పితా ప్రభు మేరే చరణ్ పడూఁకిస్‌కీ
స్వామి చరణ్ పడూఁమైకిస్ కీ
ప్రభు బిన్ ఔర్ న దూజా
సద్గురు బిన్ ఔర్ నదూజా, ఆశ్ కరూఁమై జిస్‌కీ ॥ఓం॥

3. ప్రభు పూరణ్ పరమాత్మ
ప్రభు అంతర్యామి
స్వామి ఆప్ అంతర్యామీ
పరబ్రహ్మ పరమేశ్వర Z
ప్రభు సబ్‌కే స్వామి ॥ఓం॥

4. ప్రభు కరుణాకే సాగర్ ప్రభు పాలన కర్‌తా
స్వామి ఆప్ రక్షా కర్తా, మై మూరఖ్
అజ్ఞానీ మై సేవక్ గురుస్వామీ
కృపాకరో భర్‌తా ॥ఓం॥

5. ప్రభుహీ ఏక్ అగోచర్
సబ్‌కే ప్రాణపతీ, స్వామి దాస్ కే ప్రాణపతీ
కిస్ విధ్ మిలూఁ దయామయ, కిస్ విధ్ మిలూఁ కృపామయ
ఆప్‌కో మై కుమతీ ॥ఓం

6. దీన బంధు దుఃఖ్ హర్తా ఠాకుర్ ఆప్ మేరే
స్వామి రక్షక్ ఆప్ మేరే, అపనే హాథ్ ఉఠావో
కరుణా చరణ్‌లగావో, ద్వార్ పడామై తేరా ॥ఓం॥

7. విషయ్ వికార్ మిఠావో
పాప్‌హరోదేవా, స్వామి కష్ట హరో దేవా,
శ్రద్ధా భక్తి బఢావో, హృదయ ప్రేమ బడావో,
శ్రీ చరణన్‌కీ సేవా ॥ఓం॥

8. తన్ మన్ ధన్ సబ్ హై తేరా,
స్వామి సబ్ కుఛ్ హై తేరా,
తేరా తుఝ్‌కో అర్పణ్ ॥2॥
క్యాలాగే మేరా ॥ఓం॥

## 2

ఖండన భవబంధన జగవందన వందితమాయా
నిరంజన నరరూప ధర ॥2॥
నిర్గుణ గుణమాయ

1. మోచన అఘదూషణ జగభూషణ చిద్ఘనకాయ
జ్ఞానాంజన విమల నయన ॥2॥
వీక్షణె మోహజాయ్

2. భాస్వర భవసాగర చిర ఉన్మద ప్రేమపాధార్
భక్తార్జన యుగళచరణ ॥2॥
తారణ భవపార్

3. జృంభిత యుగ ఈశ్వర జగదీశ్వర యోగసహాయ్
నిరోధన సమహిత మన్ ॥2॥
నిరభీతవ కృపయా

4. భంజన దుఃఖగంజన కరుణా ఘన కర్మ కఠోర్
ప్రాణార్పణ జగతతారణ ॥2॥
కృంతన కలిడోర్

5. వంచన కామ కాంచన అతి నిందిత యింద్రియరాగ్
త్యాగీశ్వర హే నరవర ॥2॥
దేహపధె అనురాగ్

6. నిర్భయ గత సంశయ దృఢనిశ్చయ మానసమాయా
నిష్కారణ భకత్ శరణ్ ॥2॥
త్యజి జాతి కులమాన్

7. సంపద తపశ్రీపద భవగోష్పత వారియధాయ్
ప్రేమార్పణ సమదరిశన ॥2॥
జగ జన దుఃఖజాయ్
నమోనమో ప్రభు వాక్యమనాతీత ॥2॥
మన్ వచనేకాధార్ ॥2॥
జ్యోతిర్ జ్యోతి ఉజ్వల హృధి కంధర ॥2॥
తుమి తమ భంజన హర్ ॥2॥
ధె ధె ధె లంగ్ రంగ్ భంగ్
బాజే అంగ్ సంగ్ మృదంగ్
గాయిఛె చంధ్ భకత వృంద్
ఆరతీ తుమ్హార్
జయ జయ ఆరతీ తుమ్హార్
హర హర ఆరతీ తుమ్హార్
శివ శివ ఆరతీ తుమ్హార్ ॥ఖం॥

## 3

జయా జయా హారతి మహదానందమయా
మానిత గుణమయా మహనీయ దయామయా ॥జయ॥

1. నీపద సేవా భాగ్యమె - ప్రాపై మమ్మేలు
నీ కరుణాలోకనమే - నెలకొల్పును మేలు
ప్రియమున శరణార్థుల దీవింపుము చాలు
దురిత విదూరా - మహామేరు ధీరా ।జయ॥

2. నీ సందర్శనమే మా - కందోయికి విందు
నీ సంస్మరణంబే భవరోగములకు మందు
దాసులనేలగ జగమున నీ సరి లేరెందు
హనుమత్కాళీ ప్రసాదాహ్వాయా నీకిదె ॥జయ॥

## 4

జయ జయ హారతి జ్ఞానమురారీ, జ్ఞానదాత జయ కరుణ విహా ॥

1. ఆనందామృత కరుణాలోల కరుణతొ నేలే కాంతివిధాతా జయ...
శ్రీ గురుమూర్తికి... ప్రాణదాత... జయ కాళీప్రసాదా ॥

2. ప్రసాద స్వరూపా శ్రీ కరుణాసింధు కరుణతొ నేలే శ్రీగుణసింధు॥

3. విశ్వంబంతను నిండిన జ్యోతి జ్ఞానదాయ జయ కాళీప్రసాద
4. దీన జనావన నిర్మలరూప హారతి గొనవా జయ కరుణ విధాత
5. కరుణ విధాతా కాళీప్రసాదా దీనులనేలేటి దీనదయాళో ॥

## 5

హారతి గైకొను గురుదేవా వేగమె గొనుమా శ్రీబాబు
1. దరిశనమీయవ శ్రీ వరపుత్ర నీదరి జేరితి దీనబాంధవ
కరుణతో నేలుము ఓ తండ్రీ ॥హారతి॥
2. సర్వజీవులను సమముగ బ్రోచే సత్య స్వరూపా సర్వాధారా
నీవేకాదా నిఖిలాధారా ॥హారతి॥
3. నీ పాదమ్ములే గతియని నమ్మితి ఆపద్భాందవ ఆదరింపవ
బిడ్డల బ్రోచే భారము నీదే ॥హారతి॥
4 .ప్రేమతోను గైకొను తండ్రీ నీ బిడ్డలము కాళీప్రసాదా
నిఖిలాధారా నిర్మలరూపా ॥హారతి॥

## 6

శ్రీకాళీ వరపుత్రా - ఆశ్రితజనమందారా
కరణింపగ మమ్ములను - వేవేగ రావయ్యా
1. నీ పాద సరోజముల - నిరతము కొలుతుము దేవా
నీ నామస్మరణంచే - నిత్యము ధ్యానింతుమయా
మంగళహారతి గొనుమా
2. నీ జ్ఞానామృతంబుచే - ఆజ్ఞానము హరియించి
సుజ్ఞానబోధ చేసి - విజ్ఞానమొసగ రావా ॥మంగళ॥

## 7

కాళీ ప్రసాద దేవా గురుదేవా మహానుభావా
(జయ) మంగళహారతి హారతి గొనుమా
1. జితేంద్రియుడౌ ఆ మారుతిని, కాళీ పరాశక్తి కన్నతల్లిగా
అనవరతము పూజించి, ధ్యానించి... భక్తుల బ్రోచే...
హనుమత్ కాళీ బాబు ॥ జయ మంగళ ॥
2 కాళీవనమున బృందావనిలో, యోగనిదురలో ధ్యాన సమాధిలో
జగద్గురుడవై వెలసి, కలిసి మెలసి మనసు తెలిసి
మాతో క్రీడలు సలిపే బాబూ

నీదు లీలలే చూపి, జయ మంగళ హారతి గొనవా

3. నిరతము నీ భక్తరక్షణకు, ఆత్మ శక్తియే దీర్ఘగనిచ్చి
అద్వైత శిక్షణనిచ్చి పరీక్షించి గురువై బ్రోచి
అమ్మగ అవతరించి జయ హారతి గొనవా దేవా॥

## 8

మంగళమే మంగళమే। మానిత గుణ మహనీయమూర్తికి
శోభనమే।శోభనమే । వైభవముల పావనమూర్తికి వైభవమే, వైభవమే,
కామితప్రద కాళిప్రసాదునికి ॥వైభవమే॥

1. పరమ పురుషుడు - పవిత్ర చరితుడు
ప్రణవ స్వరూపుడు - ప్రసాద దేవునికి ॥మంగళ॥
2. సమరస సద్గుణ - సత్సంకల్పుడు
సత్య సనాతన స్థిత ప్రజ్ఞునికి ॥మంగళ॥
3. అఖండ తేజుడు - అనంతరూపుడు
సరసిజనాభుడు - సద్గురుదేవునికి ॥మంగళ॥

## 9

శ్రీకాళిమాతకును శ్రీ కాళిబాబునకును
నీ నామరూపములకు నిత్య జయమంగళం
రామయ్య పాదములకు నిత్య జయ మంగళం ॥

1. పవమానసుతుడు బట్టు పాదారవిందములకు ॥నీ॥
2. ప్రహ్లాద నారదాది భక్తులు పొగడునట్టి ॥నీ॥
3. నవముక్త హారముల నటియించు యురమునకు ॥నీ॥
4. సాకేతపురనివాస సదయుడవైన రామ ॥నీ॥
5. పంకజాక్షి నెలకొన్న అకలంకయురమునకు ॥నీ॥
6. శ్రీరామ భక్తకోటి నిత్యము కొలచునట్టి ॥నీ॥
7 .రాజీవనయన త్యాగరాజాది వినుతమైన ॥నీ॥

## 10

శీతాద్రి శిఖరాన - పగడాలు తాపించు
మా తల్లి నత్తునకు- నీరాజనం
కెంపైన నీరాజనం - భక్తి పెంపైన నీరాజనమ్
యోగీంద్ర హృదయాల - మ్రోగేటి మాతల్లి

బాగైన అందెలకు - నీరాజనం
బంగారు నీరాజనం - భక్తి పొంగారు నీరాజనం
నెలదాల్పు డెందాన - వలపు వీణలు మీటు
మాతల్లి గాజులకు నీరాజనం
రాగాల నీరాజనం - భక్తి తాళాల నీరాజనం
మనుజాళి హృదయాల - తిమిరాలు సమయించు
మాతల్లి నవ్వులకు నీరాజనం
ముత్యాల నీరాజనం - భక్తి ముత్యాల నీరాజనం
చెక్కిళ్ళ కాంతితో- కిక్కిరిసి అలరారు
మాతల్లి ముంగరకు నీరాజనం
రతనాల నీరాజనం - భక్తి రతనాల నీరాజనం
పసిబిడ్డలను చేసి - ప్రజజనెల్ల పాలించు
మా తల్లి చూపులకు - నీరాజనం
అనురాగ నీరాజనం - భక్తి కనురాగ నీరాజనం
దహరాన కనిపించు - హిమబిందుమనిపించు
మా తల్లి కుంకుమకు - నీరాజనం
నిండయిన నీరాజనం॥

## 11

మంగళహారతి మహేశ్వరికి - రామ లింగేశ్వరునకు మంగళం
1. ముగురమ్మలమ్మకు ముత్యాల హారతి - జగదీశ్వరికిదె జయ హారతి
కాళికాంబకిదె కర్పూర హారతి - గౌరికిదే తారక హారతి ॥మం॥
2. పరమేశ్వరికిదె పచ్చల హారతి - రమణీమణికిదె రత్నాల హారతి
శ్రీచక్రరాజ్ఞికి చిద్రూప హారతి - గురుమూర్తికి నిర్గుణ హారతి॥మం॥

## 12

క్షీరాబ్ది కన్యకకు శ్రీమహాలక్ష్మికిని
నీరజాలయునకు నీరాజనం
జలజాక్షి మోమునకు జక్కని కుచంబులకు
నెలకొన్న కప్పురపు జీరాజనం
అలివేణి తురుమునకు హస్త కమలంబులకు
నిలువు మాణిక్యముల నీరాజనం ॥క్షీరాబ్ది॥

చరణ కిసలయములకు సకియలంబోరుహునకు
నిరతమగు ముత్తేల నీరాజనం
అరిది జఘనంబులకు నతివ నిజనాభికిని
నిరతి నానావర్ణ నీరాజనం ॥క్షీరాబ్ది॥
పగటు శ్రీ వెంకటేశు పట్టపురాణియై
నెగడు సతి  కళలకును నీరాజనం
జగతి నలమేల్మంగ జక్కదనములకెల్ల
నిగుడు నిజ శోభనపు నీరాజనం ॥క్షీరాబ్ది॥

## 13

1. ఘల్లు ఘల్లని పాదగజ్జెలందియలు మ్రోయ -కలహంస నడకల
కలికి ఎక్కడికే? జడలోన గంగను - ధరియించుకొన్నట్టి
జగములేలే సాంబశివుని సన్నిధికే - మంగళం, మంగళం।
2. తళ తళమను రత్న తాటంకములు మెరయ- పసిడి
కుండలముల పడతి ఎక్కడికే? కరి చర్మాంబర ధరుడు
పురహరుడైనట్టి, గురుడైన బోళాశంకరుని సన్నిచిదికే ॥మంగళం॥
3. చెంగావి చీరెలు కొంగులు జారంగ - రంగైన
నవమోహనాంగి ఎక్కడికే? పులితోలు వస్త్రము
భూతిని ధరియించి మండల మేలే - జగధీశు నన్నిధికే॥మంగళం॥
4. బొడ్డు మల్లెలు జాజి దండలు మెడనిండ
అందమెఱింగిన  జగదంబ ఎక్కడికే?
అందము విభూతి అలరు సుగంధము
అలరిన నీలకంతేశు సన్నిధికే ॥మంగళం।
5. హెచ్చుపాపట బొట్టు రత్న కిరీటము
ఈ వేళ కరుణాకటాక్షి ఎక్కడికే?
కడుపెద్ద రుద్రాక్షలు మెడలోన హారములు
శిరమున గంగ వెలసిన శివ సన్నిధికే ॥మంగళం।

## 14

హారతి మీరేల ఇవ్వరే
అంబకు మంగళహారతి మీరేల ఇవ్వరే ॥
హారతి మీరేల ఇవ్వరే

1. జ్ఞాన విద్యలకెల్ల ప్రబలము (ప్రభలతల్లికి)
లీలతో పదియారు వన్నెల - మేలిమి బంగారు తల్లికి ॥హారతి॥

2. పాదములకు పూజ సేయరే
మా తల్లికిపుడు పారిజాతపు హారతివ్వరే
ఆణిముత్యపు హారములు, మొలనూలు,
గజ్జెలు, జోడు అందెలు రవలపాపట బొట్టు
ముంగర సమముగ ధరియించు తల్లికి ॥హారతి॥
ఇంత పరాకేల ననరే - రుద్రుని దేవికి
చెంతనుండి పూజ సేయరే
శంకరి ఓంకార రూపిణి కుంకుమ స్థగితా
(అ)లంకారిణి పొంకమైన అలంకారికి ॥హారతి॥

## 15

జయ హారతి గొనుమా కాళీ- సకలాశ్రిత కల్పకవల్లీ

1. నిగమాతీతము నిను వినుతింప - నేరదు నలుమోముల దొరకైనా
నీ అనురాగము మాపై బరపి - నీ పద సేవనమిమ్మా ॥జ॥

2 కలకాలము నిను కొలిచే వారల - కలుములు కూరిచి కాపాడెదవే
పరమేశ్వరివని నెరనమ్మితినే - చిర సౌభాగ్యములిమ్మా అమ్మా ॥జ॥

3. మాయాపాశములను సడలించి - మహదానందము మాకు ఘటించి
నీ దివ్యాకారము చూపించి - నీలో చేరుచుకొమ్మా ॥జ॥

## 16

హారతిదే గొను కాళీ జయకాళి
ఆశ్రిత పాలినీ మృదుపాణి అంబుద
వేణి - మంజులవాణి - హారతి
కమల భవాండ భాండములెల్ల
మనుపగజాలు మాతవు నీవే
శరణాగతులము చరణాశ్రితులము
కరుణామతి మము గనవే గుణమణివే ॥హా॥
సరసిజభవాది సురనుత కోమల
చరణాంబుజ నగరాజకుమారీ
శరణాగతులము చరణాశ్రితులము

కరుణామతి మము గనవే గుణమణివే ॥హో॥
లోకపావని మంగళదాయిని
దీనావని జనని భవాని
శరణాగతులము చరణాశ్రితులము
కరుణామతి మము గనవే గుణమణివే ॥హో॥

## 17

శ్రీరామలింగాయ - శ్రితజనార్తి హరాయ
1. కాళికాధీశాయ - కామ రిపవే
కాల కాలాయ - లయకేళీ విలాసాయ
కాళీప్రసాద గురు - కల్పతరవే
జయమంగళం నిత్య శుభమంగళమ్ ॥
2. గంగా తరంగిణీ - ఘన జటాజూటాయ
మంగళాకారాయ - మహిత వినవే
శృంగార జిత - సర్వ మంగళా హృదయాయ
సంగీత లోలాయ సకల గురవే - జయ మంగళం నిత్య శుభ మంగళం ॥

## 18

హారతిదే జయశంకర్‌కి హారతిదే శివశంకర్‌కి
హారతిదే భువనేశ్వర్‌కి హారతిదే భోలా శంకర్ కీ।
1. పన్నగహారా పాపావిదూరా చిన్మయరూపా సదాశివ
చంద్రమౌళి గంగాధర హరశివ సర్వజనప్రియ సర్వేశా।
2. శూలపాణి శివ శైలవిహారా, దివ్యాలంకృత కపాలధర శివ
విపిన విహారీ త్రిపురాంతకశివ నటన ప్రియహర నటరాజ।
3. రజతాద్రిని నవరత్న పీఠమున గిరిజ పార్వతితో మెరయుచుండగా
ప్రమథగణంబులుప్రస్తుతించగా ప్రపంచమంతయు ప్రశాంతినొందగ॥

## 19

వారణాసి నిలయా దయామయా హారతిదే గొనుమా ॥
1. ప్రేమ మీర జయ హారతి గొనుమా - చరణదాసినను గావుమా
ప్రభో ... గిరీశ... హరా... ॥హో॥
2. శంభో శంకర సాంబ సదాశివ - పరమ పురుష రారా
ప్రభో ... గిరీశ... హరా... ॥హో॥

## 20

మంగళహారతి మహేశునకు - రామ
లింగేశ్వరునకు మంగళం
1. కంబు కంఠునకు కర్పూర హారతి ।
శంభుదేవునకు కుంభారతి ।
అంబాపతికిదె ఆనందహారతి ।
సాంబశివునికిదె జయహారతి॥ ॥మంగళ॥

## 21

సర్వమంగళనామా సీతా - రామా రామా
సర్వవినుతా శాంతి దాతా - రామా రామా
1. నీవు నేనను భేదబుద్ధి బాపీ నాలో
నిలుపుమా నీ జ్ఞాన సిద్ధి - రామా రామా
2. కామ క్రోధ లోభ మోహ పాశంబుల
కడకు ద్రోలి కావుమయ్యా - రామా రామా
3. మనసులోని మాయా బాపి - రామా రామా
మనుపుమా నీ మోము జూపి - రామా రామా
4. ఏకశిలాపురవాసా సీతా - రామా రామా
లోకేశా బహురూపవిలాసా కోదండరామా
హారతి గొనుమా రామా - మంగళహారతి గొనుమా రామా

## 22

## హారతి పాట

## హంసధ్వని

శ్రీ రాఘవేంద్రునకు, శ్రితపాలకునకు
కారుణ్య జలనిధికి, కాకుత్స మణికి
ఈరేడు లోకాల ఏకైక పతికి
మా రామ చంద్రునకు మంగళారతులు ॥శ్రీరాఘ॥
1. వేద స్వరూపునకు, వేద వేద్యునకు
ఆద్యంత రహితునకు, అఖిల వంద్యునకు
వైదేహి రమణీయ వదనేందు చంద్రికా
స్వాదన చకోరునకు సాధు హారతులు ॥శ్రీరాఘ॥

2. కవి కోకిలాగీత కావ్య నాయకునకు
పవన సంభవ హృదయ పరమధామునకు
పుంసాం మనోహరణ మోహనాకారునకు
పూజ్య పాదునకివే పూర్ణ హారతులు
రాజీవ నయనునికి రత్న హారతులు
దేవ దేవునికివే దివ్య హారతులు ॥శ్రీరాఘ॥

## 23

కర్పూర హారతందుకోరా కమలదళనయనా రామా
1. నిత్యమైన నీ పూజలు చేసెద నీలో చేర్చుము శ్రీరామా ॥క॥
2. దాసురాలి మొరలు విని భారమెంచక దారిచూపి
నన్ వేగమే బ్రోవర దరిజేర్చర రావా రామా ॥క॥

## 24

హారతి జానకిరామా శ్రీరామం చారుగుణధామం
వినీలా నీరద శ్యామం శ్రీరామం వినుత సంగ్రామం
1. అయోధ్యా దశరధా పుత్రం - జానకీ మనో భజమిత్రం
2. పట్టనాటా గాయకులతోనూ - అయోధ్యా పోవచుండగను
కాంతలు హారతివ్వగనూ సంతోషావార్ధి తేలగనూ

## 25

జయ జయ హారతి రామ్‌జి తుమ్హారీ ।
ప్రాణదాత రఘునాథ్ మురారీ ॥జయ॥
1. పీతవసన వైజయంతి మాలా। శ్యామవర తను నయనవిశాలా॥జయ॥
2. సీస మకుట కర శారంగ సోహే। సీతారామ నిరఖ మన్ మోహే॥జయ॥
3. నారద శారద మంగళ గావే। భరత శత్రుహన చవర డులావే ॥జయ॥
4. శత్రుహనహో జయ లక్ష్మణ భ్రాతా। హారతి కరే కౌసల్యామాతా ॥జయ॥
5. సమ్ముఖ చరణ రహే హనువీరా। హరిహరకే గుణగావే కబీరా ॥జయ॥
ప్రాణదాతా ! రఘునాథా !మురారీ ! నీకు జయ జయ హారతి

## 26

రామచంద్రాయ జనక రాజజా మనోహరాయ
మామకాభీష్టదాయ మహిత మంగళం ॥రామ॥

1. కోసలేశాయ మందహాస దాసపోషణాయ
వాసవాది వినుత సర్వరాయ మంగళం ॥రామ॥
2. చారుమేఘరూపాయ చందనాది చర్చితాయ
హారకటక శోభితాయ భూరి మంగళం ॥రామ॥
3. లలిత రత్న కుండలాయ తులసీ వనమాలికాయ
జలజ సదృశ దేహాయచారుమంగళం ॥రామ॥
4. దేవకీ సుపుత్రాయ దేవదేవోత్తమాయ
భావజా గురువరాయ భవ్యమంగళం ॥రామ॥
5. పుండరీకాక్షాయ పూర్ణ చంద్రవదనాయ
అండజవాహనాయ అతుల మంగళం ॥రామ॥
6. విమల రూపాయ వివిధ వేదాంత వేద్యాయ
సుముఖచిత్త కామితాయ శుభ్ర మంగళం ॥రామ॥
7. రామదాసాయ మృదుల హృదయ కమల నివాసాయ
స్వామి భద్ర గిరివరాయ సర్వ మంగళం ॥రామ॥

## 27

జయ జయ హారతి జగద్రక్ష మారుతి
దయగనుమా అతి నీవే ఇల మాగతి ॥

1. నీ సిందూరములో సీతారాములు
నిలచిఉన్నారు చేకూర్చుము మేలు
నీ సిందూరమే నొసట దిద్దిన చాలు
నిజముగ అంటవు మాకు పాపాలు ॥
2. రామా నామమే నీకానందము
నిను సేవించుటే రామునికానందము
నిను ధ్యానించుటే మాకానందము
మము దీవించుటే నీకానందము ॥
3. సువర్ణ వజ్ర దివ్య సుందరతరమూర్తి
భవార్ణవము దాటి గడియించితివి కీర్తి
అంజని నందన మమ్మాదరించవయ్యా
సువర్చలాపతి సూర్యశిష్య మారుతి ॥

4. దాసకోటి రఘువర దాసులమేమంటిమి
ధ్యాస నీ పదముల సదా నిలిపియుంటిమి
మా సర్వస్వము నీదే అంటిమి ॥

## 28

ముదముమీర గైకోవే జయ హారతి మారుతి
1. కారుణ్యమే పార కాచి బ్రోవరా ధీరా ॥జయ॥
2. సీతా వియోగమునకు చింతిల్లు రామునకును
క్షేమవార్త తెలిపీ ముదము చేకూర్చితీ ధీరా ॥జయ॥
3. నీ ధ్యానము సల్పినా, నీ నామము విన్నా
ఎట్టిభూత భయము లేక నెరబ్రోవర జనుల ॥జయ॥

## 29

ఆరతి కీజై హనుమాన్ లలాకీ - దుష్ట దలన్ రఘునాథ్ కలాకీ॥
1. జాకే బల్‌సే గిరివర్ కాపై - రోగ్ దోష్ జాకే నికట్ న ఝూపై
అంజని పుత్ర మహా బల్‌దాయి - సంతన్ కే ప్రభు సదా సుహాయీ॥
2. దే బీరా రఘునాథ్ పఠాయే - లంకా జారి సియసుధి లాయే
లంకా సో కోటి సముద్ర సిఖాయి - జాత్ పవనసుత బార్‌నలాయీ॥
3. లక్ష్మణ మూర్ఛిత పడే సకారా - అహిరావన్ కీ భుజా ఉఖారే
బాయె భుజా అసుర్ దల మారే - దహన భుజా సంతజన్ తారే॥
4 సుర్‌నర్‌ముని ఆరతి ఉతారే - జై జై జై హనుమాన్ ఉచారే
కంచన థార కపుర లౌఛాయి - ఆరతి కరత అంజనామాయి
జో హనుమాన్ కీ ఆరతిగావై - బసి వైకుంఠ్ పరమపద్ పావై॥

## 30

హారతిచ్చె గొనుమా రాధా రమణ శ్రీ లోలా గోపాలా
!. పదహారు వేల కన్యలా - పడతి సత్యభామామణులతో ॥హా॥
2. కాళీయ విషఫణిపై ఘనముగ గంతులిడిన కృష్ణా కర్పూర హారతిచ్చె ॥

## 31

మురళీధర మోహనబాలా, గొనవేరా హారతి
కరుణాకరుడవు కావా, పరిపాలనము సేయరాదా ॥ము॥
హరి నీలాలక ఆశ్రిత పోషక జలద శ్యామా కోమలబాలా
జాలమదేలా సరసిజపాలా - హేలాపురినిలయా రారా ॥ము॥

## 32

జయ హారతిదే గోపాలా
శ్రీరమణీమణిలోలా - బ్రోవగదే - జాగేలా
నిరతము నీ చరణములా నిల్పితి నామది గోపాలా ॥జయ॥
గోకులమందున గోవుల గాచెడి నీదగు లీలా
తెలిసెనులే ఈ వేళా పరహేలాపురిపాలా నిరతము నీ ॥

## 33

హారతిదే గొనుమా మురళిధర
హారతిదే గొను ఆరడి సేయ ఆశ్రితజన మందార మురళిధర ॥హా॥
1. వెన్నదొంగ బ్రోవరా మురళిధర- వెన్నదొంగ బ్రోవరా
వెన్నదొంగా బ్రోవ వేవేగ రావేర - సన్నుతింతు రారా మురళీధర ॥
2. పిలచిన పలుకవుగా మురళీధర
పిలచిన పలుకవు అలుక నాపై - నామీద నెనరుంచరా మురళీధర ॥హా॥

## 34

శ్రీవరా మునివినుత - అశ్రిత పరిపాలన నిగమగళ ॥
దేవానందనా ధీర వినుత మంగళం
నీ అనుపమ కరుణను నే వినుతి సలుపగలనా
రవి శశివరనయనా - జనార్దనా సనాతనా
శ్రీలోలా మము కరుణను పాలింపుము
తగమనవుల నాలించి మించీ
రామకృష్ణ బాలా మంగళమగునీకు ॥

## 35

ఆరతీ ఆనంద్ ఘన ఘన శ్యామ్‌కీ అబ్ కీజియే
లీజియే బినతీ హమే - శుభలాభ్ శ్రీ జయ దీజియే
దీజియే నిజభక్త్ కా వర్‌దాన్ శ్రీధర గిరిధరం
జయతి జయ జయ - జయతి జయ జయ - జయతి శ్రీరాధావరం
శ్రీ రాధమోహన శ్యామ శోభన - అంగకటి పీతాంబరమ్ ॥జ॥
1. సత్య దే హమ్‌కో అభయ్ - శుభ కామనా కల్యాణ్‌కే
దే సుమతి సుందర్ హమే - సుందర్ సరసగుణ్ జ్ఞాన్ దే
జ్ఞాన్‌ఘన విజ్ఞాన్‌ఘన శ్రీ భక్తవత్సల గిరిధరమ్ ॥జ॥

## 36

మంగళము హరు హయానన - మంగళము ఖగేంద్ర గమన
మధు దైత్య హరా - మధు దైత్యహరా

1. మంగళము నంద నందన - మంగళ కౌస్తుభ విభూష
మాధవ కృష్ణా మాధవ కృష్ణా

2. నీవే తల్లివి తండ్రివి - నీవే నా తోడునీడ నీవే సఖుడౌ
నీవే గురుడవు దైవము - నీవే నా పతియు గతియు నిజముగకృష్ణా।

3. హరియను రెండక్షరములు
హరియించును పాతకముల నంబుజనాభా
హరి నీ నామహాత్మ్యము హరి హరి పొగడంగవశమె హరి శ్రీకృష్ణా।

4. నారాయణ పరమేశ్వర - ధారాధర నీలదేహ దానవవైరీ
క్షీరాబ్ధి శయన యదుకుల వీరా - నను గావు కరుణ వెలయగకృష్ణా।

5. శ్రీ రుక్మిణీశ కేశవ నారద సంగీతలోల నగధర శౌరీ
ద్వారక నిలయ జనార్దన - కారుణ్యముతోడ మమ్ముకావుముకృష్ణా।

6. క్రూరాత్ముడజామీళుడు - నారాయణ యనుచు నాత్మనందను బిలువన్
ఏ రీతినేలుకొంటివి - ఏరీ నీ సాటి వేల్పులెందును కృష్ణా ।

7. నందుని ముద్దుల పట్టివి - మందరిగిరి ధరుని హరునిమాధవు విష్ణున్
సుందరరూపుని మునిగణ - వందితు నిను దలతు భక్త వత్సల కృష్ణా।

## 37

మంగళహారతి గోపాల్‌కే
నిత్ ఉఠి మంగళ గాత నిరత ముఖ
చితవన్ నైన్ విశాల్‌కే ॥
మంగళరూప్ శ్యామసుందర్‌కే - రాధావర్ మోరమకుట్‌కే
చరణ్ కమల్‌కే బృందావన్‌ధారికీ - మంగళ భృకుటీ బాల్ కీ
చరుర్భుజ్ దాస్ సదా మంగళనిధి - బానిక్ గిరిధర ధార్‌కే, నటవర్ లాల్‌కే, నయన విశాల్‌కే॥

## 38

మంగళ హారతి ప్రియా ప్రీతమ్‌కీ । మంగళప్రీతి రీతి దోవునకీ
మంగళహారతి దసననకీ । మంగళమురళీ బీనానాధునకీ॥
మంగళహారతి త్రిభంగీ హరికీ । మంగళసేవా సబ్ సహచర్‌కీ

మంగళ శివ చంద్రికా మకుట్‌కే । మంగళ్ ఛబి నైననమే అటకీ॥
మంగళ ఛటాఛబీ అంగ అంగకీ । మంగళ గౌరశ్యామరస రంగకీ
మంగళ అతికటి పియరే పటకీ । మంగళ చితవని నాగర నటకీ ॥
మంగళ శోభా కమలనైనకీ । మంగళళమాధురి మృదుల బైనకీ
మంగళ బృందావన మగ అటకీ । మంగళ క్రీడడనయమునాతటకీ॥
మంగళ అరున చరణ తరువనకీ। మంగళకరని భక్తి హరిజనకీ
మంగళయుగళ ప్రియా భావనకీ । మంగళ శ్రీ రాధాజీవన్ కీ ॥
శ్యామసుందర్‌కి, మురళీధర్‌కే , పీతాంబర ధర్‌కే
బృందావన్ చందకి । మోరమకుటకీ, కమలనయనకీ॥

## 39

మంగళ రుక్మిణీ రమణాయ శ్రీపతే
జయ మంగళం నిత్య శుభమంగళం
మంగళం రుక్మిణీ రమణాయ శ్రీపతే
మంగళం రమణీయ మూర్తయ తే ॥మం॥

1. శ్రీవత్స భూషాయ శార్జిణే మంగళం - నందగోపాత్మజాయ ॥మం॥
2. నవనీత చోరాయ - నందాదిగోప గోరక్షణే
గోపికా వల్లభాయ - నారదమునీంద్రనుత
నామధేయాయతే - నారాయణా నందతీర్థ గురవే ॥జ॥

## 40

ప॥ విజయగోపాల తే మంగళం - జయ
విశ్వంభర తే మంగళమ్ ॥వి॥

1. నంద యశోదా నందన సుందర- మందస్మిత ధృత మందర
నందసునందాది వందిత పాదార -విందగోవింద జయమంగళమ్ ॥వి॥
2. చారుకదంబక తరు మాలాశ్రిత- చంచల మణిమయ కుండల
దారుణవైరి సంహరణ పరాక్రమ - దాసపోషణ తే మంగళమ్ ॥వి॥
3. చందన చంపక తులసీ కల్పక - శీతల వన సంచారకా
వాచామగోచర చరిత సదానంద - వాసుదేవాయతే మంగళమ్ ॥వి॥

# జోల పాటలు
## సద్గురు పవళింపు సేవ
### 1

విశ్రమింప గదయ్య విబుధోత్తమా
బృందారకులు నీకు వింజామరలు వేయ
బృందావనమ్మున పురుషోత్తమా ॥ ॥విశ్ర॥

1. విన్నపములను విని వినీ
ఆపన్నులను మము కని కనీ
ఎన్నో తీరుల బ్రోచితివి మరి
పన్నగేంద్రుని పాన్పుపైన ॥విశ్ర॥

2. సురలకు శూరులకూ। శ్రుతులకూ స్మృతులకూ
ఎరుగరాని పరాత్పర తత్త్వమా।
కరుణ మీరగ నిను నీ వెరిగించు కొనగా
నను నీ దరిజేర్చు కొనగా
సద్గురుడవై వచ్చిన గురుతర భాగ్యమా ॥విశ్ర॥

### 2

జో అచ్యుతానంద జో జో ముకుందా
లాలి పరమానంద రామ గోవిందా ॥లాలీ॥

1. తొలుత బ్రహ్మాండంబు తొట్టె గావించీ
నాలుగు వేదములు గొలుసు లమరించీ
పలువైన ఫణిరాజు పాన్పు గావించీ
పరబ్రహ్మమగు నిన్ను బాలునిగ జేసి
విదితముగ విశ్వరూపుడవనుచు తెలిసి
ముదముతోనూ చేరి ముక్తి శక్తులతో ॥లాలీ॥

2. లాలి కాళీపుత్ర - లాలి శుభ గాత్రా
లాలి కరుణా పాత్ర - లాలి సుచరిత్రా ॥లాలీ॥

### 3

జో జో జో జో సరసిజనయనా హరిశ్రీ సదనా జో జో జో జో

1. ఒడి ఉయాల పవళింపుమయా
పాల్కడలి లహరిపై తూగుమయా

జిలిబిలి చేతలు చిరునగు బూతలు
మాని హాయి నిదురింపుమయా ॥జో జో॥

2. ఎటుల నిన్ను లాలింతునయా
ఈ సకల జగము పాలింతువయా
నను మరిపించిన నను మురిపించిన
నల్లనయ్య నిదురింపుమయా ॥జో జో॥

## 4

జగములేలే చక్కనయ్యకు జోల పాడేనా
నగధరా నీ నటన చాలిక - నిదురపో వేగ ॥జగ॥

1. వేదవాక్కులకవల వెలిగే
వేయి పడగల పాన్పుపై
ముదముతో పవళించు స్వామివి పాపవైనావే
ముదితనౌ నా ప్రేమ ఒడిలో ఒదిగి ఉన్నావే
మాధవా నీ మంద హాసము వెన్నెలై విరబూయగా॥జగ॥

2. అజ భవాదుల కందనిది నీ చరణ సార యుగళము
త్రిజగములలో నిజము నా సరి భాగ్యశాలిని లేదురా
అజుడవౌ నీకమ్మనై నేనమర పదమును గంటిరా
సుజన వందిత సుందరాంగా సోలితివి నిదురించరా॥జగ॥

3. వేదనలతో వేగిపోయి వ్రేత వనితల మతులతో
బాధనణచి భక్తి నొసగి దరికి చేర్చే నెపముతో
నంద తనయా నంద నిలయా బృందవందిత పొందుగా॥

## 5

పవళింపు పరమాత్మ శ్రీ వెంకటేశ
మృదువైన మనసనెడి పూలపానుపుపైన శ్రీ వెంకటేశ సప్తగిరివాస ॥

1. రామునికి కౌసల్య జోలపాడినరీతి
అనసూయ శిశువులను లాలి అని యెడిరీతి
నీదు మహిమల పాడ పాదసేవలు చేయ
ధన్యనైతిని నేడు కరుణించు నాపైన ॥

2. పూలు ముడియని రీతి - పగలు విరియనిరీతి
కలకాల మీసేవ సాగవలెనయ్యా

భక్తి తెలియదుగాన ముక్తియును వలదయ్యా
నిన్ను చేరక ఆత్మ క్షణమైన నిలదయ్యా ॥

## 6

శ్రీ వెంకటాచలవాసా
నిను సేవింతుమో శ్రీనివాసా ॥

1. పొంగారు హృదయాల బంగారు ఉయ్యాల
పొందుగ అమరించి నామయ్య
ఆ ఉయ్యాలలోన హాయిగ నీవూగ
అఖిల జగాలె అలరారునయ్య ॥

2. వరముల నొసగి సిరులను కురిపించు
కరుణామయుడవు నీవేనయ్య
నీవున్న సదనము వైకుంఠ నిలయము
దేవ దేవుడవు నీవేనయా ॥

3. ఎన్నెన్నో దేశాల వారు నీపాద సన్నిధినే చేరినారు
కోయని పిలిచిన ఓయని పలికే కుల దైవమని నమ్మినారు

## 7

పవళింప వేళాయె పురుషోత్తమా
రవ్వంత సేపైనా శయనింపుమా ॥

1. అసురులను హతమార్చి అలసినావేమో
విశ్రమింపగ నీకు విరిశయ్య ఉన్నది
వెన్నెల తీగలే విరబూయు వేళాయె
పన్నగశాయి పానుపు చేరుమా ॥

2. అలనీల గగనమే అడ్డ దూలముగా
దిక్కులే గొలుసులుగా -ధరణి పీఠముగా
వీచుగాలులు నీకు వీవనలుకాగా
విశ్వమెల్లను - నీకు ఉయ్యాల కాదా ॥

## 8

ఏడుకొండల వాడా వెంకటారమణా
సద్దు సేయక నీవు నిదుర పోవయ్యా ॥

1. పాల సంద్రపుటలలు పట్టెమంచముగా
పున్నమీ వెన్నెలలు పూల పానుపుగా
కనుల నొలికే వలపు పన్నీటి జల్లుగా
అన్ని అమరించె నీ అలివేలుమంగా ॥ఏడు॥
2. నా పాలి దైవమని నమ్మియున్నానయ్యా
నా భాగ్య దేవతా నను మరువకయ్యా
బీబి నాంచారమ్మ పొంచివున్నాదయ్యా
చాటు చేసుకు ఎటులో చెంత చేరెదనయ్యా ॥ఏడు॥

## 9

ఆనతి సేయవయా స్వామీ
ఈనాడు ఏ సేవ కోరెదో
1. పరిమళమౌ - పూ మాలల సేవా
మురిపించే - వింజామర సేవా
పరవశమౌ ఏకాంత సేవ
కరుణతొ దేవర కేది కోరికో ॥ఆనతి॥
2. నా తనువే నీ దీవెన కాదా
నా మనసే నీ కోసమె కాదా
జీవితమే నీ సేవకె కాదా
జాల మిదేల ఈ దాసినేలరా ॥ఆనతి॥

## 10

శేషశైలావాస శ్రీ వేంకటేశా
శయనించు మాఅయ్య శ్రీ చిద్విలాసా ॥శేష॥
1. శ్రీదేవి వంకకు చిలిపిగా చూడకు
అలమేలుమంగకు అలుక రానీయకు
ముద్దు సతులిద్దరిని ఇరువైపులా చేర్చి
మురిపించి లాలించి ముచ్చటలు చేసి ॥శేష॥
2. పట్టుపానుపు పైన పవ్వళించర స్వామి
భక్తులందరు నిన్ను ప్రస్తుతించి పాడ
చిరునగవులొలుకుచు నిదురించు నీ మోము
కరవు తీరా గాంచి తరియింతుము మేము ॥శేష॥

# పద్యాలు, శ్లోకాలు

## శ్రీ హనుమత్కాళీ ప్రసాదాష్టకమ్

1

శ్రీకాళీ పరదేవతా చరణ రాజీవ ద్వయీ దివ్యసే
వా కౌతూహల ధన్యజీవన జగత్ప్రఖ్యాత భక్తావన
శ్రీ కళ్యాణ గుణాలయా! సగుణమూర్తీ! సద్గురూ! సర్వలో
కైకత్రాణ ధురీణ! పుణ్యనిలయా! కాళీప్రసాదప్రభూ !

మదిలో నీదగు మూర్తి నిల్పుకొని సంభావింతుమేగాని ని
న్నిదమిత్థంబని నిర్ణయింప వశమా? యెవ్వారికిన్, నమ్మి నీ
పదరాజీవములాశ్రయించితిమి లోపంబేమి? నీ వారమే
కద రక్షింపక నీకు తప్పదుగదా కాళీప్రసాదప్రభూ!

గత జన్మంబున గొప్పపుణ్యమెదియో గావించి నిన్బాడగ
ల్గితి మీ జన్మమునందు, సర్వశుభముల్సేకూరె వేయేల? మా
వ్రతముల్ పండె నికేమి కావలయు?నీవాత్సల్యమే మాకు స
ద్గతులం గూరిచి కర్మబంధమెడపుం గాళీప్రసాదప్రభూ!

వేదంబుల్దలక్రిందుగా సదివియున్ వేయేండ్లు ఘోరాటవీ
వీధిం బెన్దపమాచరించియును నే విశ్వేశ్వరుం జూడగా
రాదో? తన్మహనీయమూర్తిని కృపారాశి నిం జూచి నీ
గాథల్పాటి భవాబ్ధిదాటవలదా? కాళీప్రసాదప్రభూ!

గీతా శాస్త్రము,ధర్మ శాసనము, తద్గీతార్థమెన్నెన్నియో
రీతుల్సెంద యథార్థతత్వమును సంప్రీతిం బ్రబోధింపగా
గీతాచార్యుడవై జగద్గురుడవై క్రీడించుచున్నావు వి
ఖ్యాతజ్ఞాననిధీ, కృపాజలనిధీ, కాళీప్రసాదప్రభూ!

నీతోనవ్వులునాటపాటలు నుడుల్ నీతో విహారమ్ములున్
నీతోనున్కి ప్రయాణముల్గలిగి వన్నెంగన్న మాజన్మలే
రీతింజూచినగాని ధన్యతమముల్ లేదిందు సుంతైన వా

క్చాతుర్యంబిది చాలు మాకు హనుమత్కాళీప్రసాదప్రభూ!

స్నానంబో?జపమో?తపంబొ,యుపవాసంబో? సదాచారమో
దానంబో? మరి ధర్మమో?యెరుగ నెద్దానిన్, సమస్తంబు నీ
వేనాకెట్లు తరింపచేయుదువొ? నీదేభారమోతండ్రి! ప్ర
జ్ఞానానందమయస్వరూప! హనుమత్కాళీప్రసాద ప్రభూ!

ఏనాడేమొ భవత్పదాబ్జంబుల నెంతే బట్టుకొన్నారమో?
యానాడే చరితార్థ జన్మలమేమైనార మెట్లేని బా
బూ! నీ దృష్టి బడం దయజింప వెటులం బోనీవు ప్రేమించి సు
జ్ఞానంబీగల సత్యమూర్తివిగదా కాళీ ప్రసాద ప్రభూ!

## 2

## ఎవరు కాళీప్రసాదు?

హృదయసింహాసనాధీశ్వరుండే బాబు
వేదమాతనినోట వెడలుమాట
మనుకురుక్షేత్రమందునను, మక్కాయందు
ప్రవచించిన మహాప్రవక్త బాబు
నీవుచూచునదెల్ల నీవయే యనుచు 'త
త్త్వమసి' వాక్యమున కర్థమ్ము నిజము
సత్యవస్తువునెట్టి శక్తులున్ భూతముల్
దేవతల్ న్నిరోధింపలేరు
ప్రాణికోటికి చెందినవాడు బాబు
మనము వేరుగామెపుడు బాబునకుగాన
నిర్భయులము లోలోన సందేహములను
వీడి తిరుగాడుడధ్యాత్మ వీధులందు.

పరశివుడవు, పరమాత్మవు
పరదేవతవుం ద్వదీయ పదసేవయెమా
పరమావధి సర్వశుభం
కరుడవు కాళీప్రసాద! కామిత ఫలదా!

## 3

సీ॥ రార రామాయంచు నోరార పిల్వంగ
దశరథుండెంతటి ధన్యతముడొ
కడుపారగని పెంచి కడుముద్దులాడగ
కౌసల్య ఏ పూజ చేసినదియె
తన వెంట శిష్యుడై జనుదేర ముదమొంద
గాధినందను భాగ్య గరిమ యేమొ
ఆత్మజాత నొసంగి యల్లుడా యని పిల్వ
జనకుడెట్టి వ్రతంబు సల్పినాడొ
కడుభక్తి పదములన్ కడిగి కౌగిట జేర్చ
గుహుడెట్టి వేల్పుల గొల్చినాడొ
ఎంగిలి ఫలములర్పించి గొల్చిన యట్టి
శబరి ఎంతటి ధన్యశాలి యొక్కొ
తే॥గీ॥ పురజనంబులు జేసిన పుణ్యమేమొ
సేవకులు సల్పినట్టి విశేషమేమొ
అట్టి భాగ్యంబు నాకేల నబ్బదయ్యె
అకట! నా జన్మమది నిరర్థకము గాదె!

## 4

సీ॥ నీ నామ మంత్రంబు నిత్యంబు జపియింప
కష్టనష్టంబులు కలుగబోవు
నీ దివ్య పాదంబులే దిక్కనుచు నమ్మ
తాపంబులిక తల చూపలేవు
నీ మూర్తి మదిలోన నిల్పి ధ్యానించిన
జన్మ కర్మాదులు సమసిపోవు
నిఖిలంబు నీవని నిజభక్తి సేవింప
నరకాది బాధలెన్నటికి రావు
తే.గీ॥ ఎరిగి సేవింపవలె గాని ఈశ నిన్ను
కామధేనువు కల్ప వృక్షంబె గాక
మేటి చింతామణియునీకు సాటియగునె
తండ్రి నిన్ను వర్ణింపగ తరమె నాకు॥

## 5

సీ ॥ నారాయణని దివ్యనామాక్షరములపై కరుగని మనసులు కఠిన శిలలు
మురవైరి కథలకు ముదితాశ్రు రోమాంచయుండని మేను మొద్దు
చక్రికి మ్రొక్కని జడుని యౌదలయున్న కనక కిరీటంబు కట్టెమోపు
మాధవార్పితముగా మనని మానవు సిరి వనదుర్గ చంద్రికా వైభవంబు
ఆ.వె॥ కైటభారి భజన కలిగియుండని వాడు గాలిలోననుండి కదలు శవము
కమలనాభుని పదము కనని వాని బ్రతుకు పసిడికాయలోని ప్రాణి బ్రతుకు॥

## 6

సీ॥ దేహమే నిజమైన దేవాలయంబని
పరమభక్తుడెపుడు అరయుచుండు
దేవుని ధ్యానమే పావనంబని యెంచి
భక్తుడు ధ్యానియై బరగుచుండు
ఆత్మ స్వరూపమే అఖిలభూతములంచు
భక్తుడన్నిట సమభావముంచి
తన రూపమే సత్య దైవతంబని యెంచి
పాపంబు చేయడు భక్తుడెపుడు
తే.గీ॥ భుక్తి కొరకు నెందరో భక్తి జూపె
దరుకపట భక్తి నెందరో అభినయింత్రు
అకట నిజమైన భక్తుని అరసి జూడ
దివ్యకాంతులు మోమున తేజరిల్లు ॥

## 7

ఆత్మ వెళ్ళిన దేహము అగ్నిహోత్రుని పాలు
కఠిన శల్యములెల్ల గంగ పాలు
మీద కప్పిన బట్ట మేటి చాకలి పాలు
పూడ్చిపెట్టిన దెల్ల పుడమి పాలు
ఇల్లు మంచము సొమ్ము లెల్ల పరుల పాలు
లక్షల ఆస్తి వారసుల పాలు
కొడుకులు వండిన కూడు కాకులపాలు
భ్రష్ట పెండ్లామున్న పరులపాలు
అఘములొనరించు జీవుడు యముని పాలు
దార పుత్రులు బంధులు దాస జనము

భూమి పుత్రలు పూచిక పుల్లయైన
ఏది నీ వెంట రాదురా ఎఱుగు మూఢ !

## 8

పద్యం॥ బ్రతికినన్నాళ్ళు నీ భజన తప్పను గాని
మరణ కాలమందు మరతునేమొ
యా వేళ యమదూత లాగ్రహంబున వచ్చి
బ్రాణముల్పెకలించి పట్టునపుడు
కఫవాతపైత్యముల్ గప్పగా భ్రమచేత
గంపముద్భవమంది కష్టపడుచు
నా జిహ్వతో నిన్ను నారాయణాయంచు
బిలుతునో శ్రమచేత బిలువలేనొ
నాటి కిప్పుడె చేతు నీ నామ భజన
తల చెదను జెవినిడవయ్య ధైర్యముగను
భూషణ వికాస శ్రీధర్మ పురినివాస
దుష్టసంహార ! నరసింహ ! దురిత దూర !

## 9

శ్లో॥ కృష్ణాయ వాసుదేవాయ హరయే పరమాత్మనే
ప్రణతః క్లేశ నాశాయ గోవిందాయ నమోనమః
2. కృష్ణాయ వాసుదేవాయ దేవకీ నందనాయచ
నంద గోప కుమారాయ గోవిందాయ నమోనమః
3. శంఖ చక్ర గదా పాణే ద్వారకా నిలయాచ్యుత
గోవింద పుండరీకాక్ష రక్షమాం శరణాగతం

## 10

కుప్పించి యెగసిన కుండలంబుల కాంతి
గగనభాగంబెల్ల గప్పికొనగ
నురికిన నోర్వక యుదరంబులోనున్న
జగములవ్రేగున జగతి గదల
జక్రంబు జేపట్టి చనుదెంచు రయమున
బైనున్న పచ్చనిపటముజార
నమ్మితి నాలావు నగుబాటు సేయకు

మన్నింపు మని క్రీడి మరల దిగువ
గరికి లంఘించు సింహంబుకరణి మెరసి
నేడు భీష్మని జంపుదు నిన్ను గాతు
విడువు మర్జున యనుచు మద్విశిఖవృష్టి
దెరలి చనుదెంచు దేవుండు దిక్కు నాకు.

**11**

నల్లనివాడు పద్మనయనంబులవాఁడు కృపారసంబుపైఁ
జల్లెడువాఁడు మౌళిపరిసర్పిత పింఛమువాఁడు నవ్వురా
జిల్లెడు మోమువాఁడొకఁడు చెల్వల మానధనంబు దెచ్చెనో
మల్లియలార ! మీ పొదలమాటున లేఁడు గదమ్మ చెప్పరే

**12**

త్రిజగన్మోహన నీలకాంతితను వుద్దీపింపఁ బ్రాభాత నీ
రజ బంధుప్రభమైన జేలముపయిన్ రంజిల్ల నీలాలక
వ్రజ సంయుక్త ముఖారవింద మతిసేవ్యంబై విజృంభింప మా
విజయుం జేరెడు వన్నెలాడుమది నావేశించు నెల్లప్పుడున్

**13**

జలజాత ప్రభవాదులున్ మనములో జర్చించి భాషావళిం
బలుకన్ లేని జనార్దనాహ్వాయ పరబ్రహ్మంబు నీ యింటిలో
జెలియై మేనమరందియై సచివుడై చిత్తప్రియుండై మహా
ఫల సంధాయకుడై చరించుటది నీ భాగ్యంబు రాజోత్తమా !

**14**

శ్రీ కృష్ణా ! యదుభూషణా ! నరసఖా ! శృంగార రత్నాకరా !
లోకద్రోహి నరేంద్రవంశ దహనా ! లోకేశ్వరా ! దేవతా
నీక బ్రాహ్మణ గోగణార్తి హరణా ! నిర్వాణ సంధాయకా !
నీకున్ మ్రొక్కెద ద్రుంపవే భవలతల్ నిత్యాను కంపానిధీ !

**15**

ఏ నీ గుణములు కర్ణేంద్రియంబులు సోక దేహతాపంబులు దీఱిపోవు;
నే నీ శుభాకార మీక్షింప గన్నుల కఖిలార్థ లాభంబు గలుగుచుండు;
నే నీ చరణ సేవ లే ప్రొద్దు జేసిన భువనోన్నతత్వంబు బొందుగలుగు;
నే నీలసన్నామ మే ప్రొద్దు భక్తితో దలచిన బంధ సంతతులు వాయు;
నట్టి నీ యందు నా చిత్త మనవరతము నచ్చియున్నది, నీ యాన నానలేదు;
కరుణ జూడుము కంసారి ! ఖలవిదారి ! శ్రీయుతాకార ! మానినీచిత్తచోర !

## 16

రాధనురా ప్రభూ నిరపరాధనురా అనురాగ భావనా
రాధన మగ్నమానసనురా కనరా కరుణించరా మనో
వీధిపదే పదే కలత వేయుచు నున్నవిరా పురా రహో
గాథలు ఈదలేనిక అగాధ తమోమయ కాలవాహినిన్ ॥

## 17

నందతపః ఫలంబు సుగుణంబుల పుంజము గోపకామినీ
బృందము నోము పంట సిరివిందు దయాంబుధి యోగ బృందముల్
డెందములందుఁ గోరెడి కడింది నిధానము చేరవచ్చెనో
సుందరులార! రండు చని చూతము కన్నులకోర్కె తీరఁగన్

## 18

అఖిల జగమ్ముల నరచేత ఆట నాడించు
ఏటికందని బొమ్మలాటగాడు
ధర్మ సంస్థాపనార్థము ప్రభవించి
భవమెరుంగని మాయ బాటసారి
పదునారువేల గోపాంగనలను గూడి
పాపంబెరుంగని బ్రహ్మచారి
గడియ తీరికలేక కర్మిష్ఠుడై యుండి
రాగం బెరుంగని రాజయోగి
కరమునన్ వీరచక్రమ్ము కలిగియుండి
చక్రమంటని విజ్ఞాన చక్రవర్తి
విష్ణుభగవానుడగు ఆదివిష్ణు జిష్ణు
నితని సామాన్య నరుడని యెంచదగునె?

## 20

అండపిండ వేదోండ సంతతులనెల్ల
గుప్తగతి బొజ్జలో నింపుకున్నయట్టి
తోయజాక్షుని తులయందు తూచగలవె
ధనముల ధనేతరంబుల తరళనయన !